**సమాజంలో జర్నలిస్టుల పాత్ర ఎంతో విలువైనది:** సమాజంలో జర్నలిస్టుల పాత్ర ఎంతో విలువైనదని, ఎటువంటి పక్షపాత ధోరణి లేకుండా వాస్తవాలు ప్రతిబించేలా వార్తలు రాయాలని రాష్ట్ర ప్రెస్ అకాడమీ చైర్మన్ కొమ్మినేని శ్రీనివాసరావు తెలిపారు. శుక్రవారం ఆయనను కావలిలో కలిసిన జర్నలిస్టులతో మాట్లాడారు. జర్నలిజం పేరుతో వ్యక్తిగత విధ్వంసకర దాడి సరికాదన్నారు. సమాజంలో స్వచ్ఛందంగా సేవ చేసే సేవకులు జర్నలిస్టులు అని కొనియాడారు. కొంతమంది జర్నలిస్టులు తమకు జీతాలు లేవని, ప్రభుత్వ పథకాలు అందడంలేదని ఆయన దృష్టికి తీసుకొచ్చారు. జీతాలు ఇవ్వకపోతే ఎందుకు పనిచేస్తున్నారని ఆయన ఎదురుదాడి చేశారు.



## 9న రూ.300 ప్రత్యేక దర్శనాల కోటా విడుదల

**తిరుమల ,జనవరి 6ప్రభాతవార్తప్రతినిధి:** ఏడుకొండల శ్రీవేంకటేశ్వరస్వామి దర్శనాలకు సంబంధించి తిరుమల తిరుపతి దేవస్థానం ఈనెల 12వతేదీ నుంచి 31వరకు, తిరిగి రానున్న ఫిబ్రవరి నెలకు సంబంధించిన 300 రూపాయలు ప్రత్యేక ప్రవేశదర్శనాల టిక్కెట్లను 9వతేదీ సోమవారం ఉదయం 10గంటలకు ఆన్‌లైన్‌లో విడుదల చేస్తోంది.రోజుకు 25వేల దర్శన టిక్కెట్లు భక్తులు ఆన్‌లైన్‌లోనే బుక్ చేసు కుని తమకు ఇష్టమైన రోజు దర్శనానికిరావాలనిటిటిడి విజ్ఞప్తి చేస్తోంది. ఇప్పటికే పది రోజుల వైకుంఠ ద్వార దర్శనాలకు సంబంధించి ఆన్‌లైన్‌లో జనవరి 11వ తేదీ వరకు ముందుగానే విడుదల చేసేసిన విషయం తెలిసిందే.భక్తులు 'తిరుపతి బాలాజీ.ఎపి.జివోవి,ఇన్'వెబ్‌సైట్‌ద్వారా బుక్‌చేసుకోవాలి.

**నేడు దివ్యాంగులు,వృద్ధులు దర్శనాల టిక్కెట్లు:** ఇదిలా ఉండగా జనవరి 12వతేదీ నుంచి పున:ప్రారంభించే వృద్ధులు, దివ్యాంగులు, వ్యాధులతో బాధపడేభక్తులకు కల్పించే ప్రత్యేక దర్శనాల టోకెన్లు శనివారం(నేడు)ఉదయం 9గంటలకు టిటిడి ఆన్‌లైన్‌లో విడుదల చేస్తోంది. రోజుకు వెయ్యిమందిలెక్కన అనుమతినిస్తారు. ఈ టోకెన్లు ఆన్‌లైన్‌లో బుక్‌చేసుకునే సదుపాయం కల్పించారు.




## భక్తులకు అందుబాటులో గదులు

### తిరుమలలో ఆప్కాన్స్ అతిథి గృహం ప్రారంభం

**తిరుమల,జనవరి 6ప్రభాతవార్తప్రతినిధి:** ఏడుకొండల శ్రీవేంకటేశ్వరస్వామి దర్శనార్థం తిరుమలకు విచ్చేసే భక్తులకు మరిన్ని గదులు అందుబాటులో తీసుకురావడానికి చూస్తున్నామని టిటిడి ఛైర్మన్ వైవి సుబ్బారెడ్డి తెలిపారు. ఇప్పటికే కొండపై విశ్రాంతి గదులు, కాటేజీ గదులు ఆధునీకరణ పూర్తవుతోందని అన్నారు. తాజాగా శుక్రవారం తిరుమలలో పద్మావతి విశ్రాంతి ,విచారణ కార్యాలయం భవనాల ప్రాంగణంలో ఆప్కాన్స్ సంస్థ నిర్మించిన అతిధిగృహాన్ని ఛైర్మన్ సుబ్బారెడ్డి ప్రారంభించారు. ఇందులో 12గదులు ఉన్నాయని, ఇవన్నీ భక్తులకు అందుబాటులోకి వచ్చాయన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్టేట్ ఓఎస్‌డిమల్లికార్జున, రెవెన్యూ ఎఇఓ నారాయణ చౌదరి, ఆప్కాన్ సంస్థ మేనేజర్ రంగస్వామి పాల్గొన్నారు.

**నారాయణగిరి గదుల అద్దె పెంపు:** తిరుమలలో సామాన్యభక్తులు బసచేసే నారాయణగిరి విశ్రాంతి భవనాలు 1,2,3లోని అద్దె గదులను ఇటీవల టిటిడి ఆధునీకరించింది. తాజాగా గత ఐదురోజుల నుంచి ఇందులోని గదులకు అద్దెను భారీగా పెంచుతూ టిటిడి ఆదేశించి, అమలుచేస్తోంది. గత ఏడాది వరకు సామాన్యభక్తులకు అందుబాటులో ఉన్న నారాయణగిరి విశ్రాంతి భవనాలు (ఎన్‌జిజిహెచ్)గదుల అద్దె 150 రూపాయలు నుంచి జిఎస్టీతో కలిపి పదిరెట్లు పెంచుతూ 1,700 రూపాయలు, నారాయణగిరి విశ్రాంతి భవనం4లో 750 రూపాయలు అద్దెఉన్న ఒక్కోగది 1,700 రూపాయలకు పెంచారు. కార్నర్ సూట్ గదులు 2,200 రూపాయలు అద్దెగా నిర్ణయించారు. స్పెషల్ టైప్ కాటేజీలో గదుల అద్దెలను కూడా 750రూపాయల నుంచి 2,200రూపాయలకు టిటిడి పెంచింది. ఈ గదుల్లో గీజర్లు, మంచాలు, పరుపులు కూడా అన్నీ ఆధునికంగానే ఏర్పాటు చేశారు.



## తాతయ్యగుంట గంగమ్మ ఆలయ పునఃనిర్మాణానికి భారీ విరాళాలు

**తిరుపతి,జనవరి6ప్రభాతవార్తప్రతినిధి:**తిరుపతి నగర గ్రామదేవతగా విరాజిల్లుతున్న తాతయ్యగుంట గంగమ్మ ఆలయ పునఃనిర్మాణం పనులు మొదలయ్యాయి. కొన్నివందలసంవత్సరాలచరిత్ర ఉన్న తాతయ్యగుంట గంగమ్మ సాక్షాత్తు శ్రీవేంకటేశ్వరస్వామి చెల్లెలుగా భావిస్తుంటారు. అంతటి మహిమాన్వితమైన గంగమ్మ ఆలయ పునఃనిర్మాణపనులకు భక్తులు తమవంతుగా విరాళాలిస్తున్నారు. తాజాగా శుక్రవారం ఉదయంఎంకె రుషిత 4.50లక్షలు రూపాయలు, సాయిరితేష్ 50వేల రూపాయలు విరాళాలు తిరుపతి ఎమ్మెల్యేభూమన కరుణాకర్‌రెడ్డి ద్వారా ఆలయానికి అందించారు.ఆలయ పునఃనిర్మాణ పనులకు ఈ విరాళాలను వినియోగించుకోవాలని దాతలు ఆలయ ఛైర్మన్ గోపీయాదవ్, ఆలయ ఇఓ ఎం.మునికృష్ణయ్యకు తెలిపారు.

## హెచ్‌ఆర్‌సికి సంక్రాంతి సెలవులు

కర్నూలు, జనవరి 6, ప్రభాతవార్త : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మానవ హక్కుల కమిషన్‌కు సంక్రాంతి సెలవులను కమిషన్ కార్యదర్శి మరియు ముఖ్యకార్యనిర్వహణ అధికారి సంపర వెంకటరమణమూర్తి నోటిఫికేషన్ జారీ చేశారు, సంక్రాంతి వెకేషన్ కాలంలో కూడా కమిషన్, కర్నూలు నందు వెకేషన్ బెంచ్లు నిర్వహించటం జరుగుతుంది. తదనుగుణంగా బెంచ్లు నిర్వహించుతేదీలు తెలియపరిచారు. ఛైర్మెన్ జస్టిస్ మాంధాత సీతారామమూర్తి 10,11, 12 తేదీలలో విచారణలు చేపడతారు. కమిషన్ సభ్యులు (జుడిషియల్) 12,13వ తేదీలలో దండే సుబ్రమణ్యం, 17వతేదీ గౌరవ కమిషన్ సభ్యులు (నాన్ జుడిషియల్) డాక్టర్. శ్రీనివాసరావు గోచిపాత విచారణలు చేపడతారు. కమిషన్ కార్యకలాపాలు ఉదయం 10.30కి ప్రారంభం అవుతాయి.

# కన్నుల పండువగా నటరాజస్వామికి షోడషాభిషేకాలు

## శ్రీకాళహస్తీశ్వరాలయంలో అరుద్ర అభిషేకాలు

**శ్రీకాళహస్తి,జనవరి 6 ప్రభాతవార్త:** ముల్లోకాల్ని ఏలే ముక్కంటీశుని జన్మనక్షత్రం సందర్భంగా శుక్రవారం శ్రీకాళహస్తీశ్వరాలయంలో విశేష పూజలతో స్వామిఅమ్మవార్లను భక్తులు దర్శించుకున్నారు. సాధారణంగా ప్రతి ఏడాది ముక్కోటికి తరువాతే ఆరుద్రనక్షత్రం' వస్తుంది.ఈ ఏడాది దేవేరి జ్ఞాన ప్రసూనాంబ అమ్మవారికి ప్రీతి పాత్రమైన శుక్రవారం రావటంతో విశేషత చోటు చేసుకుంది. సాధారణంగా శుక్రవారం ఆలయం భక్తులతో కిట కిట లాడుతుంది. ఆరుద్ర రావటంతో స్థానిక భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఆరుద్ర రోజున ఆలయంలో విశేష పూజలు నిర్వహించారు.

**ఉద్దిపిండి లింగానికి నేయ్యాభిషేకం:** శ్రీకాళహస్తీశ్వరాలయంలో వెలసిన స్వయంభువు వాయులింగేశ్వరుని జన్మదిన సందర్భంగా ప్రత్యేక అభిషేకాలు ఏర్పాటు చేసారు. ఈ రోజు మహాశివరాత్రికన్నా ప్రాధాన్యత సంతరించుకుంది. వేకువ జామున స్వామి గర్భాలయంలో ఉద్దిపిండితో అర్చకులు లింగాకారాన్ని తీర్చి దిద్దారు. భక్తిశ్రద్ధలతో ఉద్దిపిండి లింగానికి నేతితో అభిషేకాలు జరిపారు. ఆరుద్ర సందర్భంగా స్వామి అమ్మవార్లకు భక్తుల అభిషేక సేవల్ని రద్దు చేశారు. దేవస్థానమే సేవల్ని నిర్వహించింది. ఉదయం నుంచి ఆలయంలో భక్తులు సంబరాలు జరుపుకున్నారు. వేకువ జాము 3గంటలకు జే గంట, 3.30 గంటలకు మంగళవాయిద్యాలు నిర్వహించారు. 3.45 గంటలకు తిరుమంజనం, 4గంటలకు గోపూజను నిర్వహించి భక్తులకు సర్వదర్శనానికి అనుమతించారు. 4.30 గంటలకు స్వామి గర్భగుడిలో లింగోద్భవ అభిషేకం నిర్వహించారు.ఈ అభిషేకం మహాశివరాత్రి నాడు నిర్వహించే 11వ కాలాభిషేకం దర్శనం కన్నా శ్రేష్టమని అర్చకులు తెలిపారు. తరువాత స్వామి గర్భగుడిలో వెలసిన మూలవిరాట్టుకు నైవేద్యదీపారాధనలు జరిపారు. ఇఓ వికె సాగర్ బాబూ సూచనలతో ఏర్పాట్లు పర్యవేక్షించారు. ఆలయ ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరుతారక శ్రీనివాసులు, శ్రీకాళహస్తి ఆర్డీవో కెఎస్.రామారావు పూజల్లో పాల్గొన్నారు.ఏర్పాట్లను ఎఇఓ సతీష్‌మాలిక్,శ్రీనివాసులు రాజు టెంపుల్ ఇన్స్పెక్టర్ హరియాదవ్ పర్యవేక్షణలో కార్యక్రమాలు జరిగాయి.



అభిషేకాల అనంతరం హారతి ఇస్తున్న దృశ్యం. పాల్గొన్న ఆలయ ఛైర్మన్, ఆర్డీవో తదితరులు

**నటరాజునికి షోడషాభిషేకాలు:** శివుడు అభిషేక ప్రియుడు, నాట్యప్రియుడంటారు.అందుకే కైలాసనాధునికి నటరాజు అనే పేరుకూడా ఉంది. శ్రీకాళహస్తీశ్వరాలయంలో వెలసిన శివకామి సమేత నటరాజస్వామికి ఆరుద్రనక్షత్రం సందర్భంగా అర్చకులు సూరి గురుకుల్ సారథ్యంలో షోడషాభిషేకాలు నిర్వహించారు.ఆలయ అభిషేక గురుకుల్ డాక్టర్ స్వామినాధన్ శాస్త్రోక్తంగా పూజలు నిర్వహిస్తుండగా ఉప ప్రధానార్చకులు కరుణాకరుగురుకుల్ సహాకరించారు. ఆలయ పౌరోహితులు అర్ధగిరి స్వామి వేదమంత్రాలను పఠించారు. మొదట పాలాభిషేకం, తరువాత గంధం, పన్నీరు. పెరుగు, టెంకాయనీళ్ళు, పసుపు, విభూది ఇలా 16 రకాల అభిషేకాల్ని సూరి గురుకుల్ పర్యవేక్షణలో నిర్వహించారు. వేదపండితులు వేదమంత్రాల్ని చదువుతూ సంకల్పం చేయగా శనీశ్వరస్వామి ఆలయం ఎదురుగా నటరాజస్వామికి షోడషాభిషేకాలు నిర్వహించారు.ఈ కార్యక్రమాలకు స్థానిక భక్తులే కాకుండా పొరుగురాష్ట్రాల నుంచి వచ్చిన భక్తులు కూడా పాల్గొన్నారు. అనతరం చక్కగా శివకామిని సమేత నటరాజ స్వామిని ఆలంకరించి ఆలయంలోనే ఊరేగించారు.ఈ కార్యక్రమాలను ఆలయ అభిషేక గురుకుల్ డాక్టర్ స్వామినాధన్ హోమాలు నిర్వహించగా ఆలయ ఉపప్రధానార్చకులు సంబంధ గురుకుల్, కరుణాకర్‌ల పర్యవేక్షణలో నిర్వహించారు.సూపరింటెండెంట్ లోకేష్‌రెడ్డి, టెంపుల్ ఇన్స్పెక్టర్ హరియాదవ్, దఫేదార్ తదితరులు హాజరయ్యారు.

**ఉయ్యాల సేవ:** ఆరుద్ర నక్షత్రం సందర్భంగా ఆలయంలో స్వామి అమ్మవార్లకు వేడినీళ్ళ అభిషేకమే కాకుండా అమ్మవారి సన్నిధిలో ఉత్సవర్లకు ఉయ్యాల సేవను నిర్వహించారు. తరువాత నిత్యఉత్సవాన్ని ఆలయం చుట్టూ నైవేద్యాల్ని సమర్పించారు. మధ్యాహ్నం ఉచ్చికాలాభిషేకం నిర్వహించారు. సాయంత్రం ప్రదోష కాలాభిషేకం దీపారాధన జరిపారు.ఈ కార్యక్రమాలను ఆలయార్చకులు కరుణాకర్ గురుకుల్ సారథ్యంలో నిర్వహించారు.



## దుర్గమ్మను దర్శించుకున్న మంత్రి బొత్స

**విజయవాడ, జనవరి 6, ప్రభాతవార్త:** ఇంద్రకీలాద్రి, శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానంలో కొలువైన శ్రీదుర్గామల్లేశ్వర స్వామివార్లను రాష్ట్ర విద్యా శాఖ మంత్రి బొత్స సత్యనారాయణ దంపతులు రాగా, వారికి ఆలయ ఇవో దర్భముళ్ల భ్రమరాంబ ఆలయ మర్యాదలతో స్వాగతించారు. వారికి స్వామి అమ్మవార్ల దర్శనానంతరం వేదపండితులు ఆశీర్వచనం చేయగా ఆలయ ఇవో అమ్మవారి ప్రసాదం, శేషవస్త్రాన్ని అందచేశారు.

# నాలుగో రోజు తగ్గిన వైకుంఠద్వార దర్శనం భక్తులు

## 29,900మంది దర్శనం

**ప్రభాతవార్తప్రతినిధి-తిరుమల:** వైష్ణవాలయాలలో అత్యంత పవిత్రమైన, ఎంతో ప్రాధాన్యత ఉన్న వైకుంఠద్వార దర్శనానికి భక్తులు భారీగా తరలిరావడం జరుగుతుంది. ఇదే తరహాలో తిరుమల ఆలయం లోనూ వైకుంఠద్వార దర్శనం కోసం సామాన్యభక్తులేగాక ప్రముఖులు కూడా భారీగా కొండపైకి వచ్చి పవిత్రమైన ఘడియల్లో సాక్షాత్తు శ్రీవేంకటేశ్వరస్వామి మూలవిరాట్టుతోబాటు వైకుంఠ దర్శనం చేసుకోవడం పరిపాటి. గత ఏడాది నుండి తిరుమల ఆలయంలోనూ వైకుంఠద్వార దర్శనం పదిరోజులు పాటు భక్తులకు టిటిడి అధికారులు అమలుచేస్తున్నారు. ఈ ఏడాది కూడా అదే విధానాన్ని అమలుచేస్తూ వైకుంఠ దర్శనాలకోసం ముందుగానే ఆన్‌లైన్‌లో రోజుకు 27వేల టిక్కెట్లు వరకు 300రూపాయలు(25వేలుటిక్కెట్లు), శ్రీవాణి ట్రస్ట్ బ్రేక్(రూ.10,500వేలు ) 2వేలు టిక్కెట్లు, ఆఫ్‌లైన్‌లో రోజుకు 50వేల ఉచిత టైమ్‌స్లాట్ టోకెన్లు జారీ జరిగింది. ఈ టిక్కెట్లు, టోకెన్లు అందుకున్న భక్తులు కలియుగవైకుంఠం తిరుమలకొండకు చేరుకుని వైకుంఠ ద్వార దర్శనం చేసుకోవాలి. కానీ టిటిడి అధికారుల అంచనాలకు(రోజుకుసరాసరి 80వేలమంది భక్తులకు దర్శనం) భిన్నంగా గత రెండురోజులుగా వెంకన్న భక్తుల నుంచి



స్పందన లేకపోతోంది. పదిరోజుల వైకుంఠద్వార దర్శనాలకు సంబంధించి జనవరి 2వతేదీ తొలిరోజు వైకుంఠ ఏకాదశిన 69,414మంది భక్తులను అనుమతించి, దర్శనం చేయించగా 2వ రోజు వైకుంఠ ద్వాదశిరోజు 71,924 మంది భక్తులు పవిత్రమైన వైకుంఠద్వార దర్శనం చేసుకున్నారు. 3వరోజు 4వతేదీ 61,116మంది, 5వరోజు 5వతేదీ వైకుంఠదర్శనం చేసుకున్న భక్తుల సంఖ్య 47,781మంది మాత్రమే నమోదుకావడం కొసమెరుపు. ఇదిలా ఉండగా శుక్రవారం సాయంత్రం 6గంటల వరకు 29,900మంది భక్తులు మాత్రమే ఆలయంలోనికి చేరుకుని వైకుంఠద్వార దర్శనం చేసుకోగలిగారు. అర్ధరాత్రి వరకు సరాసరి గంటకు 4వేలమందిని అనుమతించి దర్శనం కల్పించినా మరో 25వేలమంది వరకు భక్తులకు వైకుంఠ దర్శనం కల్పించగలుగుతారు. సరాసరి 55వేల మంది వరకు ఉండవచ్చని టిటిడి వర్గాల అంచనా వేస్తున్నారు. అయినా రోజుకు 80వేల మంది భక్తులకు వైకుంఠ ద్వార దర్శనం చేయించేలా టిటిడి అధికారులు అంచనా వేసి తదనుగుణంగా ఏర్పాట్లు చేసినా భక్తుల నుంచి స్పందన కనిపించకపోవడం మాత్రం టిటిడి వర్గాలను ఆలోచన చేయిస్తోంది.ఇప్పటికే ఐదురోజులకు భక్తుల సంఖ్య తగ్గడం గమనిస్తే 11వతేదీ వరకు మరో ఐదురోజులు తిరుమలకు చేరుకోనున్న భక్తుల సంఖ్య ఎలా,ఎంతమంది ఉంటుందనేది కూడా టిటిడి అంచనా వేయలేకపోతోంది. దీనికి తగ్గట్లు అన్ని రకాల దర్శనాలు రద్దు చేయడం, ప్రత్యేకించి సిఫార్సులేఖలపై విఐపి బ్రేక్ దర్శనాలు రద్దు, శ్రీవాణి బ్రేక్ దర్శనాలు రద్దు చేయడంతో చాలావరకు భక్తులు చాంతాండంత బారులు తీరిన క్యూలైన్లలో నిలబడి దర్శన టోకెన్లు పొందడానికి సుముఖత చూపకపోవడం కూడా తెలుస్తోంది. ఈ పదిరోజులు జనవరి 11వరకు టిక్కెట్లు, టోకెన్లు ఉన్న వారికే వడ్డీకాసులవాని మూలవిరాట్టు దర్శనంతో బాటు వైకుంఠ ద్వారదర్శనం చేసుకునే అవకాశం ఉండటం మరో విశేషం. ఈ నేపథ్యంలో టిటిడి వర్గాలు తీసుకున్న నిర్ణయాలతో భక్తులు కొండకు రాలేకపోతున్నారా!? లేక గంటలుగంటలు నిరీక్షణకు వెనుకడుగువేసి వైకుంఠద్వార దర్శనాలపై ఆసక్తిచూపడం లేదా??అనేది అంచనావేయలేకపోతున్నారు. ఏది ఏమైనా ఈ ఏడాది 78వేల వరకు ముందుగానే జారీ చేసిన ఆన్‌లైన్‌లో టిక్కెట్లు, ఆఫ్‌లైన్‌లో టోకెన్లు అందుకున్న భక్తులు తిరుమలకు చేరుకోలేకపోవడం వెనుక టిటిడి వర్గాలు ఆలోచన చేయాల్సిన అవసరం ఏర్పడింది. వైకుంఠద్వార దర్శనాలు తొలిసారిగా పదిరోజులు పాటు తెరచి భక్తులను అనుమంతిచేలా గత ఏడాది టిటిడి పెద్దలు నిర్ణయం తీసుకున్నారు. గత ఏడాది కరోనా ప్రభావంతో రోజుకు పరిమితంగానే ఆన్‌లైన్‌లో టిక్కెట్లు,ఆఫ్‌లైన్‌లో టోకెన్లు జారీచేశారు. అప్పటిపరిస్థితుల్లో భక్తుల్లో కూడా అంతంతమాత్రంగానే దర్శనాలు చేసుకోవడంపై పెదవి విరిచారు. ఈ ఏడాది పూర్తిగా అందుకుభిన్నంగా వైకుంఠదర్శన టిక్కెట్లు అన్నీ దర్శనాలు కలిపి ముందుగానే 78వేల వరకు జారీచేసినా అందుకున్న భక్తులుకొండకు చేరుకోలేకపోతుండటం అధ్యయనం చేయాల్సిన అవసరం ఉందనేది పలువురి అభిప్రాయం.

**తెలంగాణ రాష్ట్ర రోడ్ రవాణా సంస్థ**
**టెండరు ప్రకటన**

టెండర్ నోటీస్ నెంబర్ AME-1(Comp.)/OPRS(1)/2023-IT, తేది: 06.01.2023

తెలంగాణ రాష్ట్ర రోడ్ రవాణా సంస్థ కొరకు ఆన్‌లైన్ ప్రయాణీకుల రిజర్వేషన్ సిస్టమ్ (ఓ.పి.ఆర్.ఎస్) మరియు ఐటిఎంస్ సాఫ్ట్‌వేర్ ఐదు సంవత్సరముల కాలపరిమితికి అమలు పరుచుటగాను బిడ్స్ కోరడమైనది. టెండర్లను 01.02.2023న ఉదయము 10.30 నుండి మధ్యాహ్నము 2.00 గంటల వరకు బస్ భవన్ బి-బ్లాక్ మొదటి అంతస్తులోని మినీ కాన్ఫరెన్స్ హాల్‌లోని టెండర్ బాక్స్ నందు వేయవలయును. పూర్తి వివరములు కలిగిన RFP ని http://tsrtc.telangana.gov.in నుండి డౌన్‌లోడ్ చేసుకొనగలరు.

DIPR.No.11046-PP/CL/Advt/1/2022-23 తేది: 06.01.2023 సం/-. చీఫ్ ఇంజినీర్ (ఐటి), టి.ఎస్.ఆర్.టి.సి, హైదరాబాద్-20.

**GREATER VISAKHAPATNAM MUNICIPAL CORPORATION**

❖Tender Notice No : 06/2022-23/SE(PL&C)/EE (PL&C)/GVMC, Dt:30-12-2022 (Item-1 to 4)
❖Number of Works : 04, **Value of Work:** Rs.5,36,11,486/-
❖Downloading Dt : 30-12-2022 @ 10.00 PM, **Closing Date:**19-01-2023 @3.30PM
❖Further details at : http://www.apeprocurement.gov.in
O/o the EE (PL&C), GVMC. Cell No.8501949467

Sd/- **For Commissioner GVMC**

వార్త

ప్రదేశం, పరిస్థితులు గాక, మనసు ఒక్కటే మానవునికి ఆనందాన్ని కాని, బాధలను కాని తెస్తుంది.

-లా ఎస్ట్రేంజ్

# వెట్టిచాకిరిలో రక్షక భటులు!

అవాంఛనీయ సంఘటనలు జరిగినప్పుడు భూమ్యాకాశాలు దద్దరిల్లేటట్లు ఆవేశాలు, ఆవేదనతో ఆందోళనకు నడుం కట్టడం, ఆ తర్వాత మరిచిపోవడం సర్వసాధారణమైంది. అలాంటి సంఘటనలపై పాలకులు నిర్మాణాత్మకంగా వ్యవహరించకుండా ఏదో వాచావాత్సల్యం చూపి పెద్దపెద్ద ప్రకటనలు చేయడం,దర్యాప్తులకు ఆదేశించడం, విచారణ పేరుతో కాలంగడిపి ఆ తర్వాత ఆ నివేదికలను అటకెక్కించడం మామూలుగా మారింది.ఇదేదో కేంద్రంలో ఎన్డీయే ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాతనో,అటు ఆంధ్రప్రదేశ్ వైస్సార్సీపీ, ఇటు తెలంగాణలో టీఆర్ఎస్ (బీఆర్ఎస్) అధికారంలోకి వచ్చిన తర్వాతనో ప్రారంభమైందని చెప్పడం లేదు. ఇది ఏనాటి నుంచో కొనసాగుతున్నది. ఎన్నో విచారణ కమిటీల నివేదికలు వెలుగు చూడకుండానే మిగిలిపోతున్నాయి. అందుకే కొన్ని దురాచారాలు నిరాటంకంగా కొనసాగుతున్నాయి. అందుకు పోలీసుశాఖలో దశాబ్దాల తరబడి సాగుతున్న వెట్టిచాకిరికి సజీవ సాక్ష్యంగా చెప్పొచ్చు. ఆర్డర్లీ వ్యవస్థ అన్నా, మరే పేరుతో పిలిచినా ఎంతో కాలంగా ఈ దుస్సంప్రదాయం వర్ధిల్లుతూనే ఉన్నది. 1857నాటిప్రథమ స్వాతంత్ర్య సంగ్రామం తర్వాత భారత్‌పై తమ పట్టును మరింత విధించేందుకు నాటి ఆంగ్లేయులు 1861లో భారత్ పోలీసు చట్టాన్ని ప్రవేశపెట్టారు. నేటికీ అదే అమలవుతోంది. ఆ చట్టప్రకారం పోలీసు ఉన్నతాధికారులకు సహకరించేందుకు అప్పట్లో ఆర్డర్లీ వ్యవస్థను బ్రిటిష్ ప్రభుత్వం ప్రవేశపెట్టింది. ఇన్ని దశాబ్దాలు గడిచినా ఆ చట్టాన్ని ఏదోఒక రూపంలో కొనసాగిస్తూనే ఉన్నారు. దేశమంతా ఈ వ్యవస్థ కొనసాగుతూనే ఉంది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ఎన్నోసార్లు ఈ విషయం పాలకుల దృష్టికి వచ్చింది. 1979లో ఆనాటి ముఖ్యమంత్రి మర్రిచెన్నారెడ్డి ఈ విషయాన్ని తీవ్రంగా పరిగణించి ఈ వ్యవస్థను రద్దు చేస్తూ సెప్టెంబరు 19న జీవోనెం.612 ద్వారా ఉత్తర్వులు జారీ చేశారు. ప్రత్యామ్నాయంగా ఈ ఆర్డర్లీ వ్యవస్థను ఉపయోగించుకుంటున్న అధికారులకు కాంపెన్సెటరీ అలవెన్సుకింద రూ.125 నుండి రూ.150 అదనంగా చెల్లించాలని ఆదేశించారు. అయితే ఒకటి, రెండు నెలలు తాత్కాలికంగా ఈ వ్యవస్థ ఆగిపోయినా ఆ తర్వాత యధావిధిగా కొనసాగించారు. అటు ప్రభుత్వం ఇచ్చే కాంపెన్సెటరీ అలవెన్సు తీసుకుంటూనే మరోకపక్క ఆర్డర్లీని నియమించుకోవడంతో అటు డబ్బుపోతున్నది, ఇటు ఆ వ్యవస్థను నియంత్రిం చలేకపోవడంతో 1988 అక్టోబరు 31న కాంపెన్సెటరీ అలవెన్సును నిలిపివేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. అలవెన్సును రద్దు చేయడంతో ఆర్డర్లీలను నియమించు కునేందుకు గ్రీన్‌సిగ్నల్ ఇచ్చినట్లయింది. దీంతో ఈ వ్యవస్థ విచ్చలవిడిగా పెరిగిపోయింది. ఇందువల్ల పోలీసు కానిస్టేబుళ్లు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటు న్నారనే విషయం 2004లో ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి దృష్టికి రావడంతో ఆయన తీవ్రంగా స్పందించి రద్దుకు చర్యలు తీసుకుంటున్నట్లు ప్రకటించారు. అయినా అది ఆచరణరూపం దాల్చలేదు. సాయుధ దళాల్లో పనిచేసే వారిని ఆర్డర్లీగా నియమించుకోవాలని నిబంధనలు ఉన్నా సివిల్ పోలీసు కానిస్టేబుళ్లను కూడా కొన్ని రాష్ట్రాల్లో వినియోగించుకుంటున్నారు.2005లో రెండో పరిపాలన సంస్కరణలసంఘం, 2008 మరోవేతన సవరణసంఘం సైతం దాన్ని రూపుమాపాలని సూచించాయి. 2009లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ఆర్డర్లీగా పనిచేస్తున్న కానిస్టేబుల్ మురళీనాథ్ అనుమానాస్పద మరణం తర్వాత వ్యవస్థరద్దుపై డిమాండ్లు ఊపందుకున్నాయి.అదే యేడాది ఎపి ప్రభుత్వం ఆర్డర్లీ వ్యవస్థను ఎత్తివేసింది. 2013లో అప్పటి రాజ్యసభ సభ్యులు వెంకయ్యనాయుడు నేతృత్వంలో పార్లమెంటరీ స్థాయీ సంఘం కూడా ఆర్డర్లీ వ్యవస్థను రద్దు చేయాలని అభిప్రాయపడింది. కేరళ,కర్ణాటక, తదితర రాష్ట్రాల్లో ఆర్డర్లీ వ్యవస్థను రద్దుచేస్తూ గతంలో ఉత్తర్వులు వెలువడ్డాయి. తమిళనాడు ప్రభుత్వం 1979లోనే ఆర్డర్లీ వ్యవస్థ రద్దుకు ఉత్తర్వులు జారీ చేసినా కొనసాగిం చడం పట్ల మద్రాసు హైకోర్టు ఇటీవల ఆగ్రహంవ్యక్తం చేసింది. మాజీ పోలీసు అధికారి మాణిక్యవేల్ దాఖలు చేసిన ప్రజాప్రయోజనాల వ్యాజ్యంపై విచారణ సందర్భంగా నాలుగునెలల్లో ఆర్డర్లీ వ్యవస్థను పూర్తిగా రద్దు చేయాలని ఆదేశించింది. ఇలా ఎన్నిసార్లు పాలకులు పదేపదే ప్రకటించినా,అధికారులను హెచ్చరించినా ఆర్డర్లీవ్యవస్థమాత్రం దూరం కాలేదు.గతంలో ఉన్నత చదువులు చదివినవారు ఈ కానిస్టేబుల్ ఉద్యోగానికి ఇష్టపడేవారు కాదు.ప్రస్తుతం నిరుద్యోగ రక్కసి ప్రబలి జీవనాధారం లేక ఇదే పదివేలు అనుకుంటూ కానిస్టేబుల్ ఉద్యోగాలకు డిగ్రీ చదివినవారే కాదు పోస్టుగ్రాడ్యుయేషన్ అభ్యసించిన వారు కూడా క్యూలు కడుతున్నారు. అటువంటి వారితో ఇంటి పనులు చేయించడం ఎంతవరకు సమంజసమో ఆలోచించాలి. లక్షలాది రూపాయలు ప్రజాధనం వెచ్చించడమే కాకుండా ఆయుధాల వినియోగం, శాంతిభద్రతల పరిరక్షణ విషయంలో పూర్తిశిక్షణ ఇచ్చి సంఘవిద్రోహ శక్తులపై తుపాకులు ఎక్కుపెట్టాల్సిన చేతులతో ఇంటి పనులు చేయించడం ఎంతవరకు న్యాయమోపెద్దలు మనసుపెట్టి ఆలోచించాలి. అంతచదువు చదివి ప్రభుత్వ ఉద్యోగం చేస్తున్నవారు ఆత్మాభిమానం చంపుకొని ఇలాంటి పనులు చేయాల్సిరావడంతో వారు పడుతున్న మనోవేదన అంతా ఇంతా కాదు.ఆర్డర్లీ అనే పేరుతో అన్నిశాఖల్లో లేకపోయినా ఇది ఏరూపంలో, ఏ శాఖలో ఉన్నా కూకటివేళ్లతో పెరికి వేయాలి. వారూ ప్రభుత్వ ఉద్యోగులే, సాటిమానవులు అన్న విషయం ఎప్పుడూ విస్మరించరాదు. అందరిలాగా వారికీ ఆత్మగౌరవం ఉంటుంది. దానికి భంగం కలగకుండా కాపాడుకునే అవకాశం కల్పించాల్సిన బాధ్యత పాలకుల కనీస కర్తవ్యం.

పువ్వును కాని, సీతాకోక చిలుకను గాని రూపాన్ని బట్టి నిర్ణయించు. కాని మనిషి విషయంలో మాత్రం అలా చేయకు.



రవీంద్రనాథ్ ఠాగూర్

గతాన్ని సమీక్షించుకొనని వాడు, వర్తమానాన్ని ఆలోచించని వాడు, భవిష్యత్తుపై ఆశ లేనివాడు మనిషిగా మనలేడు.



పింట్రో

## ప్రజావాక్కు

### బాల్యాన్ని చిదిమేస్తున్న కేన్సర్

మనదేశంలో చాపకింద నీరులా కేన్సర్ భూతం విస్తరిస్తుండడంఆందోళనకర పరిణామం.ఈవిషయంలో భారత ప్రభుత్వం మరింత క్రియాశీలకంగా వ్యవహరించాలని ప్రపంచ ఆరోగ్య సంస్థ ప్రభుత్వానికి గట్టి హెచ్చరికలు జారీ చేసింది. ఒకప్పుడు గొప్పింట్లో కనిపించే కేన్సర్ భూతం ఇప్పుడు పేద, ధనిక, పట్టణ, గ్రామీణ ప్రాంతాలనే బేధం లేకుండా బాల్యాన్ని కూడా మింగేస్తోంది. లుకేమియా,మెదడుకేన్సర్, లింఫోమా, న్యూరోబ్లాస్టోమా,విల్మ్స్ ట్యూమర్ వంటికేన్సర్లు చిన్నారులను నులిపెడుతున్నాయి.బలహీన ఆరోగ్యవ్యవస్థ కలిగినతక్కువ, మధ్య ఆదాయ దేశాల్లోనే బాల్య కేన్సర్ల భారం అధికంగా ఉంది. మనదేశంలో మొత్తం కేన్సర్ కేసుల్లో 1.6 నుంచి 4.8 శాతం వరకుపదిహేనేళ్ల కంటే తక్కువవయస్సు పిల్లల్లో కనిపిస్తోంది. ప్రతి యేటా సుమారు 75వేల మంది పిల్లలు కేన్సర్‌కు గురవుతున్నట్లు ప్రపంచఆరోగ్య సంస్థ తెలిపింది. సరైన అవగాహన, నాణ్యమైన ఆరోగ్య సంరక్షణ ద్వారా కేన్సర్ సమస్యని అధిగమించవచ్చని అయితే ఈ దిశగా ప్రభుత్వాలు, స్వచ్ఛంద సంస్థలు మరింత క్రియాశీలకంగా వ్యవహరించాలని ఆరోగ్య నిపుణులు తెలియచేస్తున్నారు.

-సి.హెచ్.ప్రతాప్, శ్రీకాకుళం

### ఖాళీపోస్టుల భర్తీ ఎప్పుడు?

తెలంగాణలో కొలువులు పుష్కలం, వందలాది పోస్టులకు నాలుగు నోటిఫికేషన్‌లు అని పతాక శీర్షికలో వార్త వెలువడింది. సంతోషమే.కొంచెం ఆలోచనచేస్తే ఇప్పుడున్న ప్రభుత్వ సిబ్బంది మొత్తానికి నెల మొదటి రోజు వేతనం చెల్లించే స్తోమత ప్రభుత్వం ఎప్పుడో కోల్పోయింది. ప్రతిపక్షాలు సైతం ఈ పోస్టులు ఎప్పటినుంచి ఖాళీగాఉన్నాయో తెల్పమని అడిగే విజ్ఞత వారి మేధస్సుకు అందడం లేదు. పదవీ విరమణ చేస్తే ఉద్యోగికి చెల్లించాల్సివచ్చే కోట్ల రూపాయలు, పదవీ విరమణ తాలూకు పైకం చెల్లించే స్తోమత లేకనే విరమణ వయసును ప్రభుత్వం పెంచేసింది.

-వి.ఆర్.ఆర్.ఎ.రాజు, హైదరాబాద్

### కేసుల పరిష్కారం ఎప్పుడు?

ప్రజాప్రతినిధుల అవినీతిబాగోతాలు,వారిపై కేంద్ర దర్యాప్తు,నిఘా సంస్థలఅభియోగాల నమోదు నిత్యం మీడియాలో వస్తున్నాయి. అయినా, దశాబ్దాలు గడిచినా, కేసులు పరిష్కారం కావడంలేదు. పరిస్థితి ఎక్కడి వరకు వచ్చిందంటే ఇలాఅవినీతికి పాల్పడి,అభియోగాలను ఎదుర్కొంటున్న వారుచట్టానికి భయపడడంలేదు.నిజానికి ఇది మన ప్రజాస్వామ్యవ్యవస్థకు ప్రమాదకర హెచ్చరికని చెప్పాలి.

-జి.అరవింద్, జగిత్యాలజిల్లా

### ప్రతిపక్షాలది గురివింద గింజ నైజం

టిఆర్ఎస్ స్థాపించిన మొదట్లో కెసిఆర్‌పై ఎన్నో విమర్శలు చేశాయి ప్రతిపక్షాలు.ఒక్కోడని,బలంలేనోడని టిఆర్ఎస్ పార్టీతో తెలంగాణ సాధించడం ఆయనవల్ల కాదని, తోకముడిచి వెనక్కిపోవలసిందేనని.టిఆర్ఎస్‌లో తెలంగాణసాధించి ముఖ్యమంత్రి అయ్యాక కూడా కెసిఆర్‌ను విమర్శిస్తున్నాయి. ఆ విమర్శలు ఇంకా కొనసాగుతూనే ఉన్నాయి. టిఆర్ఎస్‌ను బిఆర్ఎస్‌గా మార్చాక దానిపై విమర్శలు గుప్పిస్తున్నాయి ప్రతిపక్షపార్టీలు. భారత రాష్ట్రసమితి కాదని బందిపోట్ల రాష్ట్రసమితి అని ఒకరు, బిఆర్ఎస్‌తో కెసిఆర్ విఆర్ఎస్ తీసుకోక తప్పదని మరొకరు. ప్రజలను వంచించడానికే బిఆర్ఎస్ అని ఇంకొకరు. తెలంగాణనే పాలించలేని కెసిఆర్ దేశాన్ని ఎలా పాలిస్తారని ఇలా ఎన్నో విమర్శలు. ప్రతిపక్షాలన్నీ ఏకమై ముకుమ్మడిగా కెసిఆర్‌పై విమర్శల దాడి చేస్తున్నాయి. ఈ విమర్శలకు ప్రజలే తగిన సమాధానం చెబుతారు.

-మిథునం, హైదరాబాద్

### దీనావస్థ ప్రజలదే

చంద్రబాబు దీనావస్థ అంటూ కొంత మంది వెకిలి వ్యాఖ్యలు చేయడం సరికాదు. నిజానికి దీనావస్థ ప్రజలదే చంద్రబాబుకి అధికారం పోతే ఆయనకు వచ్చిన నష్టం ఏమీ లేదు. తెలుగు రాష్ట్రాలు అభివృద్ధి చెందాయంటే అది చంద్రబాబు కృషి మాత్రమే. ఆ వాస్తవం గ్రహించిన ప్రజలు ఇప్పుడు ఆయనకు బ్రహ్మరథం పడుతున్నారు. నగరాల్లో కూర్చుని చంద్రబాబుపై వెకిలి వ్యాఖ్యలు చేస్తున్నవారికి శునకానందం. గ్రామాల్లో రైతులు, పట్టణాల్లో ఉద్యోగుల బాధలు వర్ణనాతీతం. మహిళలకు రక్షణ లేదు. యువతకు ఉద్యోగాలు లేవు. నిజానికి దీనావస్థ ప్రజలదే. చంద్రబాబుది కాదు.

-జి.రామకృష్ణ, ఏలూరు, ఏలూరుజిల్లా

### మెరుగైన సేవలు అందించాలి

తపాలశాఖ మరిన్ని మెరుగైన సేవలు ప్రజలకు అందించాల్సినఅవసరం చాలాఉంది. 75సంవత్సరాల స్వాతంత్ర్య భారతదేశంలో చాలా పోస్టాఫీసుల్లో ఇప్పటివరకు మెరుగైన మౌలిక వసతులు కల్పించకపోవడం విచారకరం. చాలా పోస్టు ఆఫీసులలో మనియార్డర్, రిజిస్టర్‌పోస్టు, రిజిస్టర్ పార్సిల్ చేసే సౌకర్యం లేదు. మండల కేంద్రాలలో ఉండే పోస్టాఫీసులలో కూడా సౌకర్యాలు లేవు. ఈ కారణంతో చాలామంది ప్రైవేట్ కొరియర్‌లవైపు మొగ్గుచూపుతున్నారు. తపాల కార్యాలయాలను పూర్తిస్థాయిలో అన్నివిధాలా కంప్యూటరీకరించడానికి అధికారులు చర్యలు తీసుకోవాలి.

-షేక్ అస్లాం షరీఫ్, శాంతినగర్

**ఎడిట్ పేజీకి..** ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# గ్రామస్వరాజ్యం వట్టిమాటే!

**ప్రజా ఒత్తిడి తట్టుకోలేక వడ్డీకి అప్పుతెచ్చి పనులుచేసి అవితీర్చే మార్గం లేక ఆత్మహత్యలు చేసుకొన్న సంఘటనలు కూడా చోటు చేసుకొన్నాయి. తాజాగా కేంద్రం తమకు పంపిన నిధులను తమకు తక్షణం ఇవ్వాలంటూ సర్పంచులు రోడ్లెక్కాల్సిన పరిస్థితులు ఏర్పడ్డాయి. ఇక ఆంధ్రప్రదేశ్‌లో అయితే సర్పంచుల పరిస్థితి మరింత దారుణంగా ఉంది. గ్రామ వలంటీర్ల వ్యవస్థ ప్రజలకు కొంత మేరకు ఉపయోగపడుతున్నాదేమోకానీ సర్పంచులను మాత్రం ఉత్సవ విగ్రహాలుగా మార్చేసింది. రాష్ట్రాలకు మరిన్ని అధికారాలు కావాలని,చట్ట ప్రకారం తమకు ఇవ్వాల్సిన నిధులు ఇవ్వాలని కేంద్రంపై గావుకేకలు పెట్టే రాష్ట్రాల అధినేతలు, స్థానిక సంస్థలకు చట్ట ప్రకారం ఇవ్వాల్సిన నిధులు, అధికారాలు ఇవ్వడానికి వెనుకాడడం ఎంతవరకు సమంజసమో ఆత్మపరిశీలన చేసుకోవాలి.**

దామెర్ల సాయిబాబ

మొక్కులు, కానుకలు, దక్షిణతాంబూలాలు అన్నీ సమర్పించుకున్న తర్వాత కూడా దైవం కోరిన వరాలు ఇవ్వకపోతే, కోరికలు తీర్చకపోతేపోయావు, తాము చెల్లించిన కానుకలు, దక్షిణలు తిరిగి ఇవ్వాలంటూ 'మాదన్నమాకీ రాజన్నదేవుడా...' అంటూ భక్తులు వేములవాడలోని రాజరాజేశ్వరి స్వామిని వేడుకోవడం అనాదిగా వస్తున్న సంప్రదాయం. భక్తులు సమర్పించిన కానుకలు చెల్లించడానికి ఆయన దగ్గర లక్ష్మీ ఉండదుకనుక ఏదో ఒక వరం ఇచ్చి పంపుతారనేది భక్తుల ప్రగాఢవిశ్వాసం. ప్రజాస్వామ్య వ్యవస్థకు మూలస్తంభాలైన స్థానిక సంస్థల ప్రతినిధుల (సర్పంచుల) పరిస్థితి అందుకు అద్దంపడుతున్నది. పంచాయతీలకు నిధులు,విధులు ఇస్తాం, చట్టాలు తెచ్చాం, తెస్తున్నాం, స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుండి పాలకులు ప్రకటనల మీద ప్రకటనలు గుప్పిస్తూనే ఉన్నారు. కొత్త అధికారాల మాట దేవుడెరుగు ఉన్న అధికారాలకే ఎసరు పెడుతున్నారు. కేంద్రం ఇచ్చిన నిధులకు కూడా మోకాలొడ్డుతున్నారు. అందుకే అయ్యా మాకేమీ కొత్త చట్టాలు చేసి అదనంగా అధికారాలు, నిధులు ఇవ్వాల్సిన అవసరం లేదు. రాజ్యాంగసవరణ ద్వారా కల్పించిన ముప్ఫై తొమ్మిది ప్రభుత్వ శాఖలను గ్రామస్థాయిలో తమకు అప్పగించి కేద్రం ఇచ్చే నిధులు దారిమళ్లించకుండా ఉంటే అదే పదివేలు అని వారు ఎంతోకాలంగా వేడుకుంటున్నారు. ఇప్పటివరకు రాజ్యాంగం కల్పించిన 29 అధికరణల్లో కేవలం 13 మాత్రమే ఇచ్చారు. ఆ 13కూడా అధికశాతం కాగితాలకే పరిమితం చేశారు. మహాత్ముడు ప్రవచించిన గ్రామస్వరాజ్యం లక్ష్యంలో స్థానిక సంస్థల పటిష్టత అన్నది ఒక ముఖ్య అంశం. భారత రాజ్యాంగంలో కూడా స్థానిక సంస్థలకు అవసరమైన అధికారాలు,నిధులు ఇవ్వడానికి ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని స్పష్టంగా సూచించారు. నిధులు, విధులు అప్పగించడంలో ఈపార్టీ, ఆపార్టీ అని కాదు. ఎవరు అధికారంలో ఉన్నా మోకాలొడ్డుతూనే ఉన్నారు. తెలంగాణ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత 2018లో కొత్తచట్టానికి రూపకల్పన చేశారు. స్థానిక సంస్థల రూపురేఖలే మారిపోతాయని, స్థానిక సంస్థల ప్రతినిధులకు చట్టప్రకారం ఇవ్వాల్సిన అధికారాలు ఇస్తున్నామని కూడా చెప్పారు. కానీ ఇప్పటికీ అమలుకు నోచుకోలేదనే చెప్పొచ్చు. వాస్తవంగా పంచాయతీరాజ్ వ్యవస్థకు తొలినాళ్లలో ఎన్నో అధికారాలు, నిధులు ఉండేవి. కానీ రానురాను ఒక వ్యూహం ప్రకారం స్థానిక సంస్థలను నిర్వీర్యం చేశారని చెప్పొచ్చు. అధికారంలో పార్టీలు మారినప్పుడు, చివరకు ముఖ్యమంత్రులు మారినప్పుడు పంచాయతీరాజ్ వ్యవస్థలో మార్పులు చేయడం ఆనవాయితీగా మారిపోయింది. పంచాయతీరాజ్ వ్యవస్థను మరింతపటిష్టం చేసేందుకే చర్యలు తీసుకుంటున్నట్లు చెప్తూనే మరోకపక్క సర్పంచులను ఉత్సవవిగ్రహాలుగా తయారు చేయడం ఏనాటి నుంచో ఆరంభమైంది. ఎన్నో కమిటీలు వేశారు. ఆ కమిటీలు దేశవ్యాప్తంగా పర్యటించి క్షేత్రస్థాయిలో పరిస్థితులను అధ్యయనం చేసి స్థానిక సంస్థలను బలోపేతం చేయాల్సిన అవసరాన్ని గుర్తించి స్పష్టమైన సిఫార్సులు చేశాయి. కానీ వాటిని అటకెక్కించారు.వాస్తవ పరిస్థితులను పరిశీలిస్తే పార్టీలతో ప్రమేయం లేకుండా పంచాయతీరాజ్ వ్యవస్థను అందరూ అంతోఇంతో పాడుపెట్టినవారే. తమ అధికారాలకు, ప్రాబల్యానికి దెబ్బతగులుతుందని భయమేఇందుకు కారణం. అన్నింటికంటే బాధాకరమైన విషయం ఏమిటంటే ఈ పంచాయతీరాజ్ వ్యవస్థ ద్వారానే రాజకీయ ప్రవేశంచేసి ఉన్నత స్థాయికి చేరిన కొందరునాయకులు కూడా పంచాయతీని నిర్వీర్యం చేసేందుకు ప్రయత్నించడం విచారకరం. వాస్తవానికి దేశంలోకానీ, తెలుగురాష్ట్రాల్లో కానీ పాత తరంలో సమర్థవంతంగా పేరు తెచ్చుకున్న నాయకుల్లో అధికశాతం పంచాయతీరాజ్ వ్యవస్థ నుంచి పైకి వచ్చినవారే. సర్పంచులుగా, సమితి అధ్యక్షులుగా, జిల్లాపరిషత్ అధ్యక్షులుగా పనిచేసినవారే. ప్రజాసమస్యలు, ముఖ్యంగా గ్రామీణ సమస్యల పట్ల మంచి అవగాహన ఉంటుంది. అప్పట్లో సర్పంచులకు,సమితి అధ్యక్షులకు విశేషమైన అధికారాలు ఉండేవి. రోడ్లు, విద్య, వైద్యం, ఒకటేమిటి గ్రామీణాభివృద్ధికి సంబంధించిన అన్ని కార్యక్రమాలు వారి పర్యవేక్షణలోనే జరిగేవి. ఆ శాఖలకు సంబంధించిన ఉద్యోగులు జీతభత్యాలు, బదలీలు, సర్వం సమితి అధ్యక్షుని పరిధిలోనే ఉండేవి. సమితి అధ్యక్షుడు అంటే ఆయన పరిధిలోని గ్రామాలకు సర్వంఆయనే అన్నట్టుగా ఉండేది. శాసనసభ్యులు ఉన్నా అప్పట్లో సమితి అధ్యక్షులకు ఉన్నవిలువ,

**ఒక్క మాట**

ప్రాబల్యం ఉండేదికాదు. అందుకే కొందరు నాయకులు రాష్ట్ర స్థాయిలో పదవులు ఇస్తామన్నా, చివరకు శాసనసభ్యుడిగా ఎంపిక చేసే అవకాశం వచ్చినా సమితి అధ్యక్షుని పదవిని వదిలిపెట్టేందుకు ఇష్టపడేవారుకాదు. తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం తర్వాత అలాంటి సంఘటనలు ఎన్నో ఎదురుకావడంతో అప్పటి ముఖ్యమంత్రి ఎన్టీరామారావు విస్తుపోయారు. పార్టీతరఫున శాసనసభకు పోటీ చేయాలని అనేక మంది ఉబలాటపడుతూ తెలుగు దేశం పార్టీ టిక్కెట్ కోసం తీవ్రమైనపోటీ ఉన్నతరుణంలో నల్గొండజిల్లా భువనగిరి సమితి అధ్యక్షుడుగా ఉన్న ఎలిమినేటి మాధవరెడ్డిని పిలిపించి శాసనసభ్యుడిగా పోటీ చేయమంటే సమితి అధ్యక్ష పదవిని వదిలి రాలేనని సున్నితంగా తిరస్కరించారు. స్థానిక సంస్థలు అనేవి ఇప్పటికిప్పుడు పుట్టుకొచ్చినవి కాదు. దాదాపు రెండువేల సంవత్సరాలకుపైగా చరిత్ర ఉంది. చంద్రగుప్తుడి కంటే ముందే గ్రామాలు, గ్రామవ్యవస్థ అమలులో ఉన్నట్లు ఆధారం ఉంది. అప్పుడు కూడా గ్రామసభలు ఉండేవి. సాధారణంగా గ్రామసభల నిర్ణయాలే అమలు చేసేవారు. వాటి నిర్ణయాలకు ఆనాటి రాజరికపు వ్యవస్థ ఎంతోప్రాముఖ్యత ఇచ్చేది. ప్రాచీన కాలం నుండి గ్రామవ్యవస్థ ఏదోఒక రూపంలో మనదేశంలో కొనసాగుతున్నది. 1882లో బ్రిటిష్ ప్రభుత్వ ప్రతినిధి లార్డ్‌రిప్పన్ స్థానిక సంస్థలకు ఒక ప్రతిపత్తిని కల్పించారు. స్వాతంత్ర్యం తర్వాత మన నేతలు కూడా ఆవైపు దృష్టిసారించారు. 1952లో మొదటి పంచవర్ష ప్రణాళికలో కేంద్రప్రభుత్వం కమ్యూనిటీ డెవలప్‌మెంట్ కార్యక్రమాలు ప్రారంభించింది. అవి ఏమేరకు అమలు అవుతున్నాయో, గ్రామీణులకు ఉపయోగపడుతున్నాయా? లేదా? వాటిని ప్రజలకు మరింత దగ్గర చేసేందుకు ఇంకా ఏమైనా మార్పులు అవసరమా? ఎలాంటి మార్పులు? తదితర అంశాలపై అధ్యయనం చేసేందుకు బలవంతరాయ్ మెహతా అధ్యక్షతన వేసిన కమిటీ 1958లో ఒక నివేదికను సమర్పించింది. గ్రామీణాభివృద్ధికి నిర్ణయాలు తీసుకునే అధికారాలు,స్వేచ్ఛ స్థానిక సంస్థలకే ఉండాలని, అవి మూడంచెల విధానంలో ఉంటే బాగుంటుందని స్పష్టమైన సూచనలు చేసింది. ఆ సూచనల మేరకే రాజస్థాన్, అప్పటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మూడంచెల విధానాన్ని ప్రవేశపెట్టాయి. 1964లో గ్రామపంచాయతీల చట్టాన్ని తీసుకువచ్చారు. ఆ తర్వాత ఎన్నో కమిటీలు, అధ్యయనాలు, నివేదికల పరంపర కొనసాగింది. ఇక దేశవ్యాప్తంగా ఒకేతరహా పంచాయతీరాజ్ వ్యవస్థ అమలులో ఉండాలన్న ఉద్దేశ్యంతో 73వ రాజ్యాంగ సవరణ బిల్లును పార్లమెంటు ఆమోదించింది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌కు సంబంధించి 1994 మే 30తేదీ నుండి ఈచట్టం అమలులోకి వచ్చింది. ఈ చట్టంప్రకారం రాష్ట్రంలో ఐదంచెల విధానాన్ని ప్రవేశపెట్టారు. ప్రాదేశిక నియోజకవర్గాలకు ఎంపిటీసీ లు,జెడ్పీటీసీలు అంటూ కొత్త పదవులు సృష్టించారు.ఈ ఐదంచెల విధానంవల్ల ఓవర్‌లాపింగ్ అవుతుందని, ఎంతమంది ఎన్ని రకాలుగా చెప్పినా ఆనాటి పాలకుల చెవికెక్కలేదు.వీరు ఎవరికి ప్రాతినిధ్యం వహిస్తారో, అసలు వారు ఏం చేయాలో, ప్రజలకే కాదు ఇప్పటికీ వారికే తెలియకుండా పోయింది. మరోకపక్క విద్యాకమిటీలు, సాగునీటి సంఘాలు, తదితర కమిటీలతో పంచాయతీలకు సమాంతరంగా ఏర్పాటు చేసి సర్పంచులను ఉత్సవవిగ్రహాలుగా మార్చారు. గ్రామాభివృద్ధికి శక్తివంచన లేకుండా కృషిచేయాలనే తపనతో వచ్చి సర్పంచులుగా ఎన్నికైన ఎందరో విద్యావంతులైన యువతీయువకులు క్షేత్రస్థాయిలో పరిస్థితులను చూసి నిరుత్సాహంతో నీరుగారిపోతున్నారు. ప్రజల సమస్యలను పరిష్కరించలేక, ముఖ్యంగా నిధులులేక, కేంద్రం ఇచ్చినా అవి తమకు అందక అడకత్తెరలో పోకచెక్కలా నలిగిపోతున్నారు. మరి కొందరు ప్రజా ఒత్తిడి తట్టుకోలేక వడ్డీకి అప్పుతెచ్చి పనులుచేసి అవితీర్చే మార్గం లేక ఆత్మహత్యలు చేసుకొన్న సంఘటనలు కూడా చోటు చేసుకొన్నాయి. తాజాగా కేంద్రం తమకు పంపిన నిధులను తమకు తక్షణం ఇవ్వాలంటూ సర్పంచులు రోడ్లెక్కాల్సిన పరిస్థితులు ఏర్పడ్డాయి. ఇక ఆంధ్రప్రదేశ్‌లో అయితే సర్పంచుల పరిస్థితి మరింత దారుణంగా ఉంది. గ్రామ వలంటీర్ల వ్యవస్థ ప్రజలకు కొంతమేరకు ఉపయోగపడుతున్నాదేమోకానీ సర్పంచులను మాత్రం ఉత్సవ విగ్రహాలుగా మార్చేసింది. రాష్ట్రాలకు మరిన్ని అధికారాలు కావాలని,చట్ట ప్రకారం తమకు ఇవ్వాల్సిన నిధులు ఇవ్వాలని కేంద్రంపై గావుకేకలు పెట్టే రాష్ట్రాల అధినేతలు, స్థానిక సంస్థలకు చట్ట ప్రకారం ఇవ్వాల్సిన నిధులు, అధికారాలు ఇవ్వడానికి వెనుకాడడం ఎంతవరకు సమంజసమో ఆత్మపరిశీలన చేసుకోవాలి. స్థానిక సంస్థల ప్రతినిధులు కొత్త చట్టాలు, కొత్త అధికారాలు, అదనపు నిధులు అడగడంలేదు. తమ చట్టం కల్పించిన అధికారాలతోపాటు నిధులు ఇవ్వాలని 'మాదన్నమాకీ రాజన్నదేవుడా' అంటూ ఆవేదనతో చేస్తున్న అభ్యర్థనలను పాలకులు అర్థం చేసుకోవాలి. ●

# మహిళా స్వేచ్ఛ కాగితాల్లోనేనా?

బి. లలితానంద ప్రసాద్

కాల ప్రవహంలో మరో సంవత్సరం గడిచిపోయింది. అదిమిగిల్చిన ముద్రలు మిగిలిపోతూనే ఉంటాయి. ఒక్కోసారి వీడకుండా వెన్నంటి పీడిస్తూనే ఉంటాయి. వాటిలో మరోసారి భయపెడుతున్న కరోనా -19, ఉక్రెయిన్,రష్యా యుద్ధం లాంటివి, వాటి పర్యవసానాలు. జపాన్, బ్రిటన్, అమెరికా లాంటి దేశాల్లో గత 40సంవత్సరాల్లో ఎన్నడూ లేనంత ద్రవ్యోల్బణం లాంటివి కీలకమైనవి. ఇవిగాక ఆయా దేశాల్లోని ప్రభుత్వాల నిర్వాహకాల వలన అక్కడి ప్రజలు పడే అవస్థ అంతా ఇంతా కాదు. ఇందుకు దాఖలాలు అనేకం. వీటిలో అత్యంత కీలకమైనది అఫ్ఘానిస్థాన్‌లో అక్కడి తాలిబన్ల పాలకుల కారణంగా మహిళలు ఎదుర్కొంటున్న వివక్షత మానవాళి అంతటినీ నివ్వెరపోయేలా చేస్తుంది. 2021లో అమెరికా అఫ్ఘాన్ నుండి అర్ధాంతర నిష్క్రమణ అనంతరం అధికారానికి వచ్చిన తాలిబన్లు మరింత ఆధునికంగా ఉండునట్లు వాగ్దానం గావించారు. కానీ అది ఏమీ జరగలేదు. ఆ ప్రకటన అనంతరం అక్కడ యువతులకు మూసిన ద్వారాలు, అన్ని దార్లకు అడ్డంకులు కల్పించే తాలిబన్లు అంతటా దర్శనమిచ్చారు. ఎందరో ఆశావాహులు అఫ్ఘాన్ విద్యావంతులు అమెరికా వెళ్లిన అనం తరం మిగిలిన వారు ఇప్పుడు ఎగిరిపోవడానికి సంసిద్ధులై ఉన్నారు. కానీ వారందరికీ వీసాలకు సంబంధించిన అడ్డంకులు ఎన్నో ఉన్నాయి. కాలానుగుణంగా ప్రతిఘటనలన్నీ గతంలో అణచివేశారు. ఈ యూనివర్సిటీ నిషేధాలు పునరుద్ధరింప లేనివిగా ఉన్నాయి. యూనివర్సిటీ అధ్యాపకుడు అక్టీవిస్ట్ హూయి రాఖ్ అదేరి బిబిసితో అన్న మాటల్లో ' అఫ్ఘాన్ మహిళలకు దేశం కాదు, అదొక పంజరం' అన్న మాటల్లో ఎంతో వాస్తవం దాగి ఉంది.తాలిబన్ల ఈ అసంబద్ధ కర్కశ నిర్ణయం ముస్లింలు మెజారిటీగా ఉన్న టర్కీ, సౌదీ, అరేబియాలలో ఖండించడం గమనార్హం. డిసెంబరు 24న తాలిబన్లు మరో తిరోగమనంలో అడుగు ముందుకేశారు. అక్కడి మహిళలు ప్రభుత్వేతర సంస్థలలో దేశంలోగాని, విదేశాల్లోగాని పనిచేయరాదని ప్రకటించారు. అఫ్ఘాన్‌లో తాలిబన్ల పాలన మధ్యయుగాల వైపు వేగవంతంగా అడుగులేస్తోంది. అక్కడ ప్రైవేట్ సంస్థల్లో మహిళలను నిషేధించడానికి కారణం అక్కడ కొందరు తల నుండి పాదాల వరకు బురకాలు ధరించలేదనేది సాకు. వారికి ఈ ఆదిమకాలం బంధనాల నుండి విముక్తి ఎప్పటికీ? అక్కడ వారి జీవితాలు ఏమైపోవాలి? సమాజంలో సగభాగమైన వారి నిర్వీర్యంగావిస్తే ఆ సమాజం ఏమైపోవాలి? మన స్త్రీవాద సాహితీవేత్తలు వారిని ఆకాశంలో అర్ధభాగంగా అభివర్ణిస్తుంటారు. నిజానికి వారు పూర్ణ ఆకాశమే. అలాంటి ఆకాశమంతా అక్కడ ఇప్పుడు పంజరంలో విలవిల్లాడుతుంటే గిలగిలాకొట్టుకుంటూ ఉంటే ప్రపంచం మొత్తం నివ్వెరపోయి చూస్తూ ఉంది. ప్రపంచమంతా ముక్తకంఠంతో వీటిని ఖండించడం వారికి సంఘీభావం తెలపడం ఈ నూతన సంవత్సరంలో ప్రతి ఒక్కరి కర్తవ్యం కావాలి. ఇలాంటివి అక్కడేకాదు ఎక్కడ, ఎవరు, ఏ రూపంలో మహిళా వివక్షతకు లేక ఇతర పలు రూపాల్లో వివక్షతలకు పాల్పడిన వారు ఎంతటి వారైనా ఏ మాత్రం క్షమార్హులుకారు. విజ్ఞత, వివేకం, విచక్షణ గలవారికి ఎవరికైనా ఒకే పని ఎవరు, ఎప్పుడు ఎక్కడ, ఏ రూపంలో అయినా ఒకరు చేస్తే మంచి మరొకరు చేస్తే చెడు ఏమాత్రం కాదు. ద్వంద్వ నీతులు, రీతులు, ప్రమాణాలు, కపటం, వంచన, దగా, మోసాలు, లాంటివన్నీ మానవాళి సమస్త సంక్షోభాలకు ముఖ్యకారణాలు. వీటిని సమైక్యంగా సమిష్టిగా వ్యతిరేకించ డమే మానవీయత. ఈ నూతన సంవత్సరంలో అలాంటి మానవీయత సర్వత్రా వెల్లివిరియాలి. అందుకు తగిన సమష్టి కార్యాచరణకు ఉపక్ర మించడం తక్షణ అవసరం. అది భవిష్యత్తు రక్షణ కవచం. ●

# ప్రత్యేక చట్టాలకు నోచుకోని ఆదివాసీలు



రామ కిష్టయ్య సంగన భట్ల

దేశంలో తమ హక్కుల సాధన కోసం ఆదివాసీ సమాజాలు ఉద్యమించిన సందర్భాలు అనేకం ఉన్నాయి. బ్రిటిష్ చట్టాలకు వ్యతిరేకంగా బిర్సా ముండా, సంతాల్‌లు, తిరుగుబాటు చేశారు.జల్ జంగల్, జమీన్ కోసం సాయుధ పోరాటాలు చేశారు. తమపై సాగుతున్న అన్నిరకాల దోపిడీ, పీడనలను ఎదిరించారు. అనేకసార్లు ఓటమి చెందినా తమ ఉనికే ప్రశ్నార్థకంగా మారుతున్న పరిస్థితులలో, తమ అస్తిత్వంకోసం అలుపెరుగని పోరాటాలు నేటికీ కొనసాగిస్తూనే ఉన్నారు. జీవన పోరాటంలో ఆరితేరిన వారు ఆదివాసీలు.వారు నివసించే ప్రాంతాలు పుష్కలమైన సహజ వనరులతో కళకళలాడుతుండేవి. సాటి మానవులుగా అనేక దేశాలలో వారికి తగిన గుర్తింపు, రక్షణ లేదు. ఆయా దేశాలలో కనీసపు చట్టాలు, హక్కులు కూడా లేవు. నాగరిక సమాజపు కొత్త పోకడలకు దూరంగా తమ కట్టు,బొట్టు, ఆచార వ్యవహారాలు, సంస్కృతి సంప్రదాలను కాపాడుకుంటూ తరతరాలుగా, భావి తరాలకు అందిస్తున్నారు. యేడాది పొడవునా వారు జరుపుకునే పండుగలు, వేడుకల్లో వారి సంస్కృతి ప్రతిబింబిస్తుంది. ప్రొఫెషనల్ అసిస్టెన్స్ ఫర్ డెవలప్‌మెంట్ యాక్షన్ ఏప్రిల్‌లో ప్రచురించిన స్టేటస్ ఆఫ్ ఆదివాసీ లైవ్లీహుడ్ రిపోర్టు 2021 ప్రకారం, భారతదేశంలోని ఆదివాసీ జనాభా ఆదివాసీయేతర జనాభాతో పోలిస్తే పేద జీవన ప్రమాణాలను కలిగి ఉంది. దేశజనాభాలో 8.6శాతం మంది షెడ్యూల్డ్ తెగలు ఉన్నారు.వారిలో ఎక్కువమంది కొండలు, అడవులు తెగలుగా వర్గీకరించబడ్డారు.ఆదివాసీలు ఒడిశా,మధ్యప్రదేశ్, ఛత్తీస్‌గఢ్,రాజస్థాన్, గుజరాత్, మహారాష్ట్ర,ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, బీహార్, జార్ఖండ్, పశ్చిమబెంగాల్, మిజోరం, అండమాన్ నికోబార్ దీవులలో ఎక్కువగా జీవిస్తున్నారు. రాజ్యాంగంలోని ఆర్టికల్ 244 ఆదివాసీ సంఘాలు అధికంగా నివసించే ప్రాంతాలను గుర్తించాలని రాష్ట్రాన్ని ఆదేశిస్తుంది. ఈ ప్రాంతాలలో వారిని, వారి గుర్తింపును పెంపొందించడానికి, వారిని అభివృద్ధిప్రక్రియలో ఏకీకృతం చేయాలని నిర్దేశిస్తుంది. ఆర్టికల్ 275 రాష్ట్రాలకు ఆర్థిక కేటాయింపులు చేయడానికి స్పష్టమైన నిబంధనలను చేస్తుంది.ఆర్టికల్ 275 కింద నిధులతో కేంద్ర మద్దతు ఉన్న గిరిజన ఉప ప్రణాళికలతోపాటు గిరిజన ప్రజల సంక్షేమాన్ని ప్రోత్సహించడానికి అనేక నిర్దిష్ట కార్యక్రమాలు రూపొందించి అమలు చేయబడ్డాయి. అయితే ఈ ప్రయత్నాల ఫలితాలపై చాలాతక్కువ సమాచారం అందుబాటులో ఉందని నివేదిక ఎత్తి చూపింది. మనదేశంలో సుమారు 600



ఆదివాసీ తెగలు గుర్తించబడ్డాయి. భారత రాజ్యాంగం వీరికి చట్టపరమైన రక్షణలుకల్పించింది.1874లోనే ప్రత్యేక షెడ్యూల్డ్ జిల్లాల చట్టం చేయబడింది. 1917లో ఆదివాసీ తెగల నివాస ప్రాంతాలలో ఉమ్మడి భూమి హక్కులు ఇవ్వబడ్డాయి. ఆదివాసీ తెగలకు అటవీ భూములపై హక్కులుకల్పిస్తూ 2006లో చట్టం చేయబడింది. చట్టంప్రకారం అటవీ భూమిపై ఆధారపడిజీవిస్తున్న ప్రతి గిరిజన కుటుంబానికి 10ఎకరాల వరకూ పట్టాఇవ్వవచ్చు. స్వాతంత్ర్యం వచ్చి 75 ఏళ్లు కావస్తున్నా ఆదివాసీ తెగలు తమ సంప్రదాయపు భూముల నుంచి అటవీప్రాంతం నుంచి నెట్టివేయబడుతున్నారు.అవిభక్త ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 1/70చట్టం అమలులోఉన్నది. గిరిజనుల సాంప్రదాయక భూములు గిరిజన తెగలకే దక్కాలి. గిరిజనేతరులకు షెడ్యూల్డ్ భూమిపై ఎట్టిహక్కు లేదు. ఉభయ తెలుగు రాష్ట్రాల్లో షెడ్యూల్డ్ ప్రాంతంలో 48 శాతం సంప్రదాయక గిరిజన భూములను గిరిజనేతరులు ఆక్రమించున్నారు.ఆదివాసీ తెగలవాయిద్య పరికరాలు,వారి నృత్యాలు ప్రభుత్వం ప్రోత్సాహం లేక అంతరించిపోతున్నాయి. ఆదివాసీ ప్రాంతాలలోకి పర్యాటకం ప్రవేశించాక ఆదివాసీ కళలు వ్యాపార సరుకులుగా మారిపోయాయి. స్వాతంత్ర్యం వచ్చి యేళ్లుగడుస్తున్నా అభివృద్ధికి నోచుకోని గిరిపల్లెలు నేడు ఉన్నాయి. విద్య, వైద్య, రవాణా విషయంలో గిరిజన గూడాలు, తండాల్లో నేటికీ ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. నడవడానికి రోడ్డు, తాగటానికినీటి సౌకర్యం కూడా లేని పల్లెలున్నాయి. ఇప్పటికీ పోడు భూముల సమస్య, అటవీ భూములకు పట్టాలు, ప్రభుత్వ అజమాయిషీ కాకుండా గ్రామసభల ద్వారా స్వయం పాలన, ఉద్దేశిత పీసాచట్టం అమలు కోసం గిరిజన ప్రాంతాల్లో ఆదివాసీ సంఘాలు పోరాటాలను కొనసాగిస్తూనే ఉన్నాయి.తెలంగాణలో కెసిఆర్ ప్రభుత్వం వీరిస్వయం పరిపాలనే లక్ష్యంగా ప్రత్యేక గ్రామపంచాయతీలు ఏర్పాటు చేసి ప్రత్యేక నిధులు కేటాయించింది కూడా. పోడు భూముల విషయంలోనూ ప్రత్యేక కార్యాచరణ ప్రణాళికను సిద్ధం చేస్తున్నది. పోడు చేసుకుంటున్న ఆదివాసీలపై, పోడు భూముల్లో ఆదివాసీలు వేసుకున్న గుడిసెలను అటవీశాఖ అధికారులు తొలగించడం, దాడులు చేయడం, తీవ్ర ఇబ్బందులకు గురి చేయడం, తమ గుడిసెలు తొలగించవద్దంటూ అధికారులను అడ్డుకునే ప్రయత్నం చేయడం అక్కడక్కడా చోటు చేసుకుంటున్నాయి. 1/70 పీసా, అటవీ హక్కుల చట్టం అమలు చేయాలని, ఏజెన్సీలో భూదురాక్రమణపై కమిటీ వేయాలని, ఏజెన్సీ ప్రాంతాన్ని ఒక యూనిట్‌గా కలిపి స్వయం పాలన కల్పించాలని, ట్రైబల్ సబ్ ప్లాన్ నిధులు సంపూర్ణంగా ఆదివాసీలకే కేటాయించాలని,గొండు, కోయ వారికి పదో తరగతి వరకు వారి మాతృభాషలోనే బోధన చేయాలని, జి.ఒ.నెం.3ని అమలు చేయాలని ఆదివాసీలు చేసే డిమాండ్ల పరిష్కారం కోసం ప్రభుత్వం కృషిచేస్తూ గిరిజన అభివృద్ధికి ఇతోధిక సంక్షేమ కార్యక్రమాల అమలు అనివార్యంగా, అత్యవసరంగా చేయాల్సి ఉంది. ●

7-1Pg5 exH:Layout 1 1/7/23 12:47 AM Page 1



# ఉక్రెయిన్‌పై 36 గంటల పాటు కాల్పులు జరపొద్దు: పుతిన్

**మాస్కో, జనవరి 6:** రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ కీలక ప్రకటన చేశారు. రష్యాలో క్రిస్మస్ వేడుకల నేపథ్యంలో ఉక్రెయిన్‌లో తాత్కాలిక కాల్పుల విరమణ పాటించాలని తన సైన్యానికి ఆదేశాలు జారీచేశారు. రష్యా ఆధ్యాత్మిక గురువు పాట్రియార్క్ కిరిల్ విజ్ఞప్తిని పరిగణనలోకి తీసుకుని స్థానిక కాలమానం ప్రకారం జనవరి 6న మధ్యాహ్నం 12 గంటల నుంచి జనవరి 7న అర్ధరాత్రి 12 గంటల వరకు అంటే సుమారు 36 గంటల పాటు కాల్పుల విరమణ పాటించాలని రష్యా రక్షణ మంత్రిని పుతిన్ ఆదేశించారు. ప్రపంచంలోని అనేక దేశాల్లో డిసెంబరు 25నే క్రిస్మస్ వేడుకలు జరగ్గా, రష్యాలో తేదీ భిన్నంగా ఉండడం వల్ల క్రిస్మస్ వేడుకలు ఇప్పుడు జరుగుతాయి. రష్యాతో పాటు ఉక్రెయిన్‌లోనూ కొంత మంది జనవరి 7న ఆర్థడాక్స్ క్రిస్మస్ వేడుకలు జరుపుకుంటారు. ఈ క్రమంలోనే యుద్ధానికి తాత్కాలిక విరామం ఇచ్చారు రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్. కాగా ఉక్రెయిన్ యుద్ధం ముగింపు దిశగా చర్చల విషయంలో రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ తన ప్రతిపాదనలు పునరుద్ఘాటించారు. ఉక్రెయిన్‌లో తాము స్వాధీనం చేసుకున్న భూభాగాలను రష్యాలో అంతర్భాగమని అంగీకరిస్తే ఆ దేశంతో చర్చలకు సిద్ధమని స్పష్టం చేశారు. టర్కీ అధ్యక్షుడు ఎర్డోగన్‌తో ఫోన్లో సంభాషన సందర్భంగా పుతిన్ ఈ విషయాన్ని వెల్లడించినట్లు క్రెమ్లిన్ పేర్కొంది. అంతేకాకుండా అమెరికాతోపాటు పశ్చిమ దేశాల ఆయుధ సాయంపైనా పుతిన్ ఆగ్రహం వ్యక్తం చేసినట్లు తెలిపింది. అయితే ఉక్రెయిన్ మాత్రం రష్యాకు తగిన గుణపాఠం చెప్పేందుకే మొగ్గుచూపుతోంది. ఇంత నష్టం జరిగిన తర్వాత తాము వెనక్కి తగ్గే ప్రసక్తే లేదని చెబుతోంది. ఉక్రెయిన్‌కు అమెరికాతో పాటు యూరప్ దేశాలు మద్దతుగా నిలుస్తున్న విషయం విదితమే. అమెరికా పంపిన ఆయుధాలు, క్షిపణులతో ఉక్రెయిన్, రష్యా దళాలపై విరుచుకుపడుతోంది. అంతేకాకుండా రష్యా ఆక్రమించిన తమ ప్రాంతాలను తిరిగి దక్కించుకునేందుకు పోరాటం చేస్తోంది.



# వచ్చే యేడాదే అయోధ్య రామమందిరం

## కేంద్ర హోం మంత్రి అమిత్ షా





**న్యూఢిల్లీ, జనవరి6:** అయోధ్య రామ మందిరం ప్రారంభోత్సవ తేదీని కేంద్ర హోం మంత్రి అమిత్ షా ప్రకటించారు. వచ్చే ఏడాది జనవరి1న రామమందిరాన్ని ప్రారంభిస్తామని ఆయన ప్రకటించారు. అంటే సరిగ్గా ఏడాది లోపే అయోధ్యలో శ్రీరాముడు భక్తులకు దర్శనం ఇవ్వనున్నాడన్న మాట. త్వరలో ఎన్నికలు జరగనున్న త్రిపురలో నిర్వహించిన ఓ సభలో ప్రసంగించిన అమిత్ షా ఈ ప్రకటన చేశారు. రామాలయ నిర్మాణాన్ని కాంగ్రెస్, సిపిఐ అడ్డుకున్నాయని ఆయన ఆరోపించారు. అయోధ్య అంశాన్ని కోర్టు పరిధిలో సుదీర్ఘకాలం ఉండేలా చేశాయన్నారు. అయోధ్యలో రామమందిర నిర్మాణాన్నికి సుప్రీం కోర్టు అనుమతి ఇవ్వడంతో ప్రధాని మోడీ ఆలయ నిర్మాణాన్ని ప్రారంభించారని అమిత్ షా గుర్తుచేశారు. రాహుల్ బాబా విను 2024 జనవరి 1 నాటికి అయోధ్యలోని రామ మందిరం సిద్ధం అవుతుంది అని రాహుల్ గాంధీని ఉద్దేశించి హోంమంత్రి వ్యాఖ్యానించారు. అయోధ్యలో రామ మందిరం నిర్మిస్తోన్న ప్రదేశాన్ని రాముడి జన్మభూమిగా హిందువులు భావిస్తారు. ఇక్కడ రామాలయం ఉండేదని దాని స్థానంలో 16 వ శతాబ్దంలో మసీదు నిర్మించారని భావిస్తారు. 500 ఏళ్ల చరిత్ర ఉన్న బాబ్రీ మసీదు 1992లో కూల్చివేతకు గురైంది. అప్పటి నుంచి ఈ స్థలం ఎవరికి చెందుతుందనే విషయమై వివాదం నడిచింది. ఇక్కడ రామ మందిరం నిర్మిస్తామని మూడు దశాబ్దాలుగా బిజెపి ఎన్నికల సమయంలో హామీ ఇస్తోంది. దాదాపు ప్రతి ఎన్నికల్లోనూ ఇదే అంశాన్ని ప్రధానంగా ప్రస్తావిస్తోంది. 2019 నవంబర్ 9న అయోధ్య వివాదంపై సుప్రీంకోర్టు తుది తీర్పును వెలువరించింది. వివాదాస్పద 2.77 ఎకరాల భూమిని రామాలయం నిర్మించడానికి వీలుగా ట్రస్ట్‌కు అప్పగించాలని ప్రభుత్వాన్ని న్యాయస్థానం ఆదేశించింది. ప్రత్యామ్నాయంగా మసీదు నిర్మాణం కోసం ఉత్తరప్రదేశ్ వక్ఫ్‌బోర్డుకు మరో చోట స్థలం కేటాయించాలని తీర్పు వెలువరించింది. ఆలయ నిర్మాణానికి అడ్డంకులు తొలగిపోవడంతో 2020 ఆగస్టులో అయోధ్య రామ మందిర నిర్మాణానికి ప్రధాని మోడీ శంకుస్థాపన చేశారు. 2024 ఆరంభంలో రామమందిరం ప్రారంభమయితే బిజెపికి సార్వత్రిక ఎన్నికల్లో అయోధ్య రామజన్మభూమి అంశం ఉపయోగపడుతుంది. పదకొండు రాష్ట్రాల పర్యటనలో ఉన్న అమిత్ షా ముందుగా త్రిపురలో పర్యటిస్తున్నారు. త్రతిపురలో పార్టీ తొలి ఎన్నికల రథయాత్రను ఆయన ప్రారంభించారు. త్రిపుర బిజెపి ప్రభుత్వం 84 అంశాల రిపోర్ట్ కార్డ్‌ను ప్రకటించింది. మరుసటి రోజే షా రథయాత్రను ప్రారంభించారు. ప్రధాని మోడీ చేతుల్లో దేశం క్షేమంగా ఉందన్న అమిత్ షా కాశ్మీర్‌లోని పుల్వామాలో ఉగ్రదాడి జరిగిన పదిరోజుల తర్వాత భారత సైనికులు పాకిస్థాన్ భూభాగంలోకి ప్రవేశించి ఆపరేషన్‌ను విజయవంతంగా నిర్వహించనున్నారు. ఇది మోడీ నాయకత్వంలోనే జరిగిందన్నారు.

## ప్రపంచ దేశాల్లో 66.75 కోట్లకు పెరిగిన వైరస్ కేసులు

### 67.07 లక్షలకు చేరుకున్న మరణాలు

**జెనీవా, జనవరి 6:** ప్రపంచదేశాల్లో కరోనా కేసులు పెరుగుతున్నాయి. ఇప్పటికే రకరకాల వేరియంట్లు సోకుతూ ప్రజలను ముప్పుతిప్పలు పెడుతున్న కరోనా ప్రపంచంలోని చిన్న దేశాలప్రజలను మరింత భయకంపితులనుచేస్తోంది. ప్రపంచ వ్యాప్తంగా శుక్రవారం నాటికి 66.75కోట్లమందికికరోనాసోకి 67.07 లక్షలమంది చనిపోయారు. మరో 48,871 మందిపరిస్థితి విషమించింది. రికవరీలు 63.89 కోట్లకుపైగా నమోదుకాగా మరో 2.18 కోట్లమంది ఇప్పటికీ వైరస్‌తో సతమతం అవుతున్నట్లు తేలింది. యూరోప్ దేశాల్లో మొత్తం 24.33 కోట్ల మందికికరోనాసోకి వారిలో 19.85 లక్షలమంది చనిపోయారు. మరో 7529 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 23.79 కోట్లవరకూ ఉంటే మరో 34.26లక్షలమంది ఇప్పటికీ మృత్యువుతోపోరాటంచేస్తున్నారు. ఉత్తర అమెరికా దేశాల్లో 12.19 కోట్లకుపైగా బాధితులుంటే వారిలో 15.82 లక్షల మంది చనిపోయారు. మరో 10,211 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 11.65 కోట్లకుపైగా నమోదుకాగా మరో 38.01 లక్షలమంది ఇప్పటికీ మృత్యువుతో పోరాటంచేస్తున్నారు. ఆసియా దేశాల్లో 20.86 కోట్లమందికిపైగా కరోనా సోకి 15.15 లక్షలమంది చనిపోయారు. మరో14,818 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 19.42 కోట్లకుపైగా నమోదుకాగా మరో 1.28 కోట్లమంది ఇప్పటికీ వైరస్‌తో సతమతం అవు తున్నట్లు తేలింది. దక్షిణ అమెరికా దేశాల్లో మొత్తం 6.71 కోట్లకు పైగా బాధితులుంటే వారిలో 13.43 లక్షలమందిచనిపోయారు మరో 10,318 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 6.47 కోట్లకుపైగా నమోదుకాగా మరో 10.72 లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తో ఆసుపత్రుల్లోకొనసాగుతున్నారు. ఆఫ్రికా దేశాల్లో మొత్తం 1.27 కోట్ల కరోనా బాధితులుంటే 2,58,370 మంది పరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 1.20 కోట్లకుపైగా నమోదుకాగా 4,44,994 మంది మృత్యువుతో పోరాటం చేస్తున్నారు.



## బాయ్ కాట్ సెగ తప్పించుకునేందుకు యుపి సిఎం సాయం కోరిన బాలీవుడ్

**ముంబై, జనవరి 6:** బాలీవుడ్‌లో 99 శాతం మంది డ్రగ్స్ తీసుకోరని, ప్రజలకు చేరువ కావడానికి కష్టపడి పనిచేయడంపై దృష్టిసారిస్తారని సీనియర్ నటుడు సునీల్ శెట్టి అన్నారు. సోషల్ మీడియాలో ట్రెండింగ్‌లో ఉన్న బాయ్ కాట్ బాలీవుడ్ అనే హ్యాష్ ట్యాగ్‌ను తొలగించి బాలీవుడ్ పరిశ్రమను తిరిగి గాడిలో పెట్టాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు. ఇందుకోసం ఆయన ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ సాయం కోరారు. ముంబైలో యుపి సిఎం యోగి, బాలీవుడ్ ప్రముఖులతో నిర్వహించిన సమావేశంలో సునీల్ శెట్టి మాట్లాడారు. ఈ హ్యాష్‌ట్యాగ్ తీసివేయాలి. బుట్టలో కుళ్లిన ఆపిల్ ఉండవచ్చు. కానీ మనమందరం అలా కాదు. మన కథలు, మన సంగీతం ప్రపంచానికి కనెక్ట్ అవుతాయి. కాబట్టి కళంకం తొలగించాల్సిన అవసరం ఉంది. దయచేసి ఈ సందేశాన్ని ప్రధానమంత్రి నరేంద్ర మోడీకి కూడా తెలియచేయండి అని సిఎం యోగిని ఆయన కోరారు. ఈ మధ్య బాలీవుడ్ సినిమాలు సోషల్ మీడియాలో తరచూ బాయ్‌కాట్ సెగలను ఎదుర్కొంటున్న నేపథ్యంలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. ఇటీవలే షారుఖ్ ఖాన్ సినిమా పఠాన్‌లోని బేషరమ్ రంగ్ పాట రిలీజ్ సందర్భంగా మరోసారి బాయ్ కాట్ ట్రెండ్ అయింది. ఈ పాటలో నటి దీపికా పదుకొణే కాషాయ రంగు బికినీలో డ్యాన్స్ చేయడంతో, ఇది హిందూ సమాజానికి అగౌరవం అంటూ పలువురు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. సినిమాను బహిష్కరించాలని సోషల్ మీడియాలో పిలుపునిచ్చారు. ఈ క్రమంలో ముంబైకి వచ్చిన యుపి సిఎం యోగి ఆదిత్యనాథ్ పలువురు బాలీవుడ్ ప్రముఖులతో ముచ్చటించారు. ఉత్తరప్రదేశ్‌ను భారతదేశంలో అత్యంత చలనచిత్ర అనుకూల రాష్ట్రంగా ప్రచారం చేయడానికి ఆయన రెండు రోజుల ముంబై పర్యటనకు వచ్చారు. బాలీవుడ్ ప్రముఖులతో సమావేశం అయ్యారు. సునీల్ శెట్టితో పాటు రవి కిషన్, జాకీ భగ్నాని, జాకీ ష్రాఫ్, రాజ్‌పాల్ యాదవ్, సోనూ నిగమ్‌ల, బోనీ కపూర్, సుభాష్ ఘయ్ సహా ఇతర ప్రముఖులు ఈ సమావేశానికి హాజరయ్యారు.

# పతనం అంచున పాక్ ఆర్థిక వ్యవస్థ

> భారీగా తగ్గిన విదేశీ మారక నిల్వలు
> విద్యుత్ వినియోగంపై కఠిన ఆంక్షలు
> పెరిగిన నిత్యావసరాల ధరలు

**ఇస్లామాబాద్, జనవరి 6:** దాయాది దేశం పాకిస్థాన్ ఆర్థిక వ్యవస్థ రోజురోజుకూ దిగజారుతున్నదని ఆ దేశ మీడియా వెల్లడించింది. ప్రజలకు నిత్యావసరాలను అందించలేని దుస్థితికి ఆ దేశం చేరిందని, విదేశీ మారక నిల్వలు వేగంగా క్షీణిస్తున్నాయని తెలిపింది. పాకిస్థాన్ సెంట్రల్ బ్యాంకులో విదేశీ మారక నిల్వలు ఎనిమిదేళ్ల కనిష్ఠానికి చేరినట్లు పేర్కొంది. ఆర్థిక వ్యవస్థను కాపాడుకునేందుకు పాక్ ప్రభుత్వం పలు చర్యలు చేపట్టింది. ఉద్యోగుల వేతనాలు, పౌరులకు అందించే ఆహార సబ్సిడీ పథకాలకు కోత విధించింది. విద్యుత్ వినియోగంపై ఆంక్షలు విధించింది. మాల్స్, మార్కెట్లు, రెస్టారెంట్లను రాత్రివేళ త్వరగా మూసి వేయాలని ఆంక్షలు విధించింది. 30 శాతంమేర విద్యుత్ వినియోగం తగ్గించాలని ప్రభుత్వ కార్యాలయాలను ఆదేశించింది. తద్వారా విద్యుత్‌ను ఆదా చేయాలన్నది పాక్ ప్రభుత్వ వ్యూహం. నిత్యావసరాలైన చక్కెర, గోధుమ పిండి, నెయ్యిలాంటి వాటి ధరలు భారీగా పెరిగాయి. 15 కిలోల గోధుమ పిండి సంచి ధర రెండు వారాల్లోనే రూ.300 పెరిగి రూ.2050కి చేరింది. ప్రభుత్వం నిర్వహించే దుకాణాల్లో అమ్మే చక్కెర ధరను 25 శాతం, నెయ్యి ధరను 62 శాతం పెంచినట్లు ఆ దేశ వార్తా పత్రిక 'డాన్' పేర్కొంది. డిసెంబర్ 30, 2022నాటికి స్టేట్ బ్యాంక్ ఆఫ్ పాకిస్థాన్ మారక నిల్వలు 11.7 బిలియన్ డాలర్లకు పడిపోయాయని ఆ పత్రిక వెల్లడించింది. డిసెంబర్ చివరి వారంలో రుణాల చెల్లింపునకే 245 మిలియన్ డాలర్లు ఖర్చు చేసినట్లు తెలిపింది. 2022 జనవరిలో పాక్ విదేశీ మారక నిల్వలు 16.6 బిలియన్ డాలర్లు కాగా, యేడాది చివరికెల్లా 5 బిలియన్ డాలర్లు క్షీణించి 11.7 బిలియన్ డాలర్లకు పడిపోయాయి. అంటే 50 శాతంమేర క్షీణించాయని అర్థం. అవి కొన్ని వారాల దిగుమతులకు మాత్రమే సరిపోతాయని అంచనా. విదేశీ మారక నిల్వలు భారీగా తగ్గడంతో పాక్ రూపాయి విలువ కూడా అంతర్జాతీయంగా భారీగా పతనమవుతోంది. అంతర్జాతీయ సంస్థల నుంచి ఆశించినమేర సాయం అందకపోవడం కూడా పాక్ దీనస్థితికి కారణమైందని ఆర్థిక నిపుణులు విశ్లేషిస్తున్నారు. దివాలా దశకు చేరుకున్న ఆర్థిక వ్యవస్థను గాడిలో పెట్టేందుకు అంతర్జాతీయ సంస్థల సాయం, విదేశీ రుణాల కోసం పాక్ ప్రభుత్వం ఎదురు చూసింది. కానీ, ఆశించినమేర అవి రాకపోవడంతో దిక్కుతోచని స్థితికి ఆ దేశ ఆర్థిక పరిస్థితి దిగజారింది. పాక్ రూపాయి విలువ డాలర్‌తో పోలిస్తే రూ.228కి దిగజారినట్లు ఆ దేశ సెంట్రల్ బ్యాంక్ వెల్లడించింది. పాకిస్థాన్‌కు ఐఎంఎఫ్ నుంచి 2019లో బెయిలవుట్ ప్యాకేజీ కింద 6 బిలియన్ డాలర్ల సాయం అందింది. గతేడాది ఆగస్టులో 1.1 బిలియన్ డాలర్లు అందింది. మరో 1.1 బిలియన్ డాలర్లు ఐఎంఎఫ్ నుంచి అందాల్సి ఉంది. గతేడాది అక్టోబర్‌లో పాకిస్థాన్‌లో సంభవించిన భారీ వరదల వల్ల ఆ దేశానికి 40 బిలియన్ డాలర్లమేర నష్టం జరిగినట్లు ప్రపంచ బ్యాంక్ అంచనా వేసింది.



# ఢిల్లీ మేయర్ పీఠంపై ఉత్కంఠ

## ఆప్ - బిజెపి సభ్యుల తోపులాట



**న్యూఢిల్లీ, జనవరి 6:** ఢిల్లీ మున్సిపల్ కార్పొరేషన్‌కు మేయర్ ఎన్నికకు ముందర రసాభాస చోటు చేసుకుంది. నామినేటెడ్ కౌన్సిలర్‌లు ప్రమాణం చేసే సమయంలో ఆప్, బిజెపి సభ్యుల మధ్య తోపులాట చోటు చేసుకుంది. దీంతో సంయమనం పాటించాలని ప్రిసైడింగ్ ఆఫీసర్ సత్య శర్మ (బిజెపి) తోటి సభ్యులకు పిలుపునిచ్చారు. ఇదిలా ఉండగా, ఎంసిడికి జరిగిన ఎన్నికల్లో ఆప్ విజయం సాధించింది. ఓటమిపాలైనప్పటికీ, మేయర్ పదవిని తామే దక్కించుకుంటామని బిజెపి ధీమా వ్యక్తం చేస్తోంది. ఆప్ తరపున షెల్లీ ఒబెరాయ్ పోటీపడుతుండగా, బిజెపి నుంచి రేఖా గుప్తా బరిలో నిలిచారు. మరోవైపు బ్యాకప్ అభ్యర్థిగా అషు థాకూర్‌ను ఆప్ నిలబెట్టనుంది. మరోవైపు డిప్యూటీ మేయర్ పోస్ట్ కోసం ఆప్ నుంచి ఆలె ముహమ్మద్, ఇక్బాల్, జలాజ్ కుమార్‌లు, బిజెపి నుంచి కమల్ బార్గీలు పోటీ పడుతున్నారు. బిజెపి కౌన్సిలర్ సత్య శర్మ ఈ ఎన్నికకు ప్రిసైడింగ్ ఆఫీసర్‌గా వ్యవహరించనున్నారు. మరోవైపు ముఖేష్ గోయల్ పేరును ఆప్ ప్రతిపాదించినప్పటికీ, లెఫ్టినెంట్ గవర్నర్ మాత్రం బిజెపి అభ్యర్థినే ప్రిసైడింగ్ ఆఫీసర్‌గా నియమించడం విశేషం. ఈ పరిణామాంపై ఆప్ చీఫ్, ఢిల్లీ సిఎం అరవింద్ కేజ్రీవాల్ తీవ్రంగా స్పందించారు. ఈ ఎన్నికలను ఎల్జీ ప్రభావితం చేసేందుకు యత్నిస్తున్నారని, కేంద్ర ప్రభుత్వ ఏజెంట్‌గా వ్యవహరిస్తున్నారని ఎల్జీ సక్సేనాపై మండిపడ్డారు. సాధారణంగా గెలిచిన అభ్యర్థుల్లో సీనియర్‌ని ప్రొటెం స్పీకర్ లేదంటే ప్రిసైడింగ్ ఆఫీసర్‌గా ఎంపిక చేస్తారు. ఢిల్లీ మున్సిపల్ ఎన్నికల్లో గెలిచిన కౌన్సిలర్‌లు అందరిలోకెల్లా ముఖేష్ గోయల్ సీనియర్. అందుకే ఆప్ ఆయన్ని హౌజ్ ఆఫ్ లీడర్‌గా నియమించుకుంది కూడా. పదిహేనేళ్ల తర్వాత ఢిల్లీ మున్సిపల్ ఎన్నికల్లో బిజెపి ఓటమి పాలైంది. 250 స్థానాలు ఉన్న ఎంసిడిలో 134 ఆప్, బిజెపి 104 స్థానాలు దక్కించుకున్నాయి. కాంగ్రెస్ 9 స్థానాలు మాత్రమే సరిపెట్టుకుంది. తొలుత ఓటమి కారణంతో మేయర్ పదవికి పోటీ చేయమని బిజెపి ప్రకటించిది. తదనంతర పరిణామాలతో ఎందుకనో గెలుపుపై ధీమా వ్యక్తం చేస్తున్నారు.

## పుతిన్‌ది ఊపిరి పీల్చుకొని దాడి చేసే ఎత్తుగడ జోబైడెన్

**వాషింగ్టన్, జనవరి 6:** క్రిస్మస్ వేడుకల సందర్భంగా కాల్పుల విరామం ప్రకటించిన రష్యా అధ్యక్షుడు పుతిన్ పట్ల ఉక్రెయిన్‌తోపాటు అమెరికా అధ్యక్షుడు అనుమానాలు వ్యక్తం చేశారు. పుతిన్‌ది మరింత బలసమీకరణతో దాడి చేసే ఎత్తుగడ అని జోబైడెన్ విమర్శించారు. 'ఆస్పత్రులు, నర్సరీలు, చర్చిలపై దాడులు చేయడానికి ఆయన సిద్ధంగా ఉన్నారు. కాస్త ఊపిరి పీల్చుకునే ప్రయత్నంలో భాగంగానే బ్రేక్ ఇచ్చారని నేను భావిస్తున్నాను అని బైడెన్ ఆరోపించారు. ఇదే అంశంపై అమెరికా విదేశాంగశాఖ ప్రతినిధి నెడ్ ప్రైస్ కూడా స్పందించారు. 'ఆయన(పుతిన్) ప్రకటనల ఉద్దేశాలపై మాకు ఎలాంటి నమ్మకం లేదు. మళ్లీ పుంజుకొని దాడి చేయడానికి ప్రయత్నించవచ్చు. పుతిన్ శాంతిని కోరుతున్నట్లు నటించడం ద్వారా ప్రపంచాన్ని మోసం చేయడానికి ప్రయత్నించవచ్చు. ఇది యుద్ధం గతిని మార్చేలా కనిపించడంలేదు. రష్యా నిజంగా శాంతిని కోరుకున్నట్లయితే ఉక్రెయిన్ సార్వభౌమ ప్రాంతాల నుంచి బలగాలను వెనక్కి తీసుకోవాల్లి అని నెడ్‌ప్రైస్ డిమాండ్ చేశారు. 11 నెలలుగా సాగుతున్న యుద్ధానికి పుతిన్ తాత్కాలిక విరామం ఇస్తున్నట్లు గురువారం చేసిన ప్రకటన పట్ల ఉక్రెయిన్ ఉన్నతాధికారులు కూడా అనుమానాలు వ్యక్తం చేశారు. పుతిన్‌ది ప్రచార ఎత్తుగడ అని వారు విమర్శించారు. ఈ నెల 7న రష్యా సంప్రదాయం ప్రకారం క్రిస్మస్ సెలవు దినం. కాల్పుల విరమణను రష్యాలోని సంప్రదాయిక చర్చి అధిపతి పాట్రియార్క్ కిరిల్ ప్రతిపాదించారు. అందుకు సమ్మతి తెలిపిన పుతిన్ శుక్రవారం మధ్యాహ్నం నుంచి శనివారం అర్ధరాత్రి వరకు కాల్పుల విరమణ ప్రకటించారు.

# శివసేన ఎంపి సంజయ్‌రౌత్‌కు నాన్ బెయిలెబుల్ వారెంట్

**ముంబయి, జనవరి 6:** ఓ పరువు నష్టం దావా కేసులో శివసేన(యుబిటి) ఎంపి సంజయ్‌రౌత్‌కు నాన్ బెయిలెబుల్ వారెంట్(ఎన్‌బిడబ్ల్యూ) జారీ అయింది. ముంబయిలోని ప్రత్యేక మెజిస్ట్రేట్ కోర్టు శుక్రవారం ఈ ఆదేశాలు జారీ చేసింది. బిజెపి నేత కిరీట్ సోమయ్య, ఆయన భార్య మేధా సోమయ్య వేసిన పరువు నష్టం కేసులో ఈ వారెంట్ జారీ అయింది. గతంలో ఈ కేసుకు సంబంధించి కోర్టు ఆదేశాలకు అనుగుణంగా రౌత్ హాజరు కానందుకు ఈ ఆదేశాలు జారీ అయ్యాయి. వారెంట్ జారీ అయిన విషయం తన న్యాయవాది సన్నీజైన్ ద్వారా తెలుసుకొని, దానిని రద్దు చేయించుకునే ఉద్దేశంతో రౌత్ హుటాహుటిన కోర్టుకు హాజరయ్యారు. అందుకు స్పందించిన న్యాయమూర్తి ఈ నెల 24న కోర్టుకు హాజరు కావాలని రౌత్‌ను ఆదేశించారు. ఎన్‌బిడబ్ల్యూని రద్దు చేశారు.



ముంబయి సమీపంలోని మీరా భయాందర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని పబ్లిక్ టాయిలెట్ల నిర్మాణం, నిర్వహణకు సంబంధించి కిరీట్ సోమయ్య, ఆయన భార్య రూ.100 కోట్ల కుంభకోణానికి పాల్పడ్డారని సంజయ్ రౌత్ ఆరోపించినందుకు వారు పరువు నష్టం కేసు దాఖలు చేశారు. సోమయ్య దంపతులకు యువ ప్రతిష్ఠాన్ పేరుతో ఓ స్వచ్ఛంద సంస్థ ఉన్నది. ఆ సంస్థ ద్వారా నిర్వహించే కార్యక్రమాల విషయంలో అవినీతికి పాల్పడ్డారంటూ రౌత్ ఆరోపించడంతో ఈ కేసు నమోదైంది. మేధా సోమయ్య ముంబయిలోని రుయా కాలేజీలో ఆర్గానిక్ కెమిస్ట్రీ ప్రొఫెసర్‌గా పని చేస్తున్నారు.



## సుప్రీంకోర్టుకు వచ్చిన ఛీఫ్ జస్టిస్ కుమార్తెలు!

**న్యూఢిల్లీ, జనవరి 6:** సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి తన ఇద్దరు పెంపుడు కుమార్తెలను శుక్రవారం సుప్రీంకోర్టుకు తీసుకువచ్చి వారికి మొత్తంకోర్టు ఆవరణను చూపించారు. హఠాత్తుగా జరిగిన ఈపరిణామానికి సుప్రీం సీనియర్ న్యాయమూర్తులు, సీనియర్ న్యాయవాదులు, బార్ అసోసియేషన్ మొత్తం ఆశ్చర్యపోయింది. కోర్టురూమ్‌లతోపాటు ఆయన ఛాంబర్‌ణు కూడా వారికి చూపించారు. ఉదయం పది గంటలకు కోర్టు ఆవరణకు రాగానే జస్టిస్ చంద్రచూడ్ తన ఇద్దరు పెంపుడు కుమార్తెలతో కోర్టురూమ్‌లోకి వచ్చారు. ఆ తర్వాత వారిని సిజెఐ కోర్టు ఒకటవ నంబరు గదికి తీసుకునివెళ్లారు. కోర్టులు ఎలా పనిచేస్తాయో వారికి వివరించారు. తన ఇద్దరు కుమార్తెలు మహి(16), ప్రియాంక(20)లకు జడ్జిలు కూర్చునే స్థానాలు, న్యాయవాదులు వాదనలు వినిపించే కోర్టు హాలులను కూడా చూపించారు. ఆ తర్వాత వారిద్దరిని తన గదికి తీసుకువెళ్లారు. వాళ్లిద్దరూ కూడాసుప్రీంకోర్టునుచూడాల ఆసక్తిని తమ తండ్రికి తెలియజేయడంతో వారిని సుప్రీంకోర్టుకు తీసుకువచ్చినట్లు సమాచారం.

## ఒక్కరోజులో కరోనా కేసులు 226, మృతి ఇద్దరు

### దేశంలో మొత్తం కరోనా బాధితులు 4,46,79,547

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,జనవరి6:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది.గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 226 కేసులు నమోదయ్యాయి. మృతి ఇద్దరు. ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,46,79,547 కి చేరిందని కేంద్ర ఆరోగ్య,కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది.మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,41,46,330 మంది కోలుకోగా 2503మంది దేశంలోని వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు.ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,30,714కు చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది.ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.81 శాతంగా ఉంది.దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.19శాతంగా ఉంది. మహారాష్ట్రలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 81,36,748కి చేరగా,79,88,198 మంది వరకు కోలుకున్నారు.

# ఆజాద్‌కి షాక్..యూటర్న్ తీసుకున్న కశ్మీర్ నేతలు

**శ్రీనగర్, జనవరి 6:** జమ్ముకశ్మీర్‌లో కాంగ్రెస్ పార్టీకి ఊరట లభించింది. ఇప్పటికే ఆ పార్టీ ప్రధాన నేతగా ఉన్న గులాంనబీ ఆజాద్ గుడ్‌బై చెప్పడంతో ఆయన మద్దతుదారులంతా కాంగ్రెస్‌ను వీడారు. శుక్రవారం దేశ రాజధానిలో పార్టీ జనరల్ సెక్రటరీ కేసీ వేణుగోపాల్ సమక్షంలో 17 మంది నేతలు తిరిగి కాంగ్రెస్‌లో చేరారు. మాజీ డిప్యూటీ సిఎం తారాచంద్, మాజీ పిసిసి చీఫ్ ఫీర్జాదా మహ్మద్ సయ్యద్ కూడా వీరిలో ఉన్నారు. వ ఎరికొన్నిరోజుల్లో భారత్ జోడో యాత్ర జమ్ముకశ్మీర్‌లో ప్రవేశించనున్న నేపథ్యంలో ఈ చేరిక పార్టీకి ఉత్సాహమివ్వనుంది. భారత్ జోడో యాత్ర దేశంలో అతిపెద్ద ఉద్యమంగా మారింది.
దీంతో వీరంతా తిరిగి పార్టీలోకి రావాలని నిర్ణయించుకున్నారు అని అన్నారు. అయితే ఇది ప్రారంభం మాత్రమేనని, యాత్ర జమ్ములోకి ప్రవేశించాక దేశాన్ని ఐక్యం చేయాలనుకునే వారు పార్టీలో చేరుతారని చెప్పారు. కాంగ్రెస్ సిద్ధాంతాన్ని నమ్మేవారికి యాత్ర లోకి ఆహ్వానం ఉందని తెలిపారు. ఇతర పార్టీ నేతలు ఫరూఖ్ అబ్దుల్లా, ఒమర్ అబ్దుల్లా, మెహబూబా సయ్యద్‌లను కూడా యాత్రలో పాల్గొంటారని అన్నారు. కొన్ని నెలల క్రితం జమ్ముకశ్మీర్ కీలక నేత గులాంనబీ ఆజాద్ కాంగ్రెస్‌ను వీడిన విషయం విదితమే.
ఆ తర్వాత డెమోక్రటిక్ ఆజాద్ పార్టీని ఏర్పాటు చేశారు. ఆయనకు అండగా మద్దతుదారులు కూడా కాంప్రెగస్‌ను వీడి ఆజాద్ పార్టీలో చేరారు.

## సమయపాలనలో బెంగళూర్ ఎయిర్‌పోర్టుకు ప్రపంచంలోనే రెండోస్థానం

**బెంగళూర్, జనవరి 6:** సమయపాలన విషయంలో బెంగళూర్‌లోని కెంపెగౌడ అంతర్జాతీయ విమానాశ్రయానికి ప్రపంచంలోనే రెండోస్థానం లభించింది. యుకె కేంద్రంగా పని చేసే ఏవియేషన్ అనాలిటిక్స్ సంస్థ 'సిరియమ్స్ 2022 యేడాదికి నిర్వహించిన సర్వే గణాంకాల ప్రకారం బెంగళూర్ ఎయిర్‌పోర్టుకు ఈ ర్యాంక్ లభించింది. 2022 యేడాదికిగాను 2,01,897 విమాన సర్వీసులను నిర్వహించిన ఎయిర్‌పోర్టు 84.08 శాతం సమయపాలనను రికార్డు చేసిందని సిరియమ్ తన నివేదికలో పేర్కొంది. సమయపాలన విషయంలో మొదటిస్థానం టోక్యోలోని హనేడా విమానాశ్రయానికి దక్కింది. గతేడాది ఈ విమానాశ్రయం నుంచి 3,73,264 విమాన సర్వీసుల్ని నిర్వహించగా, 90.33 శాతం సమయపాలన నమోదైంది. ఢిల్లీలోని ఇందిరాగాంధీ అంతర్జాతీయ విమానాశ్రయానికి ఏడోస్థానం లభించింది. ఈ ఎయిర్‌పోర్టు నుంచి 4,11,205 విమాన సర్వీసుల్ని నిర్వహించగా, 81.84 శాతం సమయపాలన నమోదైంది.



## బడి బస్సులు వేయాలని ఎస్ఎఫ్ఎస్ఐ ధర్నా




**నర్సీపట్నం, జనవరి 6 ప్రభాతవార్త**

రావికమతం, కేడిపేట, ఎస్ఆరోపేట ప్రాంతాలకు బడి బస్సులు కావాలని, అలాగే ఉన్న బస్సులు సమయానికి వచ్చేలా చూడాలని ఎస్ఎఫ్ఎస్ఐ ఆధ్వర్యంలో శుక్రవారం నర్సీపట్నం డిపో వద్ద ధర్నా చేపట్టారు. అనం తరం డిఎంను కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఎస్ఐ నర్సీపట్నం డివిజన్ సెక్రటరీ జి.గీతాకృష్ణ మాట్లాడుతూ రావికమతం, తోటపూడి ప్రాంతాలకు చెందిన విద్యార్థులు బస్సుల సమయానికి రాక, బడి బస్సు లేక ఇబ్బం దులు పడుతున్నారన్నారు. కావున వెంటనే బస్సులను సమయానికి ఏర్పాటు చేయాలని కోరారు. దీనిపై మేనేజర్ స్పందించి సమస్యలను పరిష్కరిస్తారని హామీ ఇచ్చారు. ఈ ధర్నాలో ఎస్ఎఫ్ ఎస్ఐ నాయకులు శేఖర్, సిద్ధార్థ ధర్మేంద్ర, తారక్, రాజేష్ పాల్గొన్నారు.

## సడేకు సచివాలయంలో నూతన పింఛన్లు

**జి.మాడుగుల, జనవరి 6 ప్రభాతవార్త**

సడేకు సచివాలయంలో పాడేరు శాసనసభ్యులు ఆదేశాల మేరకు నూతన పింఛన్లు జి.మాడుగుల సర్పంచ్ కిముడు రాంబాబు పంపిణీ చేశారు. జి.మాడుగుల ఎంపీటీసీ, మత్స్యారాస, విజయ కుమారి పిఎసిఎస్ చైర్మన్ మత్స్యకొండం నాయుడు, చిట్టీబాబు, అడపా బాబురావు, చిట్టి బాబు, వరలక్ష్మి, శ్రీను, హేమచుందర్, సచివాలయం సిబ్బంది వాలంటీర్స్ తదితరులు పాల్గొన్నారు.

## సొలభం గ్రామంలో గ్రామసభ



**జి.మాడుగుల, జనవరి 6 ప్రభాతవార్త**

సొలభం పంచాయితీ సొలభం గ్రామంలో గ్రామసభ నిర్వహించారు. అలాగే సొలభం కోలనీలో స్థానిక సర్పంచ్ ఐసారం హనుమంతరావు చేతుల మీద మండలపరిషత్ నిధులతో నూతన బోర్ ప్రారంభించారు. పంచాయితీ సెక్రటరీ సచివాలయం సిబ్బంది వాలంటీర్స్ వార్డ్ నెంబర్లు గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఆటో బైకు ఢీ కొన్న ప్రమాదంలో వ్యక్తికి తీవ్ర గాయాలు



**జి.మాడుగుల, జనవరి 6 ప్రభాతవార్త**

జి.మాడుగుల మండలం నుర్మతీ కొత్తూరులో ఆటో బైకు ఢీ కొన్న ప్రమాదంలో నురుమాని అరును తీవ్రగాయాలు కావడంతో జి.మాడుగుల పిహెచ్సీకు తరలించారు. ఇక్కడ నుండి పాడేరు జిల్లా ఆసుపత్రికి తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## మానవ హక్కులపై అవగాహన పెంచుకోవాలి :ఎంపీపీ అనూష దేవి



**చింతపల్లి, జనవరి 6 ప్రభాతవార్త**

మానవ హక్కులపై ప్రతి ఒక్కరూ అవగాహన పెంచుకోవాలని ఎంపీపీ అనూషదేవి అన్నారు. మండలంలోని పెదబరడ పంచాయితీ లోతుగెడ్డ జంక్షన్ గ్రామంలో మానవ హక్కుల అసోసియేషన్ అల్లూరి జిల్లా ఉపాధ్యక్షుడు మినుముల రాంబాబు ఏర్పాటు చేసిన కార్యాలయాన్ని ఎంపీటీసీ సభ్యుడు పొట్టిక లోవరాజుతో కలిసి ఆమె లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మానవ హక్కులతో ప్రజలకు ఎంతో ఉపయోగన్నప్పటికీ వాటి గురించి తెలియక పోవడం వలన ప్రజలు చాలా నష్టపోతున్నారని ఇటువంటి అసోసియేషన్ ఏర్పాటు చేయడం వలన ఈ ప్రాంత ప్రజలంతా మానవ హక్కుల గురించి అవగాహన పెంచుకునే అవకాశం ఉందన్నారు. రాష్ట్రంలో మొట్ట మొదటి సారిగా అల్లూరి జిల్లాలో, అందులోనూ చింతపల్లి మండలం లోతుగెడ్డ జంక్షన్లో ఈ కార్యాలయాన్ని ఏర్పాటు చేయడం తనకెంతో గర్వకారణంగా ఉందని ప్రజలంతా ఈ అసోసియేషన్ ద్వారా మానవ హక్కులను క్షుణ్ణంగా తెలుసుకునేందుకు ఎంతో దోహదపడుతుందన్నారు. ఆ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు రాంబాబు మాట్లాడుతూ మానవ హక్కులపై ఎవరికి ఎటువంటి అనుమానాలు ఉన్న తమను సంప్రదిస్తే వాటి గురించి క్లుప్తంగా వివరించేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు. జిల్లా జోనల్ కార్యదర్శి బాకూరి ఈశ్వరరావు, జిల్లా ఆర్గనైజర్ వంతల రామారావు, సత్తిబాబు, రాము, కొండబాబు, రంగారావు పాల్గొన్నారు.

## గ్రీన్ డేల్ స్కూల్లో సంక్రాంతి సంబరాలు



**మధురవాడ, జనవరి 6 ప్రభాతవార్త**

గ్రీన్ డేల్ స్కూల్లో డైరెక్టర్ దివ్యదాస్ ఆధ్వర్యంలో సంక్రాంతి పండుగ సంబరాలు నిర్వహించారు. ఇందులో భాగంగా హరిదాసు వేషధారణతో పాటలు, భోగి మంటలు, గంగిరెద్దులు, కోలాటం, వంటి యెన్నో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు, ముగ్గులు వేసి గొబ్బెమ్మలతో అలంకరించారు. చెరకు గడలు, మామిడి ఆకులు, అరటి చెట్లుతో పల్లెటూరి వాతావరణం ఉట్టిపడేలా ప్రాంగణంలో ఏర్పాటు చేశారు. ప్రిన్సిపాల్ దివ్యదాస్ మాట్లాడుతూ హిందూ సంప్రదాయాలు, సంస్కృతి లను చిన్నప్పటి నుంచి పిల్లలకు అలవాటు చేసే ఉద్దేశంతో ప్రతి సంవత్సరం లాగే ఈ కార్యక్రమం ఏర్పాటు చేశామన్నారు. గాలిపటాలను యెగురవేసి, సాంస్కృతిక నృత్యాలతో ఎంతో ఉత్సాహం ప్రదర్శించారని అభినందించారు.

## 15 యూనిట్లు ఇసుక సీజ్



**చోడవరం జనవరి 6 ప్రభాతవార్త**

చోడవరం మండలం గజపతినగరం అంబెరుపురం రాయపురాజుపేట పరిసర ప్రాంతాల్లో అక్రమంగా ఉన్న ఇసుక కుప్పలను గుర్తించిన చోడవరం పోలీసులు శుక్రవారం సుమారు 15 యూనిట్ల ఇసుకను సీజ్ చేశారు. ఈ సందర్భంగా పోలీసులు మాట్లాడుతూ ఇకపై ఎవరైనా అక్రమంగా ఇసుక నిలువలనుంచినచో వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోబడునని హెచ్చరించారు.

## జిఓ నెంబర్ వన్ రద్దు చేయాలి



**మాడుగుల జనవరి 6 ప్రభాతవార్త**

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిపక్షాల మెడపై కత్తి పెడుతూ జీవో నెంబర్ వన్ విడుదల చేయడం అత్యంత దారుణమని ఈ జీవోను వెంటనే విరమించుకోవాలని కాంగ్రెస్ పార్టీ డిమాండ్ చేసింది. శుక్రవారం ఘాట్ రోడ్డు జంక్షన్లో కాంగ్రెస్ పార్టీ మాడుగుల నియోజకవర్గ కన్వీనర్ పడాల కొండలరావు మాజీ జెడ్పిటిసి బి.భవాని తదితరులు విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్రంలో వైసీపీ ప్రభుత్వానికి ఎదురవుతున్న నిరాధారణ చూసి ఓర్వలేక ప్రతిపక్ష పార్టీలపై నిషేధించినట్టుగా సభలో సమావేశాలు ర్యాలీలు అనుమతి లేకుండా నిర్వహించవద్దని జీవో జారీ చేయడం విచారకరమన్నారు. ఆ పార్టీ నాయకులు బి.రాజు, అప్పారావు, నాని, ఏసురాజు పాల్గొన్నారు.

## పునర్ వ్యవస్థీకరణ సీఎం జగన్‌కే సాధ్యం : డిప్యూటీ సీఎం ముత్యాల నాయుడు



**మాడుగుల, జనవరి 6 ప్రభాతవార్త**

వ్యవస్థలో సమూల మార్పులు చేసి పునర్ వ్యవస్థీకరణ చేయడం ఒక ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికే చెల్లిందని రాష్ట్ర ఉపముఖ్యమంత్రి బూడి ముత్యాల నాయుడు అన్నారు. ప్రభుత్వం నిర్వహిస్తున్న గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా శుక్రవారం కే.కోటపాడు మండలం మేడిచర్ల గ్రామంలో నిర్వహించిన గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. తొలుత ఆంజనేయ స్వామి వారిని దర్శం చుకుని, యేసు క్రీస్తు ప్రార్థన మందిరంలో ప్రార్థనలు చేశారు. అనంతరం రూ.17.50లక్షలతో నూతనంగా నిర్మించిన వై.ఎస్.ఆర్. విలేజ్ క్లినిక్‌ను మంత్రి ప్రారంభించారు. తదుపరి రూ.21 లక్షలతో నిర్మించిన రైతు భరోసా కేంద్రం కూడా ఆయన ప్రారంభం చేశారు. అలాగే గ్రామంలో రూ.80లక్షలతో జల్‌జీవన్ మిషన్ ద్వారా 300 ఇంటి కుళాయిలు ఏర్పాటు, అదనపు నీటి అవ సరాల నిమిత్తం 40 వేల లీటర్ల నీటి సామర్థ్యం కలిగిన వాటర్ ట్యాంక్, మరో 10 వేల లీటర్‌ల వాటర్ ట్యాంక్ నిర్మాణానికి స్థల సేకరణకు ప్రతిపాదన చేశారు. అలాగే ఇల్లు లేని వారికి 19 జగనన్న గృహాలు మంజూరు చేశారు. శిధిలావస్థలో ఉన్న విద్యుత్ స్తంభాల ఆధునీకరణ చేపట్టా లని విద్యుత్ శాఖ అధికారులకు డిప్యూటీ సీయం ఆదేశాలు జారీ చేశారు. డ్రైనేజీ, సిసి, రోడ్ల ఆధునీకరణ పనులకు నిధుల మంజూరు చేస్తున్నట్టు ప్రకటించారు. అంగన్వాడి కేంద్రాల సంద ర్శించి అక్కడ పిల్లలకి అందిస్తున్న పౌష్టికాహారంపై ఆరా తీసి పిల్లలతో ముచ్చటించారు. సాంకే తిక కారణాల వల్ల ఆగిన సంక్షేమ పథకాలు సమస్యలని మంత్రి బూడి పరిష్కరించారు. గ్రామం లో ప్రతి ఇంటికి వెళ్లి అందుకుంటున్న పథకాలు గురించి వివరిస్తూ, గడచిన మూడేళ్ల కాలంలో ప్రతి ఇంటికి అందిన లబ్దిని వివరించారు. ఈ సందర్భంగా పెంచిన పింఛనుపై ప్రజల అభిప్రా యాలను తెలుసుకున్నారు. మండల జడ్పిటిసి అనురాధ, ఎంపీపీ రెడ్డి జగన్మోహన్ ఎంపీడీవో శచిదేవి, మండల స్థాయి నాయకులు అధికారులు పాల్గొన్నారు.

## ఎం.కోడూరులో మేలుకొలుపు

**మాడుగుల జనవరి 6 ప్రభాతవార్త**

ధనుర్మాసంలో గ్రామ గ్రామాన నిర్వహించే మేలుకొలుపు కార్యక్రమంలో భాగంగా శుక్రవారం తెల్లవారు జామున మాడుగుల మండలం ఎం.కోడూరు గ్రామంలో గ్రామ భక్త బృందం మేలుకొలుపు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ పురవీధుల్లో భగవంతుని నామ సంకీర్తన చేస్తూ ముక్కోటి దేవతలను మేలు కలుపుతూ భజనలు చేశారు. అనంతరం దుర్గమ్మ వారి ఆలయంలో సంకీర్తన కార్యక్రమాన్ని చేపట్టారు. గ్రామంలో గల అనేక మంది మహిళలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ఆత్మీయ ఆదరణతో మట్టవానిపాలెం గడపలో ధర్మశ్రీ



**చోడవరం జనవరి 6 ప్రభాతవార్త**

ప్రభుత్వం నిర్వహిస్తున్న గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా శుక్రవారం రావికమతం మండలం గుడివాడ సచివాలయ పరిధిలో గల మట్టవానిపాలెం గ్రామంలో నిర్వహించిన గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే ధర్మశ్రీకి గ్రామంలో అఖండ స్వాగతం లభించింది. ప్రతి ఇంటా ఆత్మీయ ఆదరణ ఆప్యాయతతో కూడిన పలకరింపులతో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం చోడవరం నియోజకవర్గంలో ఘనంగా నిర్వహిస్తున్నారు. సంక్షేమ, అభివృద్ధి పథకాలను పారదర్శకంగా సంతృప్త స్థాయిలో తమ గడప వద్దకే చేరవేస్తున్న రాష్ట్ర ప్రభుత్వాన్ని ప్రజానీకం నిండు మనసుతో ఆశీర్వదించాలని కోరారు. పించన్ల నుంచి ఫీజుల వరకు, ఇళ్ల పట్టాల నుంచి అమ్మఒడి వరకు మూడేళ్లలోనే 98శాతం హామీలను నెరవేర్చి ప్రజల చెంతకు చేరుకోవడంపై హర్షాతిరేకాలు వ్యక్తమవుతున్నాయన్నారు. లబ్ధిదారులకు సీఎం రాసిన లేఖలను ప్రజా ప్రతినిధులు ప్రతి ఇంటికి వెళ్లి అందిస్తున్నారు. సమస్యలను తెలుసుకుంటూ అక్కడికక్కడే అధికారులతో మాట్లాడి పరిష్కరిస్తుండటంతో మంచి స్పందన లభిస్తోంది. ప్రజా ప్రతినిధులు, అధికారులు, నాయకులుతో కలసి ధర్మశ్రీ ఇంటింటికి వెళ్లి రాష్ట్ర ప్రభుత్వం మూడేళ్లుగా చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలను, అమలు చేస్తున్న పథకాలను వివరించారు. సమస్యలు ఏమైనా ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. ప్రజలు చెప్పిన సమస్యల పరిష్కారానికి చర్యలు చేపట్టారు. అర్హత ఉండి ఇంకా ఏమైనా ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందకపోతే తన దృష్టికి తీసుకురావాలని,అర్హులకు సకాలంలో సంక్షేమ పథకాలు అందించే బాధ్యత తనదేనని భరోసా కల్పించారు. ఎమ్మెల్యే సందర్శిస్తున్న ప్రతీ గడపలో ప్రజలను పేరు పెట్టి మరీ పలకరిస్తూ ముందుకు సాగారు. జగనన్న పాలనలోఇంటింటా సంక్షేమ లబ్ది చేకూరడంసంతృప్త స్థాయిలో ఇంటింటికీ సంక్షేమ పథకాలు అందడంపై నిండు మనసుతో మట్టవానిపాలెం గ్రామస్తులు శాసనసభ్యులు ధర్మశ్రీని ఆశీర్వదించి ఇన్ని ప్రజా సంక్షేమ కార్యక్రమాలు చేపడుతున్న జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వానికి మద్దతుగా ఉంటామని వారి ఆకాంక్షను తెలియజేశారు. ఎంపీడీవో, గ్రామ సచివాలయ సిబ్బంది, వార్డు వాలంటీర్లు, వివిధ శాఖల అధికారులు, వైఎస్సార్ సిపి నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## కేజీహెచ్‌లో పెన్షన్ అందజేత



**మాడుగుల జనవరి 6 ప్రభాతవార్త**

గుండెపోటుతో విశాఖ కేజీహెచ్‌లో చికిత్స పొందుతున్న ఒక వృద్ధుడికి శుక్రవారం వృద్ధాప్య పెన్షన్ అందజేశారు. దేవరపల్లి మండలం కలిగోట్ల గ్రామానికి రాయపురెడ్డి గంగునాయుడు కొద్దిరోజులుగా గుండెపోటుతో విశాఖ కేజీహెచ్‌లో చికిత్స పొందుతున్నాడు. అయితే అతనికి స్వయంగా పెన్షన్ అందజేయాలని భావించిన ఆ గ్రామ సర్పంచ్ పార్థసారథి, గ్రామ కార్యదర్శి శుక్రవారం విశాఖ కేజీహెచ్‌లో గుండెపోటుతో చికిత్స పొందుతున్న రాయపరెడ్డి గంగు నాయుడుని పరామర్శించి ఆరోగ్య పరిస్థితి ఎలా ఉందని తెలుసుకొని వృద్ధాప్య పెన్షన్ రూ.2750 అందజేసి ధైర్యం చెప్పారు. గంగు నాయుడు సర్పంచ్‌కు ధన్యవాదాలు తెలిపారు.

## 74ఏళ్లు నిండిన పెన్షన్ అందని వైనం



**పాడేరు, జనవరి6,ప్రభాతవార్త**

అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరు మండలం సలుగు పంచాయితీ ఈదులపాలెం గ్రామం ఈమె పేరు కాకరి పెంటమ్మ 1948 పుట్టింది. ఈమెకు పెన్షన్ రావటం లేదని అన్ని అర్హతలు ఉన్న వైసీపీ ప్రభుత్వం పెన్షన్ ఇవ్వకపోవడాన్నీ తప్పు పడుతున్నామని అర్హత ఉన్న ఈమెకు వెంటనే వృద్ధాప్య పింఛన్ ఇవ్వాల్సిందిగా సిపిఎం పార్టీ మండల నాయకులు మామిడి రాజారావు, గిరిజన సంఘంజిల్లా అధ్యక్షులు పాలికి లక్కు తెలిపారు. ఇప్పటి కయినా అధికారులు స్పందించాలని కోరుతున్నామని వారన్నారు.

## యువశక్తి మన యువత మన భవిత విజయవంతం చేయండి

### జనసేన యువ శక్తి ఇన్‌చార్జ్ తాటం శెట్టి నాగేంద్ర -జనసేన పార్టీ శ్రేణులకు పిలుపు



**పాడేరు, జనవరి6,ప్రభాతవార్త**

జనసేనపార్టీ నిర్వహించనున్న ప్రతిష్టాత్మక యువశక్తి మన యువత మన భవిత కార్యక్రమం శ్రీకాకుళం జిల్లా రణస్థలంలో ఈ నెల 12న జరగనుందని పాడేరు, అరకు నియోజకవర్గ యువశక్తి ఇన్‌చార్జ్, జనసేనపార్టీ రాష్ట్ర నాయకులు తాటం శెట్టి నాగేంద్ర పేర్కొన్నారు. శుక్రవారం పాడేరు జనసేనపార్టీ కార్యాలయంలో అరకు, పాడేరు పార్లమెంట్ జనసేనపార్టీ ఇన్‌చార్జ్ డా.వంపూరు గంగులయ్య ఆధ్వర్యంలో జరిగిన సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. తాటం శెట్టి నాగేంద్ర మాట్లాడుతూ రాష్ట్రంలో అరాచక పాలన నడుస్తుందని వాళ్లేమో కుటుంబ సమేతంగా యాత్రలు, పాదయాత్రలు చేసుకోవచ్చు కానీ మేము ప్రజాచైతన్యం కోసం చేసే పాదయాత్రలకి, బస్ యాత్రలకు మాత్రం కాలం చెల్లిన బ్రిటిష్ చీకటి జీవోలు తీసుకొచ్చారని ఆయన ఆరోపించారు. 12న జరగబోయే యువశక్తి సభకు పాడేరు అరకు నియోజకవర్గాల నుంచి పాల్గొవాలని యువతకు దిశానిర్దేశం చేశారు. పాడేరు మండల నాయకులు కమల్ హాసన్, అశోక్, సత్యనారాయణ, నాయుడు, సంతోష్, అశోక్ కిల్లో, జి.మాడుగుల నాయకులు మసాడి భీమన్న, ఈశ్వరరావు, మసాడి సింహాచలం, టివి రమణ, రాజు, చింతపల్లి మండల నాయకులు, బుజ్జి బాబు, దేపురు రాజు, రవి, పండు తదితర జనసైనికులు పాల్గొన్నారు.

## అంగన్వాడీ టీచర్‌గా అర్హతలేని వారికి కట్టబెట్టారని కలెక్టర్‌కు ఫిర్యాదు



**పాడేరు, జనవరి6,ప్రభాతవార్త**

రాజకీయ నాయకుల ఒత్తిడితో అర్హులను కాదని లక్ష్మీపేట అంగన్వాడీ టీచర్‌గా అర్హతలేని వారికి కట్టబెట్టారని గ్రామస్తులు జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్‌కు ఫిర్యాదు చేశారు. పెదబయలు మండలం లక్ష్మీపేట అంగన్వాడీ టీచర్‌గా అధికారులు నియమించిన తాంగుల చైతన్యసువర్ణకుమారి, భర్త వల్లంగి నాగేశ్వరరావు ప్రభుత్వ ఉద్యోగని, వనగుమ్మ పాఠశాల ఉపాధ్యాయుడని, గ్రామస్తులు కలెక్టర్‌కు ఫిర్యాదు చేయగా, విచారణ జరపాలని సబ్‌కలెక్టర్ అభిషేక్‌కు సూచించారు.

## రెడ్ క్రాస్ మానవతావాదాన్ని ప్రోత్సాహించడం



**పాడేరు, జనవరి5,ప్రభాతవార్త**

అల్లూరి సీతారామరాజు జిల్లా శాఖ రెడ్ క్రాస్ చైర్మన్ ఆదేశాల మేరకు పాడేరు ఎస్టీ ఆన్స్ స్కూల్‌లో విద్యార్థులకు రెడ్‌క్రాస్ గురించి తెలియ జేశారు. ఎస్టీ ఆన్స్ ప్రిన్సిపాల్ ఆనిచెరియన్ మాట్లాడుతూ యుద్ధంలో గాయపడిన వారిని ఆదుకొని ఆహారం, నీరు అందించడంలో నుంచే రెడ్‌క్రాస్ ఉద్భవించిందన్నారు. కరెస్పాండెంట్ ఎస్సార్ దీపమ్మ, వైస్ ప్రిన్సిపాల్ ఎస్సార్ సీనా, సూరిబాబు, మూర్తి మాస్టర్స్, రెడ్ క్రాస్ ఎంసీ మెంబెర్ జయ కోఆర్డినేటర్ కోటేశ్వరరావు పాల్గొన్నారు.

## బూరుగుచెట్టు గ్రామంలో తెలుగుదేశం పార్టీ ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి



**పాడేరు, జనవరి6,ప్రభాతవార్త**

పాడేరు మండలం సలుగు పంచాయితీ బూరుగు చెట్టు గ్రామంలో తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆదేశాలు మేరకు ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. టిడిపి రాష్ట్ర కార్యదర్శి బొర్రా నాగరాజు, రాష్ట్రకార్యదర్శి, మాజీ జీసీసీ చైర్మన్ ఎంవివి ప్రసాద్, మాజీ జడ్పీటీసీ చైర్మన్ వంజంగి కాంతమ్మ, టిడిపి రూరల్ జిల్లా అధికార ప్రతినిధి కొట్టగుల్లి సుబ్బారావు, రాష్ట్ర మహిళా ప్రధాన కార్యదర్శి బొర్రా విజయరాణి, మాజీ మండల పార్టీ అధ్యాషుడు ఉల్లి రామారావు మాట్లాడుతూ గిరిజన ప్రాంతాల్లో అన్యాయంగా పెన్షన్‌లను తొలగించారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఆదివాసులకు న్యాయం జరగాలంటే అభివృద్ధి జరగాలన్నా నారా చంద్రబాబు నాయుడుని మరల ముఖ్యమంత్రి చేసుకోవాలని తెలుగుదేశం పాడేరు సీనియర్ నాయకులు ప్రజలని కోరారు. అనంతరం స్థానిక యువతకు వాలీబాల్ కిట్టు పార్టీ నాయకులు అందజేశారు.

## 8న పెట్ షో



**మాధవధార, జనవరి 6 ప్రభాతవార్త**

విశాఖ కెనైన్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈ నెల 8న విశాఖ నగరంలో అతిపెద్ద డాగ్స్ షో, డాగ్ ఫ్యాషన్ షో, క్యాట్ షో, బర్డ్ షో, అక్వేరియం షో నిర్వహిస్తున్నట్లు అసోసియేషన్ అధ్యక్షులు పి.ప్రకాష్, కార్యదర్శి ఏ.ఎస్.రావు తెలిపారు. నగరంలో నిర్వహించిన మీడియా సమావేశంలో వారు మాట్లాడుతూ ఎం.వి.పి.కాలనీ ఆల్వార్ దాస్ గ్రౌండ్‌లో ఉదయం 9 గంటలకు రాత్రి 7గంటల వరకు ఈ కార్యక్రమం కొనసాగుతుందని పేర్కొన్నారు. గ్రేటర్ విశాఖ సిటీ పెట్ లవర్స్ అందరికీ ఇదొక గొప్ప అవకాశం అని చెప్పారు. సంక్రాంతి పండుగ ముందుగా ఈ పెట్ షోను ఎంతో ప్రతిష్టాత్మకంగా గర్విస్తున్నట్లు వెల్లడించారు. అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ సూర్య ప్రకాశ్ రెడ్డి, జాయింట్ సెక్రెటరీ లూయిస్ రిచర్డ్స్, ట్రెజరర్ ఎస్.వి.ఎస్. ఎన్.రాజు మాట్లాడుతూ విశాఖ ప్రజలకు అలాగే పెట్ ప్రేమికులకు ఈ కార్యక్రమం ఒక మంచి అవకాశమని చెప్పారు. ఈనెల 8న ఉదయం నుంచి సాయంత్రం వరకు జరిగే ఈ కార్యక్రమానికి అందరూ విచ్చేసి విజయవంతం చేయాలని కోరారు. అసోసియేషన్ ఎగ్జిక్యూటివ్ మెంబర్లు వి.కిరణ్ కుమార్, సురేంద్ర కుమార్, ఎన్.రాజ్‌కమల్, ఎన్.సునీల్ వర్మ, అనిల్ పెంటకోట పాల్గొని మాట్లాడారు.

## కెమిస్ట్రీ జయరంగారావు ప్రత్తిపాటికు డాక్టరేట్



**పీఎం పాలెం, జనవరి 6 ప్రభాతవార్త**

ఆంధ్ర విశ్వవిద్యాలయం ఇంజనీరింగ్ కెమిస్ట్రీ విభాగానికి చెందిన పరిశోధక విద్యార్థి జయరంగారావు ప్రత్తిపాటి సింథసిస్, కేరక్టరైజేషన్, కెటలైటిక్, బయలాజికల్ యాక్టివిటీ స్టడీస్ ఆఫ్ సమ్ మెటల్ ఇన్ కార్పొరేటెడ్, యాసిడ్, ఫంక్షనలైజ్డ్, ఎంసీఎం -41 మీసో పోరస్ మెటీరియల్స్ అనే అంశంపై ఆచార్య ఎస్‌పాల్ డగ్లస్ పర్యవేక్షణలో పరిశోధనలు చేశారు. ఆయన చేసిన పరిశోధనలకు గాను ఆంధ్రాయూనివర్సిటీ డాక్టరేట్ ప్రదానం చేసింది. ప్రస్తుతం ఆయన బాబా ఇంజ నీరింగ్ కాలేజీ, పీఎం పాలెం నందు అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా పనిచేస్తున్నారు. ఈ సందర్భంగా కళా శాల సెక్రటరీ డా.కొండ్రు శ్రీలక్ష్మి, ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ గోవిందరాజు, వైస్ ప్రిన్సిపాల్ ఇ.అనిల్ కుమార్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## 64వ వార్డులో డ్రైడే-ఫ్రైడే కార్యక్రమం



**పీఎం పాలెం, జనవరి 6 ప్రభాతవార్త**

డా.పి.జగదీశ్వరరావు జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి వారు పెదగంట్యాడ మండలం గంగవరం 64వ వార్డు ప్రాంతంలో డ్రైడే-ఫ్రైడే కార్యక్రమంలో భాగం గా ప్రజలకు నీటి నిల్వలు లేకుండా చూసుకోవా లని, మంచి నీటిపై మూతలు సరిగా ఉంచుకోవాల ని అవగాహన కల్పించారు. ఇంటి పరిసర ప్రాంతాలను శుభ్రంగా ఉంచుకోవాలని ఓపెన్ డ్రైనేజీ శుభ్రంగా ఉంచుకోవాలని, స్థానిక ప్రజలు, ఆరోగ్య సిబ్బంది ప్రతీ శుక్రవారం డ్రైడే-ఫ్రైడే పాటిం చాలని నీటి నిల్వలు లేకుండా చూసుకోవాలని అవగాహన కలుగజేశారు. స్థానిక వైద్యులు, మహిళ ఆరోగ్య కార్యకర్తలు, ఆరోగ్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు, నాగభూషణం పాల్గొన్నారు.

## జనసేన పార్టీ ఆత్మీయ సమావేశంను విజయవంతం చేయండి



**అరకులోయ జనవరి 6 ప్రభాతవార్త**

అరకులోయ నియోజకవర్గంలో 8న జరిగే జనసేన పార్టీ ఆత్మీయ సమావేశంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆ పార్టీ అరకులోయ నియోజకవర్గం నాయకుడు, మాజీ ఎంపీటీసీ దురియ సాయిబాబా కోరారు. శుక్రవారం విలేకరులతో ఆయన మాట్లాడుతూ ఆత్మీయ సమావేశానికి రాష్ట్ర నాయకుడు తోట నాగేంద్ర, అరకు పార్లమెంట్ ఇన్‌చార్జ్ గంగులయ్య ముఖ్య అతిథులుగా విచ్చేస్తున్నారని తెలిపారు. ఈనెల 12న రణస్థలంలో జరిగే యువశక్తి సభకు సంబంధించిన దిశా నిర్దేశం చేసేందుకు గాను అరకులోయలో సమావేశాన్ని ప్రత్యేకంగా ఏర్పాటు చేస్తున్నట్లు తెలియజేశారు. ఉదయం 10:30 గంటల సమయంలో జరిగే ఈ సమావేశంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళలు, అభిమానులు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

## 13వ ఐద్వా ఆలిండియా మహాసభలు జయప్రదం చేయాలి



**అరకులోయ, జనవరి 6 ప్రభాతవార్త**

13వ ఐద్వా ఆలిండియా మహాసభలు జయప్రదం చేయాలని గిరిజన మహిళా సంఘం ఆధ్వర్యంలో గ్రామ గ్రామాన ఐద్వా జెండా ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా ఐద్వా రాష్ట్ర నాయకులు వి.వి.జయ మాట్లాడుతూ ఈనెల 6 నుంచి 9 వరకు ఐద్వా ఆలిండియా మహాసభ లు కేరళ రాష్ట్రం తిరువనంతపురంలో జరుగుతున్నాయని పెదలబుడు శరభగూడ, బాండిం, కొత్తవలస, రంగిని వలస, రేఖ గ్రామాల్లో ఐద్వా జెండాలు ఎగురవేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల సెక్రటరీ కె.శశికళ, ప్రాథమిక కమిటీ సభ్యులు రాధ, లక్ష్మి, సుందరమ్మ, కళ, సుశీల, నాగమ్మ, తుల, చంప, సన్యాసమ్మ, తిప్పలమ్మ పాల్గొన్నారు.

## దివీస్ ఉద్యోగి ఉరివేసుకొని మృతి

**భీమునిపట్నం, జనవరి 6, ప్రభాతవార్త**

మనస్థాపంతో ఉరివేసుకుని వ్యక్తి మృతి చెందిన సంఘటన జరిగినట్లు పోలీసులు తెలిపారు. పోలీసులు ఇచ్చిన వివరాలు ప్రకారం తగరపువలస, ఆదర్శనగర్‌లో నివాసం ఉంటున్న కొండలు దివీస్ సంస్థలో పనిచేస్తున్నారు. అయితే ఈయనకు నెలకు వచ్చిన జీతం ఎక్కువ షేర్ మార్కెట్‌లో ఇన్వెస్ట్ చేస్తుండేవారు. అంతేకాకుండా కరోనా టైం లోషేర్ మార్కెట్ లో చాలా లాస్ అయి పోవడంతో అప్పటినుండి మనస్థాపంతో ఉన్నారు. అయితే గురువారం కొండలు భార్య మేరీప్రియ చర్చికు వెళ్లి తిరిగి ఇంటికి వచ్చి చూస్తే బెడ్ రూమ్ తలుపు లోపల గడియ పెట్టి ఉండడంతో తలుపు గట్టిగా తోచిన రాకపోవడంతో పక్కన ఉండేవారిని పిలిచి గట్టిగా తలుపులు తీసి లోపల చూసేసరికి కొండలు ఫ్యాన్‌కు ఉరివేసుకొని ఉన్నారు. దాంతో కొండలును ఎన్.ఆర్.ఐ. ఆసుపత్రికి తరలించగా అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు చెప్పారనీ అన్నారు. దాంతో పోలీసులకు ఫిర్యాదు చేశారు. మేరీప్రియ ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## నేడు వాహనాలు వేలం

**భీమునిపట్నం, జనవరి 6, ప్రభాతవార్త**

భీమునిపట్నం ఎస్.ఇ.బి.స్టేషన్ పరిధిలో వివిధ కేసులలో పట్టుబడిన ద్విచక్రవాహనాలు09, ఆటోలు 2, ఒక కారు (టాటా ఇండికా 2000 మోడల్) మొత్తం 12 వాహనాలను 7న శనివారం మధ్యాహ్నం 3గం.కు భీమునిపట్నం ఎస్.ఇ.బి. స్టేషన్ ఆవరణలో, అసిస్టెంట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ సూపరెంటెండెంట్ వారి ఆధ్వర్యంలో బహిరంగ వేలం వేయబడును. కావున బహిరంగ వేలంలో పాల్గొనేవారు ముందుగా ధరావతు చెల్లించి వేలంలో పాల్గొనవలసిందిగా కోరుచున్నాము. వేలంలో హెచ్చు పాటదారుడు పాటలో పాడిన సొమ్ము, 18% జి.ఎస్.టి కలిపి వెంటనే చెల్లించవలెనని ఇన్‌స్పెక్టర్, ఎస్.ఇ.బి. స్టేషన్, భీమునిపట్నం తెలిపారు.

## విద్యార్థులకు పెన్నులు, పెన్సిళ్ల పంపిణీ



**ఆనందపురం జనవరి 6 ప్రభాతవార్త**

ఆనందపురం మండలం వెంకటాపురం యూపీ పాఠశాలలో శుక్రవారం మధ్యాహ్నం ఆనందపురం ఆంధ్రా బ్యాంకు పూర్వపు మేనేజర్ వంతరాం చంద్రమౌళి విద్యా ర్థులకు పెన్ను పెన్సిళ్లు స్వీట్లు బిస్కెట్లు పంపిణీ చేశా రు. తన మనవడు షన్విక్ సాయి వేదాంష్ పుట్టినరోజు సందర్భంగా ప్రతి ఏడాది వివిధ పాఠశాలల్లో విద్యార్థులతో పుట్టినరోజు వేడుకలు జరుపుకొని విద్యార్థులకు కావలసిన సామాగ్రిని అందిస్తున్నామన్నారు. ఈ సందర్భంగా 110 మంది పిల్లలకు పెన్నులు పెన్సిళ్లు స్వీట్ లు బిస్కట్లు పంపిణీ చేశారు. అనంతరం విద్యార్థుల మధ్య కేక్ కట్ చేసి మిఠాయిలు పంచి పెట్టారు ఈ సందర్భంగా చంద్రమౌళి మాట్లాడుతూ పదవ తరగతి పరీక్షలలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను ప్రతి ఏటా ప్రోత్సాహం అందిస్తామన్నారు. వివిధ పాఠశాలలో విద్యార్థుల కోసం సేవా కార్యక్రమాలను నిర్వహించి పేద పిల్లలకు పుస్తకాలు ఫీజులు చెల్లిస్తామన్నారు. విద్యార్థులు నృత్య గీతాలను ప్రదర్శించారు. ఉపాధ్యాయులు వెంకట్రావు వర్మ, రూప, అపరంజి, జయభారతి, నిర్మల, జ్యోతిర్మయి తదితరులు పాల్గొన్నారు.

## గీతం విద్యాసంస్థలపై ప్రభుత్వం తీసుకున్న చర్య ముమ్మాటికి కక్ష సాధింపే

### టిడిపి ఇన్చార్జ్ కోరాడ రాజబాబు



**భీమునిపట్నం, జనవరి 6, ప్రభాతవార్త**

భీమిలి నియోజకవర్గం పరిధిలో ఉన్న విశాఖ పార్లమెంట్ అభ్యర్థి గీతం విద్యాసంస్థల చైర్మన్ మతు కుమిల్లి శ్రీభరత్‌కి చెందిన గీతం విద్యాసంస్థల్లో అర్ధరాత్రి అరాచకానికి పాల్పడి న్యాయ స్థానంలో ఉన్న విషయం అయినప్పటికీ అర్ధరాత్రి కాలేజీలో చొరబడి కొలతలు వేయడం కట్టడాలు పడగొట్టే పని చట్టాల పైన న్యాయ వ్యవస్థ పైన చిత్తశుద్ధి లేనటువంటి వై ఎస్ఆర్‌సిపి ప్రభుత్వ వైఖరిని ఖండిస్తూ గీతం యూనివర్సిటీ దగ్గర రోడ్డుపై బైఠాయించి నిరసన తెలియజేసి పత్రిక, మీడియా సమావేశం నిర్వహించిన భీమిలి నియోజకవర్గం టిడిపి ఇన్చార్జ్ కోరాడ రాజబాబు వారితోపాటు ఎనిమిదవ వార్డ్ అధ్యక్షులు చెట్టుపల్లి గోపి, బోడపూడి దొరబాబు చిన్న గోపి యూత్ ప్రెసిడెంట్ బాబురావు తదితర ముఖ్య నాయకులు నియోజకవర్గ నాయకులు పాల్గొన్నారు.

## గుడిలోవ రంగనాధ స్వామి దేవాలయాన్నిసందర్శించిన ఈవో

### ఆలయ అభివృద్ధిపై చర్చలు



**ఆనందపురం జనవరి 7 ప్రభాతవార్త**

ఆనందపురం మండలం, గుడిలోవ రంగనాథ స్వామి దేవాలయాన్ని విశాఖ జిల్లా దేవస్థానం నూతన ఈవో నానాజీ సందర్శించారు. దేవాలయంలో మౌళిక సదుపాయాలు ఏర్పా ట్లు ఎలా ఉన్నాయో పరిశీలించారు. దేవస్థానం చైర్మన్ కోరాడ గిరిరాజు డైరెక్టర్ చందల అప్పలరాజులు దేవాలయ అభివృద్ధిలో పలు సమస్యలు వివరించారు. అనంతరం దేవాలయ పలు సమస్యలు అభివృద్ధి కార్యక్ర మాలు కోసం కమిటీ సభ్యులతో చర్చలు జరిపారు. ముఖ్యంగా వచ్చే మాసంలో శివరాత్రి పండగను ఘనంగా నిర్వహించడానికి చర్చించారు. రుద్రాభి శేఖం ఆలయ ప్రాంగణంలో నిర్వహించదానికి భక్తులకు సౌకర్యాలు కల్పించడానికి ప్రణాళికలు సిద్ధం చేయాలన్నారు. కోరాడ గిరిరాజు (చైర్మన్), చందల అప్పలరాజు (డైరెక్టర్) కమిటీ సభ్యులు ధనియాల చంద్రలక్ష్మి, బాలి అప్పల కొండమ్మ, పిల్ల శ్రీను, కోరాడ రోహిణి, ఈతల పాక అప్పయ్యమ్మ మజ్జి నాగరాజు పాల్గొన్నారు.







ఎంపీ ఎంవివి సత్యనారాయణ కుమారుడు పెళ్లి కార్డును శుక్రవారం సీఎం జగన్ దంపతులకు ఇచ్చి పెళ్లికి రావాలని ఆహ్వానిస్తున్న ఎంపీ ఎంవివి సత్యనారాయణ దంపతులు.

## నేడు వైవి సుబ్బారెడ్డి రాక

విశాఖపట్నం, జనవరి 6 ప్రభాతవార్త



విశాఖపట్నం, అనకాపల్లి, విజయనగరం జిల్లాల ఇన్‌చార్జి, టీటీడీ చైర్మన్ వైవి సుబ్బారెడ్డి శనివారం ఉదయం 9 గంటలకు విశాఖపట్నం విమానాశ్రయం చేరుకుంటారు. ఈ సందర్భంగా నాయకులకు, కార్యకర్తలకు తెలియ జేయడమైనది.

## ఏపీలో వైద్యరంగానికి సీఎం జగన్ ప్రాధాన్యత

### -రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రి విడదల రజిని
### -విశాఖలో హెల్త్ సమ్మిట్ ప్రారంభం




విశాఖపట్నం, జనవరి 6 ప్రభాతవార్త

వైద్యరంగానికి ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ప్రాధాన్యత ఇస్తున్నారని రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రి విడదల రజిని తెలిపారు.

అమెరికాలో అసోసియేషన్ ఆఫ్ ఫిజిషియన్స్ ఆఫ్ ఇండియా (ఏఏపిఐ) 16 వ గ్లోబల్ హెల్త్ సమ్మిట్ మూడు రోజుల సదస్సు శుక్రవారం బీచ్‌రోడ్‌లోని నవోటల్ హోటల్‌లో ప్రారంభమైంది. సదస్సుకు ముఖ్య అతిథిగా విచ్చేసిన ఆమె ప్రసంగిస్తూ వైద్య రంగం మరిన్ని సర్వీసులు అందించడానికి సదస్సు నాంది పలకాలన్నారు. దేశ విదేశాలలో వస్తున్న నూతన మార్పులను అన్వయించుకుని వైద్యరంగాన్ని అభివృద్ధి చేయాలని సూచించారు. ఫ్యామిలీ ఫిజీషియన్, వైఎస్సార్ హెల్త్ క్లీనిక్ వంటి పథకాలను ముఖ్యమంత్రి జగన్ ఇంప్లిమెంట్ చేశారన్నారు. ప్రజలకు సకాలంలో వైద్యం అందేలా 16వేల కోట్లతో నాడు నేడు ప్రవేశపెట్టారన్నారు. అందుచేతనే వైద్యశాఖలో 48వేల ఉద్యోగులను భర్తీ చేశామని తెలిపారు. ఈ సందర్భంగా సదస్సులో గ్లోబల్ హెల్త్ సమ్మిట్ సావనీరును ఆమె విడుదల చేశారు. సదస్సులో ఐటీ మంత్రి గుడివాడ అమర్నాథ్, జిల్లా కలెక్టర్ మల్లికార్జున, మెడికల్ అండ్ హెల్త్ కమిషనర్ నివాస్, స్పెషల్ ఆఫీసర్ నవీన్‌కుమార్, డాక్టర్ సౌమ్య స్వర్ణలత, డాక్టర్ అబ్జిత్‌షేత్, హెల్త్ యూనివర్శిటీ మాజీ వైస్ ఛాన్సలర్ డాక్టర్ రవిరాజు, డాక్టర్ విశ్వేశ్వరరంగా, డాక్టర్ సురేష్‌కరణ్, లీనా గుప్తా, తదితరులు పాల్గొన్నారు.

## అప్రకటిత ఎమర్జెన్సీలో వీధి పోరాటాలకు వీలుంటుందా?

### ఆంధ్రప్రదేశ్ మొత్తాన్ని కుప్పం నుంచి గెలవాలంటే కుదరదండీ!
### ఎంపీ విజయసాయిరెడ్డి



విశాఖపట్నం, జనవరి 6 ప్రభాతవార్త

తెలుగుదేశం అధ్యక్షుడు నారా చంద్రబాబునాయుడు తన సొంత నియోజకవర్గంలో మూడు రోజుల పర్యటనకు వచ్చి ప్రజల బాగోగులు కనుక్కుందా మనుకున్నారట. ఆ పనేదో ఆయన కుప్పం గ్రామాల్లో ప్రశాంతంగా చేసుకోకుండా అనవసరంగా పాలకపక్షం పైనా, ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డిపైనా రంకెలేస్తున్నారు. 'ఫెయిల్డ్ సిఎం' అని నిర్ధారించిన ఈ మాజీ ముఖ్యమంత్రి ఏపీ పరిపాలనకు సంబంధించి ఏఏ రంగాల్లో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ విఫలమైందో చెప్పడం లేదు. నిరాధరమైన నిందలేస్తూ 'అప్రకటిత ఎమర్జెన్సీ' ఆంధ్రప్రదేశ్‌లో అమలులో ఉందనే పసలేని ఆరోపణలతో జనం సానుభూతి కోసం ఆయన వెంప ర్లాడుతున్నారు. గతంలో కాంగ్రెస్ ముఖ్యమంత్రులు అసెంబ్లీలో చక్కగా ప్రవర్తించారంటూనే తాను మాత్రం ప్రస్తుత సిఎంపై నోటికొచ్చినట్టు మిగతా11లో

## గీతం కాలేజీ పరిసరాల్లో ప్రభుత్వ భూమికి కంచె..

# భారీగా పోలీసుల మోహరింపు




విశాఖపట్నం, జనవరి 6 ప్రభాతవార్త

విశాఖలోని గీతం వైద్య కళాశాల పరిసరాల్లో గతంలో గుర్తించిన ప్రభుత్వ భూమి చుట్టూ జీవిఎంసీ, రెవెన్యూ అధికారులు కంచె ఏర్పాటు చేశారు. వేకువజాము నుంచే దీనికి సంబంధించిన కసరత్తును మొదలు పెట్టడంతో కాస్త ఉత్కంఠ ఏర్పడింది. వైద్య కళాశాల భవనాలను కూలుస్తారనే ప్రచారమూ జరిగింది. ఎండాడ, రుషికొండవైపు వెళ్లే మార్గాల్లో బారికేడ్లు పెట్టి విస్తృతంగా తనిఖీలు చేపట్టడం, మరోవైపు తెదేపాకు చెందిన ముఖ్య నేతలను గృహనిర్బంధం చేయడంతో ఏం జరుగుతుందనే ఆసక్తి నెలకొంది. గతంలో స్వాధీనం చేసుకున్న ప్రభుత్వ భూమిలో కంచె ఏర్పాటు చేస్తున్నట్లు భీమిలి ఆర్‌డిఓ పేర్కొనడంతో ఉత్కంఠకు తెరపడింది. తెల్లవారుజామునే రెవెన్యూ, జీవిఎంసి సిబ్బంది గీతం వైద్యకళాశాల ప్రధాన ద్వారం వద్దకు చేరుకున్నారు. కంచె ఏర్పాటుకు అవసరమైన సామాగ్రితో అక్కడికి చేరుకుని పనులు మొదలుపెట్టారు. భీమిలి ఆర్‌డిఓ భాస్కర్‌రెడ్డి, డీఆర్వో పర్యవేక్షణలో సుమారు 3 గంటల పాటు పనులు కొనసాగాయి. పలుచోట్ల 'ప్రభుత్వ భూమి' బోర్డులు ఏర్పాటు చేశారు. కంచె ఏర్పాటు నేపథ్యంలో గతం వైద్య కళాశాల పరిసరాల్లో భారీగా పోలీసులను మోహరించారు. ఆ మార్గంలో వెళ్లేవారిని తనిఖీలు చేశారు. మీడియాతో పాటు ఎవరినీ కళాశాల లోపలికి అనుమతించకుండా కంచె ఏర్పాటు పనులు పూర్తి చేశారు. అంతకు ముందు ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణబాబు, మాజీ ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావుతో పాటు మరికొందరు తెదేపా నేతలను పోలీసులు గృహనిర్బంధం చేశారు.

**గతంలోనే మార్క్ చేశాం : ఆర్డీఓ**

కళాశాలను ఆనుకుని ఉన్న 14 ఎకరాల మిగతా11లో

## విశాఖ విమానాశ్రయంలో ఎంపీ విజయసాయిరెడ్డిని కలిసిన వైసీపీ కార్యకర్తలు

విశాఖపట్నం, జనవరి 6 ప్రభాతవార్త



విశాఖ విమానాశ్రయంలో రాజ్యసభ సభ్యులు, వైసీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి వి.విజయసాయిరెడ్డిని పలువురు ప్రజాప్రతినిధులతో ఎమ్మెల్సీ వంశీకృష్ణ యాదవ్ మర్యాద పూర్వకంగా కలిశారు. అనంతరం ఇటీవల స్వర్గస్తులైన ఆడారి తులసీరావు కుటుంబాన్ని పరామర్శించేందుకు యలమంచిలి చేరుకున్నారు.

## ప్రశాంతంగా పరిషత్ యూనిట్ ఎన్నికలు

### పరిషత్ యూనిట్ ప్రెసిడెంట్‌గా పివివిఎన్ మూర్తి

నక్కపల్లి, జనవరి 6 ప్రభాతవార్త



పరిషత్ యూనిట్ ఎన్నికలు గతంలో ఎన్నడూ లేనివిధంగా ఏకగ్రీవంగా జరి గాయి. పరిషద్ యూనిట్ ప్రెసిడెం ట్‌గా పివివిఎన్ మూర్తి పరిపాల నాధికారి జెడ్పీ, కార్యదర్శిగా ఆర్‌వి నాగరాజు జూనియర్ అసిస్టెంట్ జెడ్పీ, అసోసియేట్ ప్రెసిడెంట్‌గా ఎన్.రాజేశ్వరి పరిపాలనాధికారి జెడ్పీ, వైస్ ప్రెసిడెంట్‌గా బిహెచ్‌వి రమణబాబు, పరిపాలనాధికారి పిఆర్ కార్యాలయం, జాయింట్ సెక్రటరీగా రాధ జూనియర్ అసిస్టెంట్ జెడ్పీ, ఆర్గనైజింగ్ సెక్రటరీగా కె.ఆనంద్ జూనియర్ అసిస్టెంట్ జెడ్పీ, ఈసీ మిగతా11లో







## ఆడారి తులసీరావు కుటుంబ సభ్యులకు రాజ్యసభ సభ్యులు, విజయసాయి రెడ్డి పరామర్శ

యలమంచిలి, జనవరి 6 ప్రభాతవార్త

అనారోగ్య కారణాలతో ఇటీవల మృతి చెందిన విశాఖ డెయిరీ చైర్మన్ అడారి తులసీరావుకు రాజ్యసభ సభ్యులు, వైకాపా జాతీయ ప్రధాన కార్యదర్శి విజయసాయిరెడ్డి నివాళులర్పించారు. శుక్రవారం యలమంచిలిలో ఆయన స్వగృహంలో తులసీరావు కుటుంబ సభ్యులను మంత్రి అమర్‌నాథ్‌తో కలిసి పరామర్శించారు. తులసీరావు కుమారుడు విశాఖ దక్షిణ నియోజకవర్గ సమన్వయకర్త ఆడారి ఆనంద్, కుమార్తె పిల్లా రామకుమారి, ఇతర కుటుంబ సభ్యులతో మాట్లాడి వారిని ఓదార్చారు. పరామర్శించిన వారిలో విశాఖ జిల్లా వైకాపా అధ్యక్షులు పంచకర్ల రమేష్, ఎమ్మెల్సీ వంశీకృష్ణ యాదవ్, ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త కెకె రాజు, ఏపీ స్కిల్ డెవలప్‌మెంట్, జాబ్ ఫెయిర్ సలహాదారు శ్రీధర్ రెడ్డి, ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎమ్మెల్సీ వైకాపా అభ్యర్థి సీతంరాజు సుధాకర్, ఇతర నేతలు ఉన్నారు.

## డైరీ ఆవిష్కరించిన డిప్యూటీ సిఎం ముత్యాలనాయుడు

విశాఖపట్నం, జనవరి 6 ప్రభాతవార్త

దేవరాపల్లి మండలం తారువలోని డిప్యూటీ సిఎం క్యాంపు కార్యాలయంలో ఎపి పంచాయతీ రాజ్ ఇంజనీర్ల అసోసియేషన్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, పంచాయతీరాజ్ శాఖమంత్రి బైడి ముత్యాలనాయుడుని





కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం 2023 డైరీని ఉపముఖ్యమంత్రి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ప్రెసిడెంట్ మురళికృష్ణనాయుడు, ప్రధాన కార్యదర్శి కె.సంగీతరావు, కోశాధికారి ఆర్.శ్రీనివాసరావు, విశాఖ జిల్లా అధ్యక్షులు జగదీష్, తదితర సభ్యులు పాల్గొన్నారు.

## అవంతిలో 'జాతీయస్థాయి టెక్‌ఫెస్ట్'



భీమునిపట్నం, జనవరి 6 ప్రభాతవార్త



స్థానిక అవంతి ఇంజనీరింగ్ కళాశాలలో రెండు రోజులు జరగనున్న జాతీయస్థాయి టెక్‌ఫెస్ట్ జివైఎఎన్ ఆరంభ వేడుకలు ఘనంగా జరిగాయని కళాశాల డైరెక్టర్ డాక్టర్ ఎ.చంద్రశేఖర్ తెలియజేశారు. విద్యార్థులకు ఇలాంటి వేడుకలుమిగతా11లో

## గీతం మెడికల్ కాలేజీ ప్రజా సేవలో ముందుంది

### బండారు సత్యనారాయణమూర్తి



విశాఖపట్నం, జనవరి 6 ప్రభాతవార్త

50 కోట్లు సొంత డబ్బులతో కోవిడ్‌లో రోగులకు సేవలందించిందని భూమి అంశం కోర్టులో ఉందని నోటీసు ఇవ్వచ్చు లేదా రెగ్యులరైజ్ చేయవచ్చు కానీ అర్ధరాత్రి వచ్చి పెన్సింగ్ వేయడం ఏంటని బండారు సత్య నారాయణ మూర్తి ప్రశ్నించారు. శుక్రవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ నలుగురు ఏసీపీలు, 400 మంది పోలీసులతో మిగతా11లో



యలమంచిలి నియోజకవర్గం వెలమ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో వెలమ సభ్యుల ఆత్మీయ కలయికను ఈనెల 8న అచ్యుతాపురం మండలంలో నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమానికి యలమంచిలి నియోజకవర్గ పరిశీలకులు, వైఎస్ఆర్ సీపీ రాష్ట్ర కార్యదర్శి రొంగలి జగన్నాధంని ముఖ్యఅతిథిగా రావాలని వారి స్వగృహానికి వెళ్లి ఆహ్వానించామని తెలిపారు.

(ప్రభాతవార్త-విశాఖపట్నం)

## పీవీ చలపతిరావు మృతి పార్టీకి తీరని లోటు



11లో



విశాఖలోని బాలాజీ ఇంజనీరింగ్ కార్పొరేషన్ అధినేత తాడికొండ బాపనయ్య గుప్తా శుక్రవారం ఆకస్మికంగా మరణించారు. ఆయన మృతి పట్ల రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్‌నాథ్ తీవ్ర సంతాపం తెలిపారు. స్థానిక లలితా నగర్‌లో గుప్త నివాసానికి వెళ్లి ఆయన మృతదేహం వద్ద అమర్‌నాథ్ నివాళులర్పించారు. గుప్త ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు.

## ఆర్గానిక్ ఆహార ఉత్పత్తులకు ప్రపంచ వ్యాప్తంగా డిమాండ్ : మిజోరాం గవర్నర్ హరిబాబు



విశాఖపట్నం, జనవరి 6 ప్రభాతవార్త

ఆర్గానిక్ ఆహార ఉత్పత్తులకు ప్రపంచ వ్యాప్తంగా డిమాండ్ ఉందని, ఆర్గానిక్ ఉత్పత్తులపై ప్రజల్లో అవగాహన కల్పించాలని మిజోరాం రాష్ట్ర గవర్నర్ కంభంపాటి హరిబాబు అన్నారు. స్థానిక ఓ ప్యాలెస్‌లో గో ఆధారిత ప్రకృతి వ్యవసాయ దారుల సంఘం ఆధ్వర్యంలోమిగతా11లో



## గంగవరంలో అర్బన్ హెల్త్ క్లినిక్ ప్రారంభం



గాజువాక, జనవరి 6, ప్రభాతవార్త

పెదగంట్యాడ మండలం గంగవరం గ్రామంలో వైఎస్ఆర్ అర్బన్ హెల్త్ క్లినిక్‌ను శుక్రవారం వైద్య ఆరోగ్య శాఖ మంత్రి విడదల రజని చేతుల మీదుగా ప్రారంభించారు. ఆయుష్మాన్ భారత్ హెల్త్ అండ్ వెల్‌నెస్ వారిచే కోటి 50 లక్షల వ్యయంతో ఆసుపత్రి నిర్మాణం పూర్తయింది. ప్రారంభం నుంచే వైద్య సేవలు అందుబాటులోకి వస్తాయని వైద్యులు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ పేద మిగతా11లో

## దోబూచులాట లాడుతున్న లేళ్ల

- పెద్దల దగ్గర వైసిపి వార్డులో టీడీపీ
- జండా మోసిన వైసీపీ కార్యకర్తలకు వేధింపులు
- మూడు జిల్లాల సమన్వయకర్త దృష్టి పెట్టాలని వైసీపీ కార్యకర్తల కోరిక

విశాఖపట్నం-ప్రభాతవార్త

ఆయన ప్రజాప్రతినిధి గాజువాక నియోజకవర్గం 86వ వార్డు రాజకీయాలు రసవత్తరంగా ఉన్నాయి. టీడీపీ నుంచి కార్పొరేటర్‌గా గెలిచిన లీల కోటేశ్వరరావు అధికారపార్టీ మిగతా11లో

## శ్రీతాండవ బృందావన పంచక్షేత్రం వద్ద విశేషంగా అన్నసమారాధన

పాయకరావుపేట రూరల్, జనవరి 6 ప్రభాతవార్త



శ్రీతాండవబృందావన పంచక్షేత్రం వద్ద ధనుర్మాసోత్స వాలను పురస్కరించుకుని శుక్రవారం విశేషంగా అన్న సమారాధన కార్యక్రమం నిర్వహించారు. ఆలయధర్మకర్త కుందలిరాంబాబు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో పాయకరావుపేట, తుని సుదీర్ఘప్రాంతాలకు అలాగే ఆలయ పరిసరప్రాంత భక్తులు అన్నసమారాధన కార్యక్రమంలో పాల్గొని అన్నప్రసాదాన్ని భక్తిప్రపత్తులతో స్వీకరించారు. ఇక్కడ ప్రాంగణంలో అనేకదేవతలు వెలసిన ఆలయాలు భక్తుల దర్శనార్థం అనుకూలంగా ఉండేవిధంగా ధర్మకర్త కుందలిరాంబాబు భక్తులకు దైవదర్శన సౌకర్యాలు సమకూర్చారు. అనునిత్యం ఇక్కడ ఉన్న శ్రీకృష్ణ ఆలయంతోపాటు శ్రీకృష్ణమందిరం, శ్రీసాయిబాబా ఆలయం, దుర్గమ్మ, శివాలయం, నవగ్రహాలయం ఇంకా అనేక దేవతల ఆలయాలను నిర్మించారు. తాండవనది తీరప్రాంతం కావడంతో ఆలయాలను దర్శించేందుకు వచ్చిన భక్తులనదిలో స్నానం ఆచరించి పులకిభ్రుతులు పాటించి దేవతామూర్తులను దర్శించుకోవడంఅనునిత్యం జరుగుతున్న విషయం తెలిసిందే. ఇక్కడ శ్రీక్షేత్రాలయం వద్ద ప్రతిసంక్రాంతిరోజున అన్నసమారాధన కార్యక్రమం యధావిధిగా జరుగుతుండటంతో భగవంతుని ప్రసాదాన్నిస్వీకరించేందుకు భక్తులు అనేకమంది వస్తుంటారు. ఈకార్యక్రమంలో ఆలయసహాయకమిటీతదితరులు ఉన్నారు.

## కుక్కల్లో చర్మవ్యాధులు

### ప్రమాదం లేదంటున్న పశువైద్యులు

పాయకరావుపేట, జనవరి 6 ప్రభాతవార్త



ఇటీవల కాలంలో కుక్కలు చర్మవ్యాధులతో బాధపడుతున్నాయి. కుక్కలశరీరం ఎర్రగామారి వెంట్రుకలు రాలిపోతున్నాయి. మండలంలో ఎక్కడ చూసినా వీధుల్లో ఇలాంటి కుక్కలు ఎక్కువగా కనిపిస్తున్నాయి. ఇళ్ళల్లో పెంచుకున్న కుక్కల్లో సైతం ఇలాంటి చర్మవ్యాధులు ఎక్కువయ్యాయి. దీంతో కుక్కలు పెంచుకుంటున్న వాళ్ళు ఆందోళన చెందుతున్నారు. ఇంటి వీధుల్లో తిరిగే కుక్కలు చర్మవ్యాధులతోవీధుల్లో ఇష్టమొచ్చి తిరుగుతూ ఇంటిముందు వేసిన వ్యర్థ ఆహారం తింటున్నాయి. ఈక్విన్ డిసీజ్తో వస్తున్న కుక్కలను చూస్తున్న స్థానికులు భయపడుతున్నారు. కుక్కలకు వస్తున్న ఈ వ్యాధులు కళ్ళముందు తిరుగుతున్న కుక్కలవల్ల మనుష్యులకు కూడా వ్యాపిస్తాయేమోననిభయాందోళనలు వ్యక్తం చేస్తున్నారు. ఇలాంటి చర్మవ్యాధులతో వీధుల్లో కొన్ని కుక్కలు చనిపోతున్నాయనిస్థానికులు చెప్తున్నారు. కాగా పశువైద్యులను ఈవ్యాధిపట్ల సంప్రదించగా ఇది ఎలాంటిప్రమాదకరమైన వ్యాధి కాదని వైరస్కూడా కాదని మందుల ద్వారా ఈవ్యాధిని నివారించుకోవచ్చుననివిలేకరులతో ఈచర్మానికి సంబంధించి ఎక్కువగా కుక్కలకు వస్తాయని చెప్పారు. ఇలాంటివ్యాధివచ్చిన కుక్కలు ఏమైనా ఉంటే దగ్గరలో ఉన్న పశువుల ఆసుపత్రికి తీసుకువెళ్ళే మందులువ్వడం జరుగుతుందని పశువైద్యాధికారులు అంటున్నారు.

## పాతేర్లులో డ్రోన్ సర్వే పూర్తి

### త్వరలోనే సమగ్ర భూసర్వే వివరాలు వెల్లడి

పాయకరావుపేట రూరల్, జనవరి 6 ప్రభాతవార్త



జగనన్న శాశ్వతభూహక్కు భూరక్షణపథకం క్రింద మండలంలో డ్రోన్సర్వేనిర్వహిస్తున్న విషయంతెలిసిందే. ఈసర్వేద్వారా రైతుల భూములకు సంబంధించిన హద్దులు నిర్ణయించడమే కాకుండా ఆయారైతుల సర్వేనెంబర్లలో ఉన్న భూమి కొలతలు ఎంత ఉందో అన్న విషయం తెలుస్తుంది. ఈసర్వేద్వారా రైతులభూములపై లోటుపాట్లు ఉంటే అధికారులు సరిదిద్దుతారు. మండలంలో పాతేర్లుగ్రామంలో మొత్తం 1305 ఎకరాలు పంటభూమి ఉంది. ఈభూమికి సంబంధించి గతంలోఒక పర్యాయం డ్రోన్సర్వేనిర్వహించారు. అప్పట్లో కొంత భాగానం డ్రోన్ సర్వేచేయకపోవడంతో ప్రస్తుతం సర్వేనిర్వహించారు. ఈడ్రోన్సర్వేద్వారా వచ్చిన భూములు సంబంధించిన మ్యాపులనుమండలస్థాయి సర్వేర్లకు అప్పగిస్తారు. సర్వేయర్లు ఆయా మండలాల తహసీల్దార్ల దృష్టికితీసుకువెళ్ళి అనంతరం ఆన్లైన్ లో అప్లోడ్ చేస్తారు. ఈతతంగం అంతా పూర్తయిన తర్వాత గ్రామసభల్లో రైతులకు డ్రోన్ సర్వేకు సంబంధించిన రిపోర్టులు ఇస్తారు. డ్రోన్సర్వేలో వచ్చిన రిపోర్టులకుసంబంధించిన రికార్డుల్లో ఉన్న భూములకు సరిపోయిందో లేదో రైతుల సమక్షంలోపరిశీలిస్తారు. ఎటువంటి లోటుపాట్లు ఉన్నా రైతులకు ఎలాంటి నష్టం జరగకుండా అధికారులుదాన్ని సరిదిద్దుతారు. పాతేర్లులో జరిగిన డ్రోన్సర్వే కార్యక్రమంలో మండలసర్వేయర్ సత్తిబాబు, విలేజ్ అసిస్టెంట్ విజయ్కుమార్, విలేజ్సర్వేయర్లు దినేష్, లోవరాజు కార్యదర్శి హుస్సేన్, విఆర్వో శేషులు, కామేష్ పాల్గొన్నారు.

## జాతీయస్థాయి హ్యాండ్బాల్ పోటీలకు ఎంపికైన శ్రీప్రకాష్ విద్యార్థిని యశస్విని

పాయకరావుపేట రూరల్, జనవరి 6 ప్రభాతవార్త



పాయకరావుపేట శ్రీప్రకాష్ కళాశాలలో ద్వితీయసంవత్సరం చదువుతున్న పి యశస్వినిరాష్ట్రస్థాయిలో విద్యార్థిని ఈనెల 11నుండి 15వరకూ జరుగనున్న 44వ జూనియర్ బాలికల నేషనల్ హ్యాండ్బాల్ ఛాంపియన్షిప్కు ఎంపికైనట్లు కళాశాల ప్రిన్సిపాల్ భానుమూర్తితెలియచేసారు. గతనెల అనంతపురం జిల్లా కదిరి వాణీ స్కూల్ నందు జరిగిన రాష్ట్రస్థాయిహ్యాండ్బాల్ పోటీలనందు అత్యుత్తమ ప్రతిభకనపరిచినందుకూను యశస్విని ఎంపికైనట్లు తెలిపారు. విద్యార్థిని యశస్వినికు విద్యాసంస్థల యాజమాన్యం నరసింహారావు, సంయుక్తకార్యదర్శి విజయప్రకాష్, వ్యాయామ ఉపాధ్యాయుడు బాలరాజు, సురేష్ తదితరులు అభినందించారు.

## పంచాయితీకి సంబంధించిన ప్రతి అంశం

### తన దృష్టికి తీసుకురావాలి,రికార్డెడ్గా ఉండాలి -గ్రామసభలో సర్పంచ్ ఉప్పశ్రీ అధికారులకు సూచన

పాయకరావుపేట, జనవరి 6 ప్రభాతవార్త



గ్రామపరిధిలో నిర్వహించే ప్రతి అంశం తనదృష్టికి తీసుకురావాలని ప్రతిపని రికార్డెడ్గాఉండాలని పాయకరావుపేట పట్టణ మేజర్పంచాయితీ సర్పంచ్ గారాజుఉప్పశ్రీ పంచాయితీఅధికారులు, సిబ్బంది పనితీరుపై అగ్రహం వ్యక్తంచేసారు. సర్పంచ్ గారాజుఉప్పశ్రీ ఆధ్వర్యంలోపంచాయితీ కార్యాలయం ఆవరణలో శుక్రవారం గ్రామసభ జరిగింది. ఈసభలో ఆమె మాట్లాడుతూకొన్ని అంశాలు తనదృష్టికి రావడంలేదని ఇకపై అలాంటివాటికి అవకాశం లేకుండా అధికారులువ్యవహరించాలని సూచించారు. ప్రతిపని రికార్డెడ్గా ఉండాలని గత 8నెలలనుండి ఏందేస్తున్నారనిపంచాయితీ ఈవో, సిబ్బందిని నిలదీసారు. స్థానిక అరటికాయల మార్కెట్లో వాటికొట్టుంపుకొట్టకు శంకుస్థాపన చేసినప్పుడు తనకు ఎందుకు తెలియపరచలేదని ప్రశ్నించారు. ప్రభాతవార్తలోఫోటోపెట్టి భార్యలపోడాలో భర్తలపెత్తనం అనే శీర్షిక వార్తప్రచురించిన విషయం తెలిసిందే. సమస్యలు ఏమైనా ఉంటే తన దృష్టికి తీసుకురావాలని ప్రతిసమస్య ఆకాశం ఉన్నంతవరకూ పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. పాయకరావుపేట పంచాయితీ ఏర్పడిన తరువాత అత్యధికమెజార్టీతో గెలుపొందిన ఏకైక సర్పంచ్గా గారా ఉప్పశ్రీ ఆమె ప్రజాసమస్యల పరిష్కారంలో దృష్టిపెడతానని నమ్మకంతో ప్రజలందరూ సర్పంచ్గా భారీమెజార్టీ ఇచ్చారని అప్పట్లో ప్రజలంతాఆమె నామినేతావాలను వ్యక్తంచేసేవారు. ప్రజల ఆకాంక్షలకు తగ్గట్టుగా సర్పంచ్ అయిన మొదట్లోసమస్యల పరిష్కారంలో దూకుడుగా ముందుకు వచ్చిన సర్పంచ్ పలువురి మన్ననలనుపొందారు. మళ్ళీ ఆతర్వాతస్థాయిలో సమస్యల పరిష్కారానికి పంచాయితీ అభివృద్ధికి దేరిన్ సర్పంచ్గా ప్రజల్లో పేరు సంపాదించుకున్న గారా ఉప్పశ్రీ మూడుకు రావాలనిప్రజలు మనోభావన. ఎలక్షన్కోడులో జైనేజ్ కాల్వ త్రవ్వేసి అలాగే ఉంచేసారని దీనివల్ల ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారని గ్రామసభలో కొంతమంది ప్రశ్నించారు. ఈసమస్య ప్రతిగ్రామసభలోనూ ప్రస్తావనకు వస్తుంది. సమస్య పరిష్కారానిప్రజాప్రతినిధులు అధికారులు ఎందుకు ముందుకురావడంలేదో అర్ధంకావడంలేదు. పంచాయితీ పరిధిలో సమస్య పరిష్కారం కాకపోతే ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్ళిసమస్య పరిష్కరించాలని పలువురు అభిప్రాయం వ్యక్తంచేస్తున్నారు. ఈ కార్యక్రమంలో ఈవో చంద్రశేఖర్, పలువురు అధికారులు ఉద్యోగులు, సిబ్బంది పాల్గొన్నారు.

## నక్కపల్లి రక్షక భటాలయంలో సరిపడా సిబ్బంది లేక ప్రజల ఇబ్బందులు

### శాంతిభద్రతల పరిరక్షణకోసం సిబ్బందిని -నియమించాల్సిందేనంటున్న వైనం

నక్కపల్లి, జనవరి 6 ప్రభాతవార్త



ఆంధ్రాలోనే రెండవ పోలీస్స్టేషన్ నక్కపల్లి పోలీస్స్టేషన్ అన్న సంగతి తెలిసిందే. 17 కిలోమీటర్లు జాతీయ రహదారి ప్రాంగణం ఎక్కువగా ఉండటం వల్ల తరచూ వాహనప్రమాదాలతో ప్రాణప్రమాదాలు బిక్కుబిక్కుమంటూనే ప్రాణభయంతో జీవిస్తుంటారు. పోలీస్స్టేషన్లోసిబ్బంది కొరత ప్రస్ఫుటంగా కనిపిస్తు ందది. అతికొద్ది మంది మాత్రమే విదుల్లో ఉంటున్నారు. మిగతాసిబ్బందిని ఇతరత్రా ప్రభుత్వడ్యూటీలకు వెళ్ళిపోతున్నారు. ట్రాఫిక్సమస్యకూడా ఇక్కడ ఎక్కువగానే ఉంటుంది. ఒకప్రక్క సముద్రతీరప్రాంతం మరొకప్రక్క కంపెనీలతో నిత్యం రద్దీగా ఉంటుంది. అటువంటి పోలీస్స్టేషన్ ప్రజలకు రక్షణ ఎంతవరకూ రక్షణ కల్పించగలదన్న అభిప్రాయాలతో ప్రాంతప్రజలుఆవేదన వ్యక్తంచేస్తున్నారు. ఎందుకంటే ఇక్కడ స్టేషన్లో సిబ్బంది తక్కువగా ఉండటం మూలంగాగ్రామాలలో జరిగా వివాదాలు అలాగే పోలీస్పరంగా ఏర్పడుతున్న సమస్యలపై పలువురు పెదవివిరుస్తున్నారు. మండల జనాభా 81వేలకు పైగా ఉండగా అలాగే మండలంలో 33గ్రామపంచాయితీలు ఉన్నాయి. తరచూ గ్రామీణప్రాంతప్రజలు నక్కపల్లిపట్టణంలో ఉండేప్రభుత్వకార్యాలయాలకు ఇతరత్రా అవసరాలకు నిత్యం అటూ ఇటూ రాకపోకలు సాగిస్తునే ఉంటారు. రక్షకభటులు ప్రజలకు రక్షణ కల్పించేవిధంగా ఉండేవిధంగా పూర్తిస్థాయిలో సిబ్బందినివినియోగించాలని అంతా అంటున్నారు. లాఅండ్ ప్రోబ్లమ్ రాకుండా ఉండాలంటే అదిసిబ్బంది వల్ల సాధ్యమన్న సంగతి తెలిసిందే. ఇక్కడ స్టేషన్లో ఉన్న అతికొద్దిమంది సిబ్బంది ఉండటంతో పగలు డ్యూటీచేసిన వారే రాత్రి విదులు నిర్వహించాల్సి వస్తుంది. దీంతో వారు విదులకు ఏవిధంగా న్యాయం చేయగలరన్న మీమాంస అందరిలో ఏర్పడుతుంది. అంతేకాక గతరోజు గ్రామంలో జరిగిన వివాదంలో సిబ్బంది కొరత ప్రత్యక్షంగా కనిపించినట్లు అంతా అంటున్నారు. క్రైమ్ అరికట్టేందుకు మెన్ తప్పనిసరిగా ఉండాలి. డే అండ్ నైట్బీట్లకు వెళ్ళాలి. లాఅండ్ ప్రోబ్లమ్ రాకుండా ఉండాలంటే సిబ్బంది పూర్తిస్థాయిలో ఉండాలని పలువురు తమ అభిప్రాయం వ్యక్తంచేస్తున్నారు. నక్కపల్లి పోలీస్స్టేషన్లోఎక్కడా లేని విధంగా అతి తక్కువమంది సిబ్బంది ఉండటంవల్ల ప్రజలకు ఏర్పడే సమస్యల విషయంలో ఎంతవరకూ న్యాయం జరుగుతుందన్న అంశాలపై ఉన్నతాధికారులుసమగ్రదృష్టి సారించాల్సి న అవసరం ముఖ్యంగా ఉందని అంతా అంటున్నారు.

## అపరాలలో సస్యరక్షణ చర్యలు చేపడితేనే అధిక దిగుబడులు సాధ్యం

### వ్యవసాయశాఖాధికారి ఉమాప్రసాద్

నక్కపల్లి, జనవరి 6 ప్రభాతవార్త



నక్కపల్లి మండలం కాగిత, చినదొడ్డిగల్లు గ్రామాలలో అపరాల పంటలను క్షేత్రపర్యటనచేసారు. మినుము, పెసరలో చిత్తపురుగుసోకడం వ్యవసాయశాఖాధికారి ఉమాప్రసాద్గమనించారు. వీటి నివారణకు 2.5 మిల్లీ క్లోరిఫైరిపాస్, లేక 1.6 మిల్లీ మోనోక్రోటోపాస్ లీటర్ నీటిలో కలిపి పిచాకారీ చేయాలన్నారు. రసం పీల్చే తామర పురుగులు నివారణకు పిఫ్రోనిల్ 1.5మిల్లీలేక డ్రైమితోయేట్ 2మిల్లీని లీటర్ నీటితో కలిపి పిచికారీ చేయాలన్నారు. ఈకార్యక్రమంలో ఏఈఓ సత్యనారాయణ, గ్రామసహాయకులు మోహన్, సన్యాశినాయుడు, రాజేష్ రైతులు పాల్గొన్నారు.

## 8న వైకాపా పేట నియోజకవర్గ విస్తృతస్థాయి సమావేశం

నక్కపల్లి, జనవరి 6 ప్రభాతవార్త



ఈనెల 8వతేదీన వైకాపా పాయకరావుపేట నియోజకవర్గవిస్తృతస్థాయి సమావేశం జరగనుంది. ముఖ్యఅతిధిగా టీటీడీచైర్మన్ ఉత్తరాంధ్రాల జిల్లాల సమన్వయకర్త వైవిసుబ్బారెడ్డి హాజరుకానున్నట్లు ఎమ్మెల్యే గొల్లబాబూ రావు తెలిపారు. పాయకరావుపేట పట్టణ రఘుపతి పంక్షన్హాలు వద్దజరగనున్న ఆకార్యక్రమానికి పార్టీ సీనియర్ నేతలు, జెడ్పీటీసీలు ఎంపీటీసీలు, సర్పంచ్లు, కార్యకర్తలు, సచివాలయ కన్వీనర్లు, వైఎస్సార్సిపి కుటుంభసభ్యులు అంతా తప్పకరావలసిందిగా కోరారు

## జెడ్డంగి పిహెచ్సి చుట్టూ పరిసరాలు శుభ్రత

రాజవొమ్మంగి, జనవరి 6, ప్రభాతవార్త



రాజవొమ్మంగి మండలంలో గల రాజవొమ్మంగి, జెడ్డంగి పిహెచ్సిలను ఈనెల ఒకటో తేదీన రాత్రి అల్లూరి సీతారామరాజు జిల్లా వైద్యాధికారి జమాల్ బాషా ఆకస్మిక తనిఖీలను చేసారు. దీనిపై వార్తలో “ పిహెచ్సిలను ఆకస్మిక తనిఖీలు చేసిన జిల్లా వైద్యాధికారి జెడ్డంగి పిహెచ్సి పరిసరాలపై అసహనం“ అంటూ వార్తలో ప్రత్యేక కథనం రావడం జరిగింది. శుక్రవారం సర్పంచ్ కొంగర మురళీకృష్ణ, వైద్యసిబ్బంది సంయుక్తంగా బ్లేడ్ ట్రాక్టరు సహాయంతో చెత్త, పిచ్చి మొక్కలను తొలగించడం జరిగింది, ఈకార్యక్రమంలో డా.యామిని ప్రియదర్శిని, సర్పంచ్ మురళీకృష్ణ, హెల్త్అసిస్టెంట్ కంచెం శ్యామూల్, ఆరోగ్యమిత్ర రాజబాబు, రమణమ్మ, స్టాఫ్నర్స్ నాగలక్ష్మి,సిబ్బంది పాల్గొన్నారు.

## ఐదుగురుపై బైండోవర్ కేసులు

రాజవొమ్మంగి, జనవరి 6, ప్రభాతవార్త

శుక్రవారం జెడ్డంగి పోలీస్స్టేషన్ పరిధిలో గల లోదొడ్డి గ్రామానికి చెందిన ఐదుగురుపై బైండోవర్ కేసులను నమోదు చేసి రాజవొమ్మంగి తహశీల్దారు వై.వి.సుబ్రమణ్యాచారి ముందు హాజరుపర్చినట్లు హెడ్కానిస్టేబుల్ కేశవ్ తెలిపారు.

## గ్రామ మహిళా సంఘాల్లో జరిగే అన్ని విషయాలు సభ్యులకు తెలుపండి : అధ్యక్షురాలు కె.వరలక్ష్మి

రాజవొమ్మంగి, జనవరి 6, ప్రభాతవార్త



గ్రామ మహిళా సమైఖ్య సంఘాల సమావేశాల్లో జరిగే అన్ని వివరాలను సభ్యులకు తెలుపాలని మండల మహిళా సమైఖ్య అధ్యక్షురాలు కొనకం వరలక్ష్మి అన్నారు. శుక్ర వారం రాజవొమ్మంగి మండల మహిళా సమైఖ్య సమా వేశం జరిగింది. ఈసందర్భంగా సిసి సూర్యనారాయణ మాట్లాడుతూ చిన్న సంఘాలు ఒక సం., విఓలు 2సం.లో కాలపరిమితి పూర్తయిన తరువాత లీడర్లను మార్చుకోవచ్చునని వెల్లడించారు. 10 సం.పూర్తయిన సంఘాలకు ఆడిట్ జరుగుతుందన్నారు. అప్పులు రికవరీ చేయాలన్నారు. ముఖ్య అతిధిగా హాజరైన యంపిపి గోము వెంకటలక్ష్మి మాట్లాడుతూ మండల సమైఖ్య కార్యాలయంలో మహిళలు మరుగుదొడ్లుకు నీటి సౌకర్యం లేక ఇబ్బందులు పడుతున్నారని తన నిధులు రూ. 2లక్షలను ఇవ్వనున్నట్లు తెలిపారు. ఈసమావేశంలో యంపిపి గోము వెంకటలక్ష్మి, మండల సమైఖ్య ప్రతినిధులు పూసం లింగమ్మ, బీరబోయిన జోగారత్నం, తిర్రి వరలక్ష్మి, పల్లాల సత్యవతి, సిసిలు సూర్యనారాయణ, నిర్మల, పూర్ణిమ, గౌరమ్మ, సింహాచలం, నానిబాబు, సిబ్బంది రాజశేఖర్, అనూష, విజయరాజ్, 59 మంది విఓలీడర్లు పాల్గొన్నారు.

## చెరుకుంపాలెంలో ఉపాధిహామీ సామాజిక తనిఖీ గ్రామసభ

రాజవొమ్మంగి, జనవరి 6, ప్రభాతవార్త



రాజవొమ్మంగి మండలం చెరుకుంపాలెం పంచాయతీ కార్యాలయం వద్ద శుక్రవారం సర్పంచ్ దాసరి నాగేశ్వ రరావు అధ్యక్షతన ఉపాధిహామీ సామాజిక తనిఖీ గ్రామ సభ జరిగింది. 2020..21సం., 2021..22 సం.లో చెరుకుంపాలెం పంచాయతీల్లో గల అన్ని గ్రామాల్లో చెరువులు, కాలువలు, భూమి అభివృద్ధిపనులకు 700 మంది వేతనదారులకు రూ.1కోటి 20 లక్షలు విలువైన ఉపాధిని కల్పించడం జరిగిందని, మూడు రోజులు పాటు గ్రామాల్లో నిర్వహించిన తనిఖీల్లో ఏవిధమైన పిర్యాదులు రాలేదని డిఆర్పీ అశోక్కుమార్ తెలిపారు. ఈకార్యక్రమంలో సర్పంచ్ దాసరి నాగేశ్వరరావు, యంపిటిసి మీనవల్లి సుబ్బారావు, అబ్జర్వర్, యంఇఒ కె.తాతబ్బాయిదొర, ఏపిఒ సురేష్కుమార్, ఎస్సార్పీ డి.రాజేంద్రరావు, సచివాలయ ఇంజనీరింగ్ అసిస్టెంట్ రాంప్రసాద్, పంచాయతీ కార్యదర్శి నాగూర్ వల్లీ, టిఏ సుబ్బారెడ్డి, ఫీల్డ్అసిస్టెంట్ కోటం రాంబాబు, వైసిపి నేతలు తుమ్మల వెంకట్రావు, తోలాటి దుర్గాప్రసాద్, ప్రజలు, వలంటీరు, సచివాలయ ఉద్యోగులు పాల్గొన్నారు.

## అభ్యాసన అభివృద్ధి కార్యక్రమం అమలుతీరును పరిశీలించిన యునిసెప్ కన్సల్టెంట్ స్వాతి వాసుదేవ్

పాయకరావుపేట, జనవరి 6 ప్రభాతవార్త



అభ్యాసన అభివృద్ధి కార్యక్రమం అమలుతీరును యుని సెప్ కన్సల్టెంటు స్వాతివాసుదేవ్శుకృవారం పరిశీలిం చారు. సమగ్రశిక్షాకార్యాలయంనకు చెందిన యునిసెప్ కన్సల్టెంటు స్వాతివాసుదేవ్ పాయకరావుపేటలో ఉన్నతపా ఠశాలలు, జిల్లాపరిషత్ఉన్నతపాఠశాలల పనితీరుపట్ల పర్యవేక్షించారు. కెహెచ్వాడ, ప్రభుత్వఉన్నత పాఠశాలలు, ప్రభుత్వబాలికల ఉన్నతపాఠశాలలు అభ్యాసన అభివృద్ధి కార్యక్రమంలో భాగంగా మధ్యాహ్న భోజనపథకంఅమలు, నాడునేడు పనులను పరిశీలించారు. లిప్ కొరకు ప్రత్యేక రిజిస్టర్ల నిర్వహణ గురించితెలియచేసారు. విద్యార్థులను అన్నివిషయాల గురించి అడిగి తెలుకున్నారు. మూడుపాఠశాలలఉపాధ్యాయులు, సిఆర్పి ఆలీ తదితరులు పాల్గొన్నారు.

## పాతపాడేరులో ఫ్రైడే-డ్రైడే కార్యక్రమం

### వ్యాధులు ప్రబలకుండా పరిసరాలు పరిశుభ్రంగా ఉంచాలి:-జిల్లా మలేరియా అధికారి సాంబమూర్తి

పాడేరు,జనవరి 6,ప్రభాతవార్త:



అల్లూరి జిల్లా పాడేరు మేజర్ పంచాయితీ సచివాలయం-2 పరిధిలోని పాతపాడేరు గ్రామంలో ఫ్రైడే-డ్రైడే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా జిల్లా మలేరియా అధికారి దాడి సాంబమూర్తి పాల్గొని కీటక జనిత వ్యాధులైన మలేరియా,డెంగ్యూ,ఫైలేరియా,చికెన్ గున్యా, ప్రబలకుండా పరిసరాలు పరిశుభ్రత పాటించాలని నిలుపు నిచ్చారు.గ్రామాలల్లో నీటి నిల్వలు లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ప్రతీ శుక్రవారం ఫ్రైడే-డ్రైడే తప్పని సరిగా పాటించాలని డిఎంఒ సాంబమూర్తి సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా సహాయక మలేరియా అధికారి కె.శేషయ్య, జిల్లా మలేరియా కన్సాల్టెంట్ శ్రీనివాస్,మలేరియా సబ్యూనిట్ అధికారి బి.ధనుంజయ్,పాడేరు-1 సెగ్మెంట్ ఎంపిటిసి వి.చిట్టమ్మ,పంచాయితీ కార్యదర్శివిజయ్,హెల్త్ అసిస్టెంట్ బి.ఎలిషారావు,ఎఎన్ఎం ఎం.విజయలక్ష్మి,వార్డు మెంబర్ శంకరరావు,ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు

## పాడేరు జర్నలిస్ట్స్ ఫోరం నూతన కార్యవర్గం ఏకగ్రీవంగా ఎన్నిక

### కన్వీనర్లుగా పి.సత్యనారాయణ, పిడి చంరకవర్తి-ఫోరం సభ్యులుగా 16 మంది ఎన్నిక





పాడేరు,జనవరి 6,ప్రభాతవార్త

అల్లూరిసీతారామరాజు జిల్లా కేంద్రంగా పాడేరు జర్నలిస్ట్స్ ఫోరం నూతనంగా ఏర్పాటుచేసి నూతనకార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.పాడేరు గిరిజన ఉద్యోగుల సంఘ భవనంలో సీనియర్ పాత్రికేయులు బి.నాగరాజు,గుడిమెట్ల వెంకటేశ్వరరావు,కంఠం ప్రభుదాస్ ఆధ్వర్యంలో ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా సమావేశం నిర్వహించారు.ఈ సమావేశం అనంతరం పాడేరు జర్నలిస్ట్స్ ఫోరం కన్వీనర్లుగా సీనియర్ జర్నలిస్ట్,పాడేరు వార్త స్టాఫ్ రిపోర్టర్ పి.సత్యనారాయణ,టివి-5 రిపోర్టర్ పిడి చక్రవర్తి లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.పాడేరు జర్నలిస్ట్ ఫోరం మెంబర్లుగా 16 మందిని ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.ఈ కార్యక్రమంలో సీనియర్ పాత్రికేయులు నవర కొండబాబు,జవ్వాది శ్రీనివాసరావు,ఎం. మోహన్రావు, ఎం.మహేష్బాబు, జి.జ్ఞానప్రకాష్,గుడిమెట్ల సాయిప్రసాద్,డి. శివబాబు,బి.హరిబాబు, జి.రాజేష్,ఎస్. కొండలరావు, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## చేతిలో 'బిఎస్ఎన్ఎల్'సెల్.. సిగ్నల్ మాత్రం నిల్

### తరచూ సంకేతాలు నిలిచిపోతుండటంతో వినియోగదారుల ఇక్కట్లు

కొయ్యూరు, జనవరి 6, ప్రభాతవార్త

గతకొన్నిరోజులుగా బిఎస్ఎన్ఎల్ సెల్సంకేతాలు తరచూ నిలిచిపోతుండబటంతో వినియోగదారుల చేతిలో సెల్ఉన్నా, ఉపయోగంమాత్రం నిల్గానే కనబడుతోంది. మండలకేంద్రంతోపాటు, మండలంలోని పలుగ్రామాల్లో బిఎస్ఎన్ఎల్ సెల్గవర్లకు ధీటుగా జియోసెల్టవర్లు నిర్మించినప్పటికీ వినియోగదారులు మాత్రం అధికశాతం మంది బిఎస్ఎన్ఎల్ను వినియోగించుకుంటున్నారు. ఇటీవల తరచూ బిఎస్ఎన్ఎల్ టవర్లలో ఏర్పడిన సాంకేతికలోపాలతో సిగ్నల్స్ తరచూ నిలిచిపోతుండటంతో వినియోగదారులు అసౌకర్యానికి గురవుతున్నారు. సెల్సిగ్నల్స్ నిలిచిపోవడంతో ఆ సమయంలో సమాచారరాకపోకలకు వినియోగదారులు అసౌకర్యం ఎదుర్కోవడంతోపాటు వీరు కలిగిన బిఎస్ఎన్ఎల్ప్లాన్ల సమయాన్ని కోల్పోతున్నారు. దీనివలన వినియోగదారులు ఆర్థికంగా కూడా నష్టపోతున్నారు. ఈ విషయమై బిఎస్ఎన్ఎల్శాఖ అధికారులు ఇప్పటికైనా స్పందించి సాంకేతికలోపాలను సరైనసమయంలోనే పరిష్కరించాలని వినియోగదారులు కోరుతున్నారు.

## ఠంచన్గా వైఎస్ఆర్'పింఛన్'.. ప్రతిపక్షాలకు 'టెన్షన్'

### నూతన పింఛన్లను లబ్దిదారులకు పంపిణీచేసిన ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి

కొయ్యూరు, జనవరి 6, ప్రభాతవార్త



వైసిపిప్రభుత్వం ప్రతీనెలా ఠంచన్గా అందిస్తున్న వైఎస్ఆర్పెన్షన్తో ప్రతిపక్షాలకు టెన్షన్ పట్టుకుందని పాడేరు ఎమ్మెల్యే కొట్టగుళ్లిభాగ్యలక్ష్మి ఎద్దేవాచేసారు. మండలంలో నూతనంగా మంజూరైన 242 నూతన పెన్షన్లను శుక్రవారం ఆమె లబ్ధిదారులకు అందించారు. ఈ సంధర్భంగా ఎంపిపి బడుగురమేష్బాబు అధ్యక్షతన ఏర్పాటుచేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ పాదయాత్రలో ఇచ్చిన హామీమేరకు మాటతప్పక, మడమతిప్పక పెన్షన్లను ప్రతీఏడాది పెంచుకుంటూ పోతున్నారన్నారు. ప్రతీనెలా కొన్ని రూ.కోట్లను కేవలం పింఛన్లకే వెచ్చిస్తున్న జగనన్న ప్రభుత్వం ఒక్క మండలంలోనే ప్రతీనెలా 7598మంది లబ్ధిదారులకు రూ.2కోట్ల 13లక్షల76వేలను వెచ్చిస్తోందన్నారు. నియోజకవర్గంలో 37వేల మందికి దాదాపు రూ.10కోట్లు ప్రతీనెలా ఖర్చుచేస్తున్నట్టు తెలిపారు. తాత, అవ్వల ముఖాల్లో చిరునవ్వు చూసేందుకే ప్రభుత్వం ఇంతమొత్తంలో వెచ్చిస్తున్నట్టు ఎమ్మెల్యే వివరించారు. పెన్షన్లపై విమర్శలుచేసిన ప్రతిపక్షాలకు ఇది మింగుడుపడటం లేదన్నారు. ఒక్క ఛాన్స్ ఇవ్వండంటూ టిడిపిఅధినేత చంద్రబాబు సభలలో ఊదరగొ డుతున్నారని, ఒక్క ఛాన్స్ ఇస్తే వాలంటీర్,గ్రామసచివాలయ వ్యవస్థలను రద్దుచేస్తారట అంటూ ధ్వజమెత్తారు. ఇంతచేసినా టిడిపినేతలు కేవలం రాజకీయలబ్ధికోసమే విమర్శలు చేస్తున్నారన్నారు. ప్రజలంతా రానున్న ఎన్నికల్లో మరలా జగన్ను సిఎంచేయాలని చూస్తుంటే టిడిపినేతలుమాత్రం తామే అధికారంలోనికి వస్తామంటూ పగటికలలు కంటున్నారన్నారు. అటుపై సిడిపిఒ విజయకుమారితో కలిసి గంగవరం అంగనవాడిహెల్పర్పోస్టుకై ఓ మహిళకు నియామకపత్రాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ మేరీరోజ్, బిసిడైరెక్టర్ గాడినాగమణి, చింతపల్లి ఎఎంసిచైర్మన్ రాజులమ్మ, జెడ్పీటిసివారానూకరాజు, వైస్ఎంపిపిలు అప్పనవెంకటరమణ, అంబటినూకాలమ్మ, మండలవైసిపిఅధ్యక్షుడు జల్లిబాబులు, వైసిపినేతలు గాడిసత్యనారాయణ, సురేష్పట్నాయక్, సర్పంచులఫోరంఅధ్యక్షుడు ముసిలినాయుడు, సుమర్లసూరిబాబు, సావిత్రి, పలువురుసర్పంచులు, ఎంపిటిసిలు, వెలుగుఎపిఎం శ్రీనివాస్, గ్రామసచివాలయసిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## 'పాడేరు-మంప'కాదు సుమీ..ఇకపై 'పాడేరు-గంగవరం'

### నూతనంగా బస్సర్వీసును ప్రారంభించిన ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి



కొయ్యూరు, జనవరి 6, ప్రభాతవార్త

పాడేరు నుండి మండలంలోని మంప వరకు బస్సు సర్వీసు ఇకపై పాడేరు నుండి మండలంలోని గంగవరం వరకు పొడిగించారు. ఈమేరకు పాడేరు ఎమ్మెల్యేకొట్టగుల్లి భాగ్యలక్ష్మి శుక్రవారం ఎంపిపి బడుగురమేష్, జెడ్పీటిసి వారానూకరాజు, చింతపల్లి జెడ్పీటిసి పోతురాజుబాలయ్య, వైస్ఎంపిపిలు అప్పనవెంకటరమణ, అంబటినూకాలమ్మ, చింతపల్లిఎఎంసిచైర్మన్ రాజులమ్మ, స్థానికసర్పంచ్ త్రినాథ్పడాల్, పలువురు సర్పంచులు, ఎంపిటిసిలతో కలిసి ప్రారంభించారు. ఈ సంధర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ-రోడ్డుసౌకర్యంగల మారుమూల గ్రామాలన్నింటికీ బస్సు సర్వీసులను కల్పించడానికి తనవంతు కృషిచేస్తున్నట్టు తెలిపారు. అటుపై ఎమ్మెల్యే,ఎంపిపి,జెడ్పీటిసి, చింతపల్లిఎఎంసిచైర్మన్లను చింతపల్లిజెడ్పీటిసి పోతురాజుబాలయ్య దంపతులు,గంగవరం మహిళలు దుశ్శాలువాలుకప్పి సన్మానించారు. కార్యక్రమంలో వైసిపిమండలాధ్యక్షుడు జల్లిబాబులు, వైస్ఎంపిపిలు అప్పనవెంకటరమణ, అంబటినూకాలమ్మ, సర్పంచ్లఫోరంఅధ్యక్షుడు ముసిలినాయుడు, బిసిడైరెక్టర్ గాడినాగమణి, వైసిపినేతలు సురేష్పట్నాయక్, గాడిసత్యనారాయణ, లాలంశేఖర్, నర్సింహమూర్తి తదితరులు పాల్గొన్నారు.

## ప్రతిపక్షాలది విమర్శలబాట.. జగనన్నది సంక్షేమ బాట

### 'గడప గడపకూ..మనప్రభుత్వం'లో ఎమ్మెల్యే కొట్టగుల్లి భాగ్యలక్ష్మి



కొయ్యూరు, జనవరి 6, ప్రభాతవార్త

ప్రతిపక్షాలు విమర్శలబాటపడితే, జగనన్న సంక్షేబాట పట్టారని, దేశంలోని ఏ రాష్ట్రంలోకూడా ఆంధ్రప్రదేశ్లో అమలుచేసినన్ని సంక్షేమపథకాలు అమలుచేయలేదని పాడేరు ఎమ్మెల్యేకొట్టగుల్లి భాగ్యలక్ష్మి అన్నారు. శుక్రవారం మండలంలోని రేవళ్లపంచాయితీ, ఆర్.కంఠారం, శాంతి నగరం, నిమ్మలపాలెం గ్రామాల్లో నిర్వహించిన గడప గడపకూ మనప్రభుత్వం కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. ఎంపిపి బడుగురమేష్, జెడ్పీటిసివారానూకరాజు, చింతపల్లిఎఎంసిచైర్మన్ రాజులమ్మ, వైస్ఎంపిపిలు అప్పనవెంకటరమణ, అంబటినూకాలమ్మ, పలువురు మండలస్థాయి అధికారులతో కలిసి గడపగడపకూవెళ్లి రాష్ట్రంలో సిఎంజగన్ నేతృత్వంలోని వైసిపిప్రభుత్వం అమలుచేస్తున్న సంక్షేమపథకాలను లబ్ధిదారులకు వివరించారు. హౌసింగుశాఖ ద్వారా సాగుతున్న పక్కాఇళ్ల నిర్మాణాలగూర్చి అడిగితెలుసుకున్నారు. ఈ సంధర్భంగా ఆమె మాట్లాడుతూ వైసిపిప్రభుత్వం అమలుచేస్తున్న సంక్షేమపథకాలుచూసి ఓర్వలేకనే ప్రతిపక్షాలు లేనిపోని విమర్శలు చేస్తున్నాయన్నారు. రాష్ట్రంలో మరలా సంక్షేమపథకాలు అమలవ్వాలన్నా, నిరుద్యోగులకు ఉద్యోగాలు రావాలన్నా, గ్రామసచివాలయ,వాలంటీర్వ్యవస్థ మరింత జఠిలం కావాలన్నా మరలా జగన్ను గెలిపించుకోవాల్సి న ఆవశ్యకత ఉందన్నారు. ప్రజలంతా వాస్తవాన్ని తెలుసుకోవాలని, ప్రతిపక్షాల పసలేని మాటలను పట్టించుకోవద్దని హితవుపలికారు. కార్యక్రమంలో చింతపల్లి జెడ్పీటిసి పోతురాజుబాలయ్య, తహశీల్దార్ తిరుమలరావు, ఎంపిడిఓ మేరీరోజ్, ఎంఇఓ బోడంనాయుడు, సిడిపిఓ విజయకుమారి, వెలుగుఎపిఎం శ్రీనివాస్, ఆర్డబ్ల్యుఎస్జెఇ విశ్వతేజ, టిడబ్ల్యుజెఇ రామకృష్ణ, వైసిపిమండలాధ్యక్షుడు జల్లిబాబులు, బిసిడైరెక్టర్ గాడినాగమణి, వైసిపినేతలు గాడిసత్తిబాబు, సురేష్పట్నాయక్, సర్పంచ్లఫోరం అధ్యక్షుడు ముసిలినాయుడు, లాలంశేఖర్, నర్సింహమూర్తి, సుమర్లసూరిబాబు, పలువురు సర్పంచులు నత్తూరుసోమన్నదొర, పొట్టికశ్రీను, ఎంపిటిసిలు, గ్రామసచివాల యసిబ్బంది, గ్రామవాలంటీర్లు, పలువురునేతలు, అభిమానులు పాల్గొన్నారు.

## జెడ్పీటిసి నూకరాజన్న.. దశావతారుడు

### పాడేరు ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి హాస్యాస్పద ఛమత్కారం

కొయ్యూరు. జనవరి 6, ప్రభాతవార్త



జెడ్పీటిసి వారానూకరాజన్న దశావతారుడంటూ..మండలానికిచెందిన జిల్లాపరిషత్ప్రాదేశికసభ్యుడు వారానూకరాజును ఉద్దేశించి పాడేరుఎమ్మెల్యే కొట్టగుల్లిభాగ్యలక్ష్మి హాస్యాస్పదంగా ఛమత్కరించిన సరదాసన్నివేశం మండలంలోని మంపపంచాయితీ, గంగవరంలో శుక్రవారం బస్సు సర్వీసు ప్రారంభసమయంలో చోటుచేసుకుంది. ఇంతవరకు పాడేరు నుండి మంపవరకు మాత్రమే నడుస్తున్న పాడేరుడిపో ఆర్టీసిసర్వీసును గంగవరం వరకు పొడిగించేందుకు శుక్రవారం గ్రామంలో బస్సు ఎదుట కొబ్బరికాయలు కొడుతున్న సమయంలో ముందుగా ఎమ్మెల్యేభాగ్యలక్ష్మి కొబ్బరికాయకొట్టగా, తరువాత ఎంపిపి బడుగురమేష్ కొబ్బరికాయకొట్టడం జరిగింది. అటుతరువాత కాయ కొట్టేదెవరంటూ ఆలోచిస్తూనే బాలకృష్ణ కాయకొట్టాలంటూ చింతపల్లిజెడ్పీటిసి పోతురాజుబాలయ్యని ఉద్ధేశించి కార్యక్రమంలో ఉన్నవారు సరదాగా అభివర్ణించగా, అటుతరువాత ఉన్న జెడ్పీటిసి వారానూకరాజును ఉద్దేశించి దశావతారుడు అంటూ ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి అక్కడ నవ్వులు పువ్వులు పూయించారు. పోతురాజుబాలయ్య ఇంటివద్ద సన్మానంజరిగాక ఎరుపుతలపాగా చుట్టుకున్న జెడ్పీటిసినూకరాజును ఉద్ధేశించి ఎమ్మెల్యే సరదాగా మాట్లాడుతూ-జెడ్పీటిసి నూకరాజు పాతస్మృతుల్లోనికి వెళ్లిపోతే తట్టుకోవడం కష్టమంటూ అందరినీ నవ్వించారు. ఈ రెండూ సరదాసన్నివేశాలే అయినప్పటికీ ఈ మధ్య ఎమ్మెల్యేభాగ్యలక్ష్మి, జెడ్పీటిసి వారానూకరాజు మధ్య ఏర్పడిన చిన్న పొరపొచ్చాల నేపథ్యంలో కొంత ఆసక్తిని రేకెత్తించాయి.

## గర్భిణీ లు బాలింతలు రక్తహీనతపై ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలి

మాకవరపాలెం, జనవరి 6 ప్రభాతవార్త



బాలింతలు కిషోర్ బాలికలు గర్భవతుల్లో రక్త హీనత నివారణకు ప్రత్యే జాగ్రత్తలు పాటించాలని వెలుగు ఎపిఎం చినబాబు సూచించారు. శుక్రవారం మండలంలోని ప్రతీ గ్రామంలో గ్రామ సంఘాలు అధ్వర్యంలో రక్తహీనతపై అవగాహన కార్యక్రమాలు చేపట్టారు. దీనిలో భాగంగా మండల కేంద్రం మాకవరపాలెంలో జరిగిన కార్యక్రమంలో పాల్గొన్న చినబాబు బాలింతలు గర్భవతులు కిషోర్ బాలికలు తప్పనిసరిగా రక్తహీనతపై ప్రత్యేకమైన శ్రద్దతీసుకొని తగిన జాగ్రత్తలు తీసుకోవాలని పిలుపు నిచ్చారు. ప్రధానంగా అహారంలో అకు కూరలు కాయగూరలు తు,చ తప్పకుండా భోజనంలో తీసుకోవడం వలన రక్తహీరత నివారణకు అవకాసం ఉందన్నారు. రక్తహీనత-నివాణపై మండలంలో ప్రతీ గ్రామసంఘాల పరిదిలో అవగాహన సదస్సులు నిర్వహించినట్లు చినబాబు తెలిపారు. కార్యక్రమంలో మాకవరపాలెం అరోగ్యకార్యకర్త సత్య మాట్లాడుతూ బాలింతలు గర్భిణి మహిళలకు తు.చ తప్పకుండా ఎప్పటికప్పుడు తనికీలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ప్రాధమి అరోగ్యకే ంద్రంలో వైధ్యాధికారి ప్రత్యే క్యాంఫ్లు నిర్వహించి వారి అరోగ్యపరిస్థితులపై వైధ్యపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. వెలుగు సి,సి శ్రీరాం ఐసిడిఎస్ సూపర్వైజర్ సత్యవతి అశాకార్యకర్తలు గ్రామసంఘాలు సభ్యులు బాలింతలు గర్భిణి మహిళలు పాల్గొన్నారు.

## స్వయంభూ వామలింగేశ్వర ఆలయంలో వైభవంగా మహారుద్రహోమం

మాకవరపాలెం జనవరి 6 ప్రభాతవార్త



స్వయంభూ వామలింగేశ్వర స్వామి దేవాలయంలో అరుద్రోత్సవ కార్యక్రమంలో భాగంగా మృత్యంజయ హోమం నిర్వహించారు. ఈమేరకు శుక్రవారం వామలింగేశ్వర దేవాలయంలో ప్రధాన అర్చనక స్వాములు దొరబాబు వచ్చిన భక్తులచే ప్రత్యే హోమాలు చేయించారు. ఈ సందర్భంగా అర్చన స్వామి దొరబాబు స్వామి మాట్లాడుతూ అరుద్రోత్సవ శివ ముక్కోటి సందర్భంగా మహాశివునికి ప్రత్యే హోమాలు నిర్వహించడం జరిగిందన్నారు. ముందుగా గణపతి పూజతో ప్రారంభమై పుణ్యాహావాచనం అనే కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు. దేవాలయ ప్రాంగణంలో వేంచేసిన శ్రీశ్రీశ్రీ వల్లీ సుబ్రహ్మణేశ్వర స్వామి హోమం చేపట్టడం జరిగిందన్నారు. ప్రదానంగా స్వామి అనుగ్రహంతో వివాహం, సంతాన భాగ్యం కలిగే మహోత్తర హోమంగా అర్చులు వర్ణించారు. ఇదే క్రమంలో అంజనేయ స్వామి హోమం నవగ్రహా హోమం పూర్తిచేసి తదనంతరం మహాపూర్ణాహుతి కార్యక్రమం నిర్వహించడం జరిగిందన్నారు. కార్యక్రమంలో అధిక సంఖ్యలో దంపదులు మహిళలు యువతీ,యువకులు పాల్గొన్నారు.హోమం ఇత్యాధి కార్యక్రమాలు అనంతరం హోమంలో పాల్గొన్న భక్తులతోపాటు వామలింగేశ్వర అలయానికి వచ్చిన భక్తులందరికి మధ్యహ్నం భోజన సదుపాయం కల్పించారు

## కళింగ కుటుంబ సభ్యుల ఆత్మీయ కలయిక విజయవంతం చేయాలి

విశాఖపట్నం, జనవరి 6 ప్రభాతవార్త



విశాఖపట్నం జిల్లా కళింగ కుటుంబ సభ్యుల ఆత్మీయ కలయిక కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని నిర్వాహకులు పేడాడ రమణి కుమారి తెలియజేశారు. ఈ సందర్భంగా గురువారం మాధవధారలో గల కనకదుర్గ కల్యాణమండపంలో గోడపత్రికను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈనెల 29వ తేదీన మాధవధార మాధవస్వామి దేవాలయం ఆవరణలో గల తోటల్లో కళింగ కుటుంబ సభ్యుల ఆత్మీయ కలయిక కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలియజేశారు. ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు ఈ కార్యక్రమం ఉంటుందని తెలియజేశారు. ఈ ఆత్మీ కలయిక కార్యక్రమానికి సుమారు 5వేల మంది కళింగ సామాజికవర్గ ప్రజలు పాల్గొంటారని తెలియజేశారు. అదేవిధంగా మహిళలకు, చిన్నారులకు ఆటల పోటీలు నిర్వహించి విజేతలకు ఆకర్షణీయమైన బహుమతులను అందజేయనున్నట్లు తెలియజేశారు. ప్రతి ఒక్క కళింగ కుటుంబ సభ్యులు హాజరు కావాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో పైడి శ్రీనివాసరావు, పప్పల రామ్మోహనరావు, సనపల వరప్రసాద్, టీడీపీ, మొదలవలస వెంకటరమణ, సనపల స్వామి, పొందూరు సూర్యనారాయణ, తమ్మినేని పద్మజ బీజేపీ, విజయ్, సనపల సాగర్ జనసేన, కూన వెంకటరావు, కె.రమణ, బీజేపీ, లలిత టీడీపీ, పేడాడ నరసింగరావు తదితరులు పాల్గొన్నారు.



## రామన్నపాలెంలో గడప గడపకు మన ప్రభుత్వం

విశాఖపట్నం, జనవరి 6 ప్రభాతవార్త



అనకాపల్లి జిల్లా యలమంచిలి నియోజకవర్గం అచ్యుతాపురం మండలం చోడపల్లి సచివాలయం రామన్నపాలెం గ్రామంలో ఎలమంచిలి నియోజకవర్గ శాసనసభ్యులు యు.వి. రమణమూర్తి రాజు (కన్నబాబు) మరియు మాజీ డిసిసిబి చైర్మన్ యు.సుకుమార్‌వర్మ (తేజ) గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే గ్రామంలోని ప్రతి ఇంటికి తిరుగుతూ జగనన్న మూడేళ్ల పాలనలో వారి కుటుంబాలకు పథకాల ద్వారా అందిన లబ్ధి గురించి వివరించారు. గ్రామస్తులను అర్హత ఉండి ఇంకా ఏమైనా పథకాలు మీకు అందలేదా అని అడిగి తెలుసుకుని అర్హత ఉన్నవారికి తక్షణమే పథకాలు అందే విధంగా చర్యలు తీసుకోవాలని సచివాలయం సిబ్బందిని ప్రభుత్వ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అచ్చుతాపురం రాంబిల్లి మునగపాక, ఎలమంచిలి మండలాల ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, ప్రభుత్వ అధికారులు, సచివాలయ సిబ్బంది, గ్రామ వాలంటీర్లు పాల్గొన్నారు.



## 13వ వార్డులో గడప గడపకు మన ప్రభుత్వం

ఆరిలోవ, జనవరి 6, ప్రభాతవార్త



స్థానిక 13వ వార్డు ఆరిలోవ ఎర్నిదుర్గానగర్‌లో వార్డు కార్పొరేటర్ కెల్ల సునీత సత్య నారాయణ ఆధ్వర్యంలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా విఎంఆర్డీఏ చైర్‌పర్సన్ అక్కరమాని విజయనిర్మల హాజరయ్యారు. అనంతరం ప్రతి గడపకు వెళ్ళి ప్రభుత్వం అందజేస్తున్న సంక్షేమ పథకాలు గురించి అడిగితెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వ అందజేస్తున్న పథకాలను ప్రతి ఒక్క లబ్ధిదారునికి అందే విధంగా చూడాలని వైకాపా నాయకులకు తెలియజేశారు. ప్రతి పేదవాడి కళ్ళల్లో చిరునవ్వు చూడాలన్నదే ముఖ్యమంత్రి ఆశయమని, అమ్మఒడి, విద్యాదీవెన, వసతిదీవెన లాంటి ఎన్నో పథకాలు ద్వారా చదువుకున్న పిల్లలకు సంక్షేమ పథకాలు అందిస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైకాపా నాయకులు, కార్యకర్తలు, సచివాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.


**యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా**
Union Bank of India
అసెట్ రికవరీ బ్రాంచి
డోర్ నెం. 26-15-150, ఆంధ్రాబ్యాంక్ బిల్డింగ్, చెంగలరావు పేట, విశాఖపట్నం - 530001, ఫోన్ : 0891-2537792/82,
ఇ-మెయిల్ : ubin0817295@unionbankofindia.bank

**స్వాధీనతా ప్రకటన,**
[Rule 8(1) of Security Interest (Enforcement) Rules 2002]

సెక్యూరిటైజేషన్ అండ్ రీ-కన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్టు 2002 ప్రకారం **యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, (పూర్వం ఆంధ్రాబ్యాంక్)** అధీకృత అధికారిగా దిగువ సంతకందారు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్సు 2002 అందలి రూలు 3 తో కలిపి చదవవలసిన సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగిస్తూ జారీచేసిన డిమాండ్ నోటీసు తేది **17-10-2022** అందిన తేది నుండి 60 రోజులలోపు నోటీసులో పేర్కొనబడిన ఒప్పందం (ల) ప్రకారం తదుపరి వడ్డీతో **తేది. 30-09-2022 నాటికి చెల్లించవలసిన బకాయి రూ॥ 1,07,82,844.48 (అక్షరములా ఒక కోటి ఏడు లక్షల ఎనభై రెండు వేల ఎనిమిది వందల నలభై నాలుగు రూపాయల నలభై ఎనిమిది పైసలు మాత్రమే)** మరియు వడ్డీ, ఇతర ఖర్చులతో తిరిగి చెల్లించవలసినదిగా ఋణగ్రహీత అయిన **(1) మెసర్స్ షడ్వర్ణ కమోడిటీస్ లిమిటెడ్,** డి.నెం. 11-4-7/4, ఫ్లాట్ నెం.2ఎ, దసపల్లా ఎగ్జిక్యూటివ్ కోర్టు ఎదురుగా, రామ్‌నగర్, విశాఖపట్నం. **(2) శ్రీ పిల్లా వెంకటరమణ బాబు,** తండ్రి పిల్లా సూర్య జనర్ధానరావు, డి.నెం. 15-12-34/1, గవరపాలెం బ్రాంచి రోడ్, అనకాపల్లి, విశాఖపట్నం- 531001. **(3) పిల్లా రామలక్ష్మి,** తండ్రి దాడి రామాంజనేయులు, డి.నెం. 15-12-34/1, గవరపాలెం బ్రాంచి రోడ్, అనకాపల్లి, విశాఖపట్నం-531001. **(4) కర్రి లలితా శివజ్యోతి,** భర్త శ్రీ కర్రి అప్పారావు, ఫ్లాట్ నెం. 310, శోభాపావని అపార్ట్‌మెంట్, విద్యానగర్, హైదరాబాద్-500044. **(5) శ్రీ కర్రి అప్పారావు,** తండ్రి లేటు అచ్యుతరామారావు, ఫ్లాట్ నెం. ఎ-7, ప్రిన్స్ అపార్ట్‌మెంట్స్, మహారాణిపేట, విశాఖపట్నం-530002. **(6) శ్రీ కర్రి అప్పారావు,** ఫ్లాట్ నెం. 310, శోభాపావని అపార్ట్‌మెంట్, విద్యానగర్, హైదరాబాద్-500044. **ఋణఖాతా మెసర్స్ షడ్వర్ణ కమోడిటీస్ లిమిటెడ్,** డి.నెం. 11-4-7/4, ఫ్లాట్ నెం.2ఎ, దసపల్లా ఎగ్జిక్యూటివ్ కోర్టు ఎదురుగా, రామ్‌నగర్, విశాఖపట్నం. మెవారిని కోరుతూ డిమాండ్ నోటీసు జారీచేయడమైనది.

ఋణగ్రహీతలు (హామీదారులు మరియు తనఖాదారులు) సొమ్మును తిరిగి చెల్లించుటలో విఫలమైనందున ఋణగ్రహీతలు మరియు సాధారణ ప్రజానీకానికి ఇందుమూలంగా ప్రకటించునది ఏమనగా సదరు రూల్స్ యొక్క 8వ రూలుతో కలిపి చదువుకోవల్సిన సదరు సెక్షన్13 (4) క్రింద తనకు సంక్రమించిన అధికారములను వినియోగించుకుంటూ దిగువ సంతకందారు దిగువన వివరించిన ఆస్తిపై **తేది. 05-01-2023**న భౌతిక స్వాధీనం తీసుకున్నారు.

సాధారణ ప్రజానీకానికి మరియు ముఖ్యంగా ఋణగ్రహీతను ఇందుమూలంగా హెచ్చరించునది ఏమనగా సదరు ఆస్తితో ఎట్టి లావాదేవీలు జరుపరాదు మరియు సదరు ఆస్తికి సంబంధించిన ఎట్టి లావాదేవీలైనా **తేది. 31-12-2022 నాటికి రూ॥ 1,10,64,146.98 (అక్షరములా ఒక కోటి పది లక్షల అరవై నాలుగు వేల నూట నలభై ఆరు రూపాయల తొంబై ఎనిమిది పైసలు మాత్రమే)** భవిష్య వడ్డీ మరియు ఖర్చుల నిమిత్తం **యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, (పూర్వం ఆంధ్రాబ్యాంక్)** వారి ఛార్జీకి లోబడి ఉంటాయి.

సెక్షన్ 13 యొక్క సబ్ సెక్షన్ (8) ప్రకారం నియమాలను అనుసరించి మీకు సంబంధిత కాలంలోగ మీ సెక్యూర్డు ఆస్తులను విడిపించుకోవాల్సిందిగా ఋణగ్రహీతను కోరడమైనది.

**స్థిరాస్తి వివరములు : ఆస్తి నెం. 1 :** విశాఖపట్నం, జీవియమ్‌సి, అల్లిపురం వార్డు, ద్వారకానగర్, టి.యస్ నెం. 679, టి.పి.నెం. 91150, ప్లాట్ నెం. 253ఎ, డి.నెం.47-11-19/4 కలిగిన 45 చ॥గ॥ల అవిభాజ్యపు భాగంతో "ఎస్.డి.ఆర్ కాంప్లెక్స్", మూడవ అంతస్తులో 1434 చ॥అ॥ల ప్లింత్ ఏరియాతో కూడిన కమర్షియల్ ఫ్లాట్ నెం. 302 కర్రి అప్పారావు తండ్రి కె.అచ్యుత రామారావు (లేటు) గారికి చెందినది (రిజిష్టర్డు క్రయదస్తావేజు నెం. 361/2005, తేది. 17-02-2005). **ఫ్లాట్ నెం. 302కు హద్దులు :** తూర్పు : ఆఫీస్ స్పేస్ నెం. 303, దక్షిణం : ఓపెన్ సెట్‌బ్యాక్ స్పేస్, పడమర : ఆఫీస్ స్పేస్ నెం. 301, ఉత్తరం : 18 అ॥ల వెడల్పు కామన్ కారిడార్. **అపార్ట్‌మెంట్‌కు హద్దులు :** తూర్పు : 75 అ॥ల వెడల్పు రోడ్, దక్షిణం : కెసి రావు గారి ఇల్లు, పడమర : ఇ.రామానుజదాస్ నాయుడు గారి ఇల్లు, ఉత్తరం : మున్సిపల్ రోడ్.

**ఆస్తి నెం. 2 :** విశాఖపట్నం, జీవియమ్‌సి, అల్లిపురం వార్డు, ద్వారకానగర్, టి.యస్ నెం. 679, టి.పి.నెం. 91150, ప్లాట్ నెం. 253ఎ, డి.నెం.47-11-19/4 కలిగిన 48 చ॥గ॥ల అవిభాజ్యపు భాగంతో "ఎన్.డి.ఆర్ కాంప్లెక్స్", మూడవ అంతస్తులో 1510 చ॥అ॥ల ప్లింత్ ఏరియాతో కూడిన కమర్షియల్ ఫ్లాట్ నెం. 303 కర్రి అప్పారావు తండ్రి కె.అచ్యుత రామారావు (లేటు) గారికి చెందినది (రిజిష్టర్డు క్రయదస్తావేజు నెం. 362/2005, తేది. 17-02-2005). **ఫ్లాట్ నెం. 303కు హద్దులు :** తూర్పు : ఓపెన్ స్పేస్ & 75 అ॥ల వెడల్పు రోడ్ , దక్షిణం : ఓపెన్ సెట్‌బ్యాక్ స్పేస్, పడమర : ఆఫీస్ స్పేస్ నెం. 302, ఉత్తరం : 18 అ॥ల వెడల్పు కామన్ కారిడార్. **అపార్ట్‌మెంట్‌కు హద్దులు :** తూర్పు : 75 అ॥ల వెడల్పు రోడ్, దక్షిణం : కెసి రావు గారి ఇల్లు, పడమర : ఇ.రామానుజదాస్ నాయుడు గారి ఇల్లు, ఉత్తరం : మున్సిపల్ రోడ్

తేది.05-01-2023
స్థలం : విశాఖపట్నం
అసిస్టెంట్ జనరల్ మేనేజర్ & అధీకృత అధికారి
యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, విశాఖపట్నం


## సీఎం జగన్ దృఢ సంకల్పశక్తి ద్వారానే వ్యవస్థను పునర్నిర్మించగలుగుతున్నాము

### డిప్యూటీ సీఎం ముత్యాలనాయుడు

విశాఖపట్నం, జనవరి 6 ప్రభాతవార్త



మేడివర్ల గ్రామంలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో మంత్రి ముత్యాలనాయుడు పాల్గొన్నారు. తొలుత ఆంజనేయస్వామి వారిని దర్శించుకుని యేసుక్రీస్తు ప్రార్థన మందిరంలో ప్రార్థనలు చేశారు. 17.50 లక్షల రూపాయలతో నూతనంగా నిర్మించిన వైఎస్సార్ విలేజ్ క్లినిక్ ప్రారంభించారు. 21 లక్షల రూపాయలతో ఏర్పాటు చేసిన రైతు భరోసా కేంద్రం ప్రారంభించారు. గ్రామంలో 80 లక్షల రూపాయలతో జలజీవన్ మిషన్ ద్వారా 300 ఇంటి కొళాయిలు ఏర్పాటు, అదనపు నీటి అవసరాల నిమిత్తం 40 వేల లీటర్ల నీటి సామర్థ్యం కలిగిన వాటర్ ట్యాంక్ ఏర్పాటు, మరో 10వేల లీటర్ల వాటర్ ట్యాంక్ నిర్మాణానికి స్థలసేకరణకు ప్రతిపాదనలు చేసినట్లు తెలిపారు. గ్రామంలో 19 జగనన్న గృహాలు మంజూరు చేసినట్లు తెలిపారు. శిధిలావస్థలో ఉన్న విద్యుత్ స్తంభాల ఆధునీకరణ చేపట్టాలని విద్యుత్‌శాఖ అధికారులకు డిప్యూటీ సిఎం ఆదేశాలు జారీ చేశారు. డ్రైనేజీ, సీసీ రోడ్ల ఆధునీకరణ పనులకు నిధులు మంజూరు, అంగన్వాడీ కేంద్రాల పరిశీలన పిల్లలకి అందిస్తున్న పౌష్టికాహారంపై ఆరా, సాంకేతిక కారణాల వల్ల ఆగిన సంక్షేమ పథకాలు సమస్యలు పరిష్కరించిన మంత్రి. గ్రామంలో ప్రతి ఇంటికి వెళ్లి అందు కుంటున్న పథకాలపై ఆరా. పెంచిన పింఛనుపై ప్రజల అభిప్రాయాలను తెలుసుకున్న మంత్రి. కార్యక్రమంలో మండల జెడ్పీటిసి అనురాధ, ఎంపిపి రెడ్డి జగన్మోహన్, ఎంపిడిఓ శచిదేవి, మండలస్థాయి నాయకులు, అధికారులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.





## 'ఇదేం ఖర్మ' మన రాష్ట్రానికి సర్వేపత్రాలు ఎమ్మెల్యేకు అందజేత

ఆరిలోవ, జనవరి 6, ప్రభాతవార్త



ప్రజా సమస్యలు తెలుసుకొని పరిష్కరించే దిశగా పార్టీ నాయకులు, కార్యకర్తలు ముందుకు సాగాలని ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణబాబు అన్నారు. ఈ మేరకు శుక్రవారం 9వ వార్డు ఇంచార్జు బుడుమూరి గోవింద్ ఆధ్వర్యంలో హనుమంతవాక నుండి ప్రశాంతినగర్ వరకు ఇంటింటికి వెళ్ళి ప్రజలు సమస్యలను తెలుసుకుని సుమారు 700 వరకు సర్వేపత్రాలను ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణబాబుకు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వైఎస్సార్ ప్రభుత్వంలో ప్రజలు తీవ్ర ఇబ్బందులు గురవుతున్నారని, తెలుగుదేశం పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశాలు మేరకు చేపడుతున్న ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమానికి అనూహ్య స్పందన లభిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో విశాఖ పార్లమెంట్ ఆర్గనైజింగ్ సెక్రటరీ ఒమ్మి పోలరావు, తూర్పు ఐటీడీపి ఇంచార్జు బాదరు బాలరాజు, సంజయ్‌గాంధీకాలనీ గ్రామ అధ్యక్షులు ఒమ్మి రాజు, ఈశ్వరరావు, అప్పాజీ తదితరులు పాల్గొన్నారు.



వైసీపీ పార్టీ అధ్యక్షులు వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు శాసనమండలి సభ్యులు శ్రీమతి వరుదు కళ్యాణికి పార్టీ రాష్ట్ర మహిళా విభాగం వర్కింగ్ ప్రెసిడెంట్‌గా నియమించడమైనది. (ప్రభాతవార్త, విశాఖపట్నం)

## అవ్వాతాతల ముఖంలో చిరునవ్వులు

### కొత్త వైఎస్సార్ పింఛన్లు పంపిణీ చేసిన కె.కె.రాజు

విశాఖపట్నం, జనవరి 6 ప్రభాతవార్త



విశాఖ ఉత్తర నియోజకవర్గం 47,48,49, 50,51, 53,54 వార్డులకు సంబంధించి 458 మందికి కొత్త వైఎస్సార్ పింఛన్లు పంపిణీ కార్యక్రమం మాధవధార మాధవస్వామి కళ్యాణమండపంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా విశాఖ ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త, రాష్ట్ర నెడ్‌క్యాప్ చైర్మన్ కె.కె.రాజు పాల్గొని వారి చేతుల మీదుగా అర్హులకు కొత్త పింఛన్లు పంపిణీ చేశారు. విశాఖ ఉత్తర నియోజకవర్గంలో మొత్తం 1087 మందికి కొత్త పింఛన్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కె.కె.రాజు మాట్లాడుతూ గతంలో టీడీపీ ప్రభుత్వం రాష్ట్ర ప్రజలను పట్టించుకోకుండా కేవలం స్వలాభం కోసం అధికారాన్ని దుర్వినియోగం చేస్తుంటే అలాంటి క్లిష్ట పరిస్తితుల్లో ఈ రాష్ట్రంలో ఉన్న ప్రజలందరితో మమేకమవ్వాలి, ప్రజల కష్టాలు తెలుసుకోవాలనే ఉద్దేశ్యంతో ఆ రోజు ప్రజా సంకల్పయాత్ర ద్వారా 14 నెలల పాటు ఈరాష్ట్రంలో పాదయాత్ర చేసినప్పుడు ప్రతి అడుగులో కూడా మహిళలతో, రైతులతో, శ్రామికులతో, వికలాంగులతో అందరితో మమేకమై వారి కష్టాలను విని నేను విన్నాను-నేను ఉన్నాను అని ధైర్యం చెప్పి అధికారంలోకి వచ్చిన వెంటనే చెప్పిన దాని కంటే మిన్నగా చెప్పిన సమయం కంటే ముందుగా సంక్షేమ పథకాలు అమలు చేస్తూ మంచి మనసున్న మారాజుగా మనందరి మనసుల్లో నిలిచిపోయారని అన్నారు. ఆనాడు ప్రజా సంకల్పయాత్రలో వైఎస్ జగన్మోహన్‌రెడ్డి అవ్వాతాతల కష్టాలను గుర్తించి వారి పెన్షన్ దఫాదఫాలుగా పెంచుతూ 3వేలు ఇస్తానని అన్నారని ఇచ్చిన మాట ప్రకారం ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేసిన వెంటనే మొదటి సంతకం పెన్షన్ పథకం మీద పెట్టారని అన్నారు. కావున మీ అందరి దీవెనలు, మీ అందరి మద్దతు ఎప్పుడు ముఖ్యమంత్రి వైఎస్.జగన్మోహన్‌రెడ్డిపై ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఫ్లోర్ లీడర్ అల్లు శంకరరావు, కార్పోరేటర్లు కంటిపాము కామేశ్వరి, వావిలపల్లి ప్రసాద్, రెయ్యి వెంకటరమణ, చల్లా రజిని, సీనియర్ మహిళా నాయకురాలు పేడాడ రమణి కుమారి, ఎపిడి పద్మావతి, వార్డు అధ్యక్షులు నీలి రవి, గుజ్జు వెంకటరెడ్డి, మాజీ కార్పోరేటర్ కె.వెంగలరావు, సీనియర్ నాయకులు, రాష్ట్ర డైరెక్టర్లు, అనుబంధ సంఘాల అధ్యక్షులు, సభ్యులు, సచివాలయం కన్వీనర్లు, కార్యకర్తలు, సీఓలు, సచివాలయం సిబ్బంది, వాలంటీర్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.






**DEBTS RECOVERY TRIBUNAL VISAKHAPATNAM**
Ground & 1st Floor, 31-31-21, Sai Baba Street, Narayana Bhawan Dabagardens, Visakhapatnam-530020.

**Case No. OA 718/2021**
**Summons under sub-section (4) of section 19 of the Act, read with sub-rule (2A) of rule 5 of the Debt Recovery Tribunal (Procedure) Rules 1993.**

**Union Bank of India (e-Andhra Bank), Dondaparthy Branch, Visakhapatnam-530016.**
VS
**M/s. IBR Infra, rep its Managing Partner Sri Ippili Pandu Ranga Rao, Maharanipeta, Visakhapatnam-530002.**
To
**Defendants1 : M/s IBR Infra., rep its Managing Partner,** Sri Ippili Pandu Ranga Rao, D.No. 15-6-2, GIC Paradise, F-402, Opp. Kanaka Durga Nursing Home, Maharanipeta, Visakhapatnam-530002.
**Defendants 2 : Sri Ippili Pandu Ranga Rao,** S/o Late Bhaskara Rao, D.No. 15-6-2, GIC Paradise, F-402, Opp. Kanaka Durga Nursing Home, Maharanipeta, Visakhapatnam-530002.
**Defendants 3 : Smt. ippili Chaitanya,** W/o.Sri Ippili Pandu Ranga Rao, D.No. 15-6-2, GIC Paradise, F-402, Opp. Kanaka Durga Nursing Home, Maharanipeta, Visakhapatnam-530002.

**PAPER PUBLCATION**

Whereas O.A.No. 718of 2021 was listed before Hon'ble Presiding Officer/ Registrar on **03-02-2023**

Whereas, this Hon'ble Tribunal is pleased to issue summons/notice on the said Application under section 19(4) of the Act, (OA) filed against you for recovery of debts of **Rs.63,90,796/-** (Application along with copies of doucments etc annexed).

In accordance with sub-section (4) of section 19 of the Act, you, the defendants are direction as under :-

(i) to show cause with in thirty days of the service of summons as to why relief prayed for should not be granted.

(ii) to disclose particulars of properties or assets other than properties and assets specific by the applicant under serial number 3A of the original application.

(iii) You are restrained from dealing with or disposing of secured assets or such other assets and properties disclosed under serial number 3A of the original application, pending hearing and disposal of the application for attachment of properties.

(iv) You shall not transfer by way of sale, lease or otherwise, expect in the ordinary course of his business any of the assets over which security interests is created and / or other assets and properties specified or disclosed under serial number 3A of the original application without the prior approval of the Tribunal.

(v) You shall be liable to account for the sale proceeds realized by sale of secured assets or other assets and properties in the ordinary course of business and deposit such sale proceeds in the account maintained with the bank or financial institution holding security interest over such assets.

You are also directed to file the written statement with a copy thereof furnished to the applicant and to appear before Presiding Officer / Registrar on **03-02-2023** at **10.30 a.m.** failing which the application shall be heard and decided in your absence.

**Given under my hand and seal of the Tribunal on this day 27-12-2022**
**Signature of the Officer Authorised to issue Paper Publication**


# కెజిహెచ్‌లో... ఎంత ఘోరం

### - కడుపునొప్పితో నెల రోజులుగా తిరుగుతున్నా పట్టించుకోని సర్కార్ వైద్యులు
### - వైద్యుల అలక్ష్యంతో 35 ఏళ్ళ నిండు ప్రాణం పోయింది
### - తప్పుడు వైద్యం చేశారంటున్న మృతుని బంధువులు

జ్ఞానాపురం, జనవరి 6, ప్రభాతవార్త



కడుపు నొప్పి రోగిని చంపేసింది.... ముడ్డి నుంచి రక్తం పోతున్నా పట్టించుకునే నాధుడు లేని ఉత్తరాంధ్ర పెద్దాసుపత్రి మన కెజిహెచ్. నెలరోజుల నుంచి తిరుగుతుంటే శుక్రవారం రోగి శవాన్ని చేతిలో పెట్టారు. ఒక వైద్యుడు ఆపరేషన్ చేయాలంటారు... మరో వైద్యుడు ఆపరేషన్ అవసరం లేదంటారు... ఇలా 35 ఏళ్ళ వెంకటేష్‌ను నెలరోజులుగా ఆసుపత్రిలో తిప్పుతూ చివరకు కడతేర్చేశారు. పేరుకే సర్కార్ వైద్యం ... వైద్యులకు లక్షల్లో జీతాలు.. ఆరోగ్య శ్రీ అదనపు ఆదాయం... ఇంకా కక్కుర్తి ... ప్రైవేటుగా వైద్యం అందించి రోగులు జేబులు చిల్లు చేయాలన్న తపన. దీంతో సర్కారీ వైద్యులు దవాఖాణాల్లో సరైన వైద్యం అందించలేకున్నారు. దిక్కులేని పేదల ప్రాణాలు శ్మశానాలకు చేరుతున్నాయి. రోగి రోగాన్ని పూర్తిస్థాయిలో స్టడీ చేసి వైద్యం అందించే వైద్యులు కనిపించరు. రోగం నిర్ధారించి వైద్యం చేసే తీరికలేని వైద్యులు 35 సంవత్సరాల వెంకటేష్ ప్రాణాలు పోయేందుకు కారణమయ్యారని రోగి బంధువులు మండుతున్నారు. వెంకటేష్‌ను గ్యాస్ట్రో, సర్జికల్, జనరల్ మెడిసిన్ విభాగాల మధ్య తిప్పుతూ అతని మృతికి కారణమయ్యారని రోగి బంధువులు ఆరోపిస్తున్నారు. నవంబరు 26వ తేదీన కడుపునొప్పి విపరీతంగా వస్తుందంటూ రోగి కెజిహెచ్ గ్యాస్ట్రోఎంట్రాలజీ విభాగంలో చేరాడు. మధ్యలో తగ్గిపోతుంది ... పొమ్మనమని డిస్చార్జి చేసేశారు. మళ్ళీ డిసెంబరు 14వ తేదీన అదే సమస్యతో చేరిన రోగికి తిరిగి గ్యాస్ట్రో, జనరల్ మెడిసిన్, సర్జికల్ వార్డు చుట్టు తిప్పి ఏమీ లేదని మళ్ళీ పొమ్మన్నారు. జనవరి 2వ తేదీన కడుపు నొప్పి తాళలేక తిరిగి కెజిహెచ్‌లో చేరితే ఇంకేముంది జనవరి 6వ తేదీన శవాన్ని చేతిలో పెట్టారు. ఇదండి కెజిహెచ్ వైద్యులు రోగులతో ఆడుకుంటున్న తీరు. ఇలాగైతే రోగులు బతుకుతారా ... కోట్లాది రూపాయలతో ప్రభుత్వం మెరుగైన వైద్యం చేస్తున్నామంటూ బయటకు చెబుతున్నా అంతరాలయాల్లో మాత్రం అందుకు విరుద్ధంగా వైద్య సేవలు అందుతున్నాయనేది ఎవరి చెవికి ఎక్కడం లేదు. కెజిహెచ్‌లో చేరితే వైద్యం మాట దేవుడెరుగు, రోగిని తిప్పలేక రోగి బంధువులు తిప్పలు పడాలి, చివరికి రోగి బతుకుతాడో చస్తాడో కూడా తెలియని దుస్థితి. శుక్రవారం ఉదయం సాలురుకు చెందిన 35 ఏళ్ళ వెంకటేష్ భవనగర్ వార్డులో మృతి చెందిన ఘటనపై మృతుని బంధువులు మండిపడుతున్నారు. కెజిహెచ్ వైద్యులే నా సోదరున్ని చంపేశారంటూ బాదిత మహిళ రోదిస్తున్న సంఘటన వెలుగులోకి వచ్చింది. ఆమె తెలిపిన వివరాలిలా ఉన్నాయి. మృతుడు కడుపునొప్పితో కెజిహెచ్ ఆసుపత్రిలో చేరాడు. నేరుగా గ్యాస్ట్రోఎంట్రాలజీ వైద్యులు పరీక్షించి కొలనోగ్రఫీ, సిటీ స్కాన్, ఇతర రక్త పరీక్షలన్నీ నిర్వహించారు. రోగి పొట్టలో రెండు పేగులు అతుకుని ఉన్నాయని వెంటనే సర్జరీ చేయాలని రోగిని సర్జికల్ వార్డుకు రిఫర్ చేశారు. సర్జికల్ వైద్యులు ఎక్స్‌రే తీసి ఇది మాకు సంబంధం లేదని, ఆపరేషన్ చేయాల్సిన అవసరం లేదని చెప్పడంతో ఈ కేసును జనరల్ మెడిసిన్ రిఫర్ చేశారు. రోగి ముడ్డి నుంచి రక్తం దారాళంగా పోతున్నా ఏ వైద్యుడు దృష్టి సారించలేదు. దీంతో రోగి బంధువులు రక్తం పోతుందని, మీరు వైద్యం చేయలేకపోతే తాము ప్రైవేటుగానైనా వెళతామని చెప్పడంతో అప్పుడు సమస్యను గుర్తించిన వైద్యులు రోగికి సుమారు 7 బాటిళ్ళ రక్తం ఎక్కించారు. అప్పటికే ఎక్కువగా రక్తం పోవడంతో రోగి కదలలేని స్థితిలోకి వెళ్ళిపోయాడు. మరేమీ బయంలేదని రోగిని డిసెంబరు చివరలో ఆసుపత్రి నుంచి డిస్చార్జి చేశారు. తిరిగి రోగి పరిస్థితిలో మార్పు రాకపోగ ముడ్డి నుంచి రక్తం దారాళంగా పోతునే ఉంది. పరిస్థితిని అంచనా వేసిన బంధువులు రోగిని తిరిగి జనవరి 1వ తేదీన కెజిహెచ్‌లో చేర్పించారు. ఈ కేసును క్యాజువాల్టి నుంచి భవనగర్‌కు తరలించారు. శుక్రవారం ఉదయం భవనగర్ వైద్యులు కేసును తిరిగి గ్యాస్ట్రో ఎంట్రాలజీ విభాగానికి పంపించారు. అప్పటికే రోగి ఆక్సిజన్ వెంటిలేటర్‌పై ఉన్నాడు. మృతుని బంధువులు కేషీట్ పట్టుకుని గ్యాస్ట్రోకి వెళితే ఈ రోగికి ఆపరేషన్ చేయాలని చెప్పాము కదా. ఇంతవరకు ఆపరేషన్ ఎందుకు జరగలేదని ప్రశ్నించారు. దీనిపై మాకేమి తెలియదని, వైద్యుల సూచనల మేరకు తిరుగుతున్నామంటూ వారు బదులిచ్చారు. ఈ కేసులో రోగికి కడుపులో నొప్పికి కారణాలుగా రెండు పేగులు అతుక్కుపోయాయని తొలిదశలోనే గ్యాస్ట్రో విభాగం అన్ని పరీక్షల అనంతరం తేల్చింది. దీని కోసం రోగిని శస్త్రచికిత్సలు నిర్వహించే విభాగమైన ఎస్-3కి పంపించారు. అక్కడి వైద్యులు ఎక్స్‌రే తీసి ఆపరేషన్ అవసరం లేదని, జనరల్ మెడిసిన్‌కు పంపించారు. ముడ్డి నుంచి రక్తం కారుతున్న అంశంపై ఏ వైద్యుడు దృష్టి సారించలేదు. చివరకు రక్తం పూర్తిగా పోతున్న అంశంపై రోగి బంధువులు ప్రశ్నిస్తే రక్తం ఎక్కించి ఏమీ పరవాలేదనిపించారు. వాస్తవానికి రోగికి గ్యాస్ట్రో అసిస్టెంట్ ప్రొఫెసర్ చెప్పినట్టు పేగులు అతుక్కున్న అంశంపై సర్జికల్ విభాగం పూర్తిగా స్టడీ చేయలేదన్న ఆరోపణలు ఉన్నాయి. గ్యాస్ట్రోకి చెందిన అన్ని పరీక్షలతో పాటు అబ్‌డోమిన్ స్కానింగ్‌లో కూడా ఈ విషయం ధృవపడుతున్నా జనరల్ మెడిసిన్ వైద్యులు ఏమీ పట్టించుకోలేదని రోగి బంధువులు రోదిస్తున్నారు. ఇలా రోగిని నవబంరు 14వ తేదీన నుంచి వార్డుల మధ్య తిప్పుతూ చివరకు జనవరి 6వ తేదీన ప్రాణం పోయే పరిస్థితిని కల్పించారని బంధువులు కన్నీరు మున్నీరవుతున్నారు. కెజిహెచ్ వైద్యులు ఎంత గొప్పవారంటే కేషీట్‌లో ఎలాంటి తప్పులు లేకుండా వైద్యం చేయకుండానే చేసినట్టు రాసేసుకున్నట్టు తెలుస్తుంది. మాకేమీ సంబందం లేదంటూ రోగి బంధువులతో సంతకం కూడా చేసుకున్నారు. వైద్యం చేయలేకపోతే ప్రైవేటుగానైనా పంపించేయాలి. 35 సంవత్సరాల యువకున్ని పొట్టన పెట్టుకున్న నిర్లక్ష్య వైద్యం ఒక నిండు ప్రాణాన్ని బలితీసుకుంది. మృతుని కుటుంబానికి వైద్యులు ఎలా బరోసా ఇస్తారు. నెల రోజులకు పైగా రోగి కెజిహెచ్‌లోనే చికిత్స తీసుకుంటున్నా రోగాన్ని తగ్గించే పరిస్థితి లేదంటే వైద్యులను ఏమనాలి. చేతకాకపోతే ప్రైవేటుగానైనా పంపేయాలి. రోగం మా పరిధి కాదంటే మాది కాదంటూ వైద్యులు ఎలా తప్పించుకుంటారని బంధువులు ప్రశ్నిస్తున్నారు. ఈ విషయం రోగి బంధువులు వెలుగులోకి తెచ్చారు కాబట్టి సమాజానికి తెలుస్తుంది. ఇలా తెలియకుండా ప్రాణాలు పోతున్న రోగులు ఎంతమంది ఉన్నారనేది దేవునికే తెలియాలి. దీనిపై ప్రభుత్వం చర్యలు తీసుకోకపోతే వైద్యుల నిర్లక్ష్యంతో అనేకమంది అశువులుబాసే పరిస్థితి రావచ్చు. దీనిపై కలెక్టర్ సీరియస్‌గా ఉండాల్సిన అవసరం ఉంది.

## హర్షవర్ధన్‌రెడ్డికి స్వాగతం పలికిన జగ్గుపల్లి

ఆరిలోవ, జనవరి 6, ప్రభాతవార్త

ఉత్తరాంధ్ర సచివాలయం మరియు గృహసారధుల కో-ఆర్డినేటర్‌గా నియమితులై తొలిసారిగా విశాఖకు విచ్చేసిన హర్షవర్ధన్ రెడ్డికి శుక్రవారం విమానాశ్రయంలో మాజీ కార్పొరేటర్, 10వ వార్డు ఇంచార్జు జగ్గుపల్లి అప్పలరాజు పుష్పగుచ్చాలు అందజేసి ఘనస్వాగతం పలికారు.





**యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా**
అసెట్ రికవరీ బ్రాంచ్, డోర్ నెం. 26-15-150, ఆంధ్రాబ్యాంక్ బిల్డింగ్, చెంగలరావుపేట, విశాఖపట్నం, ఆంధ్రప్రదేశ్. ల్యాండ్ లైన్ ఫోన్ నెంబర్: 0891-2537792/82,
మొబైల్: 9441409063, 9324517291, ఇ-మెయిల్: ubin0817295@unionbankofindia.bank

**స్థిరాస్తుల అమ్మకం కొరకు అమ్మకం ప్రకటన**
సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్సు, 2002లో రూలు 8 (6) ప్రొవిజన్‌తో చదివే సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 ప్రకారం స్థిరాస్తుల ఇ-వేలం అమ్మకం ప్రకటన.

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (పూర్వం ఆంధ్రాబ్యాంక్)కు తనఖా పెట్టిన / ఛార్జ్ చేసిన, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (పూర్వం ఆంధ్రాబ్యాంక్) అధీకృత అధికారిచే భౌతికంగా/లాంఛనంగా స్వాధీనం చేసుకున్న దిగువ తెలిపిన స్థిరాస్తులు ఋణగ్రహీత(లు) / సహ-ఋణగ్రహీత(లు) / తనఖాదారు(లు) / హామీదారు(లు): (1) మెసర్స్ శ్రీ వెంకటేశ్వర లాజిస్టిక్స్, రిజిష్టర్డ్ ఆఫీస్: డి.నెం.47-15-7, డి2, 3వ అంతస్తు, పవన్ ప్యాలెస్, రైల్వే స్టేషన్ రోడ్డు, ద్వారకానగర్, విశాఖపట్నం, ఆంధ్రప్రదేశ్. (2) శ్రీ బోయిన అచ్యుత రామారావు, వైట్ క్యూబ్స్ అపార్ట్‌మెంట్స్, జిఎఫ్-డి, డి.నెం.31-33-46/4, అల్లిపురం వార్డు, నీలమ్మ వేపచెట్టు రోడ్డు, దాబా గార్డెన్స్, విశాఖపట్నం-530020, (3) శ్రీ దాడి శివప్రసాద్, డి.నెం.15బి1, సీతారామ గార్డెన్స్, యన్‌టిబియల్, షీలానగర్, విశాఖపట్నం-530012, ఆంధ్రప్రదేశ్, (4) శ్రీ కింతాల కనకరాజు, డి.నెం.39-13-16/5, మర్రిపాలెం, లక్ష్మీనగర్, విశాఖపట్నం-530018, ఆంధ్రప్రదేశ్, (5) శ్రీ మక్సూద్ మొహిద్దీన్, వైట్ క్యూబ్స్ అపార్ట్‌మెంట్స్, ఎఫ్‌ఎఫ్-ఇ, డి.నెం.31-33-46/4, అల్లిపురం వార్డు, నీలమ్మ వేపచెట్టు రోడ్డు, దాబా గార్డెన్స్, విశాఖపట్నం-530020, ఆంధ్రప్రదేశ్, (6) శ్రీమతి బోయిన శ్రీదేవి, వైట్ క్యూబ్స్ అపార్ట్‌మెంట్స్, జిఎఫ్-డి, డి.నెం.31-33-46/4, అల్లిపురం వార్డు, నీలమ్మ వేపచెట్టు రోడ్డు, దాబా గార్డెన్స్, విశాఖపట్నం-530020, ఆంధ్రప్రదేశ్ నుండి యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (పూర్వం ఆంధ్రాబ్యాంక్)కు తేది.30.11.2022 నాటికి బకాయి రూ.17,78,568.18 పై. (అక్షరాల పదిహేడు లక్షల డెబ్బై ఎనిమిది వేల ఐదు వందల అరవై ఎనిమిది రూపాయలు మరియు పద్దెనిమిది పైసలు మాత్రమే) దానిపై తదుపరి వడ్డీ మరియు ఛార్జీలు, వ్యయాలతో రాబట్టుకొనుటకు "ఎక్కడ ఎలా ఉన్నదో అలాగే" "అక్కడ ఏమి ఉన్నదో అదే" మరియు "అక్కడ ఏది ఉన్నా" పద్ధతిలో తేది. 09.02.2023న విక్రయించబడుతుందని ముఖ్యంగా ఋణగ్రహీత (లు) మరియు హామీదారు(లు)కు మరియు సాధారణ ప్రజానీకానికి ఇందుమూలంగా నోటీసు జారీచేస్తూ తెలియజేయడమైనది.

**సెక్యూర్డ్ ఆస్తుల రిజర్వు ధర మరియు జమచేయవలసిన ధరావత్తు దిగువ వివరించబడినవి.**

| స్థిరాస్తి వివరములు | రిజర్వు ధర / ధరావత్తు / బిడ్ పెంపుదల |
| --- | --- |
| రిజిష్టర్డ్ విక్రయ దస్తావేజు నెం. 3847/2009, తేది: 12.10.2009. విశాఖపట్నం సబ్ రిజిస్ట్రేషన్ జిల్లా, విశాఖపట్నం మునిసిపల్ కార్పొరేషన్ లిమిట్స్, అల్లిపురం వార్డు, టి.యస్.నెం.1452 పార్ట్, యమ్‌జియమ్ హైస్కూల్ ఏరియా దగ్గర, దాబా గార్డెన్స్, డి.నెం. 31-33-46/10, ఫ్లాట్ నెం.3, 4 & 5 నందు "వైట్ క్యూబ్స్", మొదటి అంతస్తులో శ్రీ మక్సూద్ మొహిద్దీన్ పేరునగల 2050 చ॥అ॥ విస్తీర్ణములో ఫ్లాట్ నెం.E మరియు స్టిల్ట్ ఫ్లోర్‌లో ప్రతీది 80 చ॥అ॥ రెండు కార్ పార్కింగ్ ఏరియా, మొత్తం 1170 చ॥గ॥ విస్తీర్ణములో అవిభాజ్యపు మరియు అనిర్దిష్టపు భాగమైన 64.26 చ॥గ॥ లేదా 53.729 చ॥మీ॥ విస్తీర్ణముగల స్థలముతో సహా యావత్తు. ఆస్తికి హద్దులు: తూర్పు: 40 అ॥ వెడల్పుగల రోడ్డు; దక్షిణం: జివియమ్‌సికి చెందిన స్థలము; పడమర: జివియమ్‌సి చేత శ్రీమతి సక్కా నిర్మలాదేవికి కేటాయించిన ఫ్లాట్ నెం.6; ఉత్తరం: 20 అ॥ వెడల్పుగల మున్సిపల్ సి.సి. రోడ్డు. | రిజర్వు ధర : రూ.1,34,50,000/- (అక్షరాల ఒక కోటి ముప్పై నాలుగు లక్షల యాభై వేల రూపాయలు) ధరావత్తు : రూ.13,45,000/- (అక్షరాల పదమూడు లక్షల నలభై ఐదు వేల రూపాయలు) బిడ్ పెంపుదల : రూ.1,50,000/- (అక్షరాల ఒక లక్ష యాభై వేల రూపాయలు) |

బ్యాంకుకు తెలిసినంతవరకు ఆస్తిపై ఎటువంటి తాకట్టు ఋణభారాలు లేవు.
1) ఆన్‌లైన్ ఇ-వేలం వెబ్‌పోర్టల్ / వెబ్‌సైట్ www.mstcecommerce ద్వారా నిర్వహించబడును.
2) రిజిస్ట్రేషన్ మరియు లాగిన్ మరియు బిడ్డింగ్ రూల్స్ కొరకు మరియు అమ్మకం నియమ నిబంధనల కొరకు https://www.mstcecommerce.com/auctionhome/ibapi/index.jsp దర్శించండి మరియు బయ్యర్ గైడ్ ఫర్ లాగిన్ & రిజిస్ట్రేషన్ దయచేసి క్లిక్ చేయండి.
3) ఇ-వేలం అమ్మకం యొక్క నియమ నిబంధనల కొరకు బ్యాంకు వారి వెబ్‌సైట్: www.unionbankofindia.co.in లో లభిస్తాయి.

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 లో రూలు 8 (6) / రూల్ 9(1) / రూల్ 6(2) క్రింద చట్టబద్ధ 30 రోజుల అమ్మకం ప్రకటన
పైన తెలిపిన తేదీన ఇ-వేలం అమ్మకం నిర్వహించడం గురించి సదరు లోన్ యొక్క ఋణగ్రహీత/లు మరియు హామీదారు/లకు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్సు, 2002 లోని రూలు 8 (6)/ రూల్ 9(1) / రూల్ 6(2) క్రింద ప్రకటనగా కూడా ఇది పరిశీలించబడును.

తేది : 27.12.2022, స్థలం: విశాఖపట్నం
సం/- అధీకృత అధికారి, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

## మారుమూల గ్రామాలలో అభివృద్ధిని గాలికి వదిలేసిన వైసిపి ప్రభుత్వం



### అరకు పార్లమెంట్ ఆర్గనైజర్ సెక్రటరీ పాంగిశాస్త్రీ బాబు

**ముంచంగిపుట్టు, జనవరి 6 (ప్రభాతవార్త)**

ముంచంగిపుట్టు మండలం బాబుసాల బూంగాపుట్ పంచాయితీలో దామోక్ లాడి ఏడుకొండలబంద రంగ్నిగూడ గరం కోసోంపుట్ బంగూర్ పల్లి టీడీపీ ఇదేం ఖర్మ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా శాస్త్రీ బాబు మాట్లాడుతూ మారుమూల గ్రామాల్లో మంచినీరు రోడ్లు సీసీ రోడ్లు, డ్రైనేజ్ సమస్యలు, అర్హత కలిగిన పింఛన్లు దారులకు పింఛన్లు మంజూరు చేయాలని స్థితిలో ప్రభుత్వం ఉందని అన్నారు. వివిధ కారణాలు చూపి పింఛన్లు తొలగించడం దుర్మార్గమని రేషన్ కార్డులు పింఛన్లు చేయూత అమ్మ ఒడి తక్షణమే పునరుద్దరణ చెయ్యాలని మండల టీడీపీ నాయకులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. టీడీపీ మాజీ మండల అధ్యక్షులు నీలకంఠం పాత్రో, మండల టిఎన్ఎస్ఎఫ్ అధికార ప్రతినిధి చిరంజీవి, మండల సీబీఎన్ యువనాయకులు కూడా సుబ్రహ్మణ్యం సీనియర్ నాయకులు ధనంజయ్ బల్లన్న నరేష్ రామదాసు ములియా దసరాది బాలరాజు జెట్టు గోబిందు నర్సింగ్ రూప కొమ్ములైచోన్ అర్జున్ పరుశురాం సోంరా బంగూర్ పల్లి నాయుడు జగనత్ గోపాల్ జయరాం మాజీ సర్పంచ్ రామో మాజీ ఎంపిటీసీ కొమ్ములైచోన్ తదితరులు పాల్గొన్నారు.

## నర్సీపట్నంలో పెట్రోల్ బంకులు తనిఖీ చేసిన ఆర్డీఓ

**నర్సీపట్నం, జనవరి 6 (ప్రభాతవార్త)**



నర్సీపట్నం ఆర్డిఓ బిహెచ్ భవాని శంకర్ శుక్రవారం పలు పెట్రోల్ బంకులను తనిఖీ చేశారు. అగ్ని ప్రమాదాల నివారణకు పెట్రోల్ బంకులు యజమానులు తీసుకుంటున్న జాగ్రత్తలను పరిశీలించారు. వాహనాల్లో పోస్తున్న పెట్రోల్ కొలత కరెక్ట్‌గా ఉన్నదా అనే విషయాన్ని మెజర్మెంట్ ద్వారా కొలిచి చూశారు. ఆర్డిఓ మాట్లాడుతూ వినియోగదారులకు నాణ్యమైన సేవలు అందించాలని సూచించారు. తనిఖీల్లో తహశీల్దార్ వివి రమణ, సిబ్బంది పాల్గొన్నారు.

## సప్పరంపై శ్రీనివాసుడి తిరువీధి సేవ



**నక్కపల్లి, జనవరి 6 (ప్రభాతవార్త)**

నక్కపల్లి మండలం ఉప్మాక క్షేత్రంలో ధనుర్మాస ఉత్సవాలలో భాగంగా శుక్రవారం ఉదయం సప్పరం వాహనంపై స్వామివారి తిరువీధి సేవ కన్నుల పండువగా జరిగింది. చిన్న పల్లకిపై గోదాదేవి అమ్మవారు దర్శనమిచ్చారు. అనం తరం ఆలయంలో గోదాదేవి అమ్మవారి సన్నిధి వద్ద తిరుప్పావైలోని అంగణ్ మాజ్ఞాలత్తరశర్ 22వ పాశురంతో అమ్మవారికి ప్రత్యేక నీరాజన మంత్రపుష్పాలు విన్నపం చేశారు. అనేకమంది భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు. భక్తులకు తీర్థ ప్రసాదాలు పంపిణీ చేశారు. ఇందులో ఆలయ ప్రధానార్చకులు ప్రసాదాచార్యులు, అర్చకులు సంకర్షణపల్లి కృష్ణమాచార్యులు, పీసపాటి శేషాచార్యులు, భాగవతం గోపాల ఆచార్యులు, నల్లాన్ చక్రవర్తుల శ్రీనివాసాచార్యులు, నండూరి రాజగోపాలాచార్యులు ఆలయ సిబ్బంది సందీప్ రమణ తదితరులు పాల్గొన్నారు. రాపత్తు అధ్యయన ఉత్సవాలలో భాగంగా శుక్రవారం ఐదవ రోజు రాత్రి స్వామి వారి ఉత్సవ మూర్తులను రాజాధిరాజ వాహనంపై అధిష్ఠింప చేసి అధ్యాపక స్వామి నాలాయిర సేవాకాలం చేస్తుండగా గ్రామ తిరువీధి సేవ నిర్వహించారు. అనంతరం ఆలయంలో స్వామి వారికి ప్రత్యేక ప్రసాద నివేదనలు, నీరాజన మంత్రపుష్పాలు, తీర్థగోష్ఠి, ప్రసాద వినియోగం జరిగింది.

## తిరువీధుల మెరసీ దేవ దేవుడు



**నక్కపల్లి, జనవరి 6 (ప్రభాతవార్త)**

నక్కపల్లి మండలం ఉపమాక క్షేత్రంలో ధనుర్మాస ఉత్సవాలలో భాగంగా గురువారం ఉదయం ఇత్తడి సప్పరం వాహనంపై స్వామి వారు మాడవీధుల్లో ఊరేగారు. చిన్న పల్లకిపై గోదాదేవి అమ్మవారు దర్శనమిచ్చారు. తమ ఇంట ముంగిటికు వచ్చిన స్వామివారిని అనేకమంది భక్తులు దర్శించు కున్నారు. అనంతరం ఆలయంలో తిరుప్పావై పాశుర విన్నపం చేశారు. భక్తులకు తీర్థ ప్రసాదాలు పంపిణీ చేశారు. ఇందులో ఆలయ ప్రధానార్చకులు ప్రసాదాచార్యులు అర్చకులు సంకర్షణపల్లి కృష్ణమాచార్యులు, పీసపాటి శేషాచార్యులు, భాగవతం గోపాల ఆచార్యులు, నండూరి రాజగోపాలాచార్యులు, ఆలయ అధికారులు సందీప్, టిటిడి విజిలెన్స్‌కు చెందిన రమణ శ్రీవారి సేవకులు పాల్గొన్నారు. రాపత్తు అధ్యయన ఉత్సవాలలో భాగంగా రాత్రి గజ వాహనంపై స్వామి వారి తిరువీధి సేవ నిర్వహించారు.

## అర్హులైన వారికీ పెన్షన్లు మంజూరు







**ఎస్.రాయవరం జనవరి 6 (ప్రభాతవార్త)**

అర్హులైన ప్రతీ ఒక్కరికి పెన్షన్లు మంజూరు చేశామని పాయకరావుపేట శాసనసభ్యులు గొల్ల బాబురావు అన్నారు. శుక్రవారం మండలంలోని తిమ్మాపురం సచివాలయ పరిధిలోని గోకులపాడు గ్రామంలో 2వ రోజు జరిగిన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ నవరత్నాలలో భాగంగా ప్రతీ ఒక్కరికి సంక్షేమ పథకాలు వర్తింపచేస్తున్నామని, అర్హులైన ప్రతీ ఒక్కరికి పెన్షన్లు, పక్కా ఇళ్ళు మంజూరు చేశామని ఆయన అన్నారు. పార్టీ సీనియర్ నాయకులు నూకి నాయుడు, బాబ్జి, శ్రీను,స్థానిక అధికారులు, గ్రామ సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు, పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## గాంధీనగర్ బాలికల స్కూల్‌లో ట్యాబ్‌లు పంపిణీ



**జి.మాడుగుల, జనవరి 6 (ప్రభాతవార్త)**

జి.మాడుగుల మండల కేంద్రంలో గాంధీనగర్ బాలికల స్కూల్‌లో జి.మాడుగుల సర్పంచ్ కిముడు రాంబాబు ట్యాబ్‌లు పంపిణీ చేశారు. ఎం.ఈ.ఓ నాగభూషణం మాడుగుల ఎంపిటీసీ మత్యారాస విజయకుమారి పిపిసిఎస్ చైర్మన్ నుర్మనీ మత్స్య కొండం నాయుడు, అడపా బాబురావు ట్రేడర్ బి.వరలక్ష్మి, శ్రీను, ఎన్.హేమాచుందర్ హెచ్.ఎం.సుభద్రమ్మ సిబ్బంది పాల్గొన్నారు.

## జగనన్నతోనే గిరి గ్రామాల్లో సుస్థిర ప్రగతి : ఎమ్మెల్యే కొట్టగుళ్లి

**చింతపల్లి జనవరి 6 (ప్రభాతవార్త)**



ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డితోనే గిరి గ్రామాల్లో సుస్థిర ప్రగతి సాధ్యమవుతుందని పాడేరు శాసనసభ్యులు కొట్టగుళ్లి భాగ్యలక్ష్మి అన్నారు. సంక్షేమమే ఊపిరిగానూ, అభివృద్ధిని శ్వాసగానూ జగనన్న పాలన సాగుతుందని అన్నారు. శుక్రవారం చింతపల్లి మండలం వట్టిబూసలు, బెన్నవరం, బొనకాల మామిడి, కొత్తపూరు, నక్కమెట్ట, పాతవీధి, పోతురాజు గుమ్మలు తదితర గ్రామాలలో గడపగడపకు మన ప్రభుత్వంకార్యక్రమం నిర్వహించారు. ఆమె గడపగడపకు తిరుగుతూ ప్రజాసమస్యలు తెలుసుకునే ప్రయత్నం చేశారు. 350 గడపలను ఆమె సందర్శించారు. ఈ సందర్భంగా ప్రజలు తన దృష్టికి తీసుకువచ్చిన సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. సంక్షేమ పథకాలు అమలు విషయంలో ప్రజలకు అవగాహన కల్పించారు. సర్పంచ్ సన్యాసమ్మ, వైస్ సర్పంచ్ గమ్మెర నాగేశ్వరరావు, ఎంపిటిసి గెమ్మెలి సోని, ఎంపీపీ కొరాబు అనూష దేవి, వైస్ ఎంపీపీ గోపి నాయక్ శారద, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మోరి రవి, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు బొజ్జన్న దొర, బెన్ని బాబు, గణేష్, తిరుపతి, రవి, సచివాలయం కన్వీనర్ గెమ్మెలి మేరీ, నాయకులు, కార్యకర్తలు, సచివాలయ సిబ్బంది, అధికారులు వాలంటీర్లు పాల్గొన్నారు.

## తలార్‌సింగ్ లో ఫ్రైడే -డ్రైడే కార్యక్రమం



**పాడేరు, జనవరి6, (ప్రభాతవార్త)**

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న ఫ్రైడే డ్రైడే కార్యక్రమాన్ని శుక్రవారం అల్లూరి సీతారామరాజు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి జమల్ భాష, జిల్లా మలేరియా అధికారి, ఏడిఎంహెచ్ఓ డా.లీలాప్రసాద్ క్షేత్రస్థాయిలో పర్యటించి తలారిసింగి పాడేరు ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి ఇంటి చుట్టుపక్కల పరిసర ప్రాంతాల్లో ఉన్న గృహాలకు, డ్రైనేజీలను పరిశీలించి డ్రైడే-ఫ్రైడే కార్యక్రమంపై ప్రజలకు అవగాహన కల్పించారు. జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి జమల్ భాష స్థానిక తలార్‌సింగ్ గ్రామస్తులతో మాట్లాడుతూ పరిసరాలను ఎప్పటికప్పుడు శుభ్రంగా ఉంచుకోవాలని ఆయన తెలియజేశారు. ఎవరికైనా అనారోగ్యం సంభవిస్తే స్థానికంగా ఉన్న ఆశావర్కర్‌కి లేదా అంగన్వాడి వారికి తెలియజేయాలని, ప్రైవేట్ ఆస్పత్రులకు వెళ్లకుండా ప్రభుత్వ ఆసుపత్రులు వైపు వచ్చి వైద్యం తీసుకోవాలని, ప్రజలు సంపూర్ణంగా ఉపయో గించుకోవాలని ఆయన ప్రజలను కోరారు. ఫీల్డ్ సిబ్బంది శెట్టి నాగరాజు, లక్ష్మణరావు, ప్రసాద్ ఆశ వర్కర్లు ఈశ్వరమ్మ, పార్వతమ్మ, అనిత పాల్గొన్నారు.

## రైతు ఉత్పత్తి దారులకు నాబార్డు ఆర్థిక సాయం



**చింతపల్లి జనవరి 6 (ప్రభాతవార్త)**

అల్లూరు జిల్లాలో రైతుల ఉత్పత్తిదారుల సంఘాలకు నాబార్డ్ ఆర్థిక సహాయం అందిస్తుందని నాబార్డ్ డిడిఎం తెలిపారు. జిల్లా గిరిజన ప్రాంతాల్లో రైతులు వ్యవసాయపరంగా ప్రగతి సాధించేందుకు నాబార్డ్ మొదటి నుంచి ఆర్థిక సహాయం అందిస్తూ వచ్చిందని ఏజిఎం శ్రీనివాసరావు అన్నారు. ఆయన శుక్రవారం చింతపల్లిలో ఎఫ్‌బిఓలతో సమావేశం ఏర్పాటు చేశారు. ఆయన మాట్లాడుతూ ఒక్కొక్క సంఘానికి మూడు లక్షల నిధులను ప్రోత్సాహంగా అందిస్తున్నామన్నారు. అరుణతార ఎఫ్‌పిఓసిఈఓ శ్రీనివాసరావు బెడ్స్ ఎన్జీవో రాజు ప్రోగ్రాం మేనేజర్ భాస్కర్ సుగుణ ఎఫ్‌పిఓసిఈఓ రాజేష్ సాగరమౌళి సీఈఓ దేవదాస్ పాల్గొన్నారు.

## తేనుగుపూడి వద్ద చెరుకు కాట ఏర్పాటు.. రేపు ఉప ముఖ్యమంత్రి ప్రారంభం

**మాడుగుల జనవరి 6 (ప్రభాతవార్త)**



మాడుగుల నియోజకవర్గం పరిధిలో గల దేవరపల్లి మండలం తెనుగుపూడి ప్రాంతంలో చెరకు కాట ఏర్పాటుకు రంగం సిద్ధమైంది. ఈ మేరకు శుక్రవారం గోవాడ సుగర్స్ ఫ్యాక్టరీ ఎండి వివిఎస్ నాయుడు ఫ్యాక్టరీ సిబ్బంది స్థల పరిశీలన జరిపారు. ఇటీవల తెనుగుపూడి పరిసర ప్రాంత రైతులు ఈ ప్రాంత చెరుకు రైతులు సౌకర్యార్థం కాటా ఏర్పాటు చేయాలని ఉప ముఖ్యమంత్రి బూడి ముత్యాల నాయుడుని కోరడంతో స్పందించిన వెంటనే జిల్లా కలెక్టర్‌కు ఫ్యాక్టరీ ఎండికి ఆదేశాలు జారీ చేశారు. ఈనెల 7న ఉప ముఖ్యమంత్రి బూడి ముత్యాలనాయుడు చేతుల మీదుగా ఈ కాట ప్రారంభానికి ఏర్పాట్లు చేశారు. ఇందుకు సంబంధించిన పనులు పర్యవేక్షణ కోరకు ఫ్యాక్టరీ ఎండీ వి.సన్యాసి నాయుడు, ఫ్యాక్టరీ సిడివో కలిమి రామం, ఫ్యాక్టరీ ఉద్యోగుల యూనియన్ నాయకులు కేవి భాస్కరరావు, దేవరాపల్లి మండల వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బూరె బాబురావు, తెనుగుపూడి గ్రామ ఉప సర్పంచ్ కాటిపాము పేద నాయుడుల తొలి పనులు పర్యవేక్షణ చేసి ఫ్యాక్టరీ సివిల్ ఇంజినేరు గూనూరు ప్రకాశ్ కాటా ఇంజినేర్ వేపాడ అప్పారావుతో సమన్వయంతో ఈ ప్రారంభోత్సవం జరగనుంది. ఏఓ వి.కృష్ణమూర్తి, ఫీల్డ్ సిబ్బంది దుస్య వెంకట రమణ, బేరా నారాయణరావు, కాటా సిబ్బంది బుగత బాబురావు, రమేష్ తదితరులు పాల్గొన్నారు.



## విధి నిర్వహణలో నిర్లక్ష్యం పనికి రాదు

**మాడుగుల జనవరి 6 (ప్రభాతవార్త)**

విధి నిర్వహణలో ఏ ఒక్కరు నిర్లక్ష్యం ప్రదర్శించవద్దని ఎండిఓ పి.మీనా కుమారి హెచ్చరించారు. శుక్రవారం మాడుగుల మండలం సత్యవరం గ్రామపంచాయితీ కార్యాలయాన్ని ఆమె సందర్శించారు. గ్రామంలో సక్రమంగా అందలేదని, వాలంటీర్లు పనితీరు బాగోలేదని ఫిర్యాదులు రావడంతో ఆమె సచివాలయ ఉద్యోగులు వాలంటీర్లతో సమావేశమై తగు సూచనలు చేశారు. ఈ సందర్భంగా సచివాలయం ద్వారా అమలవుతున్న పథకాలపై సమీక్ష జరిపారు. అనంతరం షెడ్లు పరిశీలించి పనితీరు పర్యవేక్షించి సూచనలు చేశారు.

## తారు రోడ్డు ప్రారంభించిన బూడి

**మాడుగుల జనవరి 6 (ప్రభాతవార్త)**



మాడుగుల నియోజకవర్గ పరిధిలో గల కోటపాడు మండలం మేడిచర్ల వయా గొర్రుపోటువానిపాలెం మీదుగా రొంగలి నాయుడుపాలెం వరకు 1800 మీటర్ల పొడవులో నూతనంగా నిర్మించిన తారు రోడ్డును రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి బూడి ముత్యాలనాయుడు శుక్రవారం స్థానిక నాయకులతో కలిసి ప్రారంభించారు. ఈ రహదారిని 1.93 కోట్ల రూపాయలతో నిర్మాణం పూర్తి చేశారు. మండల జడ్పిటిసి అనురాధ, ఎంపీపీ రెడ్డి జగ న్మోహన్ ఎంపీడీవో శచిదేవి, మండల స్థాయి నాయకులు అధికారులు పాల్గొన్నారు.

## యునైటెడ్ మెడికల్ అండ్ హెల్త్ డైరీ ఆవిష్కరణ

### జిల్లా వైద్యాధికారి ద్వారా యునైటెడ్ మెడికల్ అండ్ హెల్త్ డైరీలు ఓపెనింగ్



**పాడేరు, జనవరి6, (ప్రభాతవార్త)**

అల్లూరి సీతారామరాజు జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డా.సి.జమల్ భాష ద్వారా యునైటెడ్ మెడికల్ అండ్ హెల్త్ డైరీలను యూనియన్ నాయకులు శెట్టి నాగరాజు, లక్ష్మణరావు విడుదల చేయించారు. ఈ సందర్భంగా డిఎంఅండ్‌హెచ్ఓ నాయకులతో మాట్లాడుతూ డైరీలో ఆరోగ్య శాఖకు సంబంధించిన విషయాలని పుష్కలంగా ఉన్నాయని, ప్రతి ఫీల్డ్ స్టాఫ్ నుండి ఎంపిహెచ్‌యోఓ ఈ డైరీలను ఉపయోగించుకుంటే ఎంతో సబ్జెక్టు వస్తుందని, ఆశా వర్కర్ కూడా తెలుసుకోవాల్సిన విషయాలు ఎన్నో ఇందులో పొందు పర చారని ఉద్యోగులందరికీ ఈ డైరీలు అందించేలాగా కృషి చేయాలని నాయకులతో డిఎంహెచ్ఓ, ఏడిఎంహెచ్ఓ డాక్టర్ లీలా ప్రసాద్ పేర్కొన్నారు. నాయకులు శెట్టి నాగరాజు కంపిటి లక్ష్మణ రావు భూపతిరాజు మత్స్యరాజు పాల్గొన్నారు.

## 19వ రోజు రిలే నిరాహార దీక్షలు

**పాడేరు, జనవరి,6 (ప్రభాతవార్త)**



19వ రోజు రిలే నిరాహార దీక్షలో ఐటీడీఏ గేట్ ముందు కొనసాగుతుంది. ఈ సందర్భంగా బత్తిరి నరేష్ మాట్లాడుతూ ఈరోజుకు 19వ రోజులుగా నిరాహార దీక్షలు చేస్తున్నప్పటికీ అధికారులు ప్రభుత్వం పట్టించుకోకపోవడం చాలా దారుణమని తక్షణమే ప్రభుత్వం స్పందించాలని, మీరు చేస్తున్నటువంటి పోరాటానికి మేము సంపూర్ణంగా మద్దతిస్తున్నామని ప్రత్యక్ష పోరాటాల్లో కూడా భాగస్వాములు అవుతామని వారన్నారు. ప్రభుత్వం స్పందించేంతవరకు ఉద్యమ ఆపేది లేదని ప్రభుత్వం వెంటనే జోక్యం చేసుకొని, గిరిజన విద్యార్థుల వరస మరణాలపై హైకోర్టు సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని, విద్యార్థుల మరణాలు అరికట్టేందుకు తక్షణమే హెల్త్ అసిస్టెంట్ ఆశ్రమంలో నియమించాలని, గిరిజన ఆశ్రమ విద్యార్థులు మరణాలు అరికట్టేందుకు శాశ్వత పరిష్కారమార్గం చూపాలని, ఐటిడిఏ పీఓ గోపాలకృష్ణను సరెండర్ చేయాలని ప్రభుత్వం స్పందించకపోతే ఉద్యమం మరింత తీవ్రతరం చేస్తామని వారు హెచ్చరించారు. ప్రజా సంఘాల వేదిక చిన్నరావు, కంబిడి లతకూమారి, సుబ్బలక్ష్మి, రాణి, లక్ష్మీ బాయి, విమల, స్వరూప, రవణమ్మ పాల్గొన్నారు.

## బాలభాను విద్యాలయాన్ని సందర్శించిన విదేశీయులు



**మాధవధార, జనవరి 6 (ప్రభాతవార్త)**

విద్యాలయానికి ఈ స్టెండ్ వెస్ట్ బ్రదర్ హుడ్ జర్మనీ ఆస్ట్రేలియా స్విట్జర్లాండ్ జర్మనీ ఆస్ట్రేలియా స్పెయిన్ అర్జెంటీనా మొదలక దేశముల నుంచి 40 మంది విదేశీలు బాలభాను విద్యాలయాన్ని సందర్శించారు. ప్రతి సంవత్సరము గురుపూజ మహోత్సవానికి హాజరవుతూ ఉంటారు. ఈ కార్యక్రమంలో బాలభాను విద్యాలయాన్ని సందర్శించి అందరితో మమేకమై చాలా ఆనందాన్ని పంచుకున్నారు. భారతీయ సంస్కృతిని ఈ విద్యాలయంలో జరుగుతున్నటువంటి సంస్కృతిని తెలియజేశారు. ఈ సమావేశానికి జగద్గురు పీఠం కార్యదర్శి, బాలభావన విద్యాలయం కరస్పాండెంట్ బి.రామకృష్ణ రాజు, ప్రిన్సిపాల్ శుభశ్రీ వైస్ ప్రిన్సిపల్ టి మనోరమణి వ్యాయామ ఉపాధ్యాయులు సిహెచ్ రమణరావు విద్యార్థులు ఉపాధ్యాయిలు పాల్గొన్నారు.

## మాస్టర్ ఇ.కె, పార్వతీకుమార్ సేవలు నిరుపమానం

**మాధవధార, జనవరి 6 (ప్రభాతవార్త)**



ది వరల్డ్ టీచర్ ట్రస్ట్ (జగద్గురుపీఠం) వ్యవస్థాపకులైన మాస్టర్ ఇ.కె, అలాగే సంస్థ భౌగోళిక అధ్యక్షుడిగా కృషి చేసిన మాస్టర్ పార్వతీకుమార్ దేశ, విదేశాలలో చేసిన సేవలు నిరుపమానవైవని పలువురు ప్రముఖులు ప్రస్తుతించారు. శుక్రవారం తాటిచెట్లపాలెంలో నున్న మాస్టర్ ఇ.కె సంస్కృతి సదన్ 25 మంది విదేశీయుల సందర్శన సందర్భంగా జగద్గుర పీఠం ఏర్పాటు చేసిన సభలో సంస్థ అధ్యక్షులు డాక్టర్ కె.ఎస్. శాస్త్రి ప్రసంగిస్తూ ఈ ఇద్దరు మహనీయుల బోధనలు, గ్రంథాలు సాధకులకు మార్గదర్శకంగా నిలుస్తున్నాయన్నారు. కులపతి బుక్ ట్రస్ట్ చైర్మన్ సి.హెచ్.ఎస్.ఎన్.రాజు మాట్లాడుతూ మాస్టర్ ఇ.కె పేరిట నిర్మాణం చేయబడిన మాస్టర్ ఇ.కె సుందరవనం, సంస్కృతి సదన్ సాధకులకు స్ఫూర్తినిస్తున్నాయన్నారు. ధనిష్టా ఫౌండే షన్ మేనేజింగ్ ట్రస్టీ కె.గురుప్రసాద్ ప్రసంగిస్తూ మాస్టర్ కె.పి.కె ఆశయాల కనుగుణంగా అనేక సంస్థలు నిస్వార్థంగా సేవల నందిస్తున్నాయన్నారు. సంస్థ భౌగోళిక కో-ఆర్డినేటర్ లుడ్జర్ మాట్లాడుతూ పరమగురువుల మార్గాన్ని ప్రబోధించిన మాస్టర్ ఇ.కె.పార్వతీకుమార్ ఆరాధ్యనీయుల న్నారు. సంస్థ డైరెక్టర్ చింతలపాటి సత్యదేవ్ మాట్లాడుతూ 1995 నుండి సంస్కృతి సదన్‌లో విద్య, వైద్యరంగాల్లో తమ సంస్థ సామాన్య జనులకు సేవల నందిస్తుందని, పార్వతీకుమార్ పవిత్రమైన సంకల్ప స్వరూపమే సంస్కృతి సదన్ అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా కె.గురుప్రసాద్, లుడ్జర్‌లను సంస్థ సోదరబందం ఘనంగా సత్కరించింది. సంస్కృతి సదన్‌లో టైలరింగ్‌లో శిక్షణ పొందిన 20 మంది మహిళలకు జనశిక్షణ సంస్థాన్ చైర్మన్ సి.అచ్యుత రామరాజు సర్టిఫికేట్లను అందజేశారు. స్విట్జర్లాండ్, జర్మనీ, స్పెయిన్ దేశాలకు చెందిన ట్రస్ట్ ప్రతి నిధులు పాల్గొని తమ ఆనందాన్ని వ్యక్తపరిచారు. విదేశ సాధకులు ఫల, పుష్ప మొక్కలను నాటారు. ఈ ఉత్సవ సభలో సంస్థ కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు. మాస్టర్ ఇ.కె నీరాజనంతో సభ ముగిసింది.

## జోన్-2 కమిషనర్‌ని కలిసిన పౌర సంక్షేమ సంఘం



**పి.ఎం.పాలెం, జనవరి 6 (ప్రభాతవార్త)**

జోన్-2 కమిషనర్‌గా నియమితులైన కె.మహాలక్ష్మి ని మర్యాదపూర్వకంగా పౌర సంక్షేమ సంఘం సభ్యులు కలిశారు. ముఖ్యఅతిథిగా పౌర సంక్షేమ సంఘ అధ్యక్షులు నాగోతి సూర్య ప్రకాష్, కమిషనర్‌ని బొకే ఇచ్చి శాలువతో సన్మానం చేశారు. అలాగే పౌర సంక్షేమ సంఘం జనరల్ సెక్రెటరీ తాతపూడి ప్రదీప్ కుమార్ మాట్లాడుతూ పౌరు సంక్షేమ సంఘం అనేక సేవా కార్యక్రమాలు చేశారని ఆమెకు తెలిపారు. బెల్లపు పాపారావు, బాబ్జి, శెట్టిపల్లి జగన్మోహన్ చౌదరి, పోలిశెట్టి నాగేశ్వరరావు, వరలక్ష్మి, ఆశాజ్యోతి తోట ఆషా స్వరూప్ బ్రిక్స్ శ్రీనివాస్, కాకి నాగేశ్వరరావు, వై.శంకర్ రావు, బి.ఎన్.రావు, బైపల్లి సతీష్ కుమార్, కావ్య రెడ్డి పాల్గొన్నారు.

## సరియా జలపాతం వాలాంటీర్లను అభినందించిన అల్లూరి జిల్లా ఎస్పీ

**అనంతగిరి, జనవరి 6 (ప్రభాతవార్త)**



ప్రముఖ పర్యాటక ప్రతమైన సరియా జలపాతంలో తరచూ ప్రమాదాలు జరిగి ఎంతో మంది మృత్యువాత పడుతున్న విషయం తెల్సిందే. ప్రమాదాలు నివారించేందుకు అల్లూరి సీతారామరాజు జిల్లా సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ ఆదేశాల మేరకు అరకు సిఐ జిడి బాబు అనంతగిరి ఎస్ఐ రాము స్థానిక సర్పంచ్ మాధవి స్థానికులను సరియా జలపాతంలో సుమారు 25 మంది వాలంటీర్లను నియమించి ప్రమాదాలు జరగకుండా ఉండేందుకు బండ్డ రాళ్లను బ్లాస్టింగ్ చేసి ప్రమాద స్థలాలను కప్పి వేశారు. అందుకు గాను శుక్రవారం అల్లూరి సీతారామరాజు ఎస్పి సతీష్ కుమార్ వలాంటిరీలను హెూంగార్డు కృష ముర్తిలకు అభినందించి నగదు బహుమతి అందజేశారు. చింతపల్లి ఎఎస్పీ ప్రతాప్ శివ కిషోర్ అరకు సిఐ జిడి బాబు ఎస్ఐ రాము సర్పంచ్ మాధవి పాల్గొన్నారు.

## హైడ్రో పవర్ ప్రాజెక్ట్ రద్దుకు ఉద్యమం ఉధృతం

### సంక్రాంతి పండుగ బోగి మంటల్లో అదానీకి అప్పగించిన హైడ్రో పవర్ ప్రాజెక్ట్ అనుమతి పత్రాలు దగ్ధం -గిరిజన హక్కుల ఉల్లంఘనపై జనవరి 11న మండల కేంద్రంలో నిరసన -ప్రజాస్వామ్య రక్షణకు జీవో నెంబర్ 1 రద్దు కోరుతూ జనవరి 9న రౌండ్ టేబుల్ సమావేశం -సిపిఎం పార్టీ అల్లూరి జిల్లా విస్తృత కార్యకర్తల సమావేశంలో సిపిఎం జిల్లా కార్యదర్శి ప్రకటన

**అరకులోయ, జనవరి 6 (ప్రభాతవార్త)**



హైడ్రో పవర్ ప్రాజెక్ట్ రద్దు చెయ్యాలని లేకుంటే ఉద్యమం ఉధృతం చేస్తామని సిపిఎం జిల్లా కార్యదర్శి పిలుపునిచ్చారు. అరకు వెళ్లి సిపిఎం కార్యాలయంలో అల్లూరి సీతారామరాజు జిల్లా సిపిఎం పార్టీ జిల్లా విస్తృత కార్యకర్తల సమావేశం రెండు రోజులుగా జరుగుతుంది. సమావేశం చివరి రోజున సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి పి.అప్పలనరసి మాట్లాడుతూ అనంతగిరి మండలం పెదకోట పంచాయితీ రేగులపాలెం గ్రామం, చిట్టెంపాడు గుజ్జలి కుజ్జలి, చింతపల్లి మండలం ఎర్రవరం గ్రామంలో హైడ్రో పవర్ ప్రాజెక్ట్ నిర్మాణం కోసం రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలు అంటే కార్పొరేట్ కంపెనీలకు అప్పగించడాన్ని సిపిఎం పార్టీ వ్యతిరేకిస్తుందని అన్నారు. సిపిఎం ప్రతినిధి బృందం హైడ్రోపవర్ ప్రాజెక్టు నిర్మిస్తున్న అటవీ ప్రాంతాన్ని గ్రామాలను ఇప్పటికే పర్యటించిందని గిరిజన పక్షపాతి అనే ప్రకటించుకొనే ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి గిరిజనుల అభిప్రాయాన్ని గౌరవించి హైడ్రోపవర్ ప్రాజెక్ట్‌ను రద్దు చేస్తూ ప్రకటన చేయాలని డిమాండ్ చేశారు. గిరిజన హక్కులు చట్టాలను ధిక్కరించి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మంజూరు చేసిన హైడ్రో పవర్ ప్రాజెక్ట్ పై గిరిజనులు ఉధృత ఉద్యమం నిర్వహిస్తామని, హైడ్రో పవర్ ప్రాజెక్టును కార్పొరేట్ సంస్థలైన అదానికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుమతి మంజూరు చేయడం తమ రాజకీయ ప్రయోజనాల కోసమేనని మోడీ, జగన్ ప్రభుత్వంపై విమర్శించారు. పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు అనంతగిరి జెడ్పిటిసి ధీసరి గంగరాజు వి ఉమామహేశ్వరరావు జిల్లా కమిటీ సభ్యులు ఎస్పీ పోతురాజు, బొండ సన్నిబాబు, జయ, రామారావు, టోకూరు సర్పంచ్ కిల్లో మోస్య సీపీఎం మండల కార్యదర్శి సోమెల నాగులు, జిల్లా నలుమూలల నుండి కార్యకర్తలు పాల్గొన్నారు.

## అల్లూరి జిల్లాలో బెస్ట్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్‌గా అశోక్ కుమార్ ఎంపిక

### ఎస్పీ సతీష్ కుమార్ చేతుల మీదగా అవార్డు అందుకున్న జీకేవీధి సిఐ -మారుమూల గ్రామాల్లో రహదారులు నిర్మాణానికి, అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలకు సహకరించినందుకుగాను అవార్డు



**గూడెంకొత్తవీధి జనవరి 6 (ప్రభాతవార్త)**

గూడెంకొత్తవీధి మండలంలో 2022 సం.కి గాను అల్లూరి సీతారామరాజు జిల్లాలో బెస్ట్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్‌గా సిఐ అశోక్ కుమార్ ఎంపికయ్యారు. 2022 సంవత్సరంలో దారకొండ ఘాట్ రోడ్లో అతి ప్రధాన సమస్య అయినటువంటి డకాయిటి బృందం 11 మందిని పట్టుకొని వారి వద్ద నుండి మూడు పిస్టొళ్ళు, కార్లు బంగారం రికవరీ చేసి మహారాష్ట్రలో కిడ్నాప్‌కి గురై బందీలుగా ఉన్న ఆరుగురు గిరిజనులను విముక్తి కలిగించడంలో, గంజాయి కేసులు రోడ్డు ప్రమాదల నివారణ చర్యలు శాంతి భద్రతలు కాపాడటం, గిరిజనులకు చేస్తున్న సేవా కార్యక్రమాలు, బూసికొండ పాత్రుని కుంట రోడ్లు వేయడానికి సహకరించడం మారుమూల గ్రామాలలో టవర్ల నిర్మాణం మెడికల్ క్యాంపులు వాలీబాల్ టోర్నమెంట్ నిర్వహణకు మొదలగు కార్యక్రమాలను చాకచక్యంగా నిర్వహించినందుకు గాను అల్లూరి సీతారామరాజు జిల్లా బెస్ట్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్‌గా అశోక్ కుమార్ పాడేరు ఎస్పి సతీష్ కుమార్ చేతుల మీదుగా అవార్డును అందుకున్నారు. వారికి పోలీస్ సిబ్బంది శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్పీ సతీష్ కుమార్, ఏ.ఎస్.పి ప్రతాప్ శివ కిషోర్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## స్పందించని అధికార యంత్రాంగం : పిట్ట సురేష్

**భీమునిపట్నం, జనవరి 6, (ప్రభాతవార్త)**



భీమునిపట్నం జీవీఎంసీ పరిధి తగరపువలస దరి సంగివలస వద్ద ఉన్న కొండప్ప చెరువుకు ఆనుకొని ఉన్న నేషనల్ హైవే సర్వీస్ రోడ్డుపై నెలల తరబడి రోడ్లపై నిలిచివున్న మురుగు నీరు తరలించాలని తెదేపా విశాఖ పార్లమెంటరీ సెక్రటరీ పిట్ట సురేష్ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం జరిగింది. రోడ్డుపై నిలిచి ఉన్న మురుగునీటిలోనే రోజూ వేలాదిమంది ప్రయాణం చేయవలసి వస్తుంది. తద్వారా రోగాల బారిన పడుతున్నారని ఈ సమస్యను పరిష్కరించాలని జీవీఎంసీ అధికారులకు పలుమార్లు విన్నవించినా అధికారులు చర్యలు చేపట్టడానికి మీనమేషాలు లెక్కిస్తున్నారు. స్థానికులు, స్థానిక నేతలు ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు దృష్టిలో పెట్టినా కూడా సమస్య పరిష్కారం కావట్లేదని అన్నారు. అక్కడ నివసిస్తున్న ఎ.ఎస్.ఆర్. నగర్ కాలనీవాసులు, సబ్బివాని పేట నిర్వాసితులు నిరసన కార్యక్రమంలో పాల్గొని కాలువల్లో నీరు నిలిచిపోయి దోమలు పెరుగుదలతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని ఆవేదన వ్యక్తంచేశారు. తగరపువలస ప్రాంతంలో రోడ్లు, కాలువల నిర్మాణం లోపభూయిష్టంగా ఉందని, పలుచోట్ల కాలువల్లో నీరు పారకుండా నిలిచి ఉంటుందని ఆరోపించారు. తెదేపా ఒకటి, రెండు వార్డుల ప్రెసిడెంట్లు తమ్మిన సూరిబాబు, బడిగింటి నీలకంఠం, నాయకులు చోడుపిల్లి సాయికుమార్, వానపల్లి సత్య, గణేష్, పిల్ల రాజేష్ జోగ సన్యాసిరావు, సబ్బి రామునాయుడు, ఊళ్ళ దుర్గారావు, మోటూరి కనకరత్నం, గిడుతూరి శ్రీనివాసరావు, దండి వెంకటేష్, మద్దిల సుబ్బారావు,పందిరి నాని, తెలుగు మహిళలు, ఎ.ఎస్. ఆర్. నగర్ కాలనీ వాసులు, అపార్ట్మెంట్ నిర్వాసితులు ఎమ్.నాగేశ్వరరావు, ఎ.రమేష్, పి.బాలాజీ పాల్గొన్నారు.

## ఔదార్యాన్ని చాటుకున్న లీలావతి



**భీమునిపట్నం, జనవరి 6, (ప్రభాతవార్త)**

ఇటీవల చిట్టివలస ప్రాంతంలో జీవీఎంసీ వాహనంతో ప్రమాదానికి గురై మరణించిన భవిరిశెట్టి రాంబాబు కుటుంబానికి తగరపువలస గాయత్రీ జిరాక్స్ అధినేత దేశెట్టి లీలావతి మాజీ కౌన్సిలర్ పిట్ట సురేష్ చేతుల మీదుగా తనవంతు సాయంగా 25 కేజీల బియ్యం, ఒక్కొక్క కేజీ నూనె, పంచదార కందిపప్పులను అందజేశారు. ఆమె మాట్లాడుతూ గుండె జబ్బుతో బాధపడుతున్న రాంబాబు చిన్న కుమార్తెకు కావలసిన వైద్య సేవలకు తనవంతు సాయం చేస్తానని భరోసా ఇచ్చారు. రాంబాబు కుటుంబం ఆమెకు కృతజ్ఞతలు తెలియజేశారు. పిల్లా రాజేష్ పల్లా అప్పలకొండ, మాదాబత్తుల వెంకట అప్పారావు రజక సంఘం నాయకులు భవిరిశెట్టి అప్పలకొండ, వేములయ్య, కొవ్వాడ అప్పలస్వామి, కందివలస దుర్గారావు తదితరులు పాల్గొన్నారు.

## వైఎస్సార్ నూతన పెన్షన్‌లు పంపిణీ కార్యక్రమంలో అవంతి



**భీమునిపట్నం, జనవరి 6, (ప్రభాతవార్త)**

భీమిలి మండలం చిప్పాడ పంచాయితీలో శుక్రవారం వైఎస్సార్ నూతన పెన్షన్‌లు పంపిణీ కార్యక్రమంలో భీమిలి నియోజకవర్గం శాసన సభ్యులు ముత్తంశెట్టి శ్రీనివాసరావు పాల్గొని ఆయన చేతులు మీదుగా మండలంలో నూతనంగా 180 మంది లబ్దిదారులకు నూతన పెన్షన్‌లు పంపిణీ చేశారు. ఆయన మాట్లాడుతూ అభివృద్ధి లేదు అంటున్నారు అభివృద్ధి అనేది వాట్సాప్ గ్రూపుల్లో మాట్లాడితే కనపడదు వాడవాడలకి వెళ్ళి చూస్తే కనపడుతుందని చిప్పాడలో చూసుకుంటే ఈ పంచాయితీలో 1273 కుటుంబాలు ఉంటే 4014 మంది లబ్దిదారులు ఉండగా 36 నెలల్లో 19 పథకాలకు 14 కోట్ల 53 లక్షల 46 వేలు అందివ్వడం జరిగిందని తెలిపారు. మండల అధికారులు, జడ్పీటీసీ గాడు వెంకటప్పుడు, గాడు వెంటనారాయణ, డి.పెద్దబాబు, ఎ.ఎమ్.సి. ఛైర్మెన్ యలమంచిలి సూర్యనారాయణ, సరగడ రఘు, సమ్మిడి శ్రీనివాసరావు, కోట్టిరెడ్డి, కార్యకర్తలు, అభిమానులు సచివాలయం, సిబ్బంది, వాలంటీర్లు పాల్గొన్నారు.

## నేడు ప్రత్యేక సినీ సంగీత విభావరి

విశాఖపట్నం, జనవరి 6 ప్రభాతవార్త

ఈ నెల 7వ తేదీన ప్రత్యేక సినీ సంగీత విభావరి నిర్వహిస్తున్నట్లు గీత్ సంగీత్ సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు మహ్మద్ ఖాన్ తెలిపారు. గీత్ సంగీత్ సంగీత సంస్థ ప్రథమ వార్షికోత్సవం సందర్భంగా నిర్వహిస్తున్న కార్యక్రమానికి సంబంధించిన వాల్‌పోస్టర్ శుక్రవారం ఏయు వైస్‌ఛాన్సలర్ ఆచార్య పివిజీడీ ప్రసాద్‌రెడ్డి తన చాంబర్లో విడుదల చేశారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు మహ్మద్‌ఖాన్ మాట్లాడుతూ ఈ నెల 7న సాయంత్రం 5-45 నుంచి సిరిపురం పె ట్రోల్ బంక్ ఎదురుగా ఉన్న ఏయు అంబేద్కర్ అసెంబ్లీ హాలులో గువ్వలా ఎగిరిపోవాలి శీర్షికన ప్రత్యేక సినీ సంగీత విభావరి నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఈ సందర్భంగా ప్రముఖ కీబోర్డు ఆర్టిస్ట్ చిప్పాడ సోమేష్‌ను ఆత్మీయ పురస్కారంతో సత్కరిస్తామన్నారు. ఈటీవీ స్వరాభిషేకం గాయకుడు భాస్కర్, సంగీత దర్శకుడు ఉదయ్‌కుమార్ ప్రజాదరణ పొందిన గీతాలు ఆలపిస్తారన్నారు. రాష్ట్ర మంత్రి గుడివాడ అమర్‌నాథ్ ముఖ్యఅతిథిగా హాజరవుతారని తెలిపారు. ప్రవేశం ఉచితమని అందరూ హాజరు కావాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో కళాసంఘాల ప్రతినిధులు కొనతాల రాజు, ఆధ్యాత్మికవేత్త ఎస్.ఫణిస్వామి, చెన్నా తిరుమలరావు, శైలజా మెరాజ్, పేరి గీతలు పాల్గొన్నారు.

## సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

### కార్పొరేటర్ పీతల మూర్తి యాదవ్

విశాఖపట్నం, జనవరి 6 ప్రభాతవార్త

సీజనల్ వ్యాధులపై ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని జనసేన కార్పొరేటర్ పీతల మూర్తియాదవ్ సూచించారు. జీవీఎంసీ 22వ వార్డు పీతలవానిపాలెం, శివాజీపాలెంలో శుక్రవారం డ్రైడే ఫ్రైడే కార్యక్రమంతో పాటు సీజనల్ వ్యాధులపై అవగాహన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన పీతలవానిపాలెం, శివాజీపాలెంలో ఇంటింటికి వెళ్లి జ్వరాలపై అవగాహన కల్పించారు. వార్డులో డెంగ్యూ కేసులు నమోదు కాకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన మెడికల్ సిబ్బందిని ఆదేశించారు. వార్డులో అపారిశుద్ధ్యం ఉండకూడదని, పారిశుద్ధ్యం మెరుగుపర్చాలని శానిటేషన్ అధికారులకు ఆయన సూచించారు. అలాగే డ్రైడే, ఫ్రైడే కార్యక్రమంలో భాగంగా ఇంటి పరిసరాల్లో నీటి నిల్వలు ఉండకూడదని, నిల్వలు వల్ల దోమలు వ్యాప్తి చెంది జ్వరాల బారిన పడతారని హెచ్చరించారు. కార్యక్రమంలో బి.కుమారి, ఎ.రమణమ్మ, ఆర్.రమాదేవి,ఎం.నాగమణి, ఎంఎన్‌ఎంలు, ఆశావర్కర్లు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## గౌతమ్‌రెడ్డికి ఘనస్వాగతం

గాజువాక, జనవరి 6, ప్రభాతవార్త



ఇటీవల ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు వైఎస్‌ఆర్‌టీయూసీ రాష్ట్ర అధ్యక్షులుగా పి.గౌతమ్‌రెడ్డి కొనసాగాలని ప్రకటన తర్వాత విశాక పర్యటనకు వచ్చిన ఆయనను స్టీల్‌ప్లాంట్ వైఎస్‌ఆర్‌టీ యూసీ నాయకులు శుక్రవారం విశాఖ ఎయిర్‌పోర్టులో ఘనస్వాగతం పలికారు. అనంతరం గేట్‌వే హోటల్‌లో నాయకులు, కార్యకర్తలతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం జగన్మోహన్‌రెడ్డి తన పై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటానని అన్నారు. కార్యక్రమంలో పీవీ సురేష్, కలిదిండి బద్రీనాథ్, ఎస్.చంటి, వై.మస్తానప్ప, రాయపురెడ్డి అనిల్‌కుమార్, కర్రి దాలినాయుడు, మార్టుపూడి పరదేశి, పిట్టారెడ్డి, మరిపి జగ్గారావు, పరమానంద సాయి, చంద్రశేఖర్ శకునాల, నడుపూరు అనిల్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## నెంబర్ ప్లేట్స్ పై స్పెషల్ డ్రైవ్

గాజువాక, జనవరి 6, ప్రభాతవార్త



మల్కాపురం పోలీస్ స్టేషన్ పరిధిలో హై సెక్యూరిటీ నెంబర్ ప్లేట్స్ పై ట్రాఫిక్ సీఐ ఆధ్వర్యంలో ఐటీసీఎల్ టెర్మినల్ కూడలి వద్ద స్పెషల్ డ్రైవ్ మల్కాపురం పోలీసులు చేపట్టారు. హైసెక్యూరిటీ నెంబర్ పే ్లట్స్ లేకుండా నడుపుతున్న వాహనాలను గుర్తించి వాహనాలకు ఉన్న నెంబర్ ప్లేట్స్‌ను వాహన యజమానులతో తొలగింపజేశారు. గత కొన్ని నెలలుగా వివిధ రూపాల్లో విధించిన ట్రాఫిక్ జరిమానాలు చెల్లించకుండా తిరుగుతున్న వారిని గుర్తించి తక్షణమే జరిమానాలు పేటీఎం ద్వారా డైరక్టుగా వాహన యజమానులతో కట్టించారు. జరిమానా చెల్లించని వాహనాలను స్టేషన్‌కు తరలించారు. కార్యక్రమంలో మల్కాపురం సీఐ, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## దోమల నివారణ ప్రతి ఒక్కరి బాధ్యత: బొండా జగన్

గాజువాక, జనవరి 6, ప్రభాతవార్త



డెంగ్యూ, మలేరియా వ్యాపించే దోమల నివారణ పై జీవీఎంసీ ఏర్పాటు చేసిన ఫ్రైడే డ్రైడే అనే కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర టీడీపీ కార్యదర్శి, 87వ వార్డు కార్పొరేటర్ బొండా జగన్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డెంగ్యూ, మలేరియా వ్యాపించే దోమలు మంచినీటిలోనే పుడతాయని మన పరిసర ప్రాంతాల్లో ఉండే మంచినీటి నిలువలు వారంతో ఏదో ఒక రోజు శుభ్రపరుచుకుంటే దోమల్ని నివారించుకోవచ్చని తెలిపారు. కార్యక్రమంలో శానిటేషన్ సెక్రటరీలు రమణ, వరలక్ష్మీ, నీలిమ, భరత్, లలిత కుమారి, సంధ్య, సిబ్బంది, స్థానికులు కృష్ణ, గోవింద, భాస్కర్, సూర్యారావు, సన్యాసిరావు పాల్గొన్నారు.



బ్యాంకు రుణాలను సద్వినియోగం చేసుకోవాలని ఆర్థికంగా అభివృద్ధి సాధించాలని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ పేర్కొన్నారు. శుక్రవారం ఐటిడిఎ డా.బి. అంబేద్కర్ సమావేశ మందిరంలో 158 స్వయం సహాయక సంఘాలకు రూ.1కోటి 20 లక్షల 66 వేల చెక్కును పంపిణీ చేశారు. (ప్రభాతవార్త, విశాఖపట్నం)

## గంగవరంలో అర్బన్ హెల్త్ క్లినిక్ ప్రారంభం

7వపేజీ తరువాయి





ప్రజలు వైద్య సేవలందక ఇబ్బందులు పడకూడదనే ఉద్దేశ్యంతో ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ఆరోగ్య కేంద్రాలను అడుగడుగున ఏర్పాటు చేస్తున్నారని అన్నారు. కాబట్టి అవసరమయిన వారంతా అందుబాటులో ఉన్న కేంద్రాల్లో వైద్య సేవలు పొందాలన్నారు. గాజువాక శాసన సభ్యులు తిప్పల నాగిరెడ్డి ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో గాజువాక వైసీపీ ఇంచార్జి తిప్పల దేవన్‌రెడ్డి, డీసీఎంఎస్ చైర్మన్ పల్లా చినతల్లి, జోన్-6 కమిషనర్ సింహాచలం, రజక కార్పొరేషన్ డైరక్టర్ ఈగలపాటి యువశ్రీ, ఏపీ ఔట్‌సోర్సింగ్ డైరక్టర్ బోగాది సన్యాసిరావు, కార్పొరేటర్లు, వార్డు ఇంచార్జులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పీవీ చలపతిరావు మృతి పార్టీకి తీరని లోటు

విశాఖపట్నం, జనవరి 6 ప్రభాతవార్త

బీజేపీ సీనియర్ నాయకులు పీవీ చలపతిరావు మృతి పార్టీకి తీరని లోటని కేంద్ర విదేశీ వ్యవహారాల శాఖ సహాయ మంత్రి, ఏపి రాష్ట్ర బిజెపి ఇన్‌చార్జ్ మురళీధరన్ అన్నారు. శుక్రవారం నగరానికి వచ్చిన మంత్రి, ముందుగా ఇటీవల దివంగతులైన బిజెపి సీనియర్ నాయకులు పివి చలపతిరావు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పీవీ చలపతిరావు కుమారుడు, బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎమ్మెల్సీ పీవీఎన్ మాధవ్ వారి కుటుంబ సభ్యులను కలిసి ప్రగాఢ సంతాపం తెలియజేశారు. ఈ సందర్భంగా మురళీధరన్ మాట్లాడుతూ స్వర్గీయ పీవీ చలపతిరావు, వాజ్‌పాయ్, అద్వానీల వంటి సీనియర్ నాయకుల సమకాలీనునిగా మెలిగి పార్టీ అభివృద్ధికి చేసిన విశేష కృషిని కొనియాడారు. ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో ప్రముఖ పాత్ర వహించిన పీవీ చలపతిరావు లేరనే వార్తను ప్రజలు జీర్ణించుకోలేకపోతున్నారన్నారు. అలాగే ఆయన చేసిన సేవలు ప్రజలు గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోతాయని పేర్కొన్నారు. ఎమ్మెల్సీ పివిఎన్ మాధవ్‌కు ధైర్యం చెప్పారు. మాధవ్ తండ్రి పీవీ చలపతిరావు ఆశయాలకు అనుగుణంగా ప్రతి ఒక్కరూ పని చేయాలని పార్టీ క్యాడర్‌కు మురళీధరన్ పిలుపునిచ్చారు.

## ఆర్గానిక్ ఆహార ఉత్పత్తులకు ప్రపంచ వ్యాప్తంగా డిమాండ్ : మిజోరాం గవర్నర్ హరిబాబు

7వపేజీ తరువాయి

నాలుగు రోజుల పాటు జరిగే ఆర్గానిక్ మేళాకు ముఖ్యఅతిథిగా హాజరైన గవర్నర్ హరిబాబు మాట్లాడుతూ ప్రకృతి, గో ఆధారిత వ్యవసాయం గురించి రైతుల్లో అవగాహన కల్పించడం ఎంతైనా అవసరం ఉందన్నారు. ఎరువులు, క్రిమిసంహారక మందులు అవసరం లేకుండా కేవలం గో పేడతో పంటలు పండించడం ద్వారా అనారోగ్యాల బారిన పడకుండా ఉంటామని అన్నారు. గతంలో మిద్దె వ్యవసాయం జరిగేదని, దీనిపై కూడా ప్రజల్లో అవగాహన కల్పించాలని ఆయన కోరారు. వ్యర్థాలను ఎరువులుగా మార్చి పంటలు పండించేందుకు కృషి చేయాలని ఆయన సూచించారు. ఐక్య రాజ్యసమితి ఈ సంవత్సరాన్ని మిల్లెట్ ఇయర్‌గా ప్రకటించడం ముదావహమని అన్నారు. రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్ మాట్లాడుతూ గత రెండు సం.లుగా ఇక్కడ నిర్వహించిన ఆర్గానిక్ మేళా విజయవంతం కావడంతో ఈ సంవత్సరం కూడా ఈ కార్యక్రమాన్ని ఇక్కడ నిర్వహించడం సంతోషకరమని అన్నారు. కోవిడ్ అనారోగ్య సమస్యలను ఆర్గానిక్ పదార్థాలతో అధిగమించగలుగుతున్నామని చెప్పారు. వ్యవసాయ రంగంలో గణనీయమైన మార్పులు వస్తున్నాయని, కానీ ఎరువులు,క్రిమి సంహారక మందులు లేకుండా పూర్వపు పద్ధతుల్లోనే వ్యవసాయం చేస్తే పోషకాలతో కూడిన ఆహారం అందుబాటులోకి వస్తుందని, తద్వారా మనుషుల జీవన ప్రమాణం పెరుగుతుందని మంత్రి అమర్‌నాథ్ అన్నారు. ప్రకృతి గో ఆధారిత వ్యవసాయానికి ప్రభుత్వం నుంచి ప్రోత్సాహం ఉంటుందని అమర్‌నాథ్ అన్నారు. ఈ సందర్భంగా మేళాలో ఏర్పాటు చేసిన స్టాల్స్‌ను గవర్నర్ హరిబాబు మంత్రి గుడివాడ అమర్‌నాథ్ పరిశీలించారు.

## గీతం కాలేజీ పరిసరాల్లో ప్రభుత్వ భూమికి కంచె..

7వ పేజీ తరువాయి

ప్రభుత్వ భూమిని గతంలోనే స్వాధీనం చేసుకున్నామని, ఇప్పుడు కంచె మాత్రమే ఏర్పాటు చేశామని ఆర్డీఓ భాస్కర్‌రెడ్డి తెలిపారు. రుషికొండ గ్రామ సర్వే నెంబర్ 37, 38లోని స్థలాన్ని అప్పట్లో స్వాధీనం చేసుకున్నామన్నారు. గతంలోనే ఈ స్థలాన్ని మార్క్ చేశామని ఇవాల 5.25 ఎకరాల్లో కంచె వేశామని చెప్పారు. మిగిలిన స్థలానికి ప్రభుత్వ భూములే సరిహద్దులుగా ఉండడంతో కంచె ఏర్పాటు చేయలేదని వివరించారు. ఈ స్థలంలో ఎలాంటి నిర్మాణాలు లేవన్నారు. పని త్వరగా పూర్తవ్వాలనే ఉద్దేశంతో తెల్లవారుజాము నుంచి పనులు చేపట్టామన్నారు. పది చోట్ల ప్రభుత్వ భూమిగా బోర్డులు పెట్టామని ఆయన వివరించారు. నిర్మాణాల జోలికి వెళ్లడం లేదని ఆర్డీఓ స్పష్టం చేశారు.

## అప్రకటిత ఎమర్జెన్సీలో వీధి పోరాటాలకు వీలుంటుందా?

7వ పేజీ తరువాయి

మాట్లాడుతున్నారు. 14 ఏళ్లు ముఖ్యమంత్రిగా పని చేసిన పాపానికి తాను పాలకపక్షంపై ఎంత అడ్డగోలు విమర్శలకు తెగబడినా ఏం కాదనే ధీమా నారా వారిలో కనిపిస్తోంది. ఆయన చెప్పుకుంటున్నట్టు 45 ఏళ్ల రాజకీయ అనుభవం ఉండి కూడా పదవిలో ఉన్న ముఖ్యమంత్రి చంద్రబాబు అనరాని మాటలు అంటూ టీడీపీ కార్యకర్తలను రెచ్చగొడుతున్నారు. కుప్పంలో కూర్చుని తన విష ప్రచారంతో ఆంధ్రప్రదేశ్‌లోని మిగిలిన 174 నియోజకవర్గాల ప్రజలను మాయ చేసి, బురిడీ కొట్టించాలని ఆయన పన్నాగాలు పన్నుతున్నట్టు కనిపిస్తోంది. విసృ ్తతానుభవంతో సమయస్ఫూర్తి గల రాజకీయవేత్తగా నడుచుకోవాల్సిన నాయుడు ఇలా రెచ్చిపోయి మాట్లాడడం దేనికి సంకేతం? ఆయనను ఓటమి భయం వెంటాడుతోందా? లేక ఏ మాత్రం వాస్తవానికి దగ్గరగా లేని అభియోగాలతో 2024 ఏపీ శాసనసభ ఎన్నికల్లో గెలవగలనని ఆయన కలలు కంటున్నారా? అనే అనుమానాలు ఇప్పుడు సామాన్య ప్రజానీకానికి కూడా వస్తున్నాయి.

### ప్రస్తుతం ఏపీలో ఉంది 'పాత కాంగ్రెస్' ప్రభుత్వం కాదని గుర్తిస్తే మంచిది!

గతంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో 1978లో, మళ్లీ 1989లో గెలిచి పదేపదే సీఎంలను మార్చుతూ గందరగోళ పాలన సాగించిన కాంగ్రెస్-ఐ ప్రభుత్వాలు తర్వాత జరిగిన 1983, 1994 అసెంబ్లీ ఎన్నికల్లో ఓడిపోయిన మాట నిజమే. అయితే 2003లో పాదయాత్ర జరిపి 2004లో కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకొచ్చారు జననేత దివంగత వైఎస్ రాజశేఖర్‌రెడ్డి. ఐదేళ్ల జనరంజక పాలనలో ఆయన 2009 ఎన్నికల్లో గెలిచి మళ్లీ ముఖ్యమంత్రి అయ్యారు. జనసంక్షేమం విషయంలో తండ్రి బాటన నడుస్తున్న వైఎస్ జగన్ తాను సీఎంగా బాధ్యతలు తీసుకున్న 2019 నుంచి అనేక మార్గాల్లో ప్రజాభిమానం పెంచుకుంటున్నారు. ఎన్ని ఇబ్బందులు, సమస్యలు ఎదురైనా వాటిని విజయవంతంగా ఎదుర్కొంటూ సజావుగా ప్రభుత్వాన్ని నడుపుతున్నారు. ఎన్ని ఆర్థిక ఇబ్బందులు వస్తున్నా ప్రజలకు సకాలంలో ప్రభుత్వం నుంచి సహాయం అందుతోంది. ఏపీలో అమలవుతున్న అనేక సంక్షేమ నగదు బదిలీ కార్యక్రమాలను ఇతర రాష్ట్రాలు సైతం అధ్యయనం చేస్తున్నాయి. ఇలా రాష్ట్రం ప్రగతి పథంలో శరవేగంతో పయనిస్తుండగా చంద్రబాబు మాత్రం కుప్పంలో కూర్చుని రాష్ట్ర సర్కారుపై శాపనార్థాలు పెడుతున్నారు. 1975-77 నాటి ఎమర్జెన్సీ రోజులే బాగున్నాయని సర్టిఫికేట్ ఇస్తున్న చంద్రబాబు మాటలు కుప్పం ప్రజలకే వెగటు పుట్టిస్తున్నాయి. ఇకనైనా టీడీపీ అధినేత తన కాలూ చేయీ కూడదీసుకుని ప్రజాతంత్ర పంథాలో అసెంబ్లీ ఎన్నికలకు సిద్ధమైతే అందరికీ మంచిది.

## ప్రశాంతంగా పరిషత్ యూనిట్ ఎన్నికలు

7వపేజీ తరువాయి

మెంబర్లుగా కె.వినోద్ సీనియర్ అసిస్టెంట్, వివివి కృష్ణ సీనియర్ అసిస్టెంట్, బిజేవి ప్రసాద్ రికార్డ్ అసిస్టెంట్, ఎల్.కిరణ్ టైపిస్టుగా ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఎన్నికల అధికారి యూఎస్‌వి శ్రీనివాసరావు, జిల్లా వైస్ ప్రెసిడెంట్ ప్రకటించారు. ఎన్నికైన పరిషత్ యూనిట్ సభ్యులు జిల్లా ప్రెసిడెంట్ జిల్లా ప్రెసిడెంట్ ఎస్.సత్తిబాబు, జిల్లా ప్రధాన కార్యదర్శి సీతారామరాజు, జిల్లా కార్యవర్గ సభ్యులు అభినందించారు. ఏకగ్రీవ ఎన్నిక పట్ల సిఈఓ శ్రీరామూర్తి ఎన్నికైన సభ్యులను అభినందించడం జరిగింది.

## అవంతిలో 'జాతీయ స్థాయి టెక్‌ఫెస్ట్'

7వపేజీ తరువాయి

అనేవి తమ ప్రతిభ, నైపుణ్యాన్ని గుర్తించి ప్రోత్సహించడానికి మరియు తరగతిలో బోధనతో పాటు సాంకేతిక నైపుణ్యాన్ని పెంపొందించడానికి ఉపయోగపడతాయని తెలియజేశారు. ఎంతో ఘనంగా జరిగిన ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా విచ్చేసినటువంటి మిజోరాం గవర్నర్ కంభంపాటి హరిబాబు మాట్లాడుతూ తాము చదువుకునే రోజుల్లో ఇప్పుడున్నటువంటి సౌకర్యాలు లేవని, ఇప్పుడున్న సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించుకున్న తమ లక్ష్యాలను చేరుకోవాలని తెలియజేశారు. ప్రతి ఇంజనీరింగ్ కళాశాలలో స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్స్, ఇన్నోవేషన్ సెంటర్స్ స్టార్టప్స్ తప్పకుండా ఉండాలని సూచించారు. కళాశాల సంస్థాగత చైర్మన్ ముత్తంశెట్టి శ్రీనివాసరావు మాట్లాడుతూ జీవితంలో పైస్థాయికి రావడానికి కులం మరియు డబ్బుతో సంబంధం లేదని కష్టపడే తత్వాన్ని అలవర్చుకుంటూ మీకున్న తెలివితేటలతో ఈ ప్రపంచంలో మీకంటూ ఒక గుర్తింపు ఉండాలని సూచించారు. గౌరవ అతిథిగా విచ్చేసిన వైస్ ఛాన్సలర్ జెఎన్‌టియు కాకినాడ ప్రొఫెసర్ జి.వి.ఆర్.ప్రసాద్‌రాజు మాట్లాడుతూ విద్యార్థులు టెక్నికల్ స్కిల్స్‌తో పాటు సాఫ్ట్ స్కిల్స్ అండ్ లైఫ్ స్కిల్స్‌ను అభివృద్ధి చేసుకోవాలన్నారు. నిరంతర అభ్యాసంతోనే సాధ్యం అవుతుందని విద్యార్థులకు తెలియజేశారు. ప్రత్యేక అతిథిగా విచ్చేసిన ఎన్ఐటి వరంగల్ ప్రొఫెసర్ ఎం.సైదులు మాట్లాడుతూ విద్య సంబంధమైన సందేహాలను నివృత్తి చేయడానికి అందుబాటులో ఉంటానని ఇంటర్న్‌షిప్‌కి తన వంతు సహకారం ఉంటుందని విద్యార్థులకు తెలియజేశారు. ఎంతో ఘనంగా జరిగిన ఈ కార్యక్రమంలో కళాశాల ప్రెసిడెంట్ ముత్తంశెట్టి జ్ఞానేశ్వరి, కళాశాల వైస్‌చైర్మన్ నందీష్, సెక్రటరీ డాక్టర్ ప్రియాంక, కళాశాల మేనేజింగ్ డైరెక్టర్ ఐ.శ్రావణ్, వివిధ అవంతి కళాశాలల ప్రిన్సిపాల్స్ డాక్టర్ సిపివిఎన్‌జె.మోహనరావు, డాక్టర్ ఎంబివి రాజు, డాక్టర్ పి.గోవిందరావు, డాక్టర్ వి.జె.జయప్రసాద్, ప్లేస్‌మెంట్ విభాగ అధిపతి డాక్టర్ టి.శ్రీనివాసరావు, వివిధ విభాగాల అధిపతులు, ఉపాధ్యాయులు, పరిపాలన అధికారి సంతోష్ మరియు రాఘవరావు, విద్యార్థులు పాల్గొన్నారు.

## గీతం మెడికల్ కాలేజీ ప్రజా సేవలో ముందుంది

7వపేజీ తరువాయి

వచ్చి ఎవరని భయపెడతారని ఈ కాలేజీ టీడీపీకి చెందిన వారిదని కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతున్నారని, మార్కెట్ వేల్యూ ప్రకారం స్థలానికి డబ్బు కడతామని చెప్పినా తోసిపుచ్చుతున్నారని, హయగ్రీ, ఎన్సీసీ, సిబిఎస్సీ, రేడియంట్ భూములు చేతులు మారుతోంటే ఎలా ఉపేక్షించారని మాకు మాత్రమే నిబంధనలు గానీ మీకు చట్టాలు నిబంధనలు ఏమీ లేవా అని ఆయన ప్రశ్నించారు. జీఓ నెంబర్1ను ప్రజలు ఛీ కొడుతున్నారని ఆయన పద్ధతి మార్చుకోకుండా కవ్వింపు చర్యలకు దిగడం ఏంటని ఆయన ప్రశ్నించారు. చంద్రబాబు కుప్పం పర్యటనలో ప్రజల్లో ఫోకస్ అవుతోందని తెలిసి మైండ్ డైవర్షన్ గేమ్‌లు ఆడుతున్నారని రెండేళ్ల క్రితం గీతం ప్రహారీ గోడ కూలగొట్టారని కోర్టు నుంచి మొట్టికాయలు పెట్టినా తీరు మార్చుకోవడం లేదని ఆయన అన్నారు. ఈ సమావేశంలో విశాఖపట్నం పార్లమెంటరీ నియోజకవర్గ అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు, ఎమ్మెల్సీ దువ్వారపు రామారావు పాల్గొని మాట్లాడారు.

## దోబూచులాట లాడుతున్న లేళ్ల

7వపేజీ తరువాయి

అయిన వైసిపి కండువా కప్పుకోకుండానే ఆయన రాజకీయం తన కొడుకుకి వైసీపీలో కమ్మ కార్పొరేషన్ డైరెక్టర్ పదవి పొంది పార్టీ ఎదుగుదలకు ఎక్కడ కూడా కృషి చేసిన సందర్భం లేదు. తండ్రి టిడిపి ఎదుగుదల కృషి చేస్తుంటే తనయుడు వైసీపీ అంటూ చెక్కర్ల కొడుతున్నాడు. టిడిపిలో కమ్మనైన రాజకీయాల్ని అలవర్చుకుని తన నరాల్లో టిడిపి భావజాలలతో ఉంటూ తన కొడుకు ఎదుగుదలకు పెద్దలతో వైసిపి అని నాటకాలతో మభ్యపెడుతూ తన రాజకీయాన్ని చూపిస్తున్న వైనం పలువురు వైసిపి శ్రేణులు నివ్వెరపోతున్నారు. వార్డులో వైసిపి కార్యకర్తలను కలుపుకోకుండానే ఉండడం వల్ల ఈయన టిడిపి వైసిపి అనేది తెలియక కార్యకర్తలు అయోమయంలో ఉన్నారు. తండ్రి టిడిపి రాజకీయాలు చేస్తుంటే తనయుడు వైసిపి రాజకీయాలు చేయడంతో ఎవరివైపు ఉండాలని కార్యకర్తలు తెలియని పరిస్థితుల్లో నిశ ్శబ్దంగా ఉండిపోవడం వల్ల పార్టీ మనుగడ కష్టమవుతుందని రాబోతున్నారు. తనకు రాజకీయ బిక్ష పెట్టిన తెలుగుదేశం పార్టీని ఉనికిని నిలబెట్టేందుకు టిడిపి కార్యకర్తలకు మేలు చేస్తూ వైసిపి కార్యకర్తల వేధింపులకు గురిచేస్తూ పార్టీ నిర్వీర్యానికి కృషి చేస్తున్నారు. వైసిపి పార్టీ పెద్దల దగ్గర నేను వైసిపికి అనుకూలం అంటూ కిందస్థాయిలో వైసిపి పార్టీ మనుగడకి ఎక్కడ కృషి చేస్తున్న సందర్భం లేదు. తన వెనకాతల తిరిగి టిడిపి కార్యకర్తలకు భుజం తట్టుతూ వారి ఎదుగుదలకు కృషి చేస్తున్నారు. వైసిపి కార్యకర్తల వ్యాపారాలకు అడ్డు తగిలి వారి యొక్క మనోధైర్యాన్ని కోల్పోయే విధంగా చర్యలు తీసుకుంటున్నారు. పార్టీ బలోపేతం అవ్వాలంటే జెండా పట్టిన ప్రతి కార్యకర్త కష్టనష్టాలను తెలుసుకుని వారి ఎదుగుదలకు కృషి చేయాలి వార్డులో వైసిపి కార్యకర్తలు ఇల్లు నిర్మించిన షాపులు పెట్టుకున్నా అధికారల చేత వేధింపులుకు గురి చేస్తున్నారు. పార్టీలో ఉన్నాను అనుకుంటూ పెద్దలు వద్ద చెప్పుకుంటూ తన ఎదుగుదలకు వారసుడు యొక్క ఎదుగుదలకు పావులు కదుపుతున్నాడు తప్పా జగన్ ఆశయాలకు తగ్గట్టుగా పార్టీ బలోపేతానికి గాని కార్యకర్తల సంక్షేమం అనగానే పట్టించుకుంటున్నాడని సందర్భం ఎక్కడా లేదు. రానున్న ఎన్నికల్లో పార్టీ ఎదుగుదలకు స్థానిక వైసిపి పెద్దలు, యువత ఎన్ని కష్టాలు వచ్చినా జగన్మోహన్‌రెడ్డిని మళ్లీ సిఎం చేయాలని ఎంతో కష్టపడుతుంటే పచ్చ చొక్కా వేసుకున్న కార్పొరేటర్ వైసిపికి మాత్రం ఉనికి కోల్పోయే విధంగా కృషి చేయడం స్థానిక వైసిపి శ్రేణులు జీర్ణించుకోలేకపోతున్నారు. ఇప్పటికైనా మూడు జిల్లాల సమన్వయకర్తలు చొరవ తీసుకుని మొదటి నుంచి వైసిపికి కష్టపడ్డ నాయకులకు వెన్నుదన్ను లేకపోతే పార్టీ మనగడకు కష్టమని ప్రజా సంఘాలు రాజకీయ విశ్లేషకులు అభిప్రాయం పడుతున్నారు.

## రాష్ట్రంలో నిరంకుశ పాలన ఆపాలి-బుద్ధ నాగ జగదీష్

కశింకోట,జనవరి 6,ప్రభాతవార్త

ఆడ లేక మద్దెల ఓడు ఉన్నట్లు సభలు ర్యాలీల్లో అవసరమైన భద్రత ఏర్పాటు చేయడంలో ఘోరంగా విఫలమైన వైసీపీ ప్రభుత్వం ఏకంగా వాటిని నిషేధించడం అత్యంత అప్రజాస్వామికమైనది అని హిట్లర్ తుగ్లక్ గోబెల్స్ లకు ప్రతిరూపంగా జగన్ రెడ్డి పాలన సాగుతుందని అనకాపల్లి జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు,మాజీ శాసనమండలి సభ్యులు బుద్ధ నాగ జగదీష్ విమర్శించారు.పాలకులను ప్రశ్నించే విమర్శించే హక్కు ప్రతిపక్షానికి పౌరులకు ప్రదా తంత్ర వాదులకు రాజ్యాంగం కల్పించిందని ప్రజాస్వామ్య వ్యవస్థలో ఆర్టికల్ 19ను అడ్డుకొనే చట్టమే లేదని అన్నారు.అత్యంత దుర్మార్గమైన బ్రిటిష్ కాలం నాటి యాక్ట్ 1861 ఉపయోగించి రాష్ట్రంలో ప్రతిపక్ష పార్టీలు,ప్రజాసంఘాల ధర్నాలు,నిరసనలు,ర్యాలీలు,సభలు,రోడ్డు షోలు నిర్వహించ వద్దంటూ అనుమతిని నిరాకరిస్తూ జగన్ ప్రభుత్వం వ్యవహరించి జీవో ఒకటిని జారీ చేయడం దుర్మార్గమని జగదీష్ ప్రభుత్వంపై మండిపడ్డారు.రాష్ట్రపతి అనుమతి లేకుండా ఇష్టానుసారంగా చట్టాలను మారుస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.

## తాగునీరు పైపులైన్ మరమ్మతులు

గొలుగొండ జనవరి 6,ప్రభాతవార్త

ఎఎల్ పురంకు తాగునీరు అందించే పైపులైన్ మరామత్తులను పూర్తి చేయించిన సర్పంచ్ లోచల సుజాత. లింగంపేట నుండి ఎఎలపురంకు భారీ తాగునీటి పథకం ద్వారా నీరు అందించే పైపులైన్ బోడ్డేరు బ్రిడ్జి సమీంలో మరమ్మతుకు గురైయింది. గత రెండు రోజులుగా పైపులైన్ మరామత్తు పనులు నిర్వహించి తాగునీరు సరఫరా జరిగేలా చర్యలు తీసుకున్నారు. ఆర్‌డబ్ల్యూఎస్ సిబ్బందిచే ఈ పనులను సర్పంచ్ లోచల సుజాత పర్యవేక్షలో కోనసాగాయి. గ్రామం నుండి వచ్చిన ఫిర్యాదుతో తక్షణం సర్పందించి తాగునీరు అవసరాలను అనుగుణంగా సరఫరా జరిగేలా చూసారు. పండగ రోజులు కావడంలో ప్రజలు ఇబ్బందులు పడకుండా అన్ని చర్యలు తీసుకున్నామని తెలిపారు.

## వైద్యం కోసం వచ్చిన అడ్డుపడతారా : అనంతలక్ష్మి

గాజువాక, జనవరి 6, ప్రభాతవార్త



ఆసుపత్రికి వైద్యం కోసం వస్తే పంపకపోవడం విడ్డూరంగా ఉందని పోలీసులు ప్రజల కోసం పనిచేయడం లేదు కానీ జగన్‌రెడ్డికి పరదాలు కట్టడానికి పోలీస్ వ్యవస్థ దిగజారి పోయిందని విశాఖ పార్లమెంటరీ టీడీపీ మహిళ అధ్యక్షురాలు సర్వసిద్ధి అనంతలక్ష్మి దుయ్యబట్టారు. రాష్ట్రానికి ఇదేమి కర్మ అంటూ ఆవేదన వ్యక్తం చేశారు. కరోనా సమయంలో మొట్టమొదటగా ముందుకు వచ్చి వైద్యం అందించినది గీతం హాస్పటిల్ అని కొన్ని వేల ప్రజల ప్రాణాలను నిలబెట్టారని అటువంటి ఆసుపత్రి మీద కక్ష కట్టడం సరికాదని అన్నారు. జగన్‌రెడ్డికి ఇంకా భూదాహం తీరలేదా అంటూ ప్రశ్నించారు. ఆసుపత్రి లోపలికి వెళ్లే సమయంలో పోలీసులు ఆమెను అడ్డగించడం పై ఆమె ఆగ్రహం చెందారు.

## నూతన సంవత్సర క్యాలండర్ ఆవిష్కరించిన కేంద్రమంత్రి మురళీధరన్, ఎంపీ జీవీఎల్

గాజువాక, జనవరి 6, ప్రభాతవార్త



గాజువాక నియోజకవర్గ కో-ఆర్డినేటర్, విశాఖ విమానాశ్రయం సలహాదారుల కమిటీ సభ్యులు కరణంరెడ్డి నర్సింగరావు ఆధ్వర్యంలో బీజెపి కార్యాలయంలో నూతన సంవత్సరం క్యాలండర్‌ను కేంద్ర విదేశీ వ్యవహారాల శాఖ సహాయ మంత్రి, రాష్ట్ర ఇంచార్జి మురళీధరన్, దక్షిణాది రాష్ట్రాల విప్, రాజ్యసభ సభ్యులు జీవీఎల్ నర్సింహరావు, రాష్ట్ర ఉపాధ్యక్షులు, మాజీ శాసన సభ్యులు విష్ణుకుమార్‌రాజు, జిల్లా అధ్యక్షులు మేడపాటి రవీంద్ర చేతుల మీదుగా ఆవిష్కరించారు. కార్యక్రమంలో నాయకులు వంశీయాదవ్, పొలిమేర శ్రీనివాస్, శశిధరన్‌పిళ్లై, గూటూరు శంకర్‌రావు, నాగేశ్వరరావు, గాజువాక నియోజకవర్గ కార్యకర్తలందరూ పాల్గొన్నారు.

## శ్రీస్వామి వివేకానంద యువజనోత్సవాలు ప్రారంభం

జగదాంబ, జనవరి 6, ప్రభాతవార్త

శ్రీస్వామి వివేకానంద జయంతోత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి.ఈ ఉత్సవాలనురామకృష్ణమిషన సెక్రటరీ శ్రీస్వామి స్వ సంవేద్యానంద, ఎస్ఆర్‌కె.ఇన్‌ఫ్రా ప్రాజెక్ట లమిటెడ్‌చైర్మన్‌ఎం.సత్యనారాయణరాజు చేతుల మీదుగా జయంతోత్సవ కార క్రమాలు ప్రారంభమయ్యాయి.ఈ సందర్భంగా వివేకానంద సంస్థలో చదువుతున్న ఉచిత ట్యూషన్‌విద్యార్థ లకు,సత్యనారాయణరాజుచేతుల మీదుగా విద్యార్థులకు సైకిళ్ళనుపంపిణీ చేసారు. శ్రీస్వామివివేకానంద సందేశాత్మక ఉస్తకాలను అందచేసి విద్యార్థులకు సత్యనారాయణరాజు చేతుల మీదుగా విద్యార్థులకు సైకిళ్లనుపంపిణీ చేసారు, శ్రీస్వామ వివేకానంద సందేశాత్మక పుస్తకాలను అందచేసి, విద్యార్థులకు స్వామి వివేకానంద సూక్తులను అనుసరించాలని, మన భారతదేశ గొప్పతనాన్ని విదేశాల్లో గొప్పగా చాటిచెఇప్పన ఘనత శ్రీ స్వామివివేకానందదే అని కొనియాడారు.ఆయన అందరికి ఆదర్శప్రాయుడని వివేకానందుడిని యువత ఆదర్శంగా తీసుకోవాలన్నారు.ఈ సందర్భంగా తొలిరోజు మహిళలకు ముగ్గులపోటీలను నిర్వహించారు. ఆకర్షణీయమైన రంగవల్లులతో వివేకానంద సంస్థ ్రాంగణాన్ని అందంగా అలంకరించారు.ఈ సందర్భంగా సంస్థ నిర్వహిస్తున్న అన్నదానం కార్యక్రమాల్లో పాల్గొన్నారు.ఈ కార ్యక్రమంలో సంస్థ సభ్యులు, మహిళా సభ్యులు పాల్గొన్నారు.

## టిడిపి పొలిట్‌బ్యూరో సభ్యురాలు వంగలపూడి అనితకు శుభాకాంక్షలు

జగదాంబ, జనవరి 6, ప్రభాతవార్త



టిడిపి రాష్ట్ర పొలిట్‌బ్యూరో సభ్యురాలు వంగలపూడి అనితకు నూతన సంవత్సరం సందర్భంగా రాష్ట్ర తెలుగు మహిళా అధికార ప్రతినిధి, డా.ఈతలపాక సుజాత నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఈతలపాక సుజాతతోపాటు 55వ వార్డు టిడిపి నాయకులు గంట్యాడ వీరుబాబు, ఈ.ఈశ్వరరావు, ఎం.దేవి తదితరులు పాల్గొన్నారు.

## వివేకానంద సంస్థలో గాయత్రి హోమం

### చీరలు, దుప్పట్లు పంపిణీ

జగదాంబ, జనవరి 6, ప్రభాతవార్త



శ్రీస్వామి వివేకానంద సంస్థ లో సంస్థ సభ్యులు గాయత్రి హోమంను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా ద్రోణంరాజు శ్రీవత్సవ హాజరయ్యారు..ఈ సందర్భంగా గాయత్రి హోమం నిర్వహిస్తున్న మహిళా సభ్యులను అభినందించి వారికి చీరలను అందచేసారు. అనంతరం అన్నదానం కార్య క్రమంలో పాల్గొని తన వంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని శ్రీవత్సవ పేర్కొన్నారు.చలి తీవ్రత ఎక్కువగా ఉండడంతో పేద ప్రజల పంపిణి నిమిత్తం 150 దుప్పట్లును అందిస్తున్నట్టు తెలిపారు.ఈ కార్యక్రమంలో సంస్థ అధ్యక్షుడు సూరాడ అప్పారావు, మహిళా సభ్యులు పాల్గొన్నారు.

## 12 నుంచి కళాభారతిలో త్యాగరాజ ఆరాధనా ఉత్సవాలు

### -11న కార్యక్రమాల ప్రారంభ సభ -మృదంగ విద్వాంసుడు వెంకటరమణమూర్తికి సంగీతకళాభారతి బిరుదు ప్రదానం

జగదాంబ, జనవరి 6, ప్రభాతవార్త



త్యాగరాజ ఆరాధన ట్రస్టు విశాఖ మ్యూజిక్ అండ్ డాన్స్అకాడమి కళాభారతి సహాయ సహకారాలతో గత 26 సంవత్సరాలుగా త్యాగరాజ ఆరాధనా ఉత్సవాలను వైభవంగా జరపుతోందని విఎండిఎ అధ్యక్షులుమంతెన సత్యనారాయణ, కార్యదర్శి రాంబాబు తెలిపారు.శుక్రవారం కళాబారతి ఆడిటోరియంలో నిర ్వహించిన విలేకరుల సమావేశంలో వారుమాట్లాడుతూ గత రెండేళ్ళుగా కరోనా మూలంగా జరుపుకోలేని కారణంగా ఈ సంవత్సరంలో కళాకారుల నుండి అత్యధికంగా దరఖాస్తులు వచ్చాయని తెలిపారు. వీలైనంత ఎక్కువమందికి అవకాశం ఇవ్వాలన్న ఉద్దేశ్యంతో ఉదయం ఏడుగంటలకే ప్రారంభంచి రాత్రి 9 వరకు ఈసారి కార్యక్రమాలు ఏర్పాటు చేస్తున్నామన్నారు.పుష్యబహుళ పంచమి జనవరి 12వ తారీఖు అయిన సందర్భంగా 11వ తారీఖున ఒక మంచి కార్యక్రమంతో ప్రారంభసభ ఏర్పాటుచేస్తున్నామన్నారు. ఈ ప్రారంభ సభకు ముఖ్యఅతిధిగా ఎయు విశ్రాంత డీన్ ప్రొఫెసర్ ప్రసన్న కుమార్ విచ్చేస్తారన్నారు.ప్రతి ఏడాది ఒక విద్వాంసుడికి బిరుదు ఇవ్వడం ఆనవాయితీగా వసు ందని ఈ ఏడాది ప్రముఖ మృదంగ విద్వాంసులు వంకాయల వెంకటరమణమూర్తికి సంగీత కళాబారతి అనే బిరుదు, ప్రశంసాపత్రం, నూతన వస్త్రాలు, పదివేల రూపాయల నగదుబహుమతి ఇచ్చి సత్కరించ నున్నామన్నారు. 11వ తేదీ సాయంత్రం సభ అనంతరం 7.30కి షోడస వీణలు అంటే 16 వీణలతో త్యాగరాజ కృతులను వాయించి మాతృనీరాజనం'గా ఈ మధ్యనే కాలంచేసిన ప్రముఖ వీణ విద్వన్మని మల్లప్రగడ జోగులాంబకు నీరాజనం ఇవ్వనున్నామన్నారు. మిగిలిన రోజులలో ఏ కళాకారుడు చేపట్టేకార్య క్రమాలను వివరించారు. ఈ సారిఉత్సవాలలో అమెరికా, కలకత్తా, చెన్నై, బెంగుళూరు, హైదరాబాద్, నూజివీడు, రాజమండ్రి, శ్రీకాకుళం, విజయనగరం, బొబ్బిలి, కాకినిడ, సంహాచలం , ఎలమంచిలి,నర్సీపట్నం తదితర రాష్ట్ర అంతర్జాతీయ కళాకారులు ఇందులో పాల్గొంటున్నారని తెలిపారు.ఈ సందర్భంగా కార్యక్రమాల పోస్టర్‌ను ట్రస్టీ పైడా కృష్ణప్రసాద్, ఎస్.రామగోపాల్, ఆర్గనైజింగ్ కమిటీ చైర్మన్ పంతులు గోపాలరావు, మోహనదాస్,మేనేజర్ పోస్టర్‌ను విడుదల చేసారు.

## మహాశివరాత్రి ఉత్సవాలకు ధారమఠంలో బహిరంగ వేలం

గొలుగొండ జనవరి 6,ప్రభాతవార్త

ధారమఠం శ్రీ ఉమాధారమల్లేశ్వరస్వామి దేవస్థాంలో జరిగే మహాశివరాత్రి ఉత్సవాలకు ముదస్తు వేలాం నిర్వహిస్తున్నట్లు ఇఒ బివిఎస్ఎస్ మురళీకృష్ణ తెలిపారు. ఫిబ్రవరి 18 నుంచి 20 వరకు జరిగే మహాశివరాత్రి ఉత్సవాల్లో భక్తులు సమర్పించే తలనీలాలు,కొబ్బరి చిప్పలు ప్రోగుచేసుకోనేందుకు, సౌకిళ్ళు సాండ్ ఆసీలు వసూలుకు ముదస్తుగా భహిరంగ వేలాం. జనవరి 11 తేది ఉదయం 10 గంటలకు ధారమఠంలో నిర్వహిస్తున్నట్లు తెలియజేసారు. ఈ వేళాంలో పాల్గోనే వారు 11తేది ఉదయం 10 గంటలకు అలయం వద్ద ముదస్తు రుసుం చెల్లించి పాటలో పాల్గోనవచ్చునని అన్నారు. ముదుధరావత్తు 10వేలు చెల్లించాలి,పాట దక్కించుకున్న వారు మెత్తం చెల్లించి పాటను దక్కించు కోవాలన్నారు. పాటను నిలుపుదల చేసే అవకాశం ఉందని అలాగే దేవాదయ దర్మాదయ శాఖ అధికారుల నియమనిబంధనలకు లోబడిన అన్ని విదివిదానాలు ఉంటాయని అధికారులు తెలిపారు. పాటలో పాల్గోనే వారు సాల్వెన్సీ తోపాటు అదార్ కార్డు సమర్పించాలన్నారు. పూర్తి వివరాలకు అలయ అధికారి ఇఒ బివిఎస్ఎస్ మురళీకృష్ణ 9110351800కు సంప్రదించాలన్నారు.



రైల్వే ఆసుపత్రిలో సాధారణ ప్రసవాలను ప్రోత్సహిస్తున్న సందర్భంగా శుక్రవారం రైల్వే సిబ్బందికి సాధారణ ప్రసవం ద్వారా కవలలు జన్మించారని రైల్వే లబ్ధిదారులు ప్రైవేట్ ఆసుపత్రికి వెళ్లి రిఫరల్స్‌కోసం అభ్యర్థించడానికి బదులుగా రైల్వే ఆసుపత్రిలో చికిత్స, సౌకర్యాలను ఉపయోగించుకోవాలని రైల్వే డిఆర్ఎం అనూప్ సత్పతి అన్నారు. ఈ సందర్భంగా డాక్టర్లను అభినందించారు. (ప్రభాతవార్త, విశాఖపట్నం)

## జగనన్న సమగ్ర భూసర్వే అంతా బూటకం



**మక్కువ, జనవరి 7 ప్రభాతవార్త :** ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం, గిరిజన సంఘం ఆధ్వర్యంలో మక్కువ మండల కేంద్రంలో శుక్రవారం మెయిన్ రోడ్డు నుండి తహశీల్దార్ కార్యాలయం వరకు ర్యాలీ చేపట్టి అనంతరం కార్యాలయం వద్ద ధర్నా చేపట్టారు. జిల్లా కార్యవర్గ సభ్యులు చింతల తవిటినాయుడు, జిల్లా కార్యదర్శి కొల్లి గంగునాయుడు మాట్లాడుతూ కొండ పోడు భూములు డిపట్టాలు తప్పుడుగా ఇస్తున్నారని జగనన్న సమగ్ర భూసర్వేలో చేసిన సర్వే అంతా తప్పులు తడకలుగా ఉన్నాయని అట్టి భూ సర్వే అని వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ సర్వేలో ఎవరు ఎంత భూమి అయితే సాగు చేస్తున్నారో సాగు చేసినంత భూమికి పట్టాలు ఇవ్వకుండా తక్కువ భూమికి పట్టాలు ఇచ్చి చేతులు దులుపుకునే ప్రయత్నం ప్రభుత్వం చేస్తుందని అన్నారు. ప్రభుత్వానికి గిరిజనుల పట్ల చిత్తశుద్ధి ఉంటే సమగ్ర భూ సర్వేని ఆపివేసి న్యాయబద్ధంగా సర్వేని నిర్వహించి ఎవరు ఎంత సాగు చేస్తున్నారో అంత భూమికి పట్టాలు ఇప్పించవలసిందిగా అన్నారు. ప్రభుత్వం బోయ వాల్మీకులను ఎస్టీ జాబితాలో చేర్చడం వంటి నిర్ణయాన్ని వెంటనే వెనక్కి తీసుకోవాలని ఆర్థికంగా సామాజికంగా బోయ వాల్మీకులు ముందంజలో ఉన్నారని ఎస్టీ జాబితాలో చేర్చడం వలన అసలైన గిరిజనులకి నష్టం జరుగుతుందని తెలిపారు. అలాగే గిరిజనులకు ఇచ్చే పట్టాలు కూడా ఎటువంటి సబ్ డివిజన్ లేకుండా హద్దులు లేని పట్టాలను గిరిజనులకు ఇవ్వడం వలన గిరిజనులు నిరంతరం హద్దులు దగ్గర తగాదాలకు ఆస్కారం ఉందని అన్నారు. మక్కువ మండలంలోగల గ్రామాలు 50శాతం గిరిజనులు దాటి ఉంటే అట్టి గిరిజన గ్రామాలను 5వ షెడ్యూల్లోకి చేర్చాలని ఆఫీసుల చుట్టూ తిరిగిన ప్రయోజనం లేదు అని అన్నారు. మండలంలో ఎన్ డబ్బగడ్డ పంచాయతీలో గల అణసభద్ర గ్రామం సర్వేనెంబర్ 1లో 800 ఎకరాలకు పైగా సాగు చేస్తున్న గిరిజనులకు పట్టాలను వెంటనే ఇప్పించవలసిందిగా తెలియజేశారు.

### రైతులు దిగుబడులు సాధించడానికి

## సలహా మండలి సమావేశాలు ఎంతో దోహదపడతాయి



**పాచిపెంట, జనవరి 6 ప్రభాతవార్త :** రైతులు అధికదిగులు సాధించడానికి వ్యవసాయ సలహామండలి సమావేశాలు ఎంతో దోహదపడతాయని పాంచాలి వ్యవసాయ సలహా మండలి చైర్మన్ ఎస్ నారాయణరావు రైతులకు సూచించారు. మండలంలో పాంచాలి, మాతుమూరు రైతు భరోసా కేంద్రాల్లో శుక్రవారం వ్యవసాయ సలహా మండలి సమావేశాలు ఏర్పాటు చేశారు. రైతులు పంటలు సాగు చేసినప్పుడు వచ్చిన సమస్యలు ఎప్పటికప్పుడు తెలుసుకుని గ్రామస్థాయి సమస్యలను మండల స్థాయి సమావేశానికి నివేదించి తద్వారా జిల్లా స్థాయి వ్యవసాయ సలహా మండలి కి తెలియజేసి సాగు పై వచ్చిన సమస్యలను పరిష్కరించడమే నిరంత ప్రక్రయని మండల వ్యవసాయ అధికారి కొల్లి తిరుపతిరావు అన్నారు. తద్వారా పంటలలో అధిక దిగుబడులు సాధించవచ్చని పాంచాలి మరియు మాతూరు వ్యవసాయ సలహా మండలి మాతమూరు రైతు భరోసా కేంద్రాలలో విడివిడిగా ఏర్పాటు చేసిన గ్రామస్థాయి వ్యవసాయ సలహా మండలి సమావేశాలలో ప్రస్తుతం మొక్కజొన్న సాగులో రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను మాతుమూరు సర్పంచ్ ప్రతినిధి ధనంజయ్ మాట్లాడుతూ ప్రభుత్వం రైతు భరోసా కేంద్రాలు స్థాపించడం వలన రైతులకు ఎంతో మేలు జరుగుతుందని ధాన్యపు కొనుగోలు సక్రమంగా జరుగుతున్నాయని ఎరువులు విత్తనాలు రైతు ముంగిటే అందుతున్నాయని ఆయన అన్నారు.కియోస్కుల ద్వారా సీజనకు ముందుగానే పురుగుమందులు కావాల్సిన రైతులు ఆర్డర్ పెట్టుకునే విధంగా రైతులను ప్రోత్సహించి సరియైన సమయానికి ఆ మందులు గ్రామానికి వచ్చే విధంగా చేసినట్లయితే రైతులకు ఎంతో మేలవుతుందని తెలిపారు. అలాగే కావలసిన కంపెనీకి చెందిన ఎరువులను అందించాలని రాబోయే ఖరీఫ్ సీజన్ కి మెగ్నీషియం బోరాను వంటి సూక్ష్మ పోషకాలు కూడా అందించాలని పత్తి పంటలో వీటి వినియోగం ఎక్కువగా ఉన్నందున రైతు భరోసా కేంద్రాల ద్వారా రైతులకు అందించేందుకు చర్యలు చేపట్టాలని కోరారు అనంతరం ప్రకృతి సేద్య సిఆర్పి బాలకృష్ణ పంటల పెరుగుదలకు ఉపయోగపడే జిల్లేడు కషాయం తయారీని చేసి చూపించారు. ఈ సందర్భంగా వ్యవసాయ అధికారి కె.తిరుపతి రావు మాట్లాడుతూ అన్ని పంటలలో పెరుగుదలకు జిల్లేడు కషాయం ఎంతగానో ఉపయోగ పడుతుందని ఒక్క రూపాయి కూడా ఖర్చు లేకుండానే పంటకు ఎంతో బలాన్ని చేకూర్చే జిల్లేడు కషాయం వినియోగించే దిశగా రైతులు ఆలోచన చేయాలని తెలిపారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న పెద్దలు పెద్దిబాబు మరియు ధనుంజయరావు మాట్లాడుతూ వ్యవసాయ శాఖ సలహాలు సూచనలు పాటిస్తూ వ్యవసాయ సలహా మండలిలో సాగు సమస్యలను చర్చిస్తూ పరిష్కారాలను కనుక్కొని రైతులు అధిక దిగుబడులు పొందేందుకు వ్యవసాయ సలహా మండలి ఎంతో ఉపకరిస్తున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో విఏఏలు శ్రీను, దినేష్, రైతులు పాల్గొన్నారు.

## చిట్టి గురువులకు అవార్డులు



**బాడంగి, జనవరి 6 ప్రభాతవార్త :** మండలంలో చిట్టి గురువులు కార్యక్రమం విజయవంతం చేయుటకు కృషి చేసిన అధికారులకు, చిట్టి గురువులకు కలెక్టర్ చేతులు మీదుగా అవార్డులు వరించాయి. బాడంగి మండలం ఎంపీడీఓ అక్కారావు, బాడంగి ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు త్రినాథరావు, పింద్రంగివలస ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు మరియు ఎం ఎల్ ఓ రవి బాబు, బాడంగి క్లస్టర్ 14 వాలంటీర్ చంద్రబాబు, బొత్సవానివలస సచివాలయం వెల్ఫేర్ అసిస్టెంట్ వెంకటరావు, బాడంగి ఉన్నత పాఠశాలకు చెందిన చిట్టి గురువులు మడక భారతి, మరడాన దేవకి లు కలెక్టర్ చేతుల మీదుగా అవార్డులు అందుకున్నారు. ఈ సందర్భంగా అవార్డు గ్రహీతలు మాట్లాడుతూ ఈ అవార్డులను అందుకోవడం చాలా సంతోషంగా ఉందని తెలియజేసారు.

## కళాసీలు ఎక్కువ రేట్లు చేస్తే వ్యాపారాలు చేయలేం



**బొబ్బిలి, జనవరి 6 ప్రభాతవార్త :** బొబ్బిలి కళాసీలు ఎక్కువ రేట్లు చేయడంతో హోల్‌సేల్ వ్యాపారులు షాపులు బంద్ చేసారు.బొబ్బిలి కిరాణా వ్యాపారులు సంఘం అద్యక్షులు కింతల శ్రీనివాసరావు, గ్రంది ముత్యాలు మాట్లాడుతూ గత సంవత్సరం లోఉన్న కూలీ ఒప్పందం డిసెబంర్ 31తో పూర్తి అయినది. కొత్త సంవత్సరం వారిలోవారు సమావేశం ఏర్పాటు చేసు కొని ఏనియోజకర్గంలో లేని విదంగాఅధిక రేట్లు పెందంతో, వ్యాపార సంఘాలుకు తెలియ జేయకుండా అమలు చేయమందంతో హోల్‌సేల్ వ్యాపారులు నేడు షాపులు భందుచేసి రోడ్డు ఎక్కారు. మాబందుకు సిమెంటు,ఐరన్ మోర్ తదితర వ్యాపార షాపులు మద్దత్ తెలియజేయడంతో ఈవిషంపై ఎమ్మెల్యే శంబంగి వెంకటచినప్పలనాయుడుకు వినతి పత్రం అందజేసారు.కళాసీలు రేట్లు కుదిరేవరకు మా షాపులు బంద్‌లో ఉంటాయని వారు తెలియజేసారు.

## రెవిన్యూ పెండింగు పనులు పూర్తిచేయాలి




**పార్వతీపురం, జనవరి 6 ప్రభాతవార్త :** రెవిన్యూ సంబంధించిన పెండింగు పనులన్నీ వారం రోజులలో పూర్తిచేయాలని జిల్లా కలెక్టరు నిశాంత్ కుమార్ తహశీల్దార్లను ఆదేశించారు. శుక్రవారం సంయుక్త కలెక్టరు ఒ.ఆనంద్‌తో కలిసి తహశీల్దార్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రెవిన్యూకు సంబంధించిన అంశాలపై సమీక్ష నిర్వహించారు. సమీక్షా సమావేశంలో జిల్లా కలెక్టరు నిశాంత్ కుమార్ మాట్లాడుతూ గురువారం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారని వారి ఆదేశాల ప్రకారం రెవిన్యూ శాఖకు సంబంధించిన పనులు వెంటనే పూర్తిచేయాలని తెలిపారు. ఇండ్ల స్థల పట్టాలకు ఇకెవైసీ పూర్తిచెయాలని, ఇంకా 1368 పట్టాలు పంపిణీచేయవలసి ఉన్నదని, వాటి పంపిణీ వెంటనే పూర్తిచేయాలన్నారు. ఇంటి స్థలాలకు భూమి అవసరమైన చోట ప్రభుత్వభూమిని గుర్తించాలని లేదా భూమార్పిడి విధానం, భూసేకరణ విధానాలలో సేకరించాలని తెలిపారు. గ్రామాలలో అసైన్డ్ భూములకు సంబంధించిన వివరాలు సేకరించాలన్నారు. ఫీల్డ్ పి.ఒ.ఎల్.ఆర్. పనులు కొన్ని మండలాలలో ప్రారంభం కాలేదని, గ్రామ రెవిన్యూ అధికారులు జమాబంది నిర్వహించి ప్రతి సర్వే నంబరులో సాగుదారుల వివరాలు సరిగ్గా ఉన్నది లేనిది పరిశీలించాలని, రికార్డులలో అవసరమైన మార్పులు చేపట్టి సరయైనరికార్డు తయారు చేయాలని తెలిపారు.

### యువత సమస్యలే ఎజెండాగా

## రణస్థలంలో యువశక్తి బహిరంగ సభ

### – జనసేన నాయకులు గురాన అయ్యలు



**విజయనగరం (ప్రభాత వార్త) :** స్వామి వివేకానంద జయంతి సందర్భంగా ఈ నెల 12వ తేదీన శ్రీకాకుళం జిల్లాలో జనసేన పార్టీ ఆధ్వర్యంలో 'యువశక్తి' పేరుతో భారీ బహిరంగ సభను నిర్వహించనున్నామని జనసేన నాయకులు గురాన అయ్యలు తెలిపారు. ఈమేరకు శుక్రవారం పట్టణంలో పలు కళాశాల్లో విద్యార్థిని విద్యార్థులతో సమావేశమై యువశక్తి సభ గురించి వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత తమ గళం వినిపించేలా యువశక్తి కార్యక్రమానికి జనసేనాని శ్రీకారం చుట్టారన్నారు. యువత తమ ఆలోచనల గురించి, వారి కష్టాల, భవిష్యత్ గురించి గళం వినిపించేలా యువశక్తి కార్యక్రమం ఉండనుందని వివరించారు. ఈ కార్యక్రమంలో తమ అభిప్రాయాలను యువత వినిపించవచ్చునన్నారు. దీనికోసం జనసేనపార్టీ ప్రత్యేక ఫోన్ నెంబర్, ఈ మెయిల్ ఐడీ కేటాయించినట్లు తెలిపారు. ఫోన్ నంబరు 080 69932222, vrwithjspk@ janasenaparty.org సంప్రదించి పేర్ల నమోదుకు అవకాశం ఉందన్నారు. జనవరి 8వ తేదీలోపు యువతీ, యువకులు తమ పేర్లను నమోదు చేసుకోవచ్చునన్నారు. వాయిస్ రికార్డర్ ద్వారా పని చేసే ఈ ఫోన్ నంబరులో యువతీ, యువకులు ఏ అంశం మీద మాట్లాడాలనుకుంటున్నారో క్లుప్తంగా వాయిస్ రికార్డు చేసి చెప్పవచ్చునని లేదా ఈమెయిల్‌కు తగిన వివరాలను పంపవచ్చున్నారు. ఆ వివరాలను పరిశీలించి పార్టీ కార్యాలయం నుంచి తగిన సమాచారం వస్తుందని పేర్కొన్నారు. రణస్థలం వేదికగా ఏర్పాటు చేస్తున్న యువశక్తి సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. స్వామి వివేకానంద స్ఫూర్తితో రణస్థలంలో యువశక్తి తమ తడాఖా చూపించబోతోందన్నారు. ఈ సభకు యువతీ, యువకులు అందరూ ఆహ్వానితులేనని పేర్కొన్నారు. మన యువత మన భవిత అని భావించి యువశక్తి సభలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు ఆదాడ మోహన్ రావు, కాటం అశ్విని, టి.రామకృష్ణ (బాలు), రవితేజ, వజ్రపు నవీన్‌కుమార్, పిడుగు సతీష్, పవన్ కుమార్, వంశీ, సాయి, మణి, రవీంద్ర, ఏంటి రాజేష్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ సైక్లింగ్ పోటీలకు గణేష్, ఇంద్రావతి ఎంపిక



**విజయనగరం (ప్రభాత వార్త) :** ఈనెల 7వ తేదీ నుండి 10వ తేదీ వరకు జాతీయస్థాయి రోడ్‌రేస్ సైక్లింగ్ పోటీలు మహారాష్ట్రలోని షిరిడీలో జరుగుతున్నాయి. ఆ పోటీలకుగాను విజయనగరం జిల్లాకు చెందిన ఇద్దరు క్రీడాకారులు డి.గణేష్, ఎన్.ఇంద్రావతి ఎంపికై, జాతీయ పోటీలకు శుక్రవారం పయనమయ్యారు. జాతీయ పోటీలకు వెళుతున్న వీరికి జిల్లా సైక్లింగ్ అసోసియేషన్ అధ్యక్షులు ఎం.ఎస్.ఎన్.రాజు, జిల్లా ఒలంపిక్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు గురాన అయ్యలు, సి.హెచ్.వేణుగోపాలరావులు అభినందనలు తెలిపారు.

## రక్తహీనత తలెత్తకుండా జాగ్రత్తలు పాటించాలి



**గుర్ల, జనవరి 6 ప్రభాతవార్త :** మహిళలు రక్త హీనత తలెత్తకుండా జాగ్రత్తలు పాటించాలని ఏపిఎం నారాయణరావు పేర్కొన్నారు. గురువారం గుర్ల సచివాలయంలో గర్భిణీలకు, కిషోర్ బాలికలకు, సచివాలయం సిబ్బంది, ఐసిడిఎస్ సిబ్బందికి రక్తహీనతపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎపిఎం మాట్లాడుతూ ఆహారపు అలవాట్లులో జాగ్రత్తలు పాటిస్తే రక్తహీనత తలెత్తకుండా ఉండేందుకు దోహద పడుతుందని తెలిపారు. నిత్యం ఆకు కూరలు, కూరగాయలు, పప్పు దినుసులు, రాగులు, తదితర వాటిని తప్పకుండా వాడితే రక్త హీనత ను అదికమించవచ్చునని వివరించారు. ముఖ్యంగా గర్భిణీలు బాలింతలు క్రమం తప్పకుండా ఆహారపు అలవాట్లుతో ఆరోగ్యంగా ఉండేందుకు దోహదపడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ప్రసాద్, సెక్రటరీ, సీసీ, సర్పంచ్ ప్రతినిధి, ఎంపీటీసీ ప్రతినిధి తదితరులు పాల్గొన్నారు.

## నూతన పింఛన్లు పంపిణీ చేసిన ఎమ్మెల్యే శంబంగి



**రామభద్రపురం, జనవరి 6 ప్రభాతవార్త :** మండల కేంద్రంలో గల మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన నూతన పింఛన్లు పంపిణీ కార్యక్రమానికి శుక్రవారం ఎమ్మెల్యే శంబంగి వెంకట చిన అప్పలనాయుడు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. రాష్ట్ర ప్రభుత్వం జనవరి 1 నుంచి నూతనంగా మంజూరు చేసిన పెన్షన్లు 2500 నుంచి 2750 రూపాయలు పెంచిన సామాజిక పెన్షన్లు లబ్ధిదారులకు ఆయన చేతుల మీదుగా అందజేశారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎన్నికల్లో ఇచ్చిన హామీలను 95% నెరవేర్చిన ఒకే ఒక్క ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డేనని ఆయన కొనియాడారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ చొక్కాపు లక్ష్మణరావు, జడ్పీటీసీ అప్పికొండ సరస్వతి, వైస్ ఎంపీపీలు బెల్లాన ప్రసాద్, బ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ రాయలు, తహశీల్దార్ గణపతిరావు, పిఏసీఎస్ అధ్యక్షుడు కిర్ల చంద్రశేఖర్, ఎంపీడీవో రామమణి, మండలంలో గల వివిధ గ్రామ ఎంపీటీసీలు సర్పంచ్‌లు,సచివాలయ కన్వీనర్లు, వైసీపీ నాయకులు సచివాలయ సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

## చీకటి జీవోను రద్దు చేయాలి : టీడీపీ నేతలు



**రామభద్రపురం, జనవరి 6 ప్రభాతవార్త :** జాతీయ నాయకుడు, మాజీ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు సభలను అడ్డుకోవడం అమానుషమని రాష్ట్ర నాయకుడు, మండల నాయకుడు రామ కృష్ణ, విజయబాస్కరరావు సంయుక్త నిరసన తెలియజేశారు. శుక్రవారం పార్టీ శ్రేణులతో వారు గళం విప్పారు. వైఎస్సార్ పార్టీ ఎవరిని క్షేమంగా బతకనియలేదని అధిక ధరలు, యువతకు నిరుద్యోగం, వృద్ధులకు కుంటి సాకులతో పెన్షన్ తొలగింపు, పారదర్శకత పేరుతో అవినీతి, అక్రమాలు, దౌర్జన్యాలు వీని మనోబాధను మండల ప్రజలతో సంయుక్తంగా తెలియజేశారు. ఈ సమావేశంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, అభిమానులు పాల్గొన్నారు.

## ఖాళీ స్థలాలపై పన్ను విధింపునకు ప్రత్యేక కార్యాచరణ

### – నగరపాలక సంస్థ కమిషనర్ శ్రీరాములునాయుడు



**విజయనగరం కార్పొరేషన్, జనవరి 6 ప్రభాతవార్త :** నగరంలో ఖాళీ స్థలాల పన్ను విధింపుకై ప్రత్యేక కార్యాచరణ ఏర్పాటు చేసినట్లు కమిషనర్ ఆర్.శ్రీరాముల నాయుడు వెల్లడించారు. శుక్రవారం సమావేశ మందిరంలో వార్డు కార్యదర్శులు, ఆర్ఐలతో సమావేశం నిర్వహించారు. వివిధ అంశాలపై సమీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ ఈనెల 9 నుండి 13వ తేదీ వరకు ఖాళీ స్థలాల పన్ను విధింపు ప్రక్రియ చేపడుతున్నట్లు చెప్పారు. ఎటువంటి మధ్యవర్తులు, దళారులు లేకుండా నేరుగా కార్యాలయానికి వచ్చి ఖాళీ స్థలాలపై పన్నుల విధింపు చేపట్టిన 72 గంటలలో ప్రొసీడింగ్ పత్రాలను అందించనున్నామని చెప్పారు. ఇందుకోసం కార్యాలయం మొదటి అంతస్తులు నాలుగు ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. ఖాళీ స్థలాల పన్ను విధింపుకై రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్లు జిరాక్స్ కాపీలు, ఈసీ, ప్రస్తుత మార్కెట్ విలువ ధ్రువీకరణ, 250 రూపాయల చలానా (నగరపాలక సంస్థ కార్యాలయంలోనే పొందవచ్చును) అందజేయాలని చెప్పారు. పత్రాలు సమర్పించిన 72 గంటలలో ప్రొసీడింగ్ పత్రాలను అందిస్తామని తెలిపారు. ఇది నగర ప్రజలు తమ ఖాళీ స్థలాలకు పన్నులు విధింపు ప్రక్రియ పూర్తి చేసుకునేందుకు చక్కటి సదవకాశంగా భావించాలన్నారు. ఈ సమావేశంలో సహాయ కమిషనర్ ప్రసాద్‌రావు, ఈఈ కె.శ్రీనివాసరావు, డిఈ అప్పారావు, హౌసింగ్ డిఈ రంగారావు తదితరులు పాల్గొన్నారు.

పార్వతీపురం మన్యం విజయనగరం వార్త 25 Glorious years
శనివారం, 07 జనవరి 2023

## ఈ కటౌట్ కూలితే.. ప్రమాదమే..!



**విజయనగరం కార్పొరేషన్, జనవరి 6 ప్రభాతవార్త :** నగరంలోని అత్యంత రద్దీగా ఉన్న బాలాజీ జంక్షన్ నుంచి ఆర్టీసీ కాంప్లెక్స్ వెళ్ళే ప్రధాన రహదారిలో ఏర్పాటు చేసిన భారీ కటౌట్ ప్రమాదకరంగా తయారైంది. ఏమాత్రం ఈదురుగాలులు వీచినా కూలిపోయే అవకాశం ఉంది. ఈ కారణంగా వాహన చోదకులు, పాదచారులు ఈ రోడ్డుపై భయపడుతూ రాకపోకలు సాగిస్తున్నారు. ఈ భారీ కటౌట్ వల్ల ప్రమాదం సంభవించే అవకాశం ఉన్నా ఇటు నగరపాలక సంస్థ టౌన్‌ప్లానింగ్ అధికారులు గాని, అటు వైఎస్సార్ సిపి నాయకులు గాని కనీసం పట్టించుకోవడం లేదని నగర ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్‌గా నియమితులైన శశిభార్గవి గత నెల 31వ తేదీన బాధ్యతలు స్వీకరించే సందర్భంగా స్వాగతం పలికేందుకు సరుగుడు కర్రలతో భారీ కటౌట్ ఏర్పాటు చేశారు. అయితే ప్రమాణస్వీకారం చేసి వారం రోజులు గడచినా కటౌట్‌ను మాత్రం తొలగించలేదు. ప్రతినిత్యం వందలాది ఆర్టీసీ బస్సులు, ఆటోలు, ద్విచక్ర వాహనాలతో పాటు వేలాది మంది ప్రజలు రాకపోకలు సాగిస్తుంటారు. అయితే సరుగుడు కర్రలతో ఏర్పాటు చేసిన ఈ భారీ కటౌట్ ప్రధాన రహదారిని ఆనుకుని ఉండటం వల్ల రాకపోకలు సాగించే ప్రజలు ప్రతినిత్యం భయపడుతూనే ఉన్నారు. వీటిని తొలగించేందుకు పట్టణ ప్రణాళిక విభాగం అధికారులు సాహసించడం లేదు. దీని ప్రధాన కారణం డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి ప్రధాన అనుచరుడు, వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ నడిపేన శ్రీనివాసరావు (జమ్ముశ్రీను) కుమార్తె కావడమేనని తెలుస్తుంది.. సంక్రాంతి పండగ రోజుల్లో జనం రద్దీ పెరిగి ఈ రోడ్డుపైన రాకపోకలు మరింత పెరిగే అవకాశం ఉందని, అందువల్ల దీనిని తక్షణమే తొలగించే ఏర్పాట్లు చేయాలని పలువురు కోరుతున్నారు.

## రూర్బన్ మిషన్ పనులు త్వరగా పూర్తి చేయాలి

### – అధికారులకు జడ్పీ చైర్మన్ ఆదేశాలు



**గరివిడి, జనవరి 6 ప్రభాతవార్త :** జాతీయ రూర్బన్ మిషన్ కింద గరివిడి మండలంలో మంజూరైన పనులు వెంటనే ప్రారంభించాలని జిల్లా పరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు అధికారులను ఆదేశించారు. రూ.18 కోట్ల విలువగల పనులు తక్షణమే ప్రారంభించి ఫిబ్రవరి నెలాఖరులోగా పూర్తి చేయాలన్నారు. రూర్బన్ మిషన్ పనులపై జడ్పీ చైర్మన్ శుక్రవారం తన చాంబర్‌లో జిల్లా పరిషత్, పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ అధికారులు, గరివిడి మండల స్థానిక ప్రతినిధులతో సమీక్షించారు. చేపట్టి పనులు పూర్తయిన వెంటనే వాటికి బిల్లులు చెల్లించేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో జిల్లాపరిషత్ సిఇఒ డాక్టర్ అశోక్ కుమార్, గరివిడి ఎంపిపి మీసాల విశేశ్వరరావు, ఎంపిడిఒ జి.బాస్కరరావు, పంచాయతీరాజ్ డి.ఇ చంద్రశేఖర్, గ్రామీణ నీటి సరఫరా డిఇ గోవింద్, జిల్లాపరిషత్ ఇంజనీరింగ్ కోఆర్డినేటర్ విజయ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## చంద్రబాబువి అసత్య ప్రచారాలు

### – ఎమ్మెల్యే బొత్స అప్పల నరసయ్య



**గజపతినగరం, జనవరి 6 ప్రభాతవార్త :** పింఛన్లు పథకంపై టిడిపి అధినేత చంద్రబాబునాయుడు చేస్తున్నవి అసత్య ప్రచారాలని స్థానిక శాసన సభ్యులు బొత్స అప్పల నరసయ్య అన్నారు. శుక్రవారం స్థానిక జూనియర్ కళాశాల ప్రాంగణంలో ఏర్పాటు చేసిన సభలో ఆయన పెంచిన వివిధ రకాల కొత్త, పాత పింఛన్ల మొత్తాన్ని లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వానికి పెరుగుతున్న జనాదరణను చూసి ఓర్వలేక చంద్రబాబునాయుడు పింఛన్లు పథకంలో కోతలు విధిస్తున్నారంటూ దుష్ప్రచారాలకు దిగడం సిగ్గు చేటన్నారు. పేద, బడుగు, బలహీన వర్గాలకు సంక్షేమ పథకాలు అందించడం చంద్రబాబు నాయుడుకు ఇష్టం లేదు అన్నారు. తమ ప్రభుత్వం పేదల పక్షాన్ని నిలుస్తుందని, టిడిపి ధనవంతులు పార్టీ అని ఆక్షేపించారు. నియోజకవర్గంలో 987 కోట్ల రూపాయలు పింఛన్లు రూపంలో అందజేయడం జరుగుతుందన్నారు. ఇంత మొత్తములో గతంలో ఏ ప్రభుత్వాలు అందజేయలేదు అన్నారు. ప్రధానంగా తమ ప్రభుత్వం విద్య, వైద్య రంగాలకు అధిక ప్రాధాన్యత కల్పిస్తుంది అన్నారు .అందులో భాగంగానే విద్యారంగంలో సమూల మార్పులకు శ్రీకారం చుట్టిందన్నారు. విద్యార్థులకు ట్యాబ్లు అందించి డిజిటల్ విద్యను అందించడం ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఉన్నత ఆలోచనలకు నిదర్శనం అన్నారు.

**భూహక్కు పట్టాలు పంపిణీ :**

ఈ కార్యక్రమంలో ఇటీవల గ్రామాల్లో రెవెన్యూ విభాగం అధికారులు జరిపిన సమగ్ర భూ సర్వేలో ఎటువంటి వివాదాలు లేని భూములకు సంబంధించి పట్టాలు ఎమ్మెల్యే బొత్స అప్పల నరసయ్య చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ బెల్లాన జ్ఞాన దీపిక, జడ్పిటిసి గార తవుడు, తాసిల్దార్ ఎం అరుణకుమారి, ఎంపీడీవో పప్పు సుదర్శన్, ఉప తాసిల్దార్ సత్యనారాయణ ,వైస్ ఎంపీపీ కర్రి శ్రీదేవి ,సర్పంచ్ బెల్లాన త్రినాధ ,ఉపసర్పంచ్లు మండల సురేష్ కర్రి రామినాయుడు, పిఎసిఎస్ అధ్యక్షులు ఆదినారాయణ ,మాజీ ఏఎంసీ చైర్మన్ పల్లి సంజీవరావు, మండల వైకాపా అధ్యక్షులు బూడి వెంకటరావు, పలువురు నాయకులు అధికారులు పాల్గొన్నారు.

## మాన్సాస్ విద్యా సంస్థలను ప్రభుత్వమే నడపాలి

### – బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు గదుల వెంకటరావు



**విజయనగరం కలెక్టరేట్, జనవరి 6, ప్రభాతవార్త :** మూసివేత దిశగా పయనిస్తున్న మాన్సాస్ విద్యా సంస్థలను ప్రభుత్వమే నడిపించాలని బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు గదుల వెంకటరావు కోరారు. శుక్రవారం సంఘ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ ప్రతిష్టాత్మకమైన విజయనగరం సంస్థాన పరిధిలో ఉన్న ఐటిఐ,మహిళా కళాశాలలను మూసివేయడం జరిగిందని,ఇప్పుడు లా కాలేజీని సైతం అడ్మిషన్లు జరపకుండా మూసివేయడానికి ప్రణాళికలు సిద్ధం చేసారన్నారు. జిల్లాలో ఉన్న ఏకైక లా కళాశాలను మూసివేయడం వలన జిల్లా ప్రజలు న్యాయవిద్యకు దూరమయ్యే పరిస్థితి దాపురించిందన్నారు. ఎంతో ఉన్నత ఆశయంతో స్థాపించిన కళాశాలలను ఒక్కొక్కటిగా మూసివేస్తుండడంతో ప్రజలకు తీవ్రమైన అన్యాయం జరుగుతుందన్నారు. ఆయా కళాశాలల్లో పనిచేస్తున్న ఉద్యోగులు వీధిన పడే పరిస్థితి నెలకొందన్నారు. మహారాజా విద్యాసంస్థల్లో చదువుకున్న అనేక మంది విద్యార్థులు ఉన్నత శిఖరాలకు చేరుకున్నారని గుర్తు చేసారు. విద్యార్థులకు,ఉద్యోగులకు హాని కలిగేలా చేపడుతున్న నిర్ణయాలను ఉపసంహరించుకోవాలని, లేని పక్షంలో ప్రభుత్వం తగు నిర్ణయం తీసుకుని నడపాలని డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంఘం ప్రధాన కార్యదర్శి ముదిలి నాగభూషణం, వర్కింగ్ ప్రెసిడెంట్ చోడి ఆదినారాయణ,ఉపాధ్యక్షుడు ఎస్ఎస్.రెడ్డి,పందిరి లక్ష్మణ్ రెడ్డి,యువజన నాయకుడు పట్నాల వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రైవేటు భవనంలో ప్రభుత్వ ఐటిఐ ఎన్నాళ్లు?



సాలూరు, జనవరి 6 ప్రభాతవార్త :
అద్దె భవనంలో కొనసాగుతున్న ఐటిఐ, శాఖ గ్రంధాల యానికి ప్రభుత్వ స్థలం కేటాయించాలని, అలాగే నిర్మాణం పూర్తి అయిన రైతుబజార్ను వాడుకలోకి తేవాలని భారత కమ్యూనిస్టు పార్టీ డిమాండ్ చేసింది. శుక్రవారం ఉదయం ఈ సమస్య లపై వినతిపత్రం డిప్యూటీ తహశీల్దార్కు పార్టీ నాయకులు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అనేక దఫాలు ఆందోళన పోరాటాలు చేసిన అధికారులు నిర్లక్ష్య ధోరణితో సమస్యలు పరిష్కారం కావడం లేదని తెలిపారు. ఐటిఐ భవనం అద్దె భవనం కావడం వలన విద్యార్థులు సర్దుకుపోవలసిన అవసరం వస్తుందని అలాగే శాఖ గ్రంధాలయంలో పాఠకులు ఇరుకు గదిలో అధ్యయనం చేస్తున్నారని అన్నారు. అంతే కాకుండా రైతు బజార్ సమస్య వలన కొనుగోలు దార లు ఆర్థిక భారం పడవలసి వస్తుందని తెలియజేశారు. సిపిఎం పార్టీ పట్టణ కార్యదర్శి నాయుడు, శ్రీనివాసరా వు,చిన్నారావు తదితరులు పాల్గొన్నారు.

## రక్తహీనత నివారణకు పౌష్టికాహారం తీసుకోవాలి



గురుగుబిల్లి, జనవరి 6 ప్రభాతవార్త :
రక్తహీనత నివారించేందుకు గర్భిణీలు బాలింతలు కిశోర్ బాలికలు విధిగా పౌష్టికాహారం తీసుకోవాలని పార్వతీపురం ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలోని గురుగుబిల్లి సెక్టర్ గ్రేడ్ వన్ సూపర్వైజర్ ఎస్.సుశీల అన్నారు. జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ ప్రాజెక్టు డైరెక్టర్ ఆదేశాలు మేరకు బాధపడుతున్న గర్భిణీ స్త్రీలు కిశోర్ బాలికలకు రక్తహీనత నివా రణ కొరకు తీసుకోవలసిన ఆహారాలు అలవాట్లపై శుక్రవారం మండల కేంద్రంలోని వైయస్సార్ క్రాంతి పథం కార్యాలయంలో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ రక్తహీనతతో బాధపడుతున్న బాలికల విషయంలో తీసుకోవలసిన జాగ్రత్తల గురించి వివరించారు. అదేవిధంగా అంగన్వాడీ కేంద్రాల ద్వారా గర్భిణీలు బాలింతలకు పౌష్టికాహారమును అందజేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మండల వైయస్సార్ క్రాంతిపథం ఏపీఎం పెదిరెడ్ల అప్పలనాయుడు,సిసీలు వందాన తిరుపతిరావు, బొంగు రామి నాయుడు, వి.లక్ష్మణరావు కిజంగి కృష్ణ, చింతాడ.ప్రసాద్, అంగన్వాడీవర్కర్ ఎం.పద్మ, గ్రామైక్య సంఘం అధ్యక్షులు ఇజ్జురోతు.గౌరి,గంటేడ.స్వాతి, గొట్టాపు జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

## ఆర్అండ్బిలో అరకొర మరమ్మత్తు పనులు బిల్లుకు యత్నం

### చోద్యం చూస్తున్న ఉన్నతాధికారులు



గుర్ల, జనవరి 6 ప్రభాతవార్త :
ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న అభివృద్ధి పనులకు కొంత మంది అధికారులు వాటం ప్రదర్శిస్తూ నాణ్యతకు తిలోదకాలు ఇచ్చి గుత్తేదారు కు మేలు చేకూర్చేలా వ్యవహారించడంపై పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. గుర్ల జంక్షన్ నుంచి పెనుబర్తి వరకు పాలకొండ ఆర్ అండ్ బి రహదారిలో లక్షలు రూపాయలతో మర మత్తు పనులు చేపట్టారు. కనీస నాణ్యతలు పాటించక పోవడంతో పాటు నిబంధనలకు విరుద్ధంగా పనులులోన్ మమ అనిపించారు. కనీసం పర్యవేక్షణ లేకపోవడంతో నిబంధనలను తుంగలో తొక్కి నాణ్యత ప్రమాణాలు పాటించడం లేదని పలువురు చెబుతున్నారు. గుర్ల సమీపంలో పెద్ద పెద్ద గుంతలు వదిలేశారు. నిత్యం రద్దీగా ఉన్న పాలకొండ, విజయనగరం రహదారిలో ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందోనని వాహన చోదకులు భయపడుతున్నారు. పనులలో జాప్యంతో పాటు నాణ్యత కూడా కరువయ్యింది. పట్టించుకోవలసిన అధికారులు చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారు. ప్రజా ధనం వృధా కావడమే కాకుండా ప్రభుత్వానికి అప్రతిష్ట ఏర్పడుతుంది. ఏది ఏమైనప్పటికీ పనులలో నాణ్యతలను పరిశీలించవలసిన అధికారులు ఆమ్యామ్యాలకు ఆశపడుతున్నారని విమర్శలు ఉన్నాయి. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి గుంతలు పూడ్చాలని వాహన చోదకులు కోరుతున్నారు.

## డ్రగ్ ఫ్రీ ఆంధ్రప్రదేశ్పై అవగాహన సదస్సు

### మాదక ద్రవ్యాల రహిత సమాజం సంక్షేమానికి సంకేతం ఏఎంవిజిఆర్



విజయనగరం (ప్రభాత వార్త) :
ఎం.వి.జి.ఆర్.కాలేజ్ ఆఫ్ ఇంజ నీరింగ్ జూనియర్లకు స్వాగతం పలికేందుకు ఫ్రెషర్స్ డేని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆంధ్ర ప్రదేశ్ డ్రగ్ ఫ్రీ ఆంధ్ర ప్రదేశ్, డ్రగ్స్ ఫ్రీ సొసైటీపై అవగాహన సదస్సును విజయవంతంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విజయనగరం రూరల్ పోలీస్ స్టేషన్ ఎస్ఇబి సబ్ఇన్స్పెక్టర్ వి.ఎల్.కరుణ లత, విజయ నగరం ఎంవిజిఆర్ మేనేజ్మెంట్ విద్యార్థులను ఉద్దేశించి, మాదకద్రవ్యాల వ్యాపారం ద్వారా ప్రస్తుత సమాజంలో కొనసాగుతున్న హానికరమైన పరిస్థితులను అర్థం చేసుకోవలసిన అవసరాన్ని తెలియజేసారు. సమాజంలో జరుగుతున్న డ్రగ్స్ దందాను కొన్ని ఉదాహరణలతో ఆమె ప్రస్తావించారు. ప్రస్తుత తరంలోని యువకుల కెరీర్ను నాశనం చేసే ఎలాంటి డ్రగ్స్ వినియోగం లేదా రవాణాలో మునిగిపోవద్దని ఆమె విద్యార్థులను హెచ్చరించింది. మాదక ద్రవ్యాల వ్యాపారంలో ప్రత్యక్షంగా లేదా పరోక్షంగా ఏదైనా ప్రమేయం, నాన్బెయిలబుల్ జైలు శిక్షతో పాటు చట్టపరమైన చిక్కులను తప్పవని, డ్రగ్స్ వినియోగం వల్ల కలిగే దుష్ఫలితాలను అర్థం చేసుకోవడంలో విద్యార్థులను ప్రేరేపించారు. మాదకద్రవ్యాల వ్యవహారంలో అమాయక విద్యార్థి సమాజం బలిపశువు లవ్వడం ప్రస్తుత సమాజంలో చాలా స్పష్టంగా కనిపిస్తోందన్నారు. కాబట్టి ఈ సమస్యల గురించి తెలుసుకుని నిజజీవిత పరిస్థితుల్లో తెలివిగా వ్యవహరించాలని, ఆమె నొక్కి చెప్పారు. హెరాయిన్, కలుపు, కొకైన్ మరియు గంజాయి వంటి మాదకద్రవ్యాల వ్యసనాన్ని గుర్తించడంలో విఫలమైతే, మాదకద్రవ్యాలకు బానిసలుగా మారి, కోలుకోలేని తీవ్రమైన ఆరోగ్య సమస్యలను ఆహ్వానించినవారు అవుతారని, ఇది స్వీయనాశనానికి దారితీస్తుందన్నారు. మన లక్ష్యాలు-ఆకాంక్షలు కూలిపోతాయని చెప్పారు. ఈ సమస్యలను పరిష్కరించడానికి ఎస్ఇబి టోల్ ఫ్రీ నంబర్ 14500అందుబాటులో ఉంటుం దన్నారు. ఎం.వి.జి.ఆర్. ఎంబిఎ స్ట్రీమ్ విద్యార్థులు పోస్టర్ల ద్వారా డ్రగ్స్ యొక్క ప్రతికూల ప్రభావాలను ప్రదర్శించారు. అనంతరం స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో (ఎస్ఈబీ) అధికారుల సమక్షంలో సాంస్కృతిక కార్యక్రమాలు జరిగాయి. ఈ కార్యక్రమంలో విజయనగరం రూరల్ పీఎస్ ఎస్ఈబీ సీఐ పి.రామచంద్రకుమార్, సిబ్బంది టి.సన్యాసిరావు, ఎ.భాగ్యశ్రీదేవి విద్యార్థులతో మమేకమై మాదకద్రవ్యాలకు దూరంగా ఉంటూ ఆరోగ్యకరమైన జీవనశైలి వైపు వారిని చైతన్యపరిచారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ డా. కె.వి.ఎల్.రాజు, ప్రోగ్రామ్ కోఆర్డినేటర్లు బి.హరి కుమార్, డా.డి.కృష్ణ, ఎంబిఎ సిబ్బందితో పాటు మేనేజ్మెంట్ విద్యార్థులు పాల్గొన్నారు.

## జనసేన సిద్ధాంతాలు యువతలో యువశక్తిని నింపుతాయి

### - జనసేన నాయకులు వబ్బిన సత్యనారాయణ



శృంగవరపుకోట, జనవరి 6 ప్రభాతవార్త :
యువతలో యువశక్తిని నింపేందుకు అందుకు జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ సిద్ధంగా ఉన్నారని ఎస్.కోట నియోజకవర్గ జనసేన పార్టీ సీనియర్ నాయకు, పబ్లిసిటీ కమిటీ జాయింట్ కన్వీనర్ వబ్బిన సత్యనారాయణ తెలిపారు. శుక్రవారం ఆయన "ప్రభాతవార్త" తో మాట్లా డుతూ ఈనెల12వ తేదీన శ్రీకాకుళం జిల్లా రణస్థలంలో యువత ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకోవడానికి జనసేన పార్టీ ఆధ్వర్యంలో "యువశక్తి" పేరిట పెద్ద ఎత్తున బహిరంగ సభ జరగనున్నట్లు ఆయన తెలిపారు.ఈ కార్యక్రమానికి పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ ముఖ్య అతిథిగా పాల్గొంటారన్నారు. వైసీపీ ప్రభుత్వంలో ఎక్కువగా యువత నిరుద్యోగ సమస్య ఎదుర్కొంటుందని,యువతను ఆదుకుంటామని ఎన్నికల ముందు హామీలిచ్చి ఇపుడు యువతను గాలికొదిలేశారని ఆయన ఆరోపించారు.కాంట్రాక్టు ఉద్యోగులకు, అవుట్ సోర్సింగ్ ఉద్యోగాలకు సీఎం జగన్ మొండిచేయి చూపించేరన్నారు. ఉద్యోగవ కాశాలు లేక, పరిశ్రమలు ఏర్పాటు చేయక ఈరోజు యువత అన్ని విధాలుగా నష్టపోయి రోడ్డున పడ్డారన్నారు.ముఖ్యంగా ఉత్తరాంధ్రలో యువత వెనుకబడి ఉందన్నారు. ఇప్పటికే వైసీపీ ప్రభుత్వం యువత దృష్టిలో ఒక ద్రోహిగా మిగిలి పోయిందన్నారు. అందువలన జరగనున్న యువశక్తి కార్యక్రమానికి పెద్ద ఎత్తున యువత తరలివచ్చి పవన్ కళ్యాణ్ వద్ద ఎదుర్కొంటున్న సమస్యలను వ్యక్తం చేయాలని, జనసేన పార్టీతోనే యువతకు మంచి భవిష్యత్తు ఉంటుందని ఆయన తెలిపారు. ఎస్.కోట నియోజకవర్గం నుంచి అధిక సంఖ్యలో యువతను తరలించేందుకు సన్నాహాలు చేస్తున్నామని జనసేన పార్టీ నాయకులు వబ్బిన సత్యనారాయణ తెలిపారు.

## వైకాపా పాలనలో అరెస్టులు బెదింపులే : కిమిడి



గరివిడి, జనవరి 6 ప్రభాతవార్త :
వైకాపా పాలనలో అన్ని వర్గాల ప్రజలు అవస్థలు అనుభవిస్తున్నారని, జగన్ సర్కార్కి ప్రజలు చరమగీతం పాడే రోజులు అసన్న మయ్యాయని జిల్లా టిడిపి పార్టీ అధ్యక్షులు కిమిడి నాగార్జున ధ్వజమెత్తారు. ఏ ఒక్క రంగం ప్రజలు సుఖసంతోషాలతో లేరని, వైకాపా పాలన అంతా అరెస్టులు, బెదిరింపులతో సాగుతోందని ఆయన ఆక్షేపించారు. మండలం లోని కొండదాడి గ్రామానికి చెందిన పది కుటుంబాలు తెలుగుదేశం పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. కిమిడి నాగర్జున సమక్షంలో టిడిపిలో చేరిన బాగు రామప్పడు, పాశి ఈశ్వరరావు, గుణుపూరు అచ్చాడు, శీర కృష్ణ తదితరులు టిడిపిలో చేరారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు మాజీ ఎంపిపి పైలబలరాం, పార్టీ అధ్యక్షుడు సారేపాక సురేష్కుమార్, అర్తమూరు మాజీ సర్పంచ్ మహంతి రమణమూర్తి, జంపాన శ్రీనివాసరాజు, మండాది నారాయణరావు పాల్గొన్నారు.

## సమస్యల పరిష్కారానికి అధిక ప్రాధాన్యత

### - నగర మేయర్ వెంపడాపు విజయలక్ష్మి



విజయనగరం కొర్పొరేషన్, జనవరి 6 ప్రభాతవార్త :
నగరంలో సమస్యల పరిష్కారానికి అధిక ప్రాధాన్యత ఇస్తున్నామని నగర మేయర్ వెంపడాపు విజయలక్ష్మి అన్నారు. శుక్రవారం 12వ డివిజన్ పరిధిలో బూడి వీధిలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి కూడా పాల్గొన్నారు. ఈ సందర్భంగా విజయలక్ష్మి మాట్లాడుతూ జగన్మోహన్రెడ్డి పాలన పట్ల ప్రజలందరూ సంపూర్ణ విశ్వాసాన్ని వ్యక్తం చేస్తున్నారని చెప్పారు. నగరంలో డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్ర స్వామి చేపడుతున్న అభివృద్ధి పనుల పట్ల ప్రజలు సంతృప్తికరంగా ఉన్నారని చెప్పారు. నగరంలో జరుగుతున్న గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమానికి అనుహ్య స్పందన లభిస్తోందన్నారు. అదేవిదంగా సాయంత్రం 4 గంటలకు బూడివీధిలో జరిగిన గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్ర మంలో పాల్గొన్న డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి ప్రతీ ఇంటికి వెళ్ళి ప్రభుత్వ పథకాల అమలు తీరుని అడిగితెలుసుకున్నారు. ప్రజలకిచ్చిన హామీలను నెరవేర్చడం వల్లే మూడున్నరేళ్ళ తరువాత కూడా ప్రజల మధ్యకు గర్వంగా వెళుతున్నామని ఆయన తెలిపారు. ప్రజల అవసరాలను తెలుసుకుని వాటి పరిష్కారానికి అధిక ప్రాధాన్యత ఇస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కమిషనర్ ప్రసాదరావు, వైసిపి నాయకులు ముద్దాడ మధు, ముచ్చ శ్రీనివాసరావు, కార్పొరేటర్ రేగాన రూపాదేవి, వైసిపి నాయకుడు బొంగ భానుమూర్తి తదితరులు పాల్గొన్నారు.

## అవ్వ తాతలకు ప్రతి నెల పండగే : ఎమ్మెల్యే పుష్పశ్రీవాణి



కురుపాం, జనవరి 6 ప్రభాతవార్త :
పండగ అనేది ప్రతి ఒక్కరికి సంవత్స నికి ఒక్కసారి పండుగ వస్తుందని కాని పెన్షన్ తీసుకుంటున్న అవ్వ తాతలకు ప్రతినెల పండగ అని మాజి ఉప ముఖ్య మంత్రి, కురుపాం ఎమ్మెల్యే పాముల పుష్పశ్రీవాణి అన్నారు. శుక్రవారం కురుపాం నియోజకవర్గంలో కొత్తగా మంజూరైన పెన్షన్ దారులకు పెన్షన్లు అందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి తన సుదీర్ఘమైన పాద యాత్రలు పేదలు, అవ్వ తాతలు పడుతున్న కష్టాలు తెలుసుకున్నారనిఅన్నారు. గతంలో పెన్షన్లు కోసం ఎన్నో కష్టాలు పడేవారని, పంచాయతీ కార్యాలయం చుట్టూ తిరిగే వారని. లంచం ఇస్తే గాని పెన్షన్ వచ్చేది కాదని,అంతే కాకుండా ఆ కమిటీలు ఈ కమిటీలు అంటూ నాయకులు వెంట తిరిగితే గాని పెన్షన్ వచ్చేది కాదని అన్నారు. అయితే నేడు వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి అయిన వెంటనే పాదయాత్ర లో చెప్పినట్లు పెన్షన్ పెంచుకుంటూమూడు వేలు చేస్తున్నారు అన్నారు అదేవిదంగా తండ్రికిమించిన తనయుడిగా పేరు తెచ్చుకున్నారని అన్నారు. అప్పట్లో వైఎస్ రాజశేఖరరెడ్డి ముఖ్యమంత్రి అయిన వెంటనేరైతులకు ఉచిత విద్యుత్ పై మొదట సంతకం చేసి రైతు బందుగా ప్రజల గుండెల్లో నిలిచారని ఆమె అన్నారు. వైఎస్ జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి అయిన వెంటనే పెన్షన్లు పెంచుతూ మొదట సంతకం చేసి పెదలగుండెల్లో గూడు కట్టుకున్నారు అని అన్నారు నేడు పెన్షన్ మంజూరు చేయాలంటే అర్హత తప్ప రాజకీయాలు గాని పార్టీలు గాని లాంఛలుగాని లేకుండా హార్హత ఒక్కటే చూసిన ప్రభుత్వం అని అన్నారు. వాలంటీరి ద్వారా ఉదయం లేవకముందే మీ ఇంటకు వచ్చి పెన్షన్లు ఇచ్చే పథకం దేశంలోనే కాదు ప్రపంచములో కూడా ఎక్కడ లేదని ఆమె అన్నారు. నియోజకవర్గలో సుమారు 40 వేల మందికి పెన్షన్లు అందుతున్నాయని ఆమె అన్నారు. డిఆర్డిఎ పిడి కిరణ్ కుమార్ మాట్లాడుతూ పెన్షన్ పునఃపరిశీలించడమే తప్ప రద్దు చేయడం కాదని అన్నారు. ఏమైనా సంకేతక లోపాలు ఉంటే వాటిని వెంటనే పరిశీలించి సచివాలయంలో తెలపాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లాపరిషత్ ఉప ఛైర్మన్ బాపూజీ నాయుడు, నియోజకవర్గంలో గల ఐదు మండలాల ఎంపీపీలు, జడ్పీటీసీలు, ఎంపీటీసీ, సర్పంచులు, ఎంపీడీఓలు తహశీల్దార్లు, పలు శాఖల ప్రభుత్వ అధికారులు పాల్గొన్నారు.

## అంతరించిపోతున్న పొగాకు పంట సాగు



పాచిపెంట, జనవరి 6 ప్రభాతవార్త :
గతంలో దశాబ్దాల కాలంగా పాచిపెంట పొగాకు మండలంలో విస్తీర్ణంగా సాగు చేసేవారు. గత దశాబ్దం కాలంగా ఈ పంట సాగు చేయడం పట్ల రైతులు ఆసక్తి చూపించడం లేదు. తరతరాలుగా ఈ మండలంలో పొగాకు పంటను సాగు చేసి రైతులు విసిగి చెందారు. వాణిజ్య పంటలైన మొక్కజొన్న పత్తి పంటలను రైతులు అధిక విస్తీర్ణంలో సాగుకు ఆసక్తి కనపరుస్తున్నారు. కొన్ని దశాబ్దాలు కాలంగా సాగు చేస్తున్న పొగాకు పంట వేలాది ఎకరాల్లో సాగు చేసినప్పటికీ ప్రస్తుతం మండలంలో కేస లి గురువు నాయుడుపేట రాయి గుడ్డి వలస గ్రామాల్లో సాగు చేస్తున్నారు. పాచిపెంట పొగాకు మంచి గిరాకీతో పాటు పేరు ఉన్నప్పటికీ ఇప్పుడు పొగాకు పంట సాగు అంతరించిపోతుంది.

## కిషోర్ బాలికలకు ఎనిమియాపై శిక్షణ తరగతులు



వంగర, జనవరి 6 ప్రభాతవార్త :
వంగర మండలంలో ఎనిమియాతో బాధపడే కిషోర్ బాలికలకు గ్రామసంఘాల ఆధ్వర్యంలో శుక్రవారం శిక్షణ కార్యక్రం నిర్వహించారు. ఈ సందర్భంగా వంగర గ్రామంలో వంగర మండల మహిళా సమా ఖ్య అధ్యక్షతన ఎనిమియాతో బాధపడు తున్న కిషోర్ బాలికలకు, శిక్షణ నిర్వహించి జిల్లా మహిళమండల సమాఖ్య ఉపాధ్యక్షురాలు భగవతమ్మ, ఏపీఎం చక్రపాణి మాట్లాడుతూ పౌష్టిక ఆహారం తీసుకోవాలని, పెరటి తోటలు చేపట్టాలని ప్రతీ ఇంటికి మునగ మొక్కలు నాటలని తద్వారా ప్రతి ఒక్క కిషోర్ బాలిక హిమోగ్లోబిన్ పర్సంటేజ్ పెంచుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వివేకా మాస్టర్ మైండ్ స్కూల్ ప్రిన్సిపాల్ బి.ఈశ్వరరావు సిసి త్రినాథ, విఓఎ ప్రియాంక, ఎంపీటీసీ సభ్యులు కాంబోతుల పద్మ పాల్గొన్నారు.

## ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేసే జీవోను రద్దు చేయాలి



గంట్యాడ, జనవరి 6 ప్రభాతవార్త :
ప్రజాస్వామ్యాన్ని అపహాసం చేసే విధంగా సీఎం జగన్మోహన్ రెడ్డి తీసుకుని వచ్చిన చీకటి జీవోను తక్షణమే వెనక్కు తీసుకోవాలని అంతవరకు తెలుగుదేశం పార్టీ పోరాటాన్ని కొనసాగిస్తుందని శుక్రవారం మండలంలోని జగ్గాపురం గ్రామంలో తెలుగుదేశం పార్టీ గంట్యాడ మండల అధ్యక్షుడు కొండపల్లి భాస్కర్ నాయుడు అన్నారు. జగ్గా పురంలో తన స్వగృహం నందు విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు పర్యటనను అడ్డుకోవడం అమానుసు మన్నారు. ప్రజాదరణ చూసి ఓర్వలేక వైసీపీ ప్రభుత్వం చీకటి జీవోతో కక్ష సాధిస్తుంద న్నారు. రాజ్యాంగ విలువలను పక్కనపెట్టి చీకటి జీవో తెచ్చిన వైసీపీ ప్రభుత్వం తగిన మూల్యం చెల్లించుకోక తప్పదనిహెచ్చరించారు. ఎంతోమంది అభాగ్యులైన పెన్షన్లను వైసిపి ప్రభుత్వం తొలగించిందని దీనివల్ల వారంతా తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. చీకటి జీవోను వెనక్కి తీసుకొని తొలగించిన పెన్షన్లను వెంటనే పునరుద్ధరించాలని అంతవరకు పోరాటం ఆగదని అన్నారు.

## చిట్టి గురువులతో చదువు చెప్పించడం గొప్ప ఆలోచన

### - కలెక్టర్ సూర్యకుమారి



విజయనగరం కార్పొరేషన్, జనవరి 6 ప్రభాతవార్త :
చదువులేని వయోజనులకు చిట్టి గురవు లతో చదువు చెప్పించడం గొప్ప ఆలోచనని జిల్లా కలెక్టర్ ఎ.సూర్యకుమారి అన్నారు. చిట్టిగురువుల విజయోత్సవ కార్యక్రమం శుక్రవారం కలెక్టరేట్లో జరిగింది. ఈ కార్యక్ర ^మంలో నగరంలోని వార్డు సచివాలయానికి చెందిన కార్యదర్శులు గౌరీశ్వరి, రమేష్, అప్పారావులకు అవార్డులను అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విద్యకు అధిక ప్రాధాన్యత ఇస్తుందని చెప్పారు. నిరక్షరాస్యులైన వయోజనులు అక్షరాస్యులుగా తీర్చిదిద్దేందుకు పెద్దపీట వేస్తుందని చెప్పారు. ఈ కార్యక్రమం దేశంలోనే గొప్ప ప్రత్యేకతను సంతరించుకుంద న్నారు. మనస్ఫూర్తిగా పనిచేస్తే మంచి ఫలితాలు సాధించవచ్చునని అనడానికి ఇదోక చక్కని ఉదాహరణని ఆమె పేర్కొన్నారు. జిల్లా అక్షరాస్యత ప్రస్తుతం 94 శాతానికి చేరిందని ఇది ఇక్కడితో ఆగిపోకూడదని ఆమె ఆకాంక్షించారు.

## జనసేన బలోపేతానికి కృషి : గురాన అయ్యలు



విజయనగరం (ప్రభాత వార్త) :
2024 ఎన్నికలే లక్ష్యంగా జనసేన పార్టీని బూత్ స్థాయి నుంచి బలోపేతానికి జనసైనికులు కృషి చేయాలని జనసేన నాయకులు గురాన అయ్యలు అన్నారు. స్థానిక జి.ఎస్.ఆర్.కాంప్లెక్స్లో గురాన అయ్యలు కార్యాలయంలో శుక్రవారం 2023 క్యాలెండర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అయ్యలు మాట్లాడుతూ అధినేత ఆదేశాల మేరకు పార్టీ బలోపేతానికి ప్రజాక్షేత్రంలో ప్రజల మద్దతు కూడగట్టేందుకు శాయశక్తులా కృషి చేస్తానన్నారు. పార్టీని ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు జన సైనికులు, వీర మహిళలు చేసిన కృషి అనిర్వచ నీయమన్నారు. ఈ కార్యక్రమంలో జన సైనికులు పాండ్రంకి పృథ్వీ బార్గవ్, పిడుగు సతీష్, ఏంటి రాజేష్, వజ్రపు నవీన్ కుమార్, మేడేపల్లి పవన్ కుమార్, గొల్లపల్లి మహేష్, పసుమర్తి అభిలాష్, కంకిపాటి రాజు, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## సెంచూరియన్లో ప్రయోగాలు భేష్



నెల్లిమర్ల, జనవరి 6 ప్రభాతవార్త :
సెంచూరియన్ విశ్వ విద్యాలయంలో ప్రయోగశాలలు బాగున్నాయని జెఎన్టియు వైస చాన్సలర్ డాక్టర్ జివిఆర్ ప్రసాదరాజు కితాబునిచ్చారు. శుక్రవారం ఆయన సెంచూరియన్ విశ్వవిద్యాలయాన్ని సంద ర్శించారు. ఈ సందర్భంగా అక్కడ విద్యా ర్థులకు కల్పిస్తున్న సదుపాయాలపై అడిగి తెలుసుకున్నారు. ఎఆర్విఆర్ ప్రయోగశాలను సందర్శిం చారు. ఉన్నత ప్రమాణాలతో కూడిన ఎఆర్, విఆర్ 3డి ప్రింటర్లు, ఇన్స్టా యాప్పై అభివృద్ధి చేయడం పట్ల అభినందనలు తెలిపారు. విశ్వ విద్యాలయంలో అన్ని రకాల సదుపాయాలు ఉన్నా యని విపి ప్రసాద్రాజు అన్నారు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ ప్రొఫెసర్ పి.ఎస్.వి రమణారావు, డిప్యూటీ రిజిస్ట్రార్ డాక్టర్ ఆర్.ఎస్.వర్మ, ఎంవిజిఆర్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె.వి.ఎల్.రాజు తదితరులు పాల్గొన్నారు.

## హౌసింగ్ అధికారులపై ఎమ్మెల్యే ఆగ్రహం

### - బాధ్యతగా విధులు నిర్వర్తించండి - పనులు వేగవంతం చేయండి



గజపతినగరం, జనవరి 6 ప్రభాతవార్త :
ఎప్పుడు ప్రశాంతంగా ఉండే ఎమ్మెల్యే అప్పలనరసయ్య ఆగ్రహం కట్టలు తెంచు కొచ్చింది. ఎమ్మెల్యే ఆగ్రహానికి హౌసింగ్ అధికారులు బాధ్యత రాహిత్యమే కారణం. శుక్రవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఆయన గృహ నిర్మాణ శాఖ పనితీరుపై నియోజకవర్గ స్థాయి అధికారులతో సమీక్ష చేపట్టారు. మండల ఇంజనీర్ శామ్యూల్ గజపతినగరం, పురిటిపెంట నిర్మాణాలకు సంబంధించి స్పష్టమైన వివరాలు చెప్పకపోవడంతో ఎమ్మెల్యే కోప ఉద్రేకిలయ్యారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న గృహ నిర్మాణ పనుల్లో అలసత్వం ప్రదర్శిస్తే సహించేది లేదని ఏఈ శామ్యూల్, డిఈ సత్యనారాయణను మందలించారు. జగనన్న లేఔట్లో ఇల్లు ఏ ఈ శామ్యూల్ రద్దు చేయడంపై పలువురు ప్రజాప్రతినిధులు ఎమ్మెల్యే అప్పలనరసయ్య దృష్టికి తీసుకురావడంతో, ఇల్లు రద్దు చేసే అధికారం నీకు ఎక్కడిది అంటూ మండిపడ్డారు. రాష్ట్రంలో ఎక్కడా లేఔట్లో ఇల్లు రద్దు చేసే దాఖలాలు లేవని, ఈ విషయాన్ని హౌసింగ్ డిఎం దృష్టికి తీసుకు వెళ్తానన్నారు. మంజూరైన ఇల్లు బిల్లుల చెల్లింపులకు సంబంధించి జాప్యం ఎందుకు చేస్తున్నారన్నారు. ఉద్యోగాలు తూతూ మంత్రంగా చేస్తున్నారని, ఇది సరైన పద్ధతి కాదని హెచ్చరించారు. ఎల్పిసిలు లబ్ధిదారులకు అందజేయాలని తాసిల్దార్ అరుణ కుమారి ని ఆదేశించారు. గృహ నిర్మాణ ఇంజనీర్లు తన దృష్టికి సమస్యలు ఎందుకు తీసుకురావడం లేదని ప్రశ్నించారు. దీనికి అధికారులు స్పష్టమైన సమాధానం చెప్పకుండా మౌనం వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ బెల్లాన జ్ఞాన దీపిక, జడ్పిటిసి గార తౌడు, డిఈ సత్యనారాయణ ,ఎంపీడీవో పప్పు సుదర్శన్, తాసిల్దార్ అరుణకుమారి పాల్గొన్నారు.

## జనసేన పార్టీ యువశక్తి పోస్టర్లు ఆవిష్కరణ



వీరఘట్టం, జనవరి 6 ప్రభాతవార్త :
వీరఘట్టం మండలం కేంద్రంలో జనసేన పార్టీ యువశక్తి పోస్టర్లును శుక్రవారం ఆవిష్కరించారు. అనంతరం మీడియాతో మాట్లాడిన జనసేన పార్టీ నాయకులు. యువత పక్షాన జనసేన శ్రీకాకుళం జిల్లా ఎచ్చెర్ల నియోజకవర్గం, రణస్థలంలో యువశక్తి (మనయువత-మన భవిత) కార్యక్రమంను విజయవంతం చేయాలని ఉత్తరాంధ్ర జనసేన పార్టీ నాయకులు బిపినాయుడు కోరారు. మత్స పుండరీకం మాట్లాడుతూ వైఎస్సార్ సీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత ఆంధ్రప్రదేశ్లోని యువత నిర్వీర్యమైపోతుంది. రాష్ట్ర ప్రభుత్వం యువతకు ఉపాధి చూపించకలేకపోయింది. పరిశ్రమలు స్థాపించలేకపోయింది, ఎన్నికల ముందు హామీలు ఇచ్చి కూడా ఖాళీలు ఉన్న ప్రభుత్వ శాఖలో ఉద్యోగాలు కల్పించలేకపోయింది, ఐటీ కంపెనీలు ఏర్పాటు ఏర్పాటు చేయకపోవడంతో లక్షలాది మంది నిరుద్యోగులు రోడ్డున పడ్డారని అన్నారు. యువత పక్షాన జనసేన అధ్యక్షులుపవన్కళ్యాణ్ ఈ నెల 12వ తేదీన స్వామి వివేకానంద జయంతి సందర్భంగా ఆయన స్ఫూర్తితో పవన్కళ్యాణ్ శ్రీకాకుళం జిల్లా రణస్థలంలో యువశక్తి కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. సామాన్య యువతి యువకులు వేదిక నుంచి మాట్లాడేందుకు కూడా అవకాశం కల్పించారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాల్సిందిగా విజ్ఞప్తి చేశారు. జనసేనాని మాట్లాడుతూ ఒక తరాన్ని నిర్వీర్యం చేసి అవినీతి అక్రమార్జనతో అధికార మదమెక్కి విర్రవీగుతున్న వైఎస్సార్ సీపీ ప్రభుత్వంపై అందరం కలిసి నినదిద్దాం రణస్థలంలో రణభేరి మోగిద్దాం. ఆంధ్రప్రదేశ్ యువతకు భరోసా కల్పిద్దాం. రాబోయే ఎన్నికల్లో జనసేన పార్టీ విజయకేతనం ఎగురవేద్దాం అని అన్నారు.

## హాస్పిటల్కి వెళ్లి పెన్షన్ అందజేత



రేగిడి, జనవరి 6 ప్రభాతవార్త :
మండలంలోని అప్పాపురం పంచాయతీ గ్రామ వాలంటీర్ బాణాల కళ్యాణి పెన్షన్ దారి అప్పాపురం గ్రామానికి చెందిన భావిశెట్టి సరోజినికి హాస్పిటల్కు వెళ్లి పెన్షన్ అందజేశారు. బావిశెట్టి సరోజినికు అనారోగ్య రీత్యా అనకాపల్లి హోమీ బాబా క్యాన్సర్ ఆసుపత్రికు తీసుకు వెళ్లారు. విషయం తెలుసుకున్న గ్రామ వాలంటీర్ కళ్యాణి హాస్పిటల్కు వెళ్లి సరోజినికు పెన్షన్ అందజేశారు. అనకాపల్లి హాస్పిటల్కు వచ్చి వాలంటీర్ కళ్యాణి పెన్షన్ అందజేయడం పట్ల పెన్షన్ దారి సరోజిని అలాగే వారి కుటుంబీకులు వాలంటీర్ కళ్యాణికు కృతజ్ఞతలు తెలిపారు. హాస్పిటల్కు వెళ్లి పెన్షన్ అందజేసిన విషయం తెలుసుకున్న రేగిడి మండల వైస్ ఎంపిపి టంకాక అచ్చెన్నాయుడు, జగన్మోహనరావు, గ్రామ సర్పంచ్ మజ్జి శ్రీనివాస రావు, అలాగే స్థానిక మండల అధికారులు తదితరులు వాలంటీర్ కళ్యాణికి అభినందించారు.

# నాగచైతన్య 'కస్టడీ' చివరి షెడ్యూల్

అక్కినేని నాగచైతన్య, వెంకట్ ప్రభు క్రేజీ కాంబినేషన్‌లో రూపొందుతున్న ప్రతిష్టాత్మక తెలుగు, తమిళ ద్విభాషా చిత్రం 'కస్టడీ'.. షూటింగ్ జరుపుకుంటోంది. ఇప్పటికే సినిమా షూటింగ్ చివరి దశలో ఉంది.. కాగా యూనిట్ శుక్రవారం చివరి షెడ్యూల్ షూట్‌ను ప్రారంభించింది. దీంతో



మొత్తం ప్రొడక్షన్ ఫార్మాలిటీస్ పూర్తవుతాయి.. ప్రధాన నటీన టులందరూ పాల్గొంటున్న ప్రస్తుత షూటింగ్ షెడ్యూల్‌లో కొన్ని కీలక సన్నివేశాలను చిత్రీకరిస్తున్నారు. నాగచైతన్య ఫరోషియస్ అవతార్‌లో కన్పించిన కస్టరీ గ్లింప్స్ న్యూ ఇయర్ కానుకగా విడుదలైంది.. ఈ టీజర్‌లో టెక్నికల్ బ్రిలియన్స్ అందరినీ ఆశ్చర్యపరిచింది.. టీజర్‌లో నాగచైతన్య విలన్‌లపై పంచ్‌లు, కిక్‌లు ఇస్తూ యాక్షన్‌లోకి దిగటం ఆకట్టుకుంది.. ఈచిత్రంలో కృతిశెట్టి హీరోయిన్‌గా నటిస్తోంది.. అరవింద స్వామి విలన్‌పాత్రలో నటిస్తున్నారు. ప్రియమణి పవర్‌ఫుల్ పాత్రలో కన్పించనున్నారు. సంపత్ రాజ్, శరత్‌కుమార్, ప్రేమ్‌జీ, వెన్నెల కిశోర్,ప్రేమి విశ్వనాద్ తదితరలు నటిస్తున్నారు. నాగచైతన్య కెరీర్‌లో అత్యంత ఖరీదైన చిత్రాల్లో 'కస్టడీ' ఒకటి.. శ్రీనివాసా సిల్వర్‌స్క్రీన్ పతాకంపై శ్రీనివాస చిట్టూరి ఈచిత్రాన్ని ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్నారు. ఈచిత్రానికి సంబంధించిన తారాగణం , అద్భుతమైన సాంకేతిక బృందం ప్రస్తుతం చిత్రీకరణలో బిజీగా ఉంది.. ఈ చిత్రాన్ని పవన్ కుమార్ సమర్పిస్తున్నారు. అబ్బూరి రవి డైలాగులు అందిస్తున్నారు. ఈఏడాది మే 12న ఈచిత్రం ప్రపంచ వ్యాప్తంగా ప్రేక్షకుల ముందుకు రాబోతోంది.

# త్వరలో యంగ్‌హీరో పెళ్లికి రెడీ!



టాలీవుడ్ యంగ్, ఎనర్జిటిక్ హీరో శర్వానంద్ నటుడిగా విభిన్న సినిమాలతో ప్రేక్షకులకు చేరువైన సంగతి తెలిసిందే. ఇటీవల 'ఒకే ఒక జీవితం' మూవీతో ప్రేక్షకాభిమానుల ముందు కు వచ్చి పెద్ద సక్సెస్ అందుకున్నారు. తాజాగా 'ఆహా'లో బాలకృష్ణ హోస్ట్ చేస్తున్న అన్‌స్టాపబుల్ సీజన్2కి గెస్ట్‌గా విచ్చేసి అలరించారుకూడ.. కాగా ఈ యువ హీరో త్వరలో పెళ్లిచేసుకోవటానికి రెడీ అయినట్టు టాలీవుడ్ లో బజ్ విన్పిస్తోంది.. ఈనెల 26న ఆయన వివాహ నిశ్చితార్థం జరగనుందని తెలిసింది. రానున్న వేసవిలో ఆయన పెళ్లివైభవంగా జరగనుందని అంటున్నారు. ప్రస్తుతం ఈవిషయంలో టాలీవుడ్‌లోనూ, మీడియా మాధ్యమాల్లో విన్పిస్తోంది.. అయితే అధికారిక ప్రకటన రావల్సి ఉంది. అప్పటి వరకు వెయిట్ చేయాల్సిందే మరి.

# అజిత్ సినిమాలో విలన్‌గా..?!



కోలీవుడ్ స్టార్ హీరో అజిత్‌కుమార్ హీరోగా నటించిన తాజా చిత్రం 'తునీవు'. ఈ సంక్రాంతి కానుకగా రిలీజ్ కాబోతోంది. భారీ హైప్ మధ్య వస్తున్న ఈ సినిమా తర్వాత అజిత్ నెక్ట్స్ సినిమా దర్శకుడు విగ్నేష్‌తో స్టార్ట్‌చేయ నున్నారు.. మరి ఈచిత్రంపై కూడ సాలిడ్ హైప్ నెలకొంది.. ఈ చిత్రంపై తాజా ఇంట్రెస్టింగ్ టాక్ ఒకటివిన్పి స్తోంది. ఈచిత్రంలో ప్రముఖ వెర్సటైల్ నటుడు అరవింద్ స్వామి విలన్‌గా నటించనున్న ట్టుగా తెలుస్తోంది. దీనిపై అధికారిక క్లారిటీ రావాల్సి ఉంది.. అనిరుధ్ సంగీతం అందిస్తున్న ఈచిత్రాన్ని లైకా ప్రొడ క్షన్స్ నిర్మాణం వహి స్తోంది.. చిత్రీకరణ త్వరలో ప్రారంభం కానుంది.

# అందరితోనూ ఆత్మీయానురాగం..
## నేడు బిఏ రాజు 63వ జయంతి సందర్భంగా..



బిఎ రాజు.. సూపర్‌స్టార్ కృష్ణ వద్ద పబ్లిసిటీ వ్యవహారాలను చూసే పిఆర్వోగా సినీ కెరీర్‌ను ఆరంభించిన ఆయన ఆ తర్వాత కృష్ణగారిప్రోత్సాహంతో సినీపాత్రికేయుడిగా రాణించారు. దిన, సినీ వారపత్రికల్లో వివిధ హోదాల్లో పనిచేసి పిమ్మట ఆయన సతీమణి బి.జయ సహచర్యంతో 1994లో సినిమా వారపత్రికను స్థాపించారు. తెలుగు సినీవార పత్రికల్లో సంచలనం సృష్టించారాయన.. ఆయన మరణం వరకు ఒక్క సంచిక మిస్ కాకుండా 27 ఏళ్లపాటు పత్రికను దిగ్విజయంగా నిర్వహించారు. అంతేకాకుండా అగ్రదర్శకులకు, హీరోలకు, హీరోయిన్లకు గైడ్‌లైన్స్ ఇస్తూ వారి సినీ కెరీర్‌కు ఒకింత మార్గదర్శకుడిగా నిలిచారు. సుమారు 1500 చిత్రాలకు పైగా పబ్లిసిటీ ఇన్‌చార్జిగా పనిచేశారు.. ఇండస్ట్రీలో ప్రతి ఒక్కరితో ఆత్మీయ అనుబంధం ఏర్పరచుకున్న అజాత శత్రువు ఆయన.. తెలుగు సినీరంగం హైదరాబాద్‌కు బదిలీ కావటంతో 2001లో ఆయన సినిమా పత్రిక కార్యాలయాన్ని కూడ హైదరాబాద్‌కు షిఫ్ట్ చేశారు. అంతేకాకుండా ఆయన నిర్మాతగా ఆయన భార్య బి. జయ దర్శకురాలిగా ప్రేమలో పావని కల్యాణ్ అనే చిత్రంతో నిర్మాణరంగంలోకి అడుగుపెట్టారు. ప్రేమికులు, గుండమ్మగారి మనవడు, సవాల్, లవ్లీ, వైశాఖం వంటి విజయవంతమైన చిత్రాలను తెలుగు ప్రేక్షకులకు అందించారు. సూపర్‌స్టార్ కృష్ణ, యంగ్ సూపర్‌స్టార్ మహేష్‌బాబులతో మంచి అనుబంధం ఉండేది.. ఫిలిం క్రిటిక్స్ అసోసియేషన్ అధ్యక్షునిగా కూడ పనిచేశారు. సినీపాత్రికేయులకు ఏ కష్టం వచ్చినా నేనున్నానని ఆర్థిక, హార్థిక భరోసా ఇచ్చేవారు. 24 గంటలూ సినిమా గురించి ఆలోచించే బిఎ రాజు ఏ లోకాన ఉన్నా ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ఆయన 63వ జయంతి తరుణంలో ఆయన నివాళులర్పిస్తూ ఈ ప్రత్యేక వ్యాసమిది..

# రూ.100 కోట్ల క్లబ్‌లోకి ..



మాస్‌మహారాజా రవితేజ హీరోగా నటించిన తాజా భారీహిట్ చిత్రం 'ధమాకా'.. దర్శకుడు త్రినాధ రావు నక్కిన తెరకెక్కించారు. ఈచిత్రం లో యంగ్ హీరోయిన్ శ్రీలీల హీరోయిన్‌గా నటించింది. క్రిస్మస్ కానుకగా విడుదలైన ఈచిత్రం ఇపుడు సంక్రాంతి పండక్కి విజయవంతంగా దూసుకెళ్తోంది.. ఈ రెండు వారాలు కూడ పెద్దసినిమాలు లేకపోవటంతో ధమాకా చిత్రం మానియాకు ఎదురులేకుండా పోయింది.. దీంతో ఈచిత్రం కలెక్షన్లు కూడ రవితేజ కెరీర్‌లో రికార్డు మొత్తంలో నమోదు అవుతున్నాయి.. తాజాగా అయితే ఈచిత్రం రూ.100 కోట్ల క్లబ్‌లోకి చేరింది. దీంతో యూని ట్ ఆనందం వ్యక్తం చేస్తోంది. ఈ సక్సెస్‌తో రవితేజ తన బాక్సాఫీపు స్టామినా ఏంటోమళ్లీ నిరూపించుకున్న ట్టయింది.. పీపుల్స్ మీడియా ఫ్యాక్టరీ నిర్మాణం వహించారు. బీమ్స్ సిసిరోలియో సంగీతం అందించారు

# అలాంటి విస్ఫోటనే 'వీరసింహారెడ్డి'




గ్రహాలన్నీ ఆకాశంలో కలిసినపుడు ఓ విస్ఫోటన అంటామని అలాంటి విస్ఫోటనే ఈ 'వీరసింహారెడ్డి' చిత్రమని ఈనాటి నుంచే సంక్రాంతి పండుగ మొదలు అని 'వీరసింహారెడ్డి' ప్రీరిలీజ్ ఈవెంట్‌లో నటసింహ నందమూరి బాలకృష్ణ అన్నారు. ప్రముఖ నటుడు నందమూరి బాలకృష్ణ అన్నారు 'నటసింహ' బాలకృష్ణ హీరోగా గోపీచంద్ మలినేని దర్శకత్వంలో తెరకెక్కిన తాజా చిత్రం 'వీరసింహారెడ్డి'.. కన్నడ నటుడు దునియా విజయ్ విలన్‌పాత్రలో నటిస్తున్నారు. ఈచిత్రాన్ని మైత్రీ మూవీ మేకర్స్‌పై ప్రముఖ నిర్మాతలు నవీన్ యెర్నేని, వై.రవిశంకర్ ప్రతిష్టాత్మకంగా భారీగానిర్మిస్తున్నారు. ఈచిత్రంలో బాలయ్య సరసన శ్రుతిహాసన్ హీరోయిన్‌గా నటిస్తోంది.. జనవరి 12న ఈచిత్రం సంక్రాంతి కానుకగా ప్రపంచ వ్యాప్తంగా ప్రేక్షకులముందుకు రాబోతోంది. ఈ సందర్భంగా శుక్రవారం రాత్రి ఒంగోలులో ప్రీరిలీజ్ ఈవెంట్‌ను అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా బాలకృష్ణ

**ఈనాటి నుంచే సంక్రాంతి పండుగ మొదలు -ప్రీరిలీజ్ ఈవెంట్‌లో నందమూరి బాలకృష్ణ**

మాట్లాడుతూ, నాకు ధన్యమైన జన్మనిచ్చి నన్ను మీ అందరి గుండెల్లో ఆ మహానుభావుడి స్వరూపంగా నిలిపినందుకు , దైవాంశ సంభూతుడు, విశ్వానికే నటవిశ్వరూపం ఎలా ఉంటుందో చూపించిన మహానుభావుడు నా తండ్రి, నా గురువు, నా దైవం ఆ కారణజన్ముడైన ఎన్టీఆర్‌కు శతజయంతి అభినందనలు తెలియజేస్తున్నాను. దేశంలోనే కాదు ప్రపంచంలోనే ఎటుచూసినా, ఎటు వెతికినా అలాంటి నటధీరుడు, నటనలోప్రయోగాలు చేసిన నటనాచారుడు, ఇక్కడ ఎక్కడా లేడు అనేది నేనే కాదు ఏ నటుడైనా ఒప్పుకోక తప్పదు అన్నారు. ఆయన నటిస్తుంటే పౌరాణి కాలు ప్రాణం పోసుకున్నాయని, జానపదాలు జావళీలు పాడాయని, సాంఘికాలు సామజవరగమనాలు. .అయ్యాయని అన్నారు. కళామతల్లి కళకళలాడింది కనులపండువ చేసుకుందని గలగలా నవ్విందన్నారు. ఇవాళ ఈ చిత్రం ప్రీరిలీజ్‌కు, ఆంధ్ర, తెలంగాణలతోపాటు విదేశాల నుంచి విచ్చేసిన అభిమానులకు ,ప్రేక్షక దేవుళ్లకు, కళాభిమానులకు, కళాపోషకులకు నా హృదయ పూర్వక కళాభివందనాలు తెలియజేస్తున్నానని అన్నారు. మా కుటుంబ సభ్యుడు ఒంగోలియన్ బి.గోపాల్‌గారికి ధన్యవా దాలు అన్నారు. లక్షల కోట్లాది మంది అభిమానులను పొందటం ఎన్నో జన్మల బంధం అన్నారు. అభిమానం అనేది డబ్బుతో కొనేది కాదు, ప్రలోభాలకు లొంగేది కాదన్నారు. సింహం అడవిలో వేటాడుతుంది.. కానీ మానవారణ్యంలో కల్మషం, కుతంత్రాలను వేటాడే సింహరాజుని, సింహాన్ని నేనే అన్నారు. అభిమానులకు, ప్రేక్షకదేవుళ్ల అంతులేని అభిమానానికి అంతులేని అభిమానానికి మీకు అందరినీ అందని ఈ ప్రేమాభిమానాలకు నేను అపూర్వంగా అనురాగంగా పరిచే మనసు మీ బాలకృష్ణది అన్నారు. ఎన్నో రకాల సినిమాలు చేశానని, ఇంకా కాక తీరలా.కసి తీరలా అన్నారు. క్రమశిక్షణ, మనిషికి విలువ ఇవ్వటం నా తండ్రిగారు నేర్పారన్నారు. ప్రేక్షకులకు ఏదో ఒక కొత్తదనం ఇవ్వాలనే తపన ఉందన్నారు. అటువంటి ప్రయోగంలో భాగంగానే అన్‌స్టాపబుల్ చేయటం జరిగిందన్నారు. 'ఏ ఒక్కడూ కత్తిపడకూడదనే నేను కత్తిపట్టాను.. అనే డైలాగ్ ఈసినిమాలో ఉందన్నారు. థియేటర్లలో సౌండ్ బాక్సులు బద్ధలవుతాయని అన్నారు. శ్రుతిహాసన్ చాలా అందంగా కనులవిందుగా మంచి పెర్ఫార్మ్‌చేసిందన్నారు. మంచి సక్సెస్‌ఫుల్ నటి అన్నారు. హనీరోజ్‌కు తెలుగులో మొదటి సినిమా అని తన పాత్రలోపరకాయ ప్రవేశం చేసిందన్నారు. ప్రముఖ దర్శకుడు బి.గో పాల్ చేతులమీదుగా ట్రైలర్‌ను విడుదల చేశారు. అనంతరం బి.గోపాల్ మాట్లాడుతూ,ఒంగోలు అంటే నాకు ఎంతో ఇష్టం.. నేనిక్కడే చదివాను, ఈ వీధిలోనే తిరిగాను అన్నారు. మాది ఒంగోలు దగ్గర ఎం నిడమానూరు. దిగ్రేట్ ఎన్టీరామారావుగారి సినిమాలే చూసేవాళ్ల మని అన్నారు. నేల టిక్కెట్లు కొనుక్కుని 35పైసలు ఉండేదన్నారు .తాను ఎన్టీఆర్‌గారి వీరాభిమానిని అని చెప్పారు. ఎన్టీఆర్ సినిమా అడివిరాముడు సినిమాకు అసిస్టెంట్ డైరెక్టర్‌గా చేరానని గుర్తుచేసుకున్నారు. ఎన్టీఆర్ అంటే త్రిమూర్తులు అని తనకు బ్రహ్మ,విష్ణు, మహేశ్వ రుడు అన్నీ ఎన్టీఆరే అన్నారు. బాలయ్యబాబు ఒక అద్భుతమైన నటుడు అని సింహా, లెజండ్, అఖండ, నారీనారీ నడుమ మురారి, ముద్దుల మామయ్య, వంటి అద్భుతచిత్రాలు చేశారన్నారు. నాకు లారీడ్రైవర్, రౌడీఇన్‌స్పెక్టర్, సమరసింహారెడ్డి, నరసింహనాయుడు నాలుగుసినిమాలు చేసిపెట్టారన్నారు. అన్నీ సూపర్‌హిట్ సినిమాలనే అన్నారు. సంక్రాంతి పండక్కి వీరసింహారెడ్డి ఒక గొప్ప పండుగ అని అన్నారు. ప్రముఖ డైలాగ్ రైటర్ సాయిమాధవ్ బుర్రా మాట్లా డుతూ, ప్రపంచ వ్యాప్తంగా బాలయ్య అభిమానులు గర్వించేలా, కాలర్ పైకిలేపేలా అన్ని అంశాలు ఇందులో ఉంటాయన్నారు. బాలయ్య బాబు ఫ్యాన్స్ అందరూ పండుగ చేసుకునేలా ఉంటుం దన్నారు. ఇలాంటి సినిమాలో నేను ఒక భాగమని చెప్పుకోవటానికి గర్వపడుతున్నానని, గౌరవంగా ఫీలవుతున్నానని చెప్పారు. దర్శకుడు మలినేని గోపీచంద్ మాట్లాడుతూ, 1999 సంవత్సరం ఒంగోలులో సమరసింహారెడ్డి సినిమా చూడాలని బొద్దులూరివారిపాలెం నుంచి 20 మంది మిత్రులతో కలిసి ఆ సినిమా చూడటానికి వచ్చామని గుర్తుచేసుకున్నారు. నేను ఒక బాలయ్యబాబు ఫ్యాన్.. ఇవాళ బాలయ్యగారి సినిమాకు డైరెక్టు చేస్తున్నాడంటే ఈ జీవితానికి ఇంతకంటే ఏంకావాలి అన్నారు. జీవితంలో ఇలాంటి అవకాశం ఎవ్వరికీ రాదని ఒక అభిమాన హీరోను డైరెక్టు చేయటం మామూలు విషయం కాదన్నారు.నిర్మాతలు నవీన్ యెర్నేని మాట్లాడుతూ ఇండస్ట్రీకి వచ్చి 7,8 ఏళ్లు అవుతుందన్నారు. బాలయ్యగారు అవకాశం ఇచ్చిన బాలయ్యగారికి, దర్శకుడు గోపీగారికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని అన్నారు. 12న ఈచిత్రం పెద్ద బ్లాక్‌బస్టర్ అవ్వబోతోందన్నారు. నిర్మాత వై.రవిశంకర్ తదితరులు ప్రతిఒక్కరికీ ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో శ్రుతిహాసన్ , ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్ చందు, అనీల్ యెర్నేని, గాయకుడు నాగూర్‌బాబు, దునియా విజయ్, హనీరోజ్, నటుడు సప్తగిరి, రామ్‌లక్ష్మణ్, వెంకట్, సుధాకర్, అంబికా కృష్ణ, అజయ్‌ఘోష్, సప్తగిరి, దునియా విజయ్, చంద్రిక రవి, పీఆర్వోలు వంశీ, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# 'సినిమా హాలంటే నాకు దేవాలయం'
## న్యూయార్క్ క్రిటిక్స్ అవార్డుల సభలో రాజమౌళి ఇంట్రెస్టింగ్ కామెంట్స్!



దర్శకదిగ్గజం ఎస్ఎస్ రాజమౌళి రూపొందించిన ప్రతిష్టాత్మక భారీ పాన్‌ఇండియా మూవీ ఆర్‌ఆర్‌ఆర్ .. గత ఏడాది భారీ క్రేజ్‌తో రిలీజ్ అయిన ఈ మూవీ ప్రపంచ వ్యాప్తంగా కొన్ని వందల కోట్ల రూపాయల కలెక్షన్లను సొంతం చేసుకుంది. అంతేకాదు వివిధ దేశాల, భాషల ఆడియెన్స్ అభినందనలు అందుకున్న సంగతి తెలిసిందే. కాగా తాజాగా ఈ చిత్రానికి ప్రపంచ ప్రఖ్యాత న్యూయార్క్ క్రిటిక్ సర్కిల్స్ అవార్డుల్లో భాగంగా బెస్ట్ డైరెక్టర్ అవార్డును రాజమౌళి సొంతం చేసుకున్నారు. ఈసందర్భంగా ఆయన తన సతీమణి రమా రాజమౌళితో కలిసి న్యూయార్క్ వెళ్లిన ఆయన అవార్డును స్వీకరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడారు. తనకు సినిమా హాల్ అంటే దేవాలయం వంటిదని అన్నారు. చిన్నతనం నుంచి అనేక సినిమాలు చూస్తే పెరిగిన తనకు దర్శకుడిగా మారిన తర్వాత సినిమా తీస్తే తప్పకుండా ఆడియెన్స్ అందరూ గొప్పగా ఆదరించేలా తీయాలనే ఆలోచన ఉండేదని అన్నారు. కేవలం ఒక్కడ మాత్రమే కాకుండా ఈస్ట్‌లో కూడ ఆర్‌ఆర్‌ఆర్ మూవీకి ఇంత గొప్పగా ఆదరణ దక్కటం, ఎంతో సంతోషాన్ని ఇవ్వటంతోపాటు తదుపరి తానుచేయబోయే సినిమాపై మరింతగా బాధ్యతను పెంచిందన్నారు. ఈసందర్భంగా యూనిట్‌లోని ప్రతిఒక్కరికీ ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలుపుతున్నానని అన్నారు. నా హీరోలైన ఎన్టీఆర్, రామ్‌చరణ్‌లకు ప్రత్యేక కృతజ్ఞతలు అంటూ వ్యాఖ్యానించారాయన.




స్టార్ దర్శకుడు కొరటాల శివ, యంగ్‌టైగర్ ఎన్టీఆర్ సినిమాపై ఇటీవల అధికారిక ప్రకటన వచ్చిన సంగతి విదితమే.. అంతేకాదు ఈచిత్రం వచ్చేఏడాదిలో ప్రేక్షకుల ముందుకు తీసుకొచ్చేందుకు రిలీజ్ డేట్‌ను కూడ ముందుగానే ప్రకటించిన నేపథ్యంలో అభిమానులు ఒకింత రిలాక్స్ అయ్యారు. త్వరలో షూటింగ్ ప్రారంభంకానుంది. కాగా హీరోయిన్ విషయంలో స్పష్టత ఇచ్చేందుకు మేకర్స్ సిద్ధమయ్యారని తెలిసింది.. విశ్వసనీయ సమాచారం మేరకు ఎన్టీఆర్ తన కెరీర్‌లో నటించబోతున్న 30వ సినిమాలో ఇప్పటికే హీరోయిన్‌గా జాన్వీకపూర్‌ను ఎంపిక చేశారని, కొద్దిరోజులుగా టాక్ విన్పిస్తోంది.. పారితోషికం, ఇతర విషయాలపై చర్చలు కూడ జరిగినట్టు సమాచారం.. ఇవన్నీ ఒకే కావటంతో జాన్వీకపూర్‌హీరోయిన్‌గా నటిస్తుందంటూ యూనిట్ సభ్యులు అధికారికంగా ప్రకటించాల్సి ఉంది.

# వెబ్ సిరీస్ రిలీజ్ డేట్ ఫిక్స్!



టాలీవుడ్‌లో టాప్ దర్శకుల్లో ఒకరైన హరీష్‌శంకర్ తాజాగా ఓ సినిమాతోపాటు కొన్నాళ్ల క్రితం ఎటిఎం అనే వెబ్‌సిరీస్‌ను ప్రకటించిన సంగతి తెలిసందే.. ప్రముఖ స్ట్రీమింగ్ గ్యాప్ జీ తో కొలాబరేట్ అయి స్టార్ట్ చేసిన ఈ వెబ్‌సిరీస్ ఇపుడు రిలీజ్‌కు వచ్చేసింది.. ఈ సిరీస్‌ను జీ5 సొంతం చేసుకుంది.. ఇపుడు మేకర్స్ రిలీజ్‌డేట్‌ను ప్రకటించారు. తెలుగు, తమిళ భాషల్లో ఈనెల 20 నుంచి అందుబాటులోకి రానుందని కన్ఫర్మ్ చేశారు. బిగ్‌బాస్ ఫేం సన్నీతోపాటు ఇతర స్టార్ నటులు సుబ్బరాజు తదితరులు నటించారు. ఈ వెబ్ సిరీస్‌కు ప్రశాంత్ ఆర్ విహారి సంగీ తం అందిస్తున్నారు. హర్షిత్, హర్షిత నిర్మాణం వహిస్తు న్నారు. ప్రముఖ నిర్మాత దిల్‌రాజు ఈ

# ఓటిటిలోకి వచ్చేసింది.



ప్రామిసింగ్ హీరో అడివి శేష్ హీరోగా మీనాక్షి చౌదరి హీరోయిన్‌గా దర్శకుడు శైలేష్ కొలను తెరకెక్కించిన చిత్రం 'హిట్-2'. దర్శకుడు శైలేష్ నుంచి వస్తున్న తన హిట్ ఫ్రాంచైజీలో రెండో సినిమా ఇది. కాగా ఈచిత్రం మొదటి సినిమా కంటే ఎక్కువ హిట్ అయ్యింది. థియేటర్లలో మంచి వసూళ్లు రాబట్టింది.. ఇపుడు ఓటిటిలో రిలీజ్ అయ్యింది.. ఈసినిమా తాజాగా స్ట్రీమింగ్ హక్కులను ప్రైమ్ వీడియో సొంతం చేసుకుంది.. శుక్రవారం రనుంచి ఈచిత్రం తెలుగు స్ట్రీమింగ్‌కు వచ్చేసింది. ఈచిత్రానికి నాచురల్‌స్టార్ నాని నిర్మాణం వహించారు. అంతేకాదు ఈచిత్రంలోఆయన సర్కార్ అనే పవర్‌ఫుల్ క్యామియో పాత్రలో కన్పించారు.

# స్టార్ భామ ఈజ్ బ్యాక్



సౌత్‌స్టార్ భామ సమంత రూత్ ప్రభు.. చాలా కాలంగా మయో సైటిస్‌తో బాధపడి ఎట్టకేలకు కెమెరా ముందుకు వచ్చారు.. కొంతకాలంగా ఆమె పూర్తిగా ఇల్లు, లేదా హాస్పిటల్‌కు మాత్రమే పరిమితమైన విషయం తెలిసిందే. ఇపుడు మళ్లీ కెమెరా ముందకు వచ్చారు. తాజాగా ముంబై ఎయిర్‌పోర్ట్‌లో సందడిచేశారామె.. దీనికి సంబంధించి వీడియో సోషల్‌మీడియాలో వైరల్ అవుతోంది. ఆమె త్వరలో షూటింగ్‌లకు హాజరు కాబోతున్నారనే వార్తలు వస్తు న్నాయి.. ఇంతలోనే ఆమె ముంబై ఎయిర్‌పోర్ట్‌లో ప్రత్యక్షమవ్వటంతో ఆమె సినిమా షూటింగ్‌లకు హాజరుకానున్నట్టు మీడియా సర్కిల్స్‌లో విన్పిస్తోంది.. అయితే ఎయిర్‌పోర్ట్‌లో ఆమె ఏమంతగా ఉత్సాహంగా కన్పించలేదని తెలిసింది. ఇదిలా ఉంటే మునుపటి కళ లేదని కొందరు నెటిజన్లు కామెంట్లు చేయగా, ఇనాళ్ల సినిమాలకు దూరంగా ఉన్న సమంత ఇప్పటికైనా కెమెరా ముందుకు రావటం సంతోషంగా ఉందని మరికొందరు కామెంట్లు చేస్తున్నారు. ఆమెలో మునుపటి ఉత్సాహాన్నిచూస్తారని పేర్కొంటున్నారు.

## రైతు భరోసా కేంద్రాలను సందర్శించిన ప్రకృతి వ్యవసాయ అడిషనల్ డిపిఎం

కొత్తూరు, జనవరి 6 ప్రభాతవార్త



మండలంలోని కర్లెమ్మ, కుంటిభద్ర రైతు భరోసా కేంద్రాలను ప్రకృతి వ్యవసాయ అడిషనల్ డిపిఎం ధనుం జయ రావు శుక్రవారం సందర్శించినట్లు మాస్టర్ శిక్షకులు ఎస్. సూర్యనారాయణ తెలిపారు. ఈ సందర్శనలో భాగంగా ఆయన ప్రకృతి వ్యవసాయ విభాగంలో పని చేస్తున్న అదనపు ఐబి-ఐసి ఆర్పీల పనితీరును సమీక్షించినట్లు విలేకర్లకు తెలిపారు. అలాగే ఐబి ఐసీఆర్పిలు ఉన్న గ్రామాలను ఐబిఐసి ఆర్పీలు లేని గ్రామాల్లో ప్రకృతి వ్యవసాయ ప్రగతిపై సమీక్షించారన్నారు. కార్యక్రమంలో ప్రకృతి వ్యవసాయ విభాగం అడిషనల్ డిపిఎం ధనుంజయరావు ఎస్‌డిఎ బాబాజీ మాస్టర్ శిక్షకులు ఎస్.సూర్యనారాయణ, గ్రామ వ్యవసాయ సహాయకులు, ఐసీఆర్‌పిలతో పాటు పలువురు రైతులు పాల్గొన్నారు.

## సంక్షేమ పథకాలుపై మాట నిలబెట్టుకున్న జగనన్న

సంతబొమ్మాళి, జనవరి 6 ప్రభాతవార్త



రాష్ట్రంలో పేద ప్రజలకు అందిస్తున్న సంక్షేమ పథకాలు అమలు చేయడంలో నాడు పాదయాత్రలో ప్రజలకు ఇచ్చిన మాట జగనన్న నిలబెట్టుకున్నారని జెడ్పీటిసి పాల వసంతరెడ్డి, ఎంపిపి మేరుగు రాజేశ్వరి అన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయం ఆవరణలో శుక్రవారం నూతనంగా మంజూరైన పింఛన్లును లబ్ధిదారులకు అందించారు. ఈసందర్భంగా జరిగిన సభలో వారు మాట్లాడుతూ అర్హులైన నిరుపేదలకు నేరుగా పథకాలు అందించిన ఘనత ముఖ్యమంత్రి జగనన్నకే దక్కిందన్నారు. లబ్ధిదారులు అర్హత ఉంటేచాలు వారి వద్దకే పథకాలు రావడం మునుపెన్నడు లేదని గుర్తు చేశారు. రాజకీయాలకు అతీతంగా సంక్షేమ పథకాలు ప్రతి ఒక్కరికి అందడం జగనన్న ప్రభుత్వం హయాంలో లబ్ధిదారులు కార్యాలయం చుట్టూ కాళ్లరిగేలా తిరిగినా దొరకని పథకాలు జన్మభూమి కమిటీ సిఫార్స్ చేసినవారికి లేదా పచ్చ చొక్కాలకే దొరికేవని ఇప్పుడు ఆ పరిస్థితి లేదని వివరించారు. సంతబొమ్మాళి మండలంలో నూతనంగా 355 పింఛన్లు మంజూరు కాగా లబ్ధిదారులు అందజేశారు. మండల పార్టీ కన్వీనర్ కోత సతీష్ మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రతికూల పరిస్థితులు ఉన్నప్పటికీ పేదలకు అందించే సంక్షేమ పథకాలు అమలులో సిఎం వెనుకడుగు వేయలేదని ఈ సందర్భంగా గుర్తు చేశారు. దీన్ని ప్రతి ఒక్కరూ గుర్తు పెట్టుకుని రానున్న 2024 ఎన్నికల్లో అఖండ విజయాన్ని అందించాలని లబ్ధిదారులకు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా లబ్ధిదారులు, నాయకులు, అధికారులు ముఖ్యమంత్రి జగనన్న చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ ప్రతినిధి మేరుగు అప్పారావు, పిఏసిఎస్ అధ్యక్షులు కెల్లి జగన్నాయకులు (గోవింద్), వైస్ ఎంపిపి నక్క చింతామణి భీమారావు, ఎంపిడిఓ ఉమాసుందరి, పలువురు ఎంపిటిసిలు, సర్పంచ్‌లు, పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ సిబ్బంది, కన్వీనర్లు, వాలంటీర్లు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

## ఉపాధి కూలీలకు ప్రధానమంత్రి సురక్ష బీమా యోజన

ఆమదాలవలస, జనవరి 6 ప్రభాతవార్త



జిల్లా వ్యాప్తంగా ఉన్న ఉపాధిహామీ పథకం కూలీలందరికీ ప్రధానమంత్రి సురక్ష బీమాయోజన పథకాన్ని వర్తింపజేయనున్నట్లు జిల్లా నీటియాజమాన్య సంస్థ పథక సంచాలకులు జీవి చిట్టిరాజు తెలిపారు. శుక్రవారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా వ్యాప్తంగా అన్ని మండలాల ఎంపీడీఓలు, ఎపీఓలు, ఎపిఎంలు, ఇతర ఉపాధిహామీ పథకం సిబ్బందితో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఆయా మండలాల్లోని వెలుగు ఎపి సమన్వయం చేసుకుని ఉపాధిహామీ పథకం సిబ్బంది, ఉపాధి హామీ కూలీలకు ఈ పథకంలో చేర్పించాలన్నారు. 18నుంచి 50 సంవత్సరాల మధ్య ఉన్న వారు ఈ పథకానికి అర్హులని, ప్రమాదవశాత్తు లబ్ధిదారులు మరణిస్తే రూ.2లక్షలు, అంగవైకల్యం సంభవిస్తే రూ.1లక్ష పరిహారంగా బీమా సంస్థ చెల్లిస్తుందని అన్నారు. ఇందుకు గాను ప్రతి కూలి ఏడాదికి రూ.20 చొప్పున ప్రీమియంగా చెల్లించాల్సి ఉంటుందన్నారు. గ్రామస్థాయిలో వెలుగు ప్లాస్టర్ ఫెసిలిటేటర్లు, ఫీల్డ్ అసిస్టెంట్లు సమన్వయంతో ఈ పథకంలో కూలీలను భాగస్వాములను చేయాలన్నారు. సీఈఓ ఆర్.వెంకటరామన్ మాట్లాడుతూ ఎంపీడీఓలు ప్రధానమంత్రి సురక్ష బీమా యోజన పథకం అమలుపై ఎప్పటికప్పుడు సిబ్బందితో సమీక్ష సమావేశాలను నిర్వహించాలని ఆదేశించారు. ప్రతి బుధవారం మండల పరిషత్ కార్యాలయాల్లో జరిగే ఫీల్డ్ అసిస్టెంట్ల సమావేశంలో వీటి ప్రగతిని అడిగి తెలుసుకోవాలన్నారు. ఈ సమావేశంలో ఫైనాన్స్ మేనేజర్ స్వరూపరాణి, ఎపిడిలు శైలజ, యుగంధర్, హరిత, ప్లాంటేషన్ మేనేజర్ శ్యామల, సూపర్‌వైజర్ జి.రామచంద్రరావు, ఇతర కార్యాలయ సిబ్బందితో పాటు అన్ని మండలాల ఉపాధి హామీ పథకం సిబ్బంది పాల్గొన్నారు.

## అంబేద్కర్ సాక్షిగా నకిలీ గిరిజనులను గుర్తించండి

కంచిలి, జనవరి 6 ప్రభాతవార్త



భారత రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ సాక్షిగా నకిలీ గిరిజనులను గుర్తించాలని ఆదివాసీ గిరిజన సభ్యులు పేర్కొన్నారు. శుక్రవారం ప్రభుత్వ కార్యాలయం ఆవరణలో గల అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం అందిస్తూ ఈ ప్రాంతంలో నివశిస్తున్న అసలైన గిరిజనులకు మోసం చేసేందుకు కొంత మంది రాజకీయ నాయకులు తమ రాజకీయం కోసం మోసం చేస్తున్నారని ఈ ప్రాంతంలో గల బెంతు ఒరియాలు నకిలీ గిరిజనులని చెప్పారు. కొద్దిరోజుల కిందట ఏకసభ్య కమిషన్ చైర్మన్ ఆనంద్‌కుమార్ శామ్యూల్ కంచిలి, సోంపేటతో పాటు ఇచ్ఛాపురం, కవిటి మండలాల్లో పర్యటించారని నకిలీ గిరిజనులు కమిషన్‌కు తప్పుడు స్థితిగతులు తెలియజేశారని పూర్తిస్థాయిలో సమగ్ర దర్యాప్తు చేస్తే నకిలీ గిరిజనుల చేష్టలు బయటపడతాయని అన్నారు. గతంలో ఈ ప్రాంతానికి వచ్చిన కమిషన్‌లు సర్వే చేసిన రిపోర్టులు పరిగణనలోకి తీసుకోవాలని కోరారు. కొంత మంది రాజకీయనేతలు ఇటువంటి తప్పుడు పనులు చేయడం సరికాదని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా జెఐసి అధ్యక్షులు ఎస్.రాంబాబు, జిల్లా ప్రధాన కార్యదర్శి అప్పన్న, ఎఐఇఐఫ్ ఉపాధ్యక్షులు సవర జగన్నాయకులు, ఎస్.విజయ్, కురేంద్ర సబర, చిరంజీవి, మదన్ మోహన్ పాల్గొన్నారు.

## జైభీం మండల శాఖ ఏర్పాటు

కంచిలి, జనవరి 6 ప్రభాతవార్త



కంచిలి మండలంలో శనివారం జైభీంసేన మండల శాఖ ఏర్పాటు జరిగింది. శ్రీకాకుళం జైభీం అధ్యక్షులు నగిరి మోహనరావు ఆధ్వర్యంలో నూతన కమిటీ ఎంపిక జరిగింది. అధ్యక్షులు ఇప్పిలి ధర్మారావు, ప్రధాన కార్యదర్శి దూసి నారాయణమూర్తి, కోశాధికారిగా జర్జాన భగవతిరావు, మహిళా సభ్యులుగా నగిరి సుజాతలను ఎంపిక చేశారు. ఈ ఎన్నికల పరిశీలకులుగా గొలియా ప్రకాశరావు వ్యవహరించారు.

## ఇచ్చిన మాట ప్రకారం పెంచిన పెన్షన్

ఆమదాలవలస, జనవరి 6 ప్రభాతవార్త



ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ప్రతిపక్ష నాయకుడిగా ఉన్నప్పుడు 3648 కిలోమీటర్లు తన సుదీర్ఘ పాదయాత్రలో అవ్వాతాతల కష్టాలను దగ్గరగా చూసి చలించి ఈ పెన్షన్ పెంపు నిర్ణయాన్ని ఆనాడే తీసుకున్నారని ఆంధ్రప్రదేశ్ శాసనసభాపతి తమ్మినేని సీతారాం పేర్కొన్నారు. వైఎస్సార్ పింఛను కానుక వారోత్సవాల్లో భాగంగా సరుబుజ్జిలి మండలానికి సంబంధించిన 134 మంది నూతన లబ్ధిదారులకు పెన్షన్ మంజూరు అయ్యింది. మండల కేంద్రంలో స్పీకర్ తమ్మినేని ముఖ్యఅతిథిగా పాల్గొని వైఎస్సార్ క్యాడర్ వాలంటీర్లతో కలిసి పెన్షన్లు పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్పీకర్ తమ్మినేని మాట్లాడుతూ దశలవారీగా 3వేలు వరకు పెన్షన్ పెంచుకుంటూ పోతానని ఎన్నికల మేనిఫెస్టోలో పొందుపరిచారని ఇచ్చిన మాట ప్రకారం 2వేల నుంచి 2750 వరకు ఈనాడు పెంచారన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి కెవిజె సత్యనారాయణ, జెడ్పీటిసి సురవరపు నాగేశ్వరరావు, మండల పార్టీ అధ్యక్షులు చిదర మల్లేశ్వరరావు, మార్కెట్ కమిటీ చైర్పర్సన్ చిదర కృష్ణవేణి, వైస్ ఎంపీపీలు శివానంద బాబా, లావేటి అనిరుద్‌కుమార్, పిఏసిఎస్ అధ్యక్షులు కోటిలాల చంద్రశేఖర్, ఎస్సీ సెల్ అధ్యక్షులు ఎల్ల ఈశ్వరరావు, మండల మహిళా అధ్యక్షురాలు బొడ్డేపల్లి రామలక్ష్మమ్మ మరియు వైఎస్సార్ పార్టీ సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, నాయకులు, కార్యకర్తలు, అధికారులు పాల్గొన్నారు.

## వైఎస్సార్ బీమా పరిహారం చెక్కులు పంపిణీ

కోటబొమ్మాళి, జనవరి 6 ప్రభాతవార్త



వైఎస్సార్ సీపీ ప్రభుత్వంలో మృతి చెందిన వారి కుటుంబాలకు ఆర్థిక సహాయం చేయడం జరుగుతుందని జెడ్పీటిసి సభ్యుడు దుబ్బ వెంకటరావు అన్నారు. మండలం కొత్తపల్లి గ్రామానికి చెందిన దేశల్లి చిన్నారావు, సత్తు రవి ఇటీవల మృతి చెందిన నేపథ్యంలో వారి కుటుంబాలకు మంజూరైన వైఎస్సార్ బీమా పరిహారం లక్ష రూపాయల చెక్కులను శుక్రవారం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ప్రతినిధి బొమ్మాళి వెంకటరావు, కార్యదర్శి కృష్ణారావు, వార్డు సభ్యులు, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మంత్రితో లక్ష్మణ్‌కి ఘన సన్మానం

మందస, జనవరి 6 ప్రభాతవార్త



ఉద్దానం ప్రాంతం మందస మండలం బేతాళపురం గ్రామంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రైతాంగాన్ని వెన్నెముకగా ఉన్న దివంగత మహానేత మాజీ సిఎం, స్వర్గీయ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి ఉద్దానం ప్రాంతంలో అణగారిన వర్గాలకు రాజకీయ చైతన్యాన్ని తీసుకొచ్చిన ఉద్దానం ముద్దుబిడ్డ పలాస నియోజకవర్గ మాజీ శాసనసభ్యుడు స్వర్గీయ జుత్తు జగన్నాయకులు విగ్రహాన్ని బేతాళపురం గ్రామ వైఎస్సార్‌సీపీ అభిమానులు ఆర్థిక సహాయంతో రాష్ట్ర మంత్రి డాక్టర్ అప్పలరాజు నేతృత్వంలో ప్రతిష్ఠించడం జరిగింది. ఇదే సమయంలో ఉద్దానం ప్రాంత రైతుల సమస్యలను దృష్టిలో పెట్టుకుని రాష్ట్రంలో ఉన్న డాక్టర్ వైఎస్సార్ ఉద్యానవన విశ్వవిద్యాలయం బోర్డ్ మెంబర్‌గా నియమించిన బత్తిని లక్ష్మణ్‌ను బేతాళపురం గ్రామ ప్రజల సమక్షంలో ఉద్దానం ప్రాంత ఆత్మీయ సత్కార కార్యక్రమం నిర్వహించి మంత్రి అప్పలరాజు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మంత్రి డాక్టర్ అప్పలరాజు, ఎంపిపి దానయ్య, మండల పార్టీ అధ్యక్షుడు అగ్గున సూర్యారావు, పిఏసిఎస్ చైర్మన్ సార్ల డిల్లీశ్వరరావు, జెడ్పీటీసి సవర సంధ్యమ్మ, జిల్లా ఉద్దానం అభివృద్ధి వేదిక మరియు గ్రామ పెద్దలు భారీ ఎత్తున పాల్గొన్నారు.

## నూతన వైఎస్సార్ పింఛను కానుక పంపిణీ

మెళియాపుట్టి, జనవరి 6 ప్రభాతవార్త



అవ్వాతాతలకు, అక్కచెల్లెమ్మలకు నూతన పింఛన్లు పంపిణీ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా స్థానిక శాసనసభ్యులు రెడ్డిశాంతి పాల్గొని ప్రసంగించారు. మెళియాపుట్టి మండల కేంద్రంలోని మండల తహశీల్దార్ కార్యాలయ ప్రాంగణంలో పాతపట్నం నియోజకవర్గ శాసనసభ్యురాలు రెడ్డి శాంతి మెళియాపుట్టి మండల పరిధిలో నూతనంగా మంజూరైన పింఛన్లను పింఛనుదారులకు పంపిణీ చేశారు. మెళియాపుట్టి మండలానికి కొత్తగా 306 సామాజిక పింఛన్లు వచ్చాయని తెలిపారు. ఇందులో డప్పు కళాకారులకు 6 పింఛన్లు, అంధులకు 33 పింఛన్లు, ఫిషర్‌మెన్‌లకు 5 పింఛన్లు, వృద్ధాప్య పెన్షన్ 134, ఒంటరి మహిళలు 1, వితంతు పింఛన్లు 121, చేతివృత్తి కళాకారులు 6 పెన్షన్లు మంజూరయ్యాయి. ఈ కార్యక్రమంలో ఎంపిపి రాణా ఈశ్వరమ్మ ఉదయ్‌కుమార్, జెడ్పీటిసి గూడ ఎండయ్య, ఎంపిడిఓ చంద్రకుమారి, తహశీల్దార్ సరోజిని, వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షులు పల్లి యోగి, వైస్ ఎంపిపి ఆదినాయుడు, మండలస్థాయి అధికారులు, పలువురు సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, నాయకులు పాల్గొన్నారు.

## హౌసింగ్ పనితీరు మార్చుకోవాలి

బూర్జ, జనవరి 6 ప్రభాతవార్త



గృహనిర్మాణ శాఖ అధికారులు సిబ్బంది పనితీరు మార్చుకోవాలని స్పీకర్ తమ్మినేని సీతారాం అన్నారు. శుక్రవారం సాయంత్రం బూర్జలో ఆయన గడపగడపకు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికి వెళ్లి ప్రజలకు కలిసి వారితో మమేకమయ్యారు. ముందుగా వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. జగనన్న పథకాలు అందుతున్నాయా లేదా అని లబ్ధిదారులను ప్రశ్నించారు. గృహనిర్మాణశాఖ అధికారులు లబ్ధిదారులను కలిసి నిర్మాణాలు వేగవంతం చేయాలన్నారు. అలాగే బిల్లులు త్వరితగతిన చెల్లించాలని నియోజకవర్గంలో కోఆర్డినేటర్ కోటి, ఎఇ జి.వి.రమణకు ఆదేశించారు.

**బీసీ కాలనీలో సమస్యల వెల్లువ:** ఈ కాలనీలో అనేక సమస్యలతో సతమతమవుతున్నామని వాటిని పరిష్కరించాలని బిసి కాలనీ వాసులు స్పీకర్ వద్ద మొర పెట్టుకున్నారు. ముఖ్యంగా రోడ్లు, కాలువలు లేక ఇబ్బంది పడుతున్నామని, బోర్లు అదనంగా వేయాలని దుర్గమ్మ, చంద్రావతి ఆయనకు విన్నవించారు. బిసి కాలనీ నుంచి టీటీడీ కళ్యాణ మండపం వరకు రోడ్డు వేయాలని నరసింహారావు కోరారు. స్పీకర్ స్పందించి సకాలంలో మీ సమస్యలన్నీ పరిష్కరిస్తానని వారికి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటిసి బెజ్జిపురం రామారావు, ఔట్‌సోర్సింగ్ రాష్ట్ర డైరెక్టర్ ఖండాపు గోవిందరావు, మామిడివలస ఎంపిటిసి మాజీ ఎఎంసి చైర్మన్ గుమ్మడి రాంబాబు, డిసిఎంఎస్ డైరెక్టర్ జల్లు బలరాంనాయుడు, సర్పంచ్ అనూరాధ, వైఎస్సార్‌సీపీ నాయకులు తొత్తడి సురేష్, పనుకు గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

## లేఅవుట్ చూపించి కోర్టులో ఉందంటే ఎలా?

### మండల సమావేశంలో రెవెన్యూ సిబ్బందిని నిలదీసిన సభ్యులు

సంతబొమ్మాళి, జనవరి 6 ప్రభాతవార్త



జగనన్న కాలనీ ఇల్లు కోసం లబ్ధిదారులకు అప్పుడు స్థలాలు ఇచ్చేందుకు లేఅవుట్‌లు చూపించి ఇప్పుడు ఆ స్థలం కోర్టులో ఉందంటే ఎలా అంటూ పలువురు సభ్యులు రెవెన్యూ సిబ్బందిని నిలదీశారు. సంతబొమ్మాళి మండల పరిషత్ సర్వసభ్య సమావేశం ఎంపిపి మేరుగు రాజేశ్వరి అధ్యక్షతన శుక్రవారం జరిగింది. ఉదయం 10 గంటలకు జరగాల్సిన ఈ సమావేశం కోరం సభ్యులు రాక ఆలస్యంగా ప్రారంభమైంది. గృహనిర్మాణ శాఖపై చర్చ నిర్వహిస్తుండగా దండుగోపాలపురం, ఉమిలాడ, ఉద్దండపాలెం గ్రామాల్లో ఇళ్ల నిర్మాణాలు ఎందుకు జరగడం లేదని ఎంపిపి ప్రతినిధి మేరుగు అప్పారావు, సొసైటీ డైరెక్టర్ మార్పు నాగభూషణం అధికారులను ప్రశ్నించారు. కోర్టుకు వెళ్లిన వారికి నోటీసులు ఇమ్మని టెక్కలి ఆర్‌డిఓ చెప్పినప్పటికి ఇంత వరకు నోటీసు ఎందుకు ఇవ్వలేదన్నారు. కోర్టు కేసులంటూ కుంటి సాకులతో 2013 నుంచి ఇప్పటి వరకు ఈ పదేళ్లలో ఇల్లు నిర్మించుకో లేకపోతే ప్రజాప్రతినిధులుగా గ్రామాల్లో తిరగలేమని ఆవేదన వ్యక్తం చేశారు. డీజీపురం స్థలానికి సంబంధించి కోర్టు ప్రభుత్వానికి అనుకూలంగా తీర్పు ఇచ్చిన తహశీల్దార్ ఆరు నెలలైనా ఎందుకు చర్యలు చేపట్టలేదనిఅన్నారు. అలాగే ఉపాధిహామీపై జరిగిన చర్చలో పని చేసిన వేతనదారులకు వేతనాలు పడకపోవడం ఏమిటని ప్రశ్నించారు. అలాగే వంశధార కాలువపనులు ఈ సీజన్‌లో ప్రారంభిస్తే పంట కాలానికి నీరు అందించవచ్చని అన్నారు. ఎంపిటిసి సూరాడ రాజారావు మాట్లాడుతూ ప్రభుత్వం అన్ని అవసరాలు తీరుస్తున్న అధికారులు తీరు సరిగ్గా లేదని, ఇలా అయితే ప్రజల్లో ప్రజాప్రతినిధులుగా ఎలా తిరుగుతాం అని ప్రశ్నించారు. ఈ సమావేశంలో జెడ్పీటిసి పాల వసంతరెడ్డి,పిఏసిఎస్ అధ్యక్షులు కెల్లి గోవిందరావు, ఎంపిపి ప్రతినిధి అప్పారావు, వైస్ ఎంపిపి నక్క భీమారావు, ఎంపిడిఓ ఉమాసుందరి తదితరులు పాల్గొన్నారు.

## పాతపట్నం సబ్‌జైలును సందర్శించిన జైలుశాఖ రీజియన్ డిఐజి

పాతపట్నం, జనవరి 6 ప్రభాతవార్త



పాతపట్నం సబ్‌జైలును శుక్రవారం జైలుశాఖ రీజియన్ డిఐజి ఎం.రవికిరణ్ సందర్శించారు. ముందుగా పాతపట్నం శ్రీనీలమణి దుర్గ అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం సబ్‌జైలును సందర్శించారు. దస్త్రాలను, ఖైదీల గదులను పరిశీలించారు. సిబ్బందికి పలు సూచనలు చేశారు. డిఐజితో పాటు జిల్లా సబ్‌జైలు అధికారి మోహనరావు, పాతపట్నం సిఐ వినోద్‌బాబు, ఎస్సై కామేశ్వరరావు, జైలు సిబ్బంది ఉన్నారు.

## సాదాసీదాగా పంచాయతీ సర్వసభ్య సమావేశం

పాతపట్నం, జనవరి 6 ప్రభాతవార్త



పాతపట్నం గ్రామపంచాయతీలో శుక్రవారం పంచాయతీ సర్వసభ్య సమావేశం నిర్వహించారు. సమావేశం సాదాసీదాగా జరిగింది. గత సమావేశంలో ప్రతిపాదించిన పనులు నేటి వరకు కార్యరూపం దాల్చలేదని, కొత్త పనులు గూర్చి ప్రతిపాదనలు ఎందుకు చేయలేదని సభ్యులు సర్పంచ్ సిర్ల వేణికుమారికి ఈవోను నిలదీశారు. అదే విధంగా గతంలోచేసిన ఖర్చుల వివరాలు తెలపాలని సభ్యులు అడుగగా ఈఓ కలుగ జేసుకుని తర్వాత ఇస్తామని చెప్పారు. కార్యక్రమంలో వైస్‌ఎంపిపి సవిరిగాన ప్రదీప్, ఎంపిటిసిలు కొండాల ఎరకయ్య, పోలాకి రేణుకతో పాటు వార్డు మెంబర్లు తదితరులు పాల్గొన్నారు.

## వ్యవసాయ రంగంలో మరింత అధునాతన సాంకేతిక పరిజ్ఞానం

పలాస, జనవరి 6 ప్రభాతవార్త



వ్యవసాయ రంగంలో మరింత అధునాతన సాంకేతిక పరిజ్ఞానం అందించాలనే లక్ష్యంతో సెంచూరియన్ యూనివర్శిటీ యాజమాన్యం ఆధ్వర్యంలో అశోక్ లాయిలాండ్ సహకారంతో ఏర్పాటు చేసిన నాలెడ్జ్ వాహనాన్ని పలాస ప్రగతిభవన్ ప్రాంగణంలో రాష్ట్ర పశుసంవర్ధక పాడిపరిశ్రమ మరియు మత్స్యశాఖ మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు ప్రారంభించారు. ఈ సందర్భంగా యూనివర్శిటీ విద్యార్థులు తయారు చేసిన పురుగు మందులు జల్లే డ్రోన్‌ను కూడా పరిశీలించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మంత్రి డాక్టర్ సీదిరితో పాటు యూనివర్శిటీ ప్రిన్సిపాల్ ఫాల్గుణరావు, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు బడగల బల్లయ్య, శిష్టు గోపి, బాడ జగన్నాయకులు, గొండి మోహన్, ప్రేమ్‌కుమార్ మరియు యూనివర్శిటీ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## విప్లవ సేనాని వీరగున్నమ్మ చిత్రం రిలీజ్ వేడుకలు

పలాస, జనవరి 6 ప్రభాతవార్త



విప్లవ సేనాని వీరగున్నమ్మ చిత్రం రిలీజ్ వేడుకల్లో పార్టీ నాయకులతో కలిసి రాష్ట్ర పశుసంవర్ధక పాడిపరిశ్రమ మరియు మత్స్యశాఖ మంత్రి డాక్టర్ సిదిరి అప్పలరాజు పాల్గొన్నారు. పలాసలో ఎస్‌విమ్యాక్స్ థియేటర్ వద్ద చిత్ర యూనిట్‌తో కలిసి కేక్ కట్ చేసి అనంతరం బాక్స్ఆఫీస్ వద్ద టిక్కెట్ కొనుగోలు చేసి సినిమా చూసిన మంత్రి డాక్టర్ సీదిరి. ఈ సందర్భంగా చిత్ర యూనిట్‌కి శుభాకాంక్షలు మంత్రి తెలిపారు.

## దారుణమైన భోజనం అని ఫిర్యాదు

మందస, జనవరి 6 ప్రభాతవార్త

మండలంలో అంతసా పట్టణంలో ట్రైబల్ వెల్ఫేర్ ఆశ్రమ పాఠశాలలో సుమారు 97 మంది విద్యార్థులు భోజనం బాగోలేదని, సరిపడని భోజనం ఇవ్వడం లేదని మండల విద్యాశాఖ అధికారి మత్రిపాటి లక్ష్మణరావుకు ఫిర్యాదు చేశారు. తనిఖీ నిమిత్తం వెళ్లిన ఎంఇఒ ప్రధానోపాధ్యాయులు రామారావుకి మరియు వార్డెన్ కూర్మారావుకి హెచ్చరించారు. వార్డెన్ ఎవరు మాట వినడం లేదని ప్రధానోపాధ్యాయులు తెలిపారు. విద్యాశాఖాధికారి వంటగదిని పరిశీలించి సరుకుల నాణ్యతను కూడా పరిశీలించారు. ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేశారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులతో పాటు వార్డెన్ మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## కోర్టు ఆవరణలో ప్రత్యేక సమావేశం

కోటబొమ్మాళి, జనవరి 6 ప్రభాతవార్త

స్థానిక కోర్టు ఆవరణలో న్యాయవాదులు, పోలీస్ అధికారులు మరియు బ్యాంకు అధికారులతో నరసన్నపేట జూనియర్ సివిల్ జడ్జి మరియు అధ్యక్షులు మండల న్యాయసేవా సంఘం కోటబొమ్మాళి సి.హరిప్రియ శుక్రవారం ప్రత్యేక సమావేశం నిర్వహించారు. రాష్ట్ర న్యాయసేవాధికార సంస్థ మరియు జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఆదేశాలపై 11-2-23న జరగబోయే జాతీయ లోక్‌అదాలత్‌లో ఎక్కువ సంఖ్యలో సివిల్ మరియు క్రిమినల్ కేసులు రాజీ చేసే విధంగా ప్రతి ఒక్కరు చర్యలు చేపట్టాలని ఆమె కోరారు. జాతీయ లోక్ అదాలత్‌లో అన్ని సివిల్‌కేసులు రాజీ చేసుకోవచ్చని అదే విధంగా చెక్‌బౌన్స్ కేసులు, భార్యాభర్తల తగాదాలు, రాజీ పడదగ్గ క్రిమినల్ కేసులు పరిష్కరిస్తామని ఆమె తెలిపారు. ముందుగా 17-1-23, 18-1-23, 21-1-23 తేదీల్లో ప్రీలోక్‌అదాలత్ నిర్వహిస్తామన్నారు. అప్పుడు కక్షిదారులు, న్యాయవాదులు, పోలీసులు కూడా పాల్గొని ముందస్తుగా కూడా కేసులు రాజీ చేసుకోవచ్చని ఆమె తెలిపారు. ఈ సమావేశంలో స్పెషల్ 2వ తరగతి మెజిస్ట్రేట్ సీపాన భాస్కరరావు, న్యాయవాదుల సంఘం అధ్యక్షుడు బి.నర్సింహమూర్తి, కార్యదర్శి వెలమల అప్పలనాయుడు, ఎజిపి ఎస్.తిరుపతి, ఎపిపి డి.హరిప్రియ, సీనియర్ న్యాయవాదులు, పోలీస్ అధికారులు, బ్యాంక్ అధికారులు పాల్గొన్నవారిలో ఉన్నారు.

శ్రీకాకుళం వార్త 25 Glorious years



## కఠిక నిరుపేదలు...న్యాయం చేయండి

### -బెంతులను ఎస్‌టిలుగా పరిగణించండి-వన్‌మేన్ కమీషన్‌ను అభ్యర్థించిన సాయిరాజు





కవిటి, జనవరి 6 ప్రభాతవార్త:

కఠిక నిరుపేదలు...నాడు ఎస్‌టిలుగా గుర్తించబడి నేడు ధృవపత్రాలు పొందక ఆర్థిక, సామాజిక, విద్యా పరంగా దుర్భర జీవితాన్ని అనుభవిస్తున్న కవిటి, కంచిలి, సోంపేట, ఇచ్ఛాపురం మండలాల్లో నివసిస్తున్న బెంతు ఒరియాలను ఎప్పటిలాగే ఎస్‌టిలుగా గుర్తించి వారి జీవన ప్రమాణాన్ని పెంచాలంటూ ప్రభుత్వం నియమించిన వన్‌మేన్ కమీషన్ రిటైర్డ్ ఐఎఎస్ ఆఫీసర్ ఐ సామ్యూల్ ఆనంద్‌కుమార్‌కు ఇచ్ఛాపురం నియోజకవర్గ సమన్వయకర్త పిరియా సాయిరాజు శుక్రవారంనాడు వినతిపత్రం అందించి అభ్యర్థించారు. బెంతు ఒరియాలపై ప్రభుత్వం నియమించిన ఒన్‌మేన్ కమీషన్ శుక్రవారంనాడు కవిటిమండలం మాణిక్యపురం గ్రామములో పర్యటించింది బెంతు ఒరియాల జీవన స్థితిలను పరిశీలించి అధ్యయనం చేసే కార్యక్రమము జరిగింది. ఈ సందర్భముగా జరిగిన సమావేశంలో మాజీ ఎమ్మెల్యే ఇచ్ఛాపురం నియోజకవర్గ సమన్వయకర్త పిరియాసాయిరాజు వన్‌కమీషన్ సామ్యూల్ ఆనందకుమార్‌ను కలిసి వినతిపత్రం అందించారు. ఇచ్ఛాపురం నియోజకవర్గంలో ఉన్న బెంతు ఒరియాలు కఠిక నిరుపేదలు. గతంలో వీరంతా ఎస్‌టి సర్టిఫికెట్‌లు పొందిఉన్నారు. కొంతకాలంగా వీరికి బెంతు ఒరియా సర్టిఫికెట్లు ప్రభుత్వం అందివ్వకపోవడంతో ప్రభుత్వ పథకాలుకు అలానే విద్యా, ఆర్థికపరంగా నానా అవస్థలు పడుతున్నారు. ఇప్పటికైన ఆర్థిక, సామాజిక విద్యా పరంగా వెనుకబడి ఉన్న బెంతు ఒరియాలను ఎస్‌టి జాబితాలో చేర్పించే కార్య క్రమము చేపట్టాలని ఆయన వినతిపత్రం అందిస్తూ అభ ్యర్థించారు. ఈకార ్యక్రమములో బెంతు ఒరియా ప్రతినిధులు దేవరాజుసాహు, రజనీకుమార్ దొళాయి, కవిటి, ఇచ్ఛాపురం, కంచిలి, సోంపేట మండలాలకు చెందిన బెంతు ఒరియా ప్రతినిధులు, అలానే కవిటి ఎంపిపి కడియాల పద్మప్రకాష్, ఉపాధ్యక్షులు పూడి నేతాజి, ఎఎంసి ఉపాధ్యక్షులు యలమంచి నీలయ్య, సర్పంచ్ లలితా సాహు, పిఎసిఎస్ అధ్యక్షులు దేవరాజు సాహులతోపాటు పలువురు అధికారులు, ప్రతినిధులు, ఆయాయా గ్రామాల కులపెద్దలు పాల్గొన్నారు.

## డ్రోన్‌లతో సమగ్ర భూసర్వే

ఇచ్ఛాపురం, జనవరి 6 ప్రభాతవార్త



జగనన్న శాశ్వత భూహక్కు మరియు రీసర్వే డ్రోన్‌ల సహాయంతో చేపడుతున్నట్లు జెడ్పీటిసి ఉప్పాడ నారాయణమ్మ చెప్పారు. ఈదుపురంలో రీసర్వే కార్యక్రమాన్ని డ్రోన్‌ల సహాయంతో ప్రారంభించారు. ఇటీవల ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి శ్రీకాకుళం జిల్లా నరసన్నపేటలో ప్రారంభించిన ఈ కార్యక్రమంతో అర్హులైన రైతులకు శాశ్వత హక్కులు లభిస్తాయని చెప్పారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ నర్తు వరప్రసాద్, వైస్ ఎంపిపి దువ్వు వివేకానందరెడ్డి, విఆర్వోలు సుందరరావు, ఉప్పాడ రాజారెడ్డి, యువజన నాయకులు నర్తు వరప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## స్వేచ్ఛావతి సంబరాలకు మహిళా సంఘాల సన్నద్ధం

ఇచ్ఛాపురం, జనవరి 6 ప్రభాతవార్త



గ్రామదేవత స్వేచ్ఛావతి అమ్మవారి సంబరాల నిర్వహణకు మహిళా సంఘాలు సన్నద్ధమయ్యాయి. ఈ మేరకు ఏప్రిల్ 17 నుంచి ప్రారంభం కానున్న సంబరాల నిమిత్తం మున్సిపల్ చైర్‌పర్సన్ పిలక రాజ్యలక్ష్మి ఆధ్వర్యంలో 557 సంఘాలు మున్సిపల్ కార్యాలయం నుంచి అమ్మవారి ఆలయం వరకు ప్రత్యేక ర్యాలీ నిర్వహించాయి. మెప్మా మిషన్ మేనేజర్ జానకిరామారావు, పిలక సంతోష్, ఖరూర్ వైశ్యబ్యాంక్ మేనేజర్ శ్రీనివాస్, సిఇఓలు సంతోష్, బాలరాజు, ఆర్‌పిలు పాల్గొన్నారు.

## వివాదంలో కొఠారి అంగన్వాడీ స్థలం

ఇచ్ఛాపురం, జనవరి 6 ప్రభాతవార్త



మండలం కొఠారి పంచాయతీలో నూతనంగా నిర్మించనున్న అంగన్వాడీ కేంద్రం స్థలం వివాదంలో పడింది. ఇటీవల భవన నిర్మాణానికి మూడు సెంట్ల స్థలం కేటాయిస్తూ జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ పిరియా విజయ శంకుస్థాపన చేశారు. ఈ మేరకు రెవెన్యూ అధికారులు పునాదులు తీసేందుకు మ్యాపింగ్ చేస్తుండగా ఎఎంసి మాజీ చైర్మన్, గ్రామ మాజీ సర్పంచ్ సాడి సహదేవరెడ్డి అభ్యంతరం వ్యక్తం చేశారు. విషయం తెలుసుకున్న బెందాళం అశోక్ అక్కడకు చేరుకున్నారు. రోడ్డు ప్రక్కన నిర్మాణం చేపట్టడం వలన రోడ్డు దాటేందుకు చిన్నారులకు ఇబ్బంది తలెత్తుతుందని పత్రిపుట్టుగ, బైరిపురం రైతులకు ఇబ్బంది ఎదురౌతుందని, పురాతనం నుంచి ఉన్న రావిచెట్టును తొలగించవద్దని, వెనుక వైపుఉన్న మరో నాలుగు సెంట్ల స్థలంలో సూచించారు. దీనిపై వైఎస్సార్ కాంగ్రెస్‌పార్టీ ప్రతినిధులు, సర్పంచ్ దుక్క ధనలక్ష్మి, దుక్క ఆనంద్‌లు రోడ్డుపైకి భవనం రాదని వేరేచోట నిర్మిస్తే అక్కడి పొలం రైతులకు ఇబ్బంది కలుగుతుందని వాగ్వివాదానికి దిగారు. దీంతో రెవెన్యూ అధికారులు, పోలీసులు గ్రామపెద్దలతో చర్చించి సమిష్టి నిర్ణయంతో స్థలం గుర్తిస్తామని చెప్పడంతో తాత్కాలికంగా సద్దుమణిగింది.

## మాజీ సైనికులకు మోడల్‌స్కూల్ ఫ్లాగ్‌డే ఫండ్ అందజేత

ఇచ్ఛాపురం, జనవరి 6 ప్రభాతవార్త



పురుషోత్తపురం ఏపీ మోడల్ స్కూల్ విద్యార్థులు మాజీ సైనికోద్యోగుల సంఘానికి ఫ్లాగ్‌డే ఫండ్‌ను అందజేశారు. అధ్యాపకులు, విద్యార్థులు, బోధనేతర సిబ్బంది స్వచ్ఛందంగా నాలుగువేల రూపాయలు విరాళాలు సేకరించి జిల్లా సైనిక్ వెల్ఫేర్ బోర్డు స్థానిక సంఘ సంయుక్త కార్యదర్శి దక్కత విశ్వనాధరెడ్డికి అందజేశారు. ప్రిన్సిపాల్ డి.శివప్రసాద్ సమక్షంలో 8వ తరగతి విద్యార్థి కర్రి ఇందు అందజేశారు కార్యక్రమంలో యూనియన్ సభ్యులు శంకరరావు, జగన్నాధరెడ్డి, తిరుపతి మహాపాత్రో, చరణ్, వైస్ ప్రిన్సిపాల్ అప్పారావు, తదితరులు పాల్గొన్నారు.

## మాట తప్పని ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి

కోటబొమ్మాళి, జనవరి 6 ప్రభాతవార్త

తన సుదూర పాదయాత్రలో ఇచ్చిన హామీలను నెరవేర్చిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి అని చిన్నసాన ఎంపిటిసి నంబాళ్ల రాజశేఖర్ అన్నారు. మండలం జియ్యన్నపేట పంచాయతీ పరిధి బొడ్డపాడు గ్రామానికి చెందిన తులసమ్మకు నూతనంగా మంజూరైన పింఛనును శుక్రవారం ఆయన అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2500 రూపాయలు పింఛను నుంచి 2750 రూపాయలకు పెంచి ముఖ్యమంత్రి మాట నిలబెట్టుకున్నారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి రమేష్, పంచాయతీ ప్రతినిధి బలగ సూర్యారావు, సచివ


### ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము - రవాణా శాఖ

**గౌరవ జిల్లా సంయుక్త కలెక్టర్ వారికి, "వై.ఎస్.ఆర్. వాహనమిత్ర పథకం" అమలు గురించి నివేదిక సమర్పణ**

ఇందుప్రకారము తమకు సమర్పించునది ఏమనగా, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము వెలిబుచ్చిన ప్రభుత్వ ఆజ్ఞ 34, తేది 09.09.2019 ప్రకారము, సొంత ఆటో రిక్షా మరియు ట్యాక్సీక్యాబ్ వాహనములు కలిగియున్న వాహన చోదకులకు "వై.ఎస్.ఆర్. వాహనమిత్ర, రూ. 10,000/- ఆర్థిక సహాయ పథకము"ను అమలు పర్చియున్నారు. దీని ప్రకారము, పథకము యొక్క విధి విధానములకు లోబడి, దరఖాస్తుదారుల వద్ద నుండి దరఖాస్తుదారుల వద్ద నుండి దరఖాస్తుల స్వీకరణ జరిపి, పరిశీలన చేసి అర్హత మేరకు అర్హులైన దరఖాస్తులందరికీ "వై.ఎస్.ఆర్. వాహనమిత్ర, రూ. 10,000/- ఆర్థిక సహాయము పథకము"ను వర్తింపజేయడమైనది. ప్రభుత్వము అందించిన వివరము ప్రకారము, దరఖాస్తుదారుల దరఖాస్తులన్నియూ సంబంధిత వార్డు వెల్ఫేరు మరియు ఎడ్యుకేషన్ అసిస్టెంటు, మండల ప్రజా పరిషత్తు అధికారి మరియు జిల్లా కలెక్టరు వారి ద్వారా ఆమోదము పొందబడినాయి. ఇలా, ఆమోదము పొందబడిన దరఖాస్తుదారులందరకూ, విద్యుత్కరణ బదిలీ (ఎలక్ట్రానిక్ ట్రాన్స్‌ఫర్) ద్వారా నేరుగా దరఖాస్తుదారుల బ్యాంకు ఖాతాలకు నగదు జమ అయి ఉన్నది.

ఏది ఏమైనప్పటికీ కొన్ని దరఖాస్తుల తిరస్కృతికి గల కారణములు సూచించబడినవి.

- కుటుంబ సభ్యులలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ఉండుట వలన,
- దరఖాస్తుల పరిశీలన సమయములో దరఖాస్తుదారులు తమ వాహనమును చూపలేకపోవుట వలన,
- కుటుంబ సభ్యులలో ఒకరు నాలుగు (4) చక్రముల వాహనము కలిగియుండుట వలన,
- సరియగు డ్రైవింగు లైసెన్సు లేకపోవుట వలన
- దరఖాస్తుదారు, ప్రభుత్వము ప్రవేశపెట్టిన వేరొక పథకము నందు లబ్ధిదారుగా ఉండుట వలన,
- అంత్య పరిశీలన (ఆరవ పరిశీలన) వలన
- సాంకేతికపరమైన అంశాలు వలన అనగా

1) గతంలో సదరు ఆధారు నమోదు జరిగి యుండుట,
2. దరఖాస్తుదారుని జనన తేదీ సవరణ
3. సదరు వాహనము ఇదివరలో / గతములో నమోదు జరిగి యుండుట.

7-1Pg10:Layout 1 1/7/23 12:04 AM Page 1



# మూడో టి20పైనే ఫోకస్

## నేడు రాజ్‌కోట్‌లో భారత్ వర్సెస్ శ్రీలంక చివరి మ్యాచ్





**రాజ్‌కోట్:** శ్రీలంకతో మూడు టి20ల సిరీస్‌లో తొలి ఓటమి అందుకున్న టీమిండియా మూడో టీ20 పోరుకు సిద్ధం అయింది. శనివారం రాజ్‌కోట్ వేదికగా జరిగే సిరీస్ డిసైడర్‌లో అమీతుమీ తేల్చుకోనుంది. పేలవమైన బౌలింగ్‌తో గెలిచే రెండో టి20లో ఓటమి చవిచూసిన భారత్ తప్పులు సవరించుకుంటున్నది. మ్యాచ్‌లో గెలిచిన టీమ్‌కే సిరీస్ వరించనున్న నేపథ్యంలో రెండుజట్లు విజయమే లక్ష్యంగా పోటీపడుతున్నాయి. రాజ్‌కోట్ పిచ్‌పై అదృష్టం పరీక్షించుకోనున్నాయి. రెండో టి20లో బౌలర్ల వైఫల్యం నేపథ్యంలో భారత జట్టులో మార్పులు చోటుచేసుకోనున్నాయి. ఆనారోగ్యంతో తొలి టి20కి దూరం అయిన అర్ష్‌దీప్‌సింగ్ రెండో టి20లో బరిలోకి వచ్చినా ఆకట్టుకోలేకపోయాడు. రెండు ఓవర్లు మాత్రమేచేసి ఐదు నోబాల్స్‌వేసాడు. ఈ నోబాల్స్ భారత్ ఓట మిని శాసించాయి. వీటిలో హ్యాట్రిక్ నోబాల్స్‌కూడా ఉన్నాయి. అందువల్లనే మూడో టి20లో అర్ష్‌దీప్‌ను పక్కనపెట్టే ఛాన్స్ ఉంది. మ్యాచ్ అనంతరం అర్ష్‌దీప్‌సింగ్ ప్రదర్శనపై హార్ధిక్ పాండ్య పరోక్షంగా అసంతృప్తి వ్యక్తంచేసాడు. బేసిక్ తప్పులతో మూల్యం చెల్లించామని హార్ధిక్ అసహనం వ్యక్తంచేసాడు. ఇపుడు ఆతడి స్థానంలో వాషింగ్టన్ సుందర్‌ను జట్టులోకి తీసుకోవచ్చు. బ్యాటింగ్ డెప్త్‌కోసమే కుల్దీప్‌ను కాదని సుందర్‌ను ఆడించే అవకాశం ఉంది. పేసర్‌కావాలనుకుంటే యువప్లేయర్ ముఖేష్‌కుమార్ అరంగేట్రంచేస్తాడు. లేనిపక్షంలో హర్షల్‌పటేల్‌ను మళ్లీ జట్టులోకి కూడా తీసుకోవచ్చు. అర్ష్‌దీప్‌సింగ్‌కు అండగా నిలిచి మరో అవకాశం ఇవ్వాలనుకుంటే మాత్రం ఆతడే జట్టులో ఉంటాడు.

రెండు టి20ల్లో విఫలం అయిన శుభ్‌మన్‌గిల్‌పై వేటుపడే అవకాశం ఉంది. తొలిమ్యాచ్‌తోనే టి20 ఫార్మాట్‌లోకి అరంగేట్రంచేసిన శుభ్‌మన్ ఏడు పరుగులతో వెనుదిరగ్గా రెండో టి20ల్లోను ఐదు పరుగులకే ఔట్ అయ్యాడు. గిల్‌స్థానంలో రుతురాజ్ గైక్వాడ్‌ను తీసుకునే ఛాన్స్‌లేకోలేదు. దేశవాళీ క్రికెట్‌లో సత్తాచాటిన గైక్వాడ్‌కు తొలి ప్రాధాన్యం ఇస్తారని అంచనా. హార్ధిక్‌మాత్రం శుభ్‌మన్‌కు ఛాన్స్ ఇచ్చాడు. చివరి టి20లో రుతు రాజ్‌ను తప్పక ఆడించాల్సి ఉంది. ఇషాన్ కిషన్‌తో కలిసి ఓపెనర్‌గా వస్తాడు. ఇక రాహుల్ త్రిపాఠికూడా రెండో టి20లో నిరాశపరిచాడు. ఆతర్వాత సూర్యకుమార్‌యాదవ్, హార్ధిక్‌పాండ్యాలు బరిలోకి వస్తారు. దీపక్ హుడా ఆరోస్థానంలో ఉంటే అక్షర్‌పటేల్ ఏడోస్థానంలో బ్యాటింగ్‌చేస్తాడు. సిరీస్‌లో అక్షర్‌పటేల్ సూపర్‌ఫామ్‌లో ఉన్నాడు. పేసర్లు ఉమ్రాన్ మాలిక్, శివంమావి స్థానాలకు ఢోకాలేదు.

రెండో టి20లో పర్వాలేదనిపించిన యుజ్వేంద్ర చాహల్‌కూడా కొనసాగుతాడు. ఇక మూడో టి20కి అంచనా తుదిజట్టు ఇషాన్‌కిషన్, శుభ్‌మన్‌దిల్/ రుతురాజ్‌గైక్వాడ్, రాహుల్‌త్రిపాఠి, సూర్యకుమార్ యాదవ్, హార్ధిక్‌పాండ్యా, దీపక్‌హుడా, అక్షర్‌పటేల్, అర్ష్‌దీప్‌సింగ్/ హర్షల్‌పటేల్;/ ముఖేష్‌కుమార్/వాషింగ్టన్‌సుందర్; ఉమ్రాన్‌మాలిక్, శివంమావి, యుజ్వేంద్రచాహల్‌లు ఉంటారని గన్ షాట్ అంచనాలు వినవస్తున్నాయి.



# పాకిస్తాన్ వర్సస్ న్యూజిలాండ్

## డ్రాతో ముగిసిన రెండు మ్యాచ్‌ల టెస్ట్‌సిరీస్

**కరాచి:** పాకిస్థాన్ న్యూజిలాండ్‌లమధ్య చివరినిమిషం వరకూ ఉత్కంఠభరితంగాజరిగిన రెండో టెస్టుడ్రాగా ముగిసింది. రెండు మ్యాచ్‌ల టెస్ట్‌సిరీస్‌కూడా డ్రాగానే ముగిసింది. ఇక చివరిరోజు ఆటలో పాక్ విజయానికి 15 పరుగులు అవసరం కాగా అదేవిధంగా న్యూజిలాండ్ గెలుపునకు ఒక్క వికెట్‌దూరంలో ఉన్న సమయంలో వెలుతురులేమి కారణంగా ఆటను అంపైర్లు నిలిపివేసారు. దీనితో ఇరుజట్లు డ్రాతో సరిపెట్టుకున్నాయి. 319 పరుగుల విజయ లక్ష్యంతో బరిలోకి దిగిన పాకిస్థాన్ తొమ్మిది వికెట్లుతో 304 పరుగులుసాధించింది. అయితే పాక్ మాజీ కెప్టెన్ సర్ఫరాజ్ అహ్మద్ అద్భుతమైన సెంచరీతో తమ జట్టును ఓటమినుంచి కాపాడాడు. రెండో ఇన్నింగ్స్‌లో సర్ఫరాజ్ 118 పరుగులతోకీలక ఇన్నింగ్స్ ఆడాడు. అంతకుముందు తొలి ఇన్నింగ్స్‌లో సర్ఫరాజ్ 78 పరుగులుచేసిన సంగతి తెలిసిందే. తొలుత బ్యాటింగ్‌చేసిన మొదటి ఇన్నింగ్స్‌లో కివీస్‌జట్టు 449 పరుగులకు ఆలౌట్ అయింది. అనంతరం పాకిస్థాన్‌కూడా తమ ఒలి ఇన్నింగ్స్‌లో 408 పరుగులుచేసి ఆలౌట్ అయింది. తొలిఇన్నింగ్స్‌లో 41 పరుగుల ఆధిక్యంతో రెండో ఇన్నింగ్స్ ప్రారంభించిన కివీస్ అదనంగా మరో 277 పరుగులుచేసి పాకిస్థాన్‌ముందు 319 పరుగుల లక్ష్యం ఉంచింది. ఈ మ్యాచ్‌లో మంచి ప్రదర్శన ఇచ్చిన సర్ఫరాజ్‌కు అవార్డు లభించింది..ప్లేయర్ ఆఫ్‌ది సిరీస్‌కూడ సర్ఫరాజ్‌నే వరించింది.

# పంత్‌ను వెంటాడుతున్న ఊర్వశి



**ముంబయి:** రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన రిషబ్‌పంత్ ప్రస్తుతం ముంబయి కోకిలాబెన్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న సంగతి తెలిసిందే. ఇప్పటికే నుదిటికి ప్లాస్టిక్ సర్జరీ జరిగింది. కుడికాలి లిగ్మెంట్‌కు కూడా శస్త్రచికిత్స చేసే ఛాన్స్ ఉంది. ఎప్పటికప్పుడు బిసిసిఐ వైద్యబృందం పర్యవేక్షిస్తోంది. టీమిండియా యువ బ్యాటర్ రిషబ్‌పంత్‌కు ఇంతజరిగినా కూడా ఆతడిని బాలివుడ్ నటి ఊర్వశిరౌతేలా వదలడంలేదు. మరోసారి నెట్టింట్లో హాట్ టాపిక్‌గా మారింది. పంత్ చికిత్స పొందుతున్న ఆసుపత్రికి సంబంధించిన ఫోటోను ఇన్‌స్టాగ్రామ్‌స్టోరీస్‌లో పోస్టుచేసింది. తాను ముంబయిలోనే ఉన్నానని, లొకేషన్ పిన్‌పెట్టి ఎలాంటి క్యాప్షన్ ఇవ్వకుండాస్టోరీస్‌లో పెట్టడం గమనార్హం.

దీనితో నెటిజన్లు మరోసారి కామెంట్లు కురిపించారు. ఇలాంటి మహిళను ఎప్పుడూ చూడలేదని ఆమెదృష్టి అంతా రిషబ్‌పంత్ పేరును వాడుకోవడమేనని కొందరు, ఫేమ్‌కోసం ఇలాంటి చెత్తట్రిక్స్ ప్లేయచేయొద్దని, ఇదేమీ వినోదం కాదని మానసికంగా పంత్‌ను చిత్రవధచేయడమేనని కొందరు పోస్టులు పెట్టారు. పంత్‌కు ప్రమాదంజరిగినరోజే ప్రఖ్యాత ఫుట్‌బాల్ ఆటగాడు పీలే మృతిచెందాడు. ప్రధాని మోడీ తల్లి హీరాబెన్‌కూడా అదేరోజు కన్నుమూసారు. ఈక్రమంలో ఊర్వశిపెట్టిన ట్వీట్ అప్పట్లో వైరల్ అయింది. మీరు మీకుటుంబం క్షేమంగా ఉండాలని ప్రార్థిస్తున్నా అని ఎవరినీ ట్యాగ్ చేయలేదు. దీనితో ఎవరిని ఉద్దేశించి అలా మెసేజ్‌పెట్టిందో ఎవ్వరికీ అర్థం కాకపోవడంతో ఎవరికితోచిన విదంగా వారు ట్వీట్లు వెల్లువెత్తించారు.

# ఇన్‌స్టారీల్స్‌తో వార్నర్ సినిమా ఎంట్రీ?



**ముంబయి:** ఆస్ట్రేలియా స్టార్‌క్రికెటర్ డేవిడ్ వార్నర్ సినిమాల్లోకి ఎంట్రీ ఇస్తున్నాడా అంటే కావచ్చున్న ట్వీట్లే ఎక్కువ వస్తున్నాయి. భారత్ ఫాన్స్ వార్నర్‌ను ఇష్టంగా డేవిడ్‌భాయ్ అని పిలుస్తారు. ఆటతోనే కాకుండా ఇన్‌స్టా రీల్స్‌తో ఫ్యాన్స్‌కు మరింత చేరువయ్యాడు. అల్లు అర్జున్, మహేశ్ బాబు పాటలు, విడియోలకు వార్నర్ స్వాప్ విడియోలు అభిమానులను అలరించాయి. బుట్టబొమ్మసాంగ్‌కు వార్నర్ స్టెప్పులు ఎవ్వరూ మరిచిపోరు. ఈమధ్యనే నీయవ్వ తగ్గేదేలే అంటున్న పుష్పరాజ్ డైలాగ్‌తో కూడా వార్నర్ రీల్ చేసాడు. అయితే వార్నర్ 2021 తర్వాత సన్‌రైజర్స్ రిలీజ్‌చేయడం ఫాన్స్‌కు నచ్చలేదు. 2022 సీజన్‌కుముందు మెగావేలంలో డేవిడ్‌భాయ్‌ను ఢిల్లీకేపిటల్స్ కొనుగోలుచేసింది. 2023సీజన్‌కు రిషబ్‌పంత్ దూరం అవుతుండటంతో వార్నర్ కెప్టెన్‌గా నియమించాలని చూస్తోంది. ఏడాది తర్వాత టెస్టులనుంచి రిటైర్ అయ్యే యోచనలో ఉన్నాడు. 12 నెలల క్రికెట్ ఆడాకా రిటైర్మెంట్‌పై నిర్ణయానికి వస్తానని వార్నర్ సిగ్నల్స్ ఇచ్చాడు. 12 నెలలపాటు పార్ట్‌టైమ్ వ్యాఖ్యాతగా కొనసాగే యోచనలో ఉన్నట్లు ఒక క్రికెట్‌నిపుణుడు కూడా ట్వీట్ చేసాడు. వార్నర్ డ్యాన్స్‌లపై స్పందించిన నెట్‌ఫికల్స్ ఇండియా వార్నర్ రిటైర్ అయితే తెలుగు సినిమాల్లో నటించడం ఆతనికి సెట్ అవుతుందని ట్వీట్‌చేసింది. ఈ ట్వీట్‌చూసిన వార్నర్ లాఫింగ్ ఎమోజీలతో బదులిచ్చాడు. నెటిజన్లుకూడా ఫన్నీగా స్పందించారు. డేవిడ్‌భాయ్ తగ్గేదేలే అని ఓనెటిజన్ పోస్టుచేసాడు. వార్నర్‌ను ఎంతోమంది ఇష్టపడతారని, తెలుగు బిగ్‌స్టార్లతోకలిసి స్క్రీన్‌పై చూడాలని భావిస్తున్నట్లు కొందరు పోస్టులు చేసారు. పుష్ప2లో డేవిడ్‌కు గెస్ట్‌రోల్ ఇవ్వాల్సిందేనని ట్వీట్‌చేసారు.

# కపిల్ వరల్డ్‌కప్‌తో క్రికెట్‌కు క్రేజ్

## మాస్టర్ బ్లాస్టర్ సచిన్ టెండూల్కర్



**న్యూఢిల్లీ:** టీమిండియా దిగ్గజ ఆల్‌రౌండర్ కపిల్‌దేవ్ పుట్టినరోజు నేడు. భారత్‌కు తొలి వరల్డ్‌కప్ అందించిన కెప్టెన్‌గా కపిల్‌పేరు గుర్తుండిపోతుంది. కపిల్‌దేవ్ నేతృత్వంలో 1983 ప్రంచకప్‌లో అండర్‌డాగ్స్‌గా బరిలోకి దిగిన భారత్ అంచనాలు తల్లకిందులు చేసి ఫైనల్‌కు చేరింది. అత్యంత బలమైన వెస్టిండీస్‌ను ఓడించి కప్‌ను సొంతంచేసుకుంది. 1959 జనవరి 6న చండీఘడ్‌లో జన్మించిన కపిల్‌దేవ్ 1978 అక్టోబరు ఒకటిన పాక్‌తో టెస్టుద్వారా ప్రపంచక్రికెట్‌లోకి వచ్చాడు. 131 టెస్టులు ఆడి 434 వికెట్లుతీసిన కపిల్ 5248 పరుగులుచేసాడు. క్రికెట్‌క్రేజ్ పెరిగేందుకు కపిల్‌కృషి కీలకం. 1983లో కపిల్ జట్టు కప్‌గెలవడం ఎంతోమందికి స్ఫూర్తి నిచ్చిందని, వారిలో తాను కూడా ఒకడినని మాస్టర్ బ్లాస్టర్ సచిన్ టెండూల్కర్ తెలిపారు. పదేళ్లకుర్రాడు 1983లో కపిల్‌దేవ్ ప్రపంచకప్‌ను ముద్దాడటాన్ని చూసాడు. మరో కప్ గెలవాలని కలలు కన్నాడు. ఆకుర్రాణ్ణి నేనే. హ్యాపీ బర్త్‌డే కపిల్ అన్న. మీరు ఇలాగే కోట్లాదిమందికి స్ఫూర్తినివ్వాలని అని సచిన్ ట్వీట్‌చేసాడు. కపిల్‌దేవ్ స్ఫూర్తితో క్రికెట్‌లోకి ప్రవేశించిన సచిన్ టెండూల్కర్ ఆటకు ఎనలేని క్రేజ్ తెచ్చాడు. ఇండియాలోక్రికెట్‌ను ఒక మతంలా మార్చేసాడు సెంచరీల సెంచరీ నమోదుచేసిన సచిన్ 2011లో సొంతగడ్డమీద జరిగిన ప్రపంచకప్ గెలిచి తన కల నెరవేర్చుకున్నాడు.

# వొడాఫోన్ ఐడియాకు నిధుల కష్టాలు

**ముంబై, జనవరి 6:** వొడాఫోన్ ఐడియా కష్టాలు మరింత పెరిగిపోయాయి. తక్షణం తనకు రూ.7వేల కోట్ల నిధులు సమకూర్చాలంటూ ఎస్‌బిఐ, పిఎన్‌బి, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు, ఐడిఎఫ్‌సి ఫస్ట్ తదితర బ్యాంకులను వొడాఫోన్ ఐడియా కోరింది. ఈ సాయం వ్యాపార కార్యకలాపాల కోసం కాదు. ఇండస్ టవర్స్‌కు బకాయిలు చెల్లించేందుకు అని ఈ వ్యవహారంతో సంబంధం ఉన్న వర్గాలు తెలిపాయి. 'నిజమే, వొడాఫోన్ ఐడియా నిధుల కోసం మమ్మల్ని సంప్రదించింది. మేము ఎటువంటి హామీ ఇవ్వలేదు' అని ఓ బ్యాంకుకు చెందిన సీనియర్ అధికారి ఒకరు తెలిపారు. వొడాఫోన్ ఐడియాలో ప్రభుత్వం వాటా తీసుకునే విషయంలో స్పష్టత కావాలని బ్యాంకులు కోరినట్లు తెలిసింది. ప్రస్తుతం వొడాఫోన్ ఐడియా అన్ని రకాల రుణాలు కలిసి రూ.2.2 లక్షల కోట్లకు చేరాయి. సంస్థవద్ద కేవలం రూ.190 కోట్ల నిధులే మిగిలి ఉన్నాయి. 2023 సెప్టెంబర్ నాటికి వొడాఫోన్ ఐడియా రూ.9,600 కోట్ల రుణాలను చెల్లించాల్సి ఉంటుంది. నిజానికి వొడాఫోన్ ఐడియా సంస్థకు ఇప్పుడు కాగితాలపై ఎలాంటి విలువ లేదు. అంటే నెత్తిన రూపాయి పెట్టినా అర్థ రూపాయికి కూడా ఎవరూ కొనరు. ఎందుకంటే ఈ సంస్థ నెట్ వర్త్ మైనస్ 76వేల కోట్లకు చేరింది. నెగెటివ్ నెట్‌వర్త్ ఉన్న కంపెనీలకు బ్యాంకులు సహజంగా రుణాలు ఇవ్వరు. రుణం పుట్టకపోతే వొడాఫోన్ ఐడియా మూతబడక తప్పని పరిస్థితి. మరోవైపు రెండు రోజుల క్రితమే వొడాఫోన్ ఐడియా చైర్మన్ కుమార మంగళం బిర్లా కేంద్ర టెలికం మంత్రి అశ్విని వైష్ణవ్‌తో భేటీ అయ్యారు. దీనిపై మంత్రిని మీడియా ప్రశ్నించగా, ప్రభుత్వం వొడాఫోన్ ఐడియా నుంచి రావాల్సిన బకాయిలను ఈక్విటీగా మార్చుకోవడం ముఖ్యం కాదని, వొడాఫోన్ ఐడియాలోకి నిధులు తీసుకురావడం ప్రధాన అంశంగా చెప్పారు. సంస్థలోకి ప్రమోటర్లు అయిన కుమార మంగళరం బిర్లాతోపాటు, వొడాఫోన్ తాజా నిధులను పంప్ చేస్తే, అప్పుడు తన బకాయిలను ఈక్విటీ కింద మార్చుకుంటాననే సంకేతాన్ని ప్రభుత్వం ఇచ్చినట్లు తెలిసింది. ఈ పరిస్థితుల్లో వచ్చే యేడాది పాటు వొడాఫోన్ ఐడియాకు జీవన్మరణ సమస్యే కానుంది.



# చైనాలో 40% తక్కువ ధరకే టెస్లా కార్లు

**బీజింగ్, జనవరి 6:** ప్రపంచంలో అతిపెద్ద విద్యుత్ వాహన విపణిగా ఉన్న చైనాలో టెస్లా తమ కార్ల ధరలను తగ్గించింది. మోడల్ 3, మోడల్ వై కార్ల ధరలను మరో సారి తగ్గిస్తున్నట్లు శుక్రవారం ప్రకటించింది. అలాగే ప్రీమియం విభాగంలో పట్టు పెంచుకునేందుకు కొత్తగా మోడల్ ఎస్ సెడాన్, మోడల్ ఎక్స్‌ను ప్రవేశపెట్టింది. మోడల్ వై ఎస్‌యువి ధర 2,88,900 యువాన్ల నుంచి 2,59,900 యువాన్లకు టెస్లా తగ్గించింది. ఈ కారును టెస్లా తొలుత 65,900 డాలర్లతో మార్కెట్లోకి ప్రవేశపెట్టింది. దాంతో పోలిస్తే ధర ప్రస్తుతం 43 శాతం తగ్గింది. మరోవైపు తాజా తగ్గింపుతో మోడల్ 3 ధర మొత్తంగా 30 శాతం దిగొచ్చి 2,29,900 యువాన్లకు చేరింది. చైనాలో ఈవీ రంగంలో పోటీ పెరుగుతోంది. దాన్ని తట్టుకొని మాస్, ప్రీమియం సెగ్మెంట్లలో పట్టు నిలబెట్టుకోవడం కోసమే టెస్లాధరల తగ్గింపు వ్యూహాన్ని అమలు చేస్తోంది. ప్రముఖ ఇన్వెస్టర్ వారెన్ బఫెట్ మద్దతు ఉన్న బివైడి కంపెనీతో పాటు ఎక్స్‌పెంగ్, నియో, పోర్షే ఏజీ, మెర్సిడెస్ బెంజ్ నుంచి టెస్లాకు గట్టిపోటీ ఎదురవుతోంది. తాజాగా ప్రవేశపెట్టిన మోడల్ ఎస్‌లో ఇంటీరియర్‌ను కొత్తగా తీర్చిదిద్దినట్లు టెస్లా తెలిపింది. దీనిధర చైనాలో 7,89,900 యువాన్లుగా పేర్కొంది. మరోవైపు కేవలం 2.1 సెకన్లలోనే 100 కిలోమీటర్ల/గంటకు వేగాన్ని అందుకోగల ప్లెయిడ్ వెర్షన్ ధరను 1.01 మిలియన్ యువాన్లుగా నిర్ణయించింది. అలాగే మోడల్ ఎక్స్ ఎస్‌యువి ధర 8,89,900 యువాన్లుగా, ప్లెయిడ్ వెర్షన్ ధర 1.04 మిలియన్ యువాన్లుగా పేర్కొంది. చైనాలో మూడు లక్షల యువాన్ల పరిధిలో ఉన్న టెస్లా కార్లకు మంచి ఆదరణ ఉంది. షాంఘైలో ఉన్న తయారీకేంద్రం నుంచి టెస్లా యేటా 4,50,000 కార్లను ఉత్పత్తి చేస్తోంది. 2021 జనవరి నుంచి 'మోడల్ వై'లను కూడా ఇక్కడినుంచే ఎగుమతి చేస్తోంది. 2022 లో షాంఘైతయారీకేంద్రం నుంచి టెస్లా 7,10,000 వాహనాలను ఎగుమతి చేసింది. ఇది ప్రపంచ వ్యాప్తంగా టెస్లా విక్రయాల్లో 54 శాతానికి సమానం. డిసెంబరులో మాత్రం సరఫరా తగ్గింది. గిరాకీ తగ్గడం, పరికరాలను అప్‌గ్రేడ్ చేయాల్సి ఉన్న నేపథ్యంలో ఉత్పత్తిని నిలిపి వేయడమే ఇందుకు కారణం.



# 23.5 కోట్ల మంది ట్విట్టర్ యూజర్ల డేటా లీక్

**వాషింగ్టన్, జనవరి 6:** మైక్రోబ్లాగింగ్ సైట్ ట్విట్టర్ నుంచి పెద్ద ఎత్తున యూజర్ల డేటా లీక్ అవ్వడం కలకలం సృష్టిస్తోంది. సుమారు 23.5 కోట్ల మంది ట్విట్టర్ యూజర్ల వ్యక్తిగత డేటాను హ్యాకర్లు అపహరించినట్లు ఇజ్రాయెల్‌కు చెందిన సైబర్ ఇంటెలిజెన్స్ కంపెనీ హడ్సన్ రాక్ తెలిపింది. ఈ డేటాను ఆన్‌లైన్ హ్యాకింగ్ ఫోరమ్‌లో విక్రయానికి ఉంచినట్లు వెల్లడించింది. 23.5 కోట్ల మంది యూజర్ల వ్యక్తిగత రికార్డులు, ఇ-మెయిల్ ఐడిలకు సంబంధించిన డేటా లీక్ అయింది. దీంతో ఆ ఖాతాలపై భారీ ఎత్తున హ్యాకింగ్, ఫిషింగ్, డాక్సింగ్ జరిగే ప్రమాదముంది అని హడ్సన్ రాక్ సహ వ్యవస్థాపకు డు అలన్ గాల్ లింక్డ్ఇన్‌లో రాసుకొచ్చారు. సుమారు రెండు వారాల క్రితమే ఈ హ్యాకింగ్ ను గుర్తించినట్లు తెలుస్తోంది. అయితే దీనిపై ట్విట్టర్ నుంచి ఇంతవరకు ఎలాంటి స్పందన రాలేదు. ఈ సమస్యను పరిష్కరించేందుకు ట్విట్టర్ ఎలాంటి చర్యలు చేపట్టిందన్న దానిపై కూడా స్పష్టత లేదు. ఈ లీక్ ఎవరు చేశారన్నది ఇంకా తెలియలేదు. అయితే 2021 చివర్లోనే ఈ హ్యాకింగ్‌జరిగినట్లు సైబర్ నిపుణులు భావిస్తున్నారు. ట్విట్టర్ ఎపిఐలో లోపం ద్వారా యూజర్ల వ్యక్తిగత డేటాను హ్యాకర్ అపహరించాడని హడ్సన్ రాక్ తెలిపింది. లీకైన డేటాలో యూజర్ల ఇ-మెయిల్, పేరు, యూజర్ నేమ్, ఫాలోవర్ల వివరాలున్నట్లు తెలుస్తోంది. జర్నలిస్టులు, ప్రముఖుల ఖాతాల వివరాలు కూడా హ్యాకర్ల చేతికి వెళ్లినట్లు సమాచారం. ట్విట్టర్‌లో పెద్దఎత్తున డేటా లీక్ అయినట్లు ఇటీవల వార్తలు రాగా, 40 కోట్ల మంది యూజర్ల వ్యక్తిగత సమాచారాన్ని దొంగలించి ఉంటారని కథనాలు వెలువడ్డాయి. అయితే తాజాగా ఆ సంఖ్యను 23.5 కోట్లుగా పేర్కొంటూ హడ్సన్ రాక్ తన ట్విట్టర్ ఖాతాలో వెల్లడించింది. అందుకు సంబంధించిన ఆధారాలను కూడా బయటపెట్టింది. కాగా ఈడేటా లీక్‌పై యుఎస్ ఫెడరల్ ట్రేడ్ కమిషన్, ఐర్లాండ్‌లోని డేటా ప్రొటెక్షన్ కమిషన్ దర్యాప్తుచేస్తున్నట్లు సమాచారం.



# వాణిజ్యం

# రీ కెవైసిపై బ్యాంకు కస్టమర్లకు ఊరట

**న్యూఢిల్లీ, జనవరి 6:** బ్యాంకు ఖాతాదారులకు ఆర్‌బిఐ ఇచ్చిన అప్‌డేట్‌తో దేశంలోని బ్యాంకుల్లో ఖాతాలు ఉన్న వినియోగదారులకు ప్రయోజనం కలుగనుంది. బ్యాంకులు ఎప్పటికప్పుడు తమ కస్టమర్ల కెవైసిని అప్‌డేట్ చేసుకోవాల్సి ఉంటుంది. దీనిని రీ కెవైసి అని పిలుస్తారు. అయితే దీనిని పూర్తి చేయడానికి గతంలో వ్యక్తిగతంగా కస్టమర్లు బ్యాంకు బ్రాంచ్‌కు వెళ్లాల్సి ఉండేది. అయితే తాజా మార్గదర్శకాల ప్రకారం నాన్-ఫేస్ టూ ఫేస్ ఛానెల్‌ల ద్వారా కస్టమర్లు స్వీయ-డిక్లరేషన్ ఇస్తే సరిపోతుందని ఆర్‌బిఐ స్పష్టం చేసింది. రీకెవైసి ప్రక్రియను పూర్తిచేసేందుకు ఎవరైనా కస్టమర్ నేరుగా బ్యాంకు శాఖకు వెళ్లకుండా రిజిస్టర్డ్ ఇ-మెయిల్ ఐడి, రిజిస్టర్డ్ మొబైల్ నంబర్, సదరు బ్యాంకు ఎటిఎంలు, ఆన్‌లైన్ బ్యాంకింగ్, ఇంటర్నెట్ బ్యాంకింగ్ వంటి మార్గాలను వినియోగించుకోవచ్చు. ఇది కస్టమర్లకు సౌకర్యవంతంగా ఉంటుందని ఆర్‌బిఐ నుంచి విడుదలైన ఒక పత్రికా ప్రకటన తెలిపింది. దీంతో కస్టమర్లు తిరిగి కెవైసి ప్రక్రియ కోసం బ్యాంకు బ్రాంచ్‌లను సందర్శించాల్సిన అవసరం ఉండదు కాబట్టి ఇది వారికి పెద్ద ఉపశమనాన్ని అందిస్తుంది. ఎవరైనా బ్యాంకు కస్టమర్ తన చిరునామాను మార్చుకోవాల్సి వస్తే, పైన తెలిపిన ఏ మార్గంలోనైనా ఆ వివరాలను బ్యాంకు వద్ద అప్‌డేట్ చేసుకోవచ్చు. ఆ తర్వాత రెండు నెలల్లోగా డిక్లేర్ అడ్రస్‌ని బ్యాంకు వెరిఫికేషన్ చేస్తుంది.



బ్యాంకులు తమ కస్టమర్ల డేటాను అప్‌డేటెడ్‌గా ఉంచుకునేందుకు కెవైసి ప్రక్రియను చేపట్టాలని రిజర్వ్ బ్యాంకు గతంలో దేశంలోని అన్ని బ్యాంకులకు స్పష్టమైన ఆదేశాలు జారీచేసింది. దీని కోసం చెల్లుబాటయ్యే పత్రాలను కస్టమర్లు బ్యాంకులకు ఇవ్వాల్సి ఉంటుంది. పాస్‌పోర్ట్, డ్రైవింగ్ లైసెన్స్, ఆధార్, ఓటరు గుర్తింపు కార్డు, ఎన్‌ఆర్‌ఇజిఎ ద్వారా జారీచేయబడిన జాబ్ కార్డ్, జాతీయ జనాభా రిజిస్టర్ ద్వారా జారీచేయబడిన లేఖను బ్యాంకులు కస్టమర్ల నుంచి అంగీకరిస్తాయి. రీ కెవైసిని విడియో ఆధారిత కస్టమర్ ఐడెంటిఫికేషన్ ప్రాసెస్ ద్వారా రిమోట్‌గా చేయవచ్చని ఆర్‌బిఐ తెలిపింది.

# దక్షిణాసియా వాణిజ్యంపై ఆర్‌బిఐ ఫోకస్

**న్యూఢిల్లీ, జనవరి 6:** ద్వైపాక్షిక వాణిజ్యానికి రూపాయితో చెల్లింపుల అంశంపై దక్షిణాసియా దేశాలతో రిజర్వ్ బ్యాంకు ఆఫ్‌ఇండియా, ప్రభుత్వం చర్చలు జరుపుతున్నట్లు ఆర్‌బిఐ గవర్నర్ శక్తికాంత దాస్ చెప్పారు. అలాగే ఆర్‌బిఐ తీసుకొచ్చిన డిజిటల్ కరెన్సీ విషయంలోనూ ఆచితూచి అడుగులు వేయనున్నట్లు చెప్పారు. ఈ మేరకు అంతర్జాతీయ ద్రవ్య నిధి సంస్థ సదస్సులో ఆయనిక్కడ మాట్లాడారు. దక్షిణాసియాలో ప్రాంతీయ వాణిజ్యం కారణంగా వృద్ధి, ఉపాధి అవకాశాలు మెరుగుకానున్నాయని శక్తికాంత దాస్ చెప్పారు. ఉమ్మడి లక్ష్యాలు, సవాళ్లను ఎదుర్కొనేందుకు కేంద్ర బ్యాంకుల స్థాయిలో పరస్పర సహకారం అందించుకుంటున్నట్లు తెలిపారు. రూపాయి ద్వారా చెల్లింపులు సిబిడిసి విషయంలో ఇప్పటికే ఆర్‌బిఐ ముందు కెళ్లిందని, ఈ విషయంలో భవిష్యత్‌లో సహకారం అందుతుందని ఆశిస్తున్నట్లు చెప్పారు. కొవిడ్, ద్రవ్యోల్బణ ఒత్తిళ్లు, పరపతి విధాన నిర్ణయాలు, రష్యా-ఉక్రెయిన్ యుద్ధం వంటి సవాళ్లను దక్షిణాసియా దేశాలకు ఎదుర్కొంటున్నాయని శక్తికాంత దాస్ అన్నారు. ద్రవ్యోల్బణాన్ని తగ్గించడం, పరపతి విధాన నిర్ణయాలు, సరఫరా అవరోధాలను అధిగమించడం, వాణిజ్య విధానం, పాలనాపరమైన చర్యలతో వీటిని ఎదుర్కోవాల్సి ఉందని చెప్పారు. కమోడిటీ ధరలు తగ్గడం, సరఫరా అవరోధాలు అధిగమించడం వంటివి ద్రవ్యోల్బణం తగ్గడానికి ఉపయోగపడనున్నాయని అన్నారు.

# ఒకరోజు లేటయినా ఓకే..

## డెలివరీ ఛార్జీలకు నో..

**ముంబై, జనవరి 6:** ఆన్‌లైన్‌లో గ్రోసరీల కొనుగోలు నేడు ఎక్కువ అయింది. స్టోర్ వరకు వెళ్లి, కావాల్సినవన్నీ ఒకేసారి కొనుగోలు చేసి తెచ్చుకునేంత తీరిక, ఓపిక తగ్గిపోతున్నాయి. అందుకే ఈ రోజుల్లో ఎన్నో సంస్థలు గ్రోసరీపై దృష్టిపెట్టాయి. ఫ్లిప్‌కార్ట్, అమెజాన్, బిగ్ బాస్కెట్, రిలయన్స్ ఇలా ఎన్నో సంస్థలు ఉన్నాయి. అంతేకాకుండా ఆర్డర్ ఇచ్చిన 10-20 నిమిషాల్లోపే డెలివరీ చేస్తామనే జొమాటో బ్లింకిట్, స్విగ్గీ ఇన్ స్టామార్ట్, బిగ్ బాస్కెట్ నౌ, డంజో, జెప్టో కూడా ఉన్నాయి. అయితే కేవలం 3 శాతమే నని ఈ సర్వే వెల్లడించింది. ఆన్‌లైన్‌లో గ్రోసరీ ఆర్డర్లు ఇచ్చే వినియోగదారుల్లో మూడింట ఒక వంతు మంది 3 గంటల నుంచి 24 గంటల్లో డెలివరీ కోరుకుంటున్నారు. పైగా డెలివరీ ఫీజు ఉండకూడదన్నదే వీరి అభిమతంగా ఉంది. ఇక మూడు గంటల్లోపే డెలివరీ చేస్తేతక్కువ మొత్తం డెలివరీ ఛార్జీ చెల్లిస్తామని 11 శాతం మంది చెప్పారు.



ఆన్‌లైన్‌లో గ్రోసరీ కోసం ఆర్డర్ చేసే వినియోగదారులు, డెలివరీ ఛార్జీలు చెల్లించేందుకు ఇష్టపడడం లేదు. అవసరమైతే గంటల తరబడి, ఒకటి, రెండు రోజుల తర్వాత తెచ్చిచ్చినా ఫర్వాలేదన్నది ఎక్కువ మంది అభిప్రాయంగా ఉన్నట్లు లోకల్ సర్కిల్స్ నిర్వహించిన సర్వేలో వెల్లడైంది. అర గంటలోపు కావాల్సిన సరుకులను పొందేందుకు అవసరమైతే డెలివరీ ఛార్జీ చెల్లించడానికి సుముఖమేనన్న వారు

# స్టాక్ సూచీలను వీడని నష్టాలు

**ముంబై, జనవరి 6:** దేశీయ స్టాక్ మార్కెట్లు వరుసగా మూడో రోజూ నష్టాల్లోనే ముగిసాయి. శుక్రవారం ట్రేడింగ్ ప్రారంభమైన వెంటనే మార్కెట్లు నష్టాల్లోకి జారుకున్నాయి. రోజంతా అదే ధోరణి కనబరచాయి. విదేశీ ఇన్వెస్టర్లు ఇన్వెస్ట్‌మెంట్లను వెనక్కి తీసుకుం టుండడం మార్కెట్లపై ప్రభావాన్ని చూపుతోంది. ట్రేడింగ్ ముగిసే సమయానికి సెన్సెక్స్ 452 పాయింట్లు నష్టపోయి 59,900 పాయింట్ల వద్ద నిలిచింది. అదేవిధంగా నిఫ్టీ కూడా 132 పాయింట్లు నష్టపోయి 17,859 పాయింట్లకు చేరింది. ఫాస్ట్ మూవింగ్ కన్స్యూమర్ గూడ్స్ సూచి తప్ప మిగిలిన అన్ని సూచీలు శుక్రవారం నష్టాలను చవి చూశాయి. మహీంద్రా అండ్ మహీంద్రా, రిలయన్స్ ఇండస్ట్రీస్, నెస్లే ఇండియా, ఐటిసి, ఎల్‌అండ్‌టి చొప్పున లాభపడ్డాయి. టిసిఎస్ 2.97శాతం, ఇండస్ ఇండ్ బ్యాంకు 2.81శాతం, బజాజ్ ఫిన్ సర్వ్ 2.63శాతం, టెక్ మహీంద్రా 2.40శాతం, బజాజ్ ఫైనాన్స్ 1.95 శాతం చొప్పున నష్టపోయాయి.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at Flat.No. 22, G Block ,Industrial park Auto Nagar , Gajuwaka, Visakhapatnam-530 012, Phones:2706784,2706785,2706786,2706787,2706622, Fax: 2706522, RNI No.64864/96, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.No. H/SD/337/12-14.